ఈనాడు
హైదరాబాద్
HMDA
ఆదివారం 7 జనవరి 2018
32 పేజీలు

ప్రాణరక్షకభటులు



- క్షతగాత్రులకు రహదారిపైనే ప్రథమ చికిత్స
- ట్రాఫిక్ పోలీసులకు వైద్య నిపుణుల శిక్షణ
- ఏర్పాట్లు చేస్తున్న రాచకొండ కమిషనరేట్

ఈనాడు, హైదరాబాద్

రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్పించాలంటే 108 వాహనం ఘటనాస్థలికి రావాలి.. లేదంటే సమీపంలో ఉన్న ఏదైనా వాహనంలో తరలించాలి. కొన్నిసార్లు బాధితులను హాస్పిటల్‌కు తరలించడంలో ఏమాత్రం ఆలస్యమైనా ప్రాణాలకే ముప్పు సంభవించే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారికి ఘటనాస్థలిలోనే ప్రాథమిక చికిత్స అందితే ప్రాణాన్ని నిలబెట్టొచ్చు. అందుకే రాచకొండ పోలీసులు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రమాదాలు జరిగితే ఎలా స్పందించాలనే అంశంపై ట్రాఫిక్ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని కమిషనర్ మహేశ్ భగవత్ నిర్ణయించారు. గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసేలా రహదారులపై విధులు నిర్వహించే ట్రాఫిక్ సిబ్బందికి.. ఈనెల 9, 10 తేదీల్లో గాంధీ ఆసుపత్రి వైద్య నిపుణులతో శిక్షణ ఇప్పించనున్నట్లు ఆయన తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ అధికారులతోసహా క్షేత్ర స్థాయి సిబ్బందికీ శిక్షణ ఇప్పించనున్నామని పేర్కొన్నారు.

'గోల్డెన్ అవర్'...

క్షతగాత్రులకు ఎంత త్వరగా ప్రథమ చికిత్స చేస్తే అంతగా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చు. తీవ్ర రోడ్డు ప్రమాదాల్లో తొలి గంట సమయాన్ని 'గోల్డెన్ అవర్'గా చెబుతారు. ఆ గంట సమయంలో వారికి ప్రథమ చికిత్స అందితే ప్రాణాలను నిలబెట్టవచ్చు. చాలా సందర్భాల్లో ఘటనాస్థలిలో ప్రథమ చికిత్స అందించకుండానే ఆసుపత్రులకు తరలిస్తుంటారు. ప్రమాదం జరిగిన చోట ఉన్న వారికి ప్రథమ చికిత్సపై అవగాహన లేక ఇలా జరుగుతుంటుంది. గాయపడిన వారి శరీరం నుంచి తీవ్ర రక్తస్రావం కావడం వల్ల ప్రాణనష్టం ఎక్కువగా ఉంటుంది. వారికి సరైన రీతిలో శ్వాస అందకపోవడమూ మరణానికి దారి తీస్తుంది. ఈ నేపథ్యంలో ప్రథమ చికిత్స చేయడంపై ట్రాఫిక్ సిబ్బందికి శిక్షణ ఇస్తే చాలా వరకు ప్రాణనష్టం తగ్గించవచ్చనే భావనతో కమిషనర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం కమిషనరేట్ పరిధిలో ఉన్న సుమారు 400 మంది సిబ్బందికి శిక్షణ ఇప్పించి ప్రథమ చికిత్స కిట్లను అందిస్తారు. ఈ విధానం ఇప్పటికే హైదరాబాద్ కమిషనరేట్‌లో అమల్లో ఉండగా.. తాజాగా రాచకొండ కమిషనరేట్‌లో అమలు చేయనున్నారు.

వీరేం చేస్తారంటే..

ప్రథమ చికిత్సలో భాగంగా ట్రాఫిక్ సిబ్బంది పలు సహాయక చర్యలు చేపడతారు. ప్రమాదం సంభవించిన వెంటనే ఘటనాస్థలికి చేరుకుని .. క్షతగాత్రుడు సాధారణ స్థితిలోనే ఉండి రక్తస్రావమవుతుంటే గాయాలకు కట్టు కట్టి రక్తస్రావాన్ని నివారిస్తారు. ఒకవేళ అపస్మారక స్థితిలోకి వెళ్తే సీపీఆర్, ఈపీఆర్ పద్ధతుల ద్వారా శ్వాస అందించే ప్రయత్నం చేస్తారు. ఛాతీపై గట్టిగా అదుముతూ గుండె కొట్టుకోవడం ఆగకుండా చూడటంతోపాటు నోటిలోకి గాలిని ఊది శ్వాస నిలిచిపోకుండా చూసి సాధారణ స్థితికి తీసుకువస్తారు. అనంతరం అంబులెన్సులో సమీప ఆసుపత్రికి తరలిస్తారు.

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యతని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం శేరిలింగంపల్లి నియోజక వర్గంలో 'మన నగరం' కార్యక్రమంలో భాగంగా జల సంరక్షణపై అవగాహన కల్పించారు. మియాపూర్‌లో మంత్రి మహేందర్‌రెడ్డి, మేయర్ రామ్మోహన్‌తో కలిసి ఇంకుడు గుంతలో ఇసుక పోశారు.



'ఈనాడు' మెగా ప్రాపర్టీ షో
వివరాలు.. 3లో



మంచి వక్తగా మారండి!
శిక్షణ వివరాలు.. 7లో

సంప్రదాయ సోయగం..
కళాత్మక వైభవం



10, 11లో

అద్వితీయం!

దేశంలో రెండో ఉత్తమ ఠాణాగా పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు అవార్డు

ఈనాడు, హైదరాబాద్, న్యూస్‌టుడే, పంజాగుట్ట

ప్రజామిత్ర పోలీసింగ్.. విదేశీ తరహాలో నేర నియంత్రణ... శాంతిభద్రతల పరిక్షణలో అత్యాధునిక సమాచార సాంకేతిక పరిజ్ఞాన వినియోగంతో సేవలందిస్తున్న పంజాగుట్ట పోలీసు ఠాణా దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. క్షేత్రస్థాయి సంఘటనల సమాచారం, దొంగలను పట్టుకునేందుకు డిటెక్టివ్ పోలీసుల కృషితో దేశంలోనే రెండో ఉత్తమ పోలీసు ఠాణాగా నిలిచింది. దేశవ్యాప్తంగా ఉత్తమ పోలీసు స్టేషన్‌గా ఎంపికయ్యేందుకు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, ప్రామాణికాలను నిర్ణయించడడంతో వాటిని పాటించి ఎలాగైనా సరే పురస్కారాన్ని పొందాలని హైదరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో జూబ్లీహిల్స్, పంజాగుట్ట, మలక్‌పేట, సుల్తాన్‌బజార్, ఉస్మానియా విశ్వవిద్యాలయం పోలీసు ఠాణాలు పోటీపడ్డాయి. ఈ ఐదింటిలో పంజాగుట్ట అగ్రస్థానంలో నిలిచి.. మధ్యప్రదేశ్‌లో శనివారం జరిగిన డీజీపీల వార్షిక సమావేశంలో దేశవ్యాప్తంగా అ'ద్వితీయం'గా నిలిచింది.

ఇంటగెలిచి... ట్రోఫీ అందుకుని

ఉత్తమ పోలీసు స్టేషన్ పురస్కారానికి కేంద్ర ప్రభుత్వం ప్రధానంగా నేరనియంత్రణ, కేసుల పరిష్కారాన్ని ప్రామాణికాలుగా నిర్దేశించింది. వందల సంఖ్యలో కేసులు నమోదవుతున్నా, సంచలనం సృష్టించే ఘటనలు చోటుచేసుకుంటున్నా ఠాణాల్లో విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది పై ప్రమాణాలను అందుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేశారు. జూబ్లీహిల్స్, సుల్తాన్‌బజార్, ఓయూ పోలీస్‌ఠాణా, మలక్‌పేట ఠాణాలతో



పంజాగుట్ట పోలీసు స్టేషన్

పోలిస్తే... పంజాగుట్ట పోలీసులకు ఏడాదంతా బందోబస్తు విధులే... రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్, ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసాలు ఇక్కడే ఉండడంతో నిత్యం వీవీఐపీల రాకపోకలుంటాయి. పైగా ఏడాదికి సగటున వెయ్యి కేసులు నమోదవుతున్నాయి. ఈ వెయ్యి కేసుల్లో నిందితులను అరెస్టు చేయడం, కోర్టులో త్వరగా కేసు విచారణ మొదలయ్యేలా పరిశోధన పూర్తిచేసి అభియోగ పత్రాలను సమర్పించడం కత్తిమీద సామే. పైగా నగరం నుంచి ఎంపిక కావాలంటే నాలుగు పోలీసు ఠాణాల కన్నా దీటుగా నిలవాలి. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రాత్రివేళల్లో నేరాలను నియంత్రించడం, రౌడీషీటర్లు, దొంగలను పట్టుకోవడం కోసం అదనంగా పనిచేయాలి. అలా పని చేసిన ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది చెయిన్‌స్నాచింగ్‌లకు మారుపేరుగా ఉన్న ఈ పోలీస్‌ఠాణాల్లో 60శాతం కేసులు తగ్గించగలిగారు. వీటిన్నింటినీ పరిగణలోకి తీసుకుని వాటికన్నా ముందుగా పంజాగుట్ట పోలీసులు ముందుకు దూసుకెళ్లారు. ట్రోఫీని అందుకున్నారు.

ఏమిటీ ప్రత్యేకత..

పంజాగుట్ట ఠాణా రూపురేఖలు మారిపోయాయి. ఠాణాకు రాగానే ఫిర్యాదిదారులకు భరోసా కలిగే వాతావరణాన్ని పోలీసు శాఖ ఏర్పాటు చేసింది. సురక్షిత ప్రాంతం అనే భావనను బాధితుల్లో కలిగేలా ప్రత్యేకంగా ఆతిథ్య విభాగాన్ని ఏర్పాటు చేసింది. సమస్యను చెప్పుకొనేందుకు వచ్చినవారిలో నిరక్ష రాస్యులుంటే వారు వివరించిన సమస్యను పోలీసులే ఫిర్యాదుగా రాస్తారు. ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారు మహిళలైతే వారు సౌకర్యంగా తమ సమస్యను చెప్పేందుకు గదిని ఏర్పాటు చేశారు. ఫిర్యాదు స్వీకరణ పూర్తయ్యాక దానికి సంబంధించిన రసీదును ఇవ్వడం, ఎంత సమయంలో తాము చర్యలు తీసుకుంటామన్నది వివరిస్తున్నారు. ఇన్‌స్పెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కేసు నమోదు చేయదగ్గదైతే... కేసు నమోదు చేయడం, అభియోగాలు ఎదుర్కొంటున్న వారిని ఠాణాకు పిలిపించి మాట్లాడటం వంటి చర్యలను పంజాగుట్ట పోలీసులు నిర్వహిస్తున్నారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా..

– డీసీపీ వెంకటేశ్వరరావు

ప్రజల అవసరాలకు అనుగుణంగా పోలీసు సేవలు మారాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్షలకు అనుగుణంగా కొత్త విధానాలను, సంస్కరణలను ప్రవేశపెట్టాం. నేరనియంత్రణ, నేరపరిశోధనలో శాస్త్రీయ విధానాలను అమలు చేస్తున్నాం. పోలీసు ఠాణాకు వచ్చిన ఫిర్యాదిదారులకు మాపై నమ్మకం కలిగించడంలో కృతకృత్యులయ్యాం. అంతర్గతంగా అధికారులు, సిబ్బంది పనితీరులో మార్పులు తీసుకొచ్చాం. సేవలకు పురస్కారం లభించడం చాలా సంతోషంగా ఉంది.

పాదం కింద పసిడి బిస్కెట్లు

విమానాశ్రయంలో 350గ్రాముల బంగారం పట్టివేత



శంషాబాద్ గ్రామీణ: విదేశాల నుంచి అడ్డదారిలో బంగారం తరలించడానికి స్మగ్లర్లు వేసుస్తున్న ఎత్తుగడలను కస్టమ్స్ అధికారులు చిత్తు చేస్తూ..నే ఉన్నారు. తాజాగా శనివారం ఓ ప్రయాణికుడు తన పాదాల కింద మూడు బంగారం బిస్కెట్లను పెట్టుకొని వచ్చి కస్టమ్స్ అధికారులకు చిక్కాడు. విమానాశ్రయం కస్టమ్స్ అధికారులు తెలిపిన కథనం ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి శనివారం మస్కట్ నుంచి శంషాబాద్ విమానాశ్రయంలో దిగాడు. 350 గ్రాముల బరువు గల మూడు బంగారం బిస్కెట్లను తన పాదం కింద పెట్టుకొని నలుపు రంగు టేపు చుట్టాడు. పైన సాక్సులు ధరించి బూట్లు వేసుకొని ఒమన్ ఎయిర్ లైన్స్ విమానంలో వచ్చి శంషాబాద్‌లో దిగాడు. బయటకు వస్తున్న సదరు ప్రయాణికుడిపై కస్టమ్స్ అధికారులకు అనుమానం రావడంతో అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా.. అక్రమ బంగారం తరలింపు గుట్టురట్టయ్యింది. రూ.10.64లక్షల విలువైన బంగారం బిస్కెట్లను స్వాధీనం చేసుకున్నారు. సమగ్ర విచారణ కోసం నిందితుడిని కస్టమ్స్ ప్రధాన కార్యాలయానికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు.

ఇదేం వక్ర బుద్ధి!





చక్రాల కుర్చీలపై కూర్చొని దివ్యాంగుడిగా సానుభూతి పొందిన వ్యక్తి మాసబ్‌ట్యాంక్ వద్ద ట్రాఫిక్‌లో యాచిస్తూ కనిపించాడు. వాహనాలు వెళ్లిపోగానే అదే కుర్చీని తోసుకుంటూ దర్జాగా నడుస్తూ వెళ్లాడు.

చీకట్లో దాక్కుంటారు.. చిక్కినంత లాక్కుంటారు!

పరేడ్ మైదానంలో దోపిడీ ముఠా ఆగడాలు ● ఇద్దరు బాలలు సహా ముగ్గురి అరెస్టు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో దాక్కొని, ఒంటరులు కన్పిస్తే దాడి చేసి దోచుకుంటున్న వారిని పోలీసులు అరెస్టు చేశారు. బేగంపేట ఠాణాలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ ఎస్.రంగారావు, ఇన్‌స్పెక్టర్ జగన్ నిందితుల వివరాలను వెల్లడించారు. ఇద్దరు బాలురతో పాటు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం చదువుతున్న ఫ్రాన్సిస్ జేవియర్ ముఠాగా ఏర్పడి పరేడ్ మైదానంలో దోపిడీలకు పాల్పడుతున్నారు. జల్సాలకు అలవాటు పడిన సాయంత్రం పూట గ్రౌండ్‌లో తిష్టవేస్తూ ఒంటరిగా వచ్చే వారిని దోపిడీ చేస్తున్నారు. డిసెంబరు 31వ తేదీన అల్వాల్‌కు చెందిన ఆనంద్ అనే ప్రైవేటు ఉద్యోగిపై పరేడ్ గ్రౌండ్‌లో దాడి చేసి రూ.2 వేలను లాక్కున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులు ముగ్గురిని అరెస్టు చేసి, నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ జగన్ నేతృత్వంలో నిందితులను పట్టుకున్న డీఎస్సై సి.ముత్యంరాజు, క్రైం సిబ్బందిని ఏసీపీ అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ ఎస్.రంగారావు



● నృత్యం.. ఆట.. పాట.. ఏదైనా వారిదే హవా

● చిన్నతనం నుంచే అన్ని రంగాల్లో రాణిస్తున్న విద్యార్థులు

● సహకారం అందిస్తున్న పలు పాఠశాలలు

ప్రోత్సహిస్తే.. పిడుగులే!

ఈనాడు, హైదరాబాద్

ఆటలు.. పాటలు.. నృత్యం.. యోగా.. తదితర రంగాల్లో చిన్నప్పటినుంచే కొందరు పిల్లలు అద్భుతమైన ప్రతిభ చూపుతున్నారు.. అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు.. ఏ రంగంలోనైనా ఉన్నతమైన స్థానాన్ని తక్కువ కాలంలోనే చేరుకుంటున్నారు. ఇలా రాణించాలంటే పిల్లలకు ప్రోత్సాహం అందించాలి. ఇందుకు పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చేయాల్సిందల్లా.. ఏ విద్యార్థి ఏ అంశంపై ఆసక్తి చూపిస్తున్నారో గుర్తించాలి. మన అభిరుచిని వారిపై రుద్దకూడదు. వ్యయప్రయాసలను లెక్కచేయకుండా వారికి ఇష్టమైన రంగంలో శిక్షణ ఇప్పించాలని నిపుణులు వివరిస్తున్నారు. నగరంలో వేల సంఖ్యలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో తమ పిల్లలు ఎక్కడ చదువుతున్నారు అనేది పక్కనపెట్టి.. వారి అభిరుచులను గుర్తించి ప్రోత్సహిస్తే ఆ రంగంలో వారు అద్భుతంగా రాణిస్తారని నిపుణులు వివరిస్తున్నారు.

చదవు ఒక్కటే లక్ష్యం కాదు..

తమ పిల్లలు బాగా చదవాలని, మంచి ర్యాంకులు సాధించాలని ఎక్కువ మంది తల్లిదండ్రులు అనుకుంటారు. కొందరు విద్యార్థులు నృత్యం, ఆట, పాట తదితర అంశాల్లో అద్భుతమైన ప్రతిభ చూపుతారు. వాటిని గుర్తించి ప్రోత్సహిస్తూ ఆ రంగంలో రాణిస్తూనే చదువుల్లోను ముందుంటారని పలువురు నిపుణులు వివరిస్తున్నారు. విద్యార్థులు చాలామంది 90శాతం నుంచి 95శాతం మార్కులు సాధిస్తున్నారు. ఏదోఒక ప్రత్యేకత ఉంటేనే వారికి కలిసొస్తుందనే విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించాల్సి ఉందని నిపుణులు వివరిస్తున్నారు. ముఖాముఖిలకు వెళ్లినప్పుడు ఇతరులకంటే ఏదైనా ఒక ప్రత్యేకత ఉన్న అభ్యర్థులు ఎంపికయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వారు వెల్లడిస్తున్నారు.

ఆటపాటల్లో రాణిస్తూ..

పట్టుమని పదేళ్లు ఉండని పలువురు విద్యార్థులు వేదికపై అనర్గళంగా మాట్లాడే నైపుణ్యాలను సొంతం చేసుకుంటున్నారు. చేతిలో యూజీ, పీజీ డిగ్రీలున్నా రెండునిమిషాల పాటు తడబడకుండా మాట్లాడలేని వారు చాలామంది ఉంటున్నారు. ఇలాంటి సమస్య ప్రస్తుతం పలు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉండదనే చెప్పాలి.

నగరంలోని పలు పాఠశాలలు ఆటలు, పాటలు, నృత్యం, యోగా వంటి అంశాల్లోను శిక్షణ ఇస్తున్నాయి. విద్యార్థుల అభిరుచిని గుర్తించి వారికి ఆయా ఆటల్లో పలు పాఠశాలలు శిక్షణ ఇస్తున్నాయి. బాలికలకు కరాటే వంటి విభాగాల్లో శిక్షణ ఇస్తూ ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నాయి. తమ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు అద్భుతమైన స్థాయికి చేరుకోవాలని యాజమాన్యాలు ఆసక్తి చూపిస్తున్నాయి.



సాంస్కృతిక ప్రదర్శనలో చిన్నారులు

ఇష్టాన్ని గుర్తించండి ఇలా..

- ఇళ్లలో పిల్లలు ఏ ఆటలు ఆడుతున్నారు.. టీవీల్లో ఏ రంగానికి సంబంధించిన వాటిని ఆసక్తిగా వీక్షిస్తున్నారో తల్లిదండ్రులు గుర్తించాలి.
- అందరిలాగే ఆలోచిస్తున్నారా.. విభిన్నంగా కొత్తపంథాలో వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారో చూడాలి.
- ప్రాథమిక పాఠశాలల్లో చదివించేప్పుడే అన్ని ఆటలపై వారికి పూర్తిగా అవగాహన కల్పించాలి. ఏదంటే ఇష్టపడుతున్నారో వాటి వివరాలను సమగ్రంగా అందించాలి. వాటిలోని లోటుపాట్లు ఆ రంగంలోని నిపుణులతో తెలియపరచాలి.
- పిల్లలు చిన్నప్పటినుంచి వారి అభిరుచిని బట్టి కొందరు ఆయా రంగాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. వారిని ఉపాధ్యాయులు గుర్తించి తల్లిదండ్రులకు వివరించాలి.
- విద్యార్థుల్లో సృజనాత్మకత గుర్తించేందుకు వారి వయస్సుని బట్టి రెండు విభాగాలుగా విభజించాలి. 6-12, 12-18 ఏళ్లు.
- మొదటి విభాగం 6-12 ఏళ్ల పిల్లలు. వారు చేసేపనులను లోతుగా పరిశీలించాలి. వాటిని గుర్తిస్తే వారి ఆసక్తి తెలుస్తుంది.
- 12-18 ఏళ్ల విద్యార్థులను రెండో విభాగంగా విభజించవచ్చు. వీరి ఇష్టాలను కొంతవరకు చెప్పుకోగలరు. ఈ వయస్సు వారిలో ఆసక్తి ఉన్న అంశాన్ని ఉపాధ్యాయులు బాగా గుర్తించి చెప్పగలరు.
- ప్రతి పాఠశాలలో ఏడు, పది తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వవికాస తరగతులు మూడు రోజులపాటు నిర్వహించాలి. శిక్షణ తరగతిలో మరీ ఎక్కువమంది ఉండకుండా 30 నుంచి 40 మందిని ఒక బృందంగా ఏర్పాటు చేయాలి. విద్యార్థులతో మాట్లాడించాలి. వారి అభిప్రాయాలను, ఆసక్తినిబట్టి ఈ ప్రశ్నలు వస్తుంటాయి.
- చదవాలని తీవ్ర ఒత్తిడి చేస్తే మిగతారంగాల్లో ఉన్న అభిరుచిని విద్యార్థులు వెల్లడించలేరు.
- ఏం చదివితే ఏఏ ఉద్యోగాలు చేయవచ్చు.. సేవా, రక్షణ తదితర రంగాల్లోకి వెళ్లాలంటే ఏం చేయాలి.. తదితర అన్ని అవకాశాలను వివరిస్తూ విద్యార్థులకు అర్థమయ్యేలా తరగతి గదుల్లో చార్టులు పెట్టాలి.
- ప్రపంచంలో పలు రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్న చాలామందిని వారి తల్లిదండ్రులు సొంతం పరిశీలించి ప్రోత్సహించారు.
- పిల్లల అభిరుచిని గుర్తించడంలో తల్లిదండ్రులు కొన్నిరోజులపాటు కొంత సమయం కేటాయించాలి. పిల్లలు చేసే పనులు, ఆటలు, ఏ పాఠ్యాంశాలకు ప్రాధాన్యమిస్తున్నారు తదితర అన్ని విషయాలను గుర్తించాలి.
- ఇంజినీరింగ్‌లో ఉద్యోగ అవకాశాలున్నాయని ఒత్తిడి చేసి విద్యార్థుల్ని చేర్పించడం.. సరిగ్గా చదవలేదంటూ మందలించడం తదితర పనులు చేస్తుంటారు. ఇలాంటి సంఘటనలే ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి.



ప్రాపర్టీ షోలో స్టాళ్లను పరిశీలిస్తున్న నవీన్‌మిత్తల్ తదితరులు

'ఈనాడు' మెగా ప్రాపర్టీ షో అదుర్స్..!

● సైబర్‌సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభం

● తొలిరోజు సందర్శకుల తాకిడి

మాదాపూర్, న్యూస్‌టుడే : సొంతింటి కల కాసారం చేసుకోవాలనుకొనే వారికి 'ఈనాడు' ప్రాపర్టీ షో ఆహ్వానం పలుకుతోంది. స్థిరాస్తి కొనుగోలు చేసేందుకు వివిధ ప్రాంతాలు తిరగాల్సిన అవసరం లేకుండా నగరంలో పేరొందిన బిల్డర్లు, డెవలపర్లను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి 'ఈనాడు' మెగా ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని వేర్వేరు నగరాల్లో చేపడుతున్న అపార్టుమెంట్లు, విల్లాలు, ప్లాట్లకు సంబంధించిన సమాచారం ఒక్క చోట తెలుసుకొనే అవకాశం ఈ ప్రాపర్టీ షో ద్వారా కల్పిస్తున్నారు. మాదాపూర్‌లోని సైబర్‌సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన 'ఈనాడు' మెగా ప్రాపర్టీ షోను శనివారం రాష్ట్ర పురపాలక శాఖ కార్యదర్శి నవీన్‌మిత్తల్, క్రెడాయ్ తెలంగాణ అధ్యక్షులు రాంరెడ్డి ముఖ్యఅతిథిలుగా విచ్చేసి ప్రారంభించారు. సుమారు 30 నిర్మాణ సంస్థలు ఇక్కడ స్టాళ్లను ఏర్పాటు చేశారు. కొనుగోలుదారులకు తాము చేపడుతున్న నిర్మాణాలకు సంబంధించి అవగాహన కల్పిస్తున్నారు. ఆయా సంస్థలు అభివృద్ధి చేస్తున్న ప్లాట్లు, ఫ్లాట్లు, విల్లాలకు సంబంధించిన సమస్త సమాచారాన్ని ఈ ప్రదర్శన ద్వారా సందర్శకులు తెలుసుకుంటున్నారు.

అనూహ్య స్పందన

మొదటి రోజు ప్రాపర్టీ షోకు సందర్శకులు అధిక సంఖ్యలో తరలిరావడంతో సైబర్‌సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో సందడి వాతావరణం నెలకొంది. పలువురు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి స్థిరాస్తికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ప్రసుత్తం ఫ్లాట్ల ధరలు ఎలా ఉన్నాయి. బిల్డర్లు ఎటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో పరిశీలిస్తూ తదితర విషయాలను తెలుసుంటున్నారు. హైటెక్‌సిటీ, కూకట్‌పల్లి, మణికొండ తదితర ప్రాంతాలతో పాటు వరంగల్, యాదాద్రి ప్రాంతాల్లో చేపడుతున్న వెంచర్లకు సంబంధించి ప్రాజెక్టు నమూనాలను బిల్డర్లు ప్రదర్శించారు. పలు సంస్థలు కొనుగోలు దారులను ఆకర్షించేందుకు ప్రత్యేక డిస్కౌంట్లు సైతం ప్రకటిస్తున్నాయి.

ప్రముఖ సంస్థలు ఎన్నో...

ఈ ప్రదర్శనలో అపర్ణగ్రూప్, ఎస్‌ఎంఆర్ హోల్డింగ్స్, గిరిధారి, మంజీరా, ప్రగతి, వెర్టెక్స్, ఆర్క్, సైబర్‌సిటీ, మాక్‌ప్రాజెక్ట్స్, రాజపుష్ప, స్పేస్‌విజన్‌గ్రూప్, శాంతాశ్రీరాం, ప్రొవిడెంట్, స్వర్ణవిహార్, జనప్రియ, ల్యాండ్‌స్పేస్, చీదెల హౌజింగ్ ప్రైవేట్ లిమిటెడ్, మోడి బిల్డర్స్, శ్రీక, బటర్‌ఫ్లై సిటీ, నేచర్ ఎవెన్యూస్, సాయిబాలాజీ, గ్రీన్‌హోం, సద్గురు, మాతృభూమి, విశ్వధరణి, గేట్‌వే ఇఫ్రా, ఆదిత్య సంస్థలతో పాటు ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ తదితర బ్యాంకులు తమతమ స్టాళ్లను ఏర్పాటు చేసి తాము అందిస్తున్న గృహరుణాల వివరాలపై సందర్శకులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ ప్రదర్శన ఆదివారం సైతం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు కొనసాగుతుంది. ప్రవేశం ఉచితమని నిర్వాహకులు తెలిపారు.



స్టాళ్లలో వివరాలు తెలుసుకుంటున్న సందర్శకులు







సంక్రాంతి దగ్గర పడుతుండటంతో కొత్త పతంగులతో దుకాణాలు కళకళలాడుతున్నాయి. వివిధ రకాల మాంజాలు ఆకట్టుకుంటున్నాయి. చిన్నాపెద్దా ఇప్పటి నుంచే కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు.



బుల్లి చెరక, పతంగితో గిఫ్ట్‌ప్యాక్

ఒక బైక్.. ఇద్దరు దొంగలు... ఆరు చోరీలు!

కార్ల అద్దాలు ధ్వంసం.. అంతర్రాష్ట్ర ముఠా హల్‌చల్ ● నేరస్థుల వివరాలు సేకరించిన పోలీసులు



రాజేంద్రనగర్‌లో కారు అద్దాలు పగులగొట్టిన దృశ్యం

ఈనాడు, హైదరాబాద్

ఒక ద్విచక్ర వాహనంపై రాకపోకలు సాగిస్తూ... ఇద్దరు దొంగలు హైదరాబాద్, సైబరాబాద్‌లో హల్‌చల్ చేస్తున్నారు. మూడు రోజుల్లో ఆరు ప్రాంతాల్లో దర్జాగా దొంగతనాలు చేశారు. రహదారులకు సమీపంలో నిలిపి ఉన్న కార్లను గుర్తించడం, ఎవరికీ అనుమానం రాకుండా వెనుక వైపు అద్దాన్ని ధ్వంసం చేయడం వాహనం తలుపు తీసి అందులోని సంచులు, నగదు, విలువైన వస్తువులు చోరీ చేయడం... ఇదీ వారి శైలి. సాయంత్రం.. రాత్రి వేళల్లోనే చోరీలకు పాల్పడుతున్న వీరిద్దరినీ మధ్య మండలం పోలీసులు కొన్నిచోట్ల సీసీ కెమెరాల్లో చిక్కిన దృశ్యాల ఆధారంగా గుర్తించారు. వీరి ద్విచక్ర వాహనం నంబరును తెలుసుకుని, ఆ చిరునామా ప్రకారం... పక్క రాష్ట్రానికి వెళ్లిన పోలీసులు అక్కడ వారి ఆనుపానులను పరిశీలించి వచ్చారు. మరిన్ని సాక్ష్యాధారాలను సేకరిస్తున్నామని పోలీస్ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఈ నెల 3 నుంచి 5 వరకూ చోరీలు చేశారు. నగదు, విలువైన వస్తువులు, ల్యాప్‌టాప్, మ్యూజిక్ సిస్టమ్‌లనే తీసుకెళ్తున్నారు. ఆయా కార్ల అద్దాలు ధ్వంసం చేసినప్పుడు, తలుపులు తీసినప్పుడు వాటిపై ఉన్న నేరగాళ్ల వేలిముద్రలను పోలీసులు సేకరించి విశ్లేషిస్తున్నారు.

ఇలా చోరీలు.. (జనవరి 3 నుంచి 5 వరకూ)

● తొలి చోరీ ఆబిడ్స్ పోలీస్ ఠాణా పరిధిలో ఈ నెల 3న చేశారు. కారులోని ల్యాప్‌టాప్‌ను తీసుకెళ్లారు. ల్యాప్‌టాప్ సంచిని సమీపంలో రోడ్డుపై పారేసి వెళ్లిపోయారు.

● రెండో దొంగతనం నాంపల్లి పోలీస్ ఠాణా పరిధిలో జరిగింది. వీరిద్దరూ ఓ యువకుడి కారులో సంచిని దొంగిలించారు. అందులో ల్యాప్‌టాప్‌తో పాటు అతడి విద్యార్హత పత్రాలన్నీ ఉన్నాయి. ల్యాప్‌టాప్‌ను తీసుకుని విద్యార్హత పత్రాలను మరో కారులో వేసి పారిపోయారు.

● నెక్లెస్‌రోడ్‌లో నిలిపి ఉంచిన కారులో మూడో చోరీకి పాల్పడ్డారు. కారులోని నగదు, మ్యూజిక్ సిస్టమ్‌ను తీసుకెళ్లారు. తొలుత కారు అద్దం పగలక పోవడంతో బలంగా కొట్టారు. ఆ ధాటికి తలుపు లోపలిభాగం దెబ్బతిన్నది.

● నాలుగో దొంగతనం సైఫాబాద్ పోలీస్ ఠాణా పరిధిలోని బషీర్‌బాగ్‌లో జరిగింది. పార్కింగ్‌లో ఉన్న ఒక కారు వెనుక అద్దాన్ని పగులగొట్టి లోపలి నుంచి తలుపుతీసి ఒక సంచిని తస్కరించారు. అందులో నగదు లేక పోవడంతో సమీపంలో వదిలేసి వెళ్లిపోయారు.

● టి.రామసుబ్బారెడ్డి జేఎన్‌టీయూ సమీపంలో తన కారు నిలిపి, స్నేహితుడిని కలిసి, మాట్లాడేందుకు వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి కారు మధ్యతలుపు పగులగొట్టి అందులోని సంచిని దొంగలు తీసుకున్నారు. అందులో రూ.5 లక్షల నగదు ఉంది.

● రాజేంద్రనగర్ పోలీస్ ఠాణా పరిధిలో రవాణాశాఖలో నిఘా విభాగం అధికారిగా విధులు నిర్వహిస్తున్న అమర్‌నాథ్ తన కారును ఓ ఫంక్షన్ హాల్ దగ్గర నిలపగా... చోరులు అద్దాన్ని ధ్వంసం చేసి సంచిని, మ్యూజిక్ సిస్టమ్‌ను ఎత్తుకెళ్లారు. ఆ సంచిలో రూ.20 లక్షల డీడీలున్నాయి. ఇవి వారికి ఉపయోగపడక పోవడంతో మూసీనది సమీపంలో రోడ్డు పక్కన పారేసి వెళ్లారు. పోలీసులు సంచిని ?1/6/2018 10:10:09 శిథీర్తించి అమర్‌నాథ్‌కు ఇచ్చారు.

మెడిసిన్ సీటు ఇప్పిస్తామని మోసం

నిందితుల కోసం బొల్లారం పోలీసుల గాలింపు

బొల్లారం(అల్వాల్), న్యూస్‌టుడే: మెడిసిన్ కళాశాలలో సీటు ఇప్పిస్తామని మోసం చేసిన నిందితుల కోసం బొల్లారం పోలీసులు గాలిస్తున్నారు. లోతుకుంటలోని జీవీ రెడ్డి కాలనీకి చెందిన వైద్యురాలు బంధువు ఒకరు గతేడాది నీట్ పరీక్ష రాశారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైనట్లు తెలుసుకొన్న కోల్‌కత్తాలోని రావత్‌సింగ్, ఇమాన్షుపటేల్ కర్ణాటకలోని ఓ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తామని ఫోన్‌కు ఎస్‌ఎంఎస్ సమాచారం పంపించారు. దీని ఆధారంగా వారిని ఫోన్‌లో సంప్రదించిన వైద్యురాలు తమ బంధువు కోసం బేరం ఆడి రూ.44లక్షలకు ఒప్పందం చేసుకొన్నారు. అనంతరం తొలివిడతగా రూ.10లక్షలు ఆన్‌లైన్‌లో చెల్లించి మిగతా మొత్తం కోల్‌కత్తా వెళ్లి నిందితులకు నేరుగా నగదు అందించారు. కానీ నిందితులు చెప్పినట్లుగా కర్ణాటక కళాశాలలో సీటు లభించకపోవడంతో మోసపోయామని తెలుసుకొని బొల్లారం పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొన్న పోలీసులు కోల్‌కత్తా వెళ్లారు. అక్కడ నిందితులు కార్యాలయాన్ని ఎత్తివేశారు. దీంతో సీఐడీ అధికారుల సాయాన్ని కోరారు. త్వరలోనే నిందితులను పట్టుకొంటామని సీఐ మహేశ్వర్ తెలిపారు.

విషాదాన్ని మిగిల్చిన నిశ్చితార్థ ఊరేగింపు

నిర్లక్ష్యంగా కత్తి తిప్పడంతో బాలుడి మృతి

రాయదుర్గం, న్యూస్‌టుడే: వివాహ నిశ్చితార్థ ఊరేగింపులో ఓ యువకుడు నిర్లక్ష్యంగా కత్తి తిప్పుతూ చేసిన నృత్యం పదిహేనేళ్ల బాలుడి ప్రాణాలను బలిగొంది. రాయదుర్గం దర్గా హుస్సేన్ షావలిలో ఈ ఘటన జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఎం.రాంబాబు కథనం ప్రకారం.. రాయదుర్గం దర్గా హుస్సేన్ షావలిలో ఒకే బస్తీకి చెందిన వధువు, వరుల పెళ్లి నిశ్చితార్థం శుక్రవారం రాత్రి జరిగింది. వధువుకు సమర్పించే కానుకలు, పూలు, పండ్లతో నిశ్చితార్థ ఊరేగింపు(బరాత్) నిర్వహించారు. ఊరేగింపులో అదే బస్తీకి చెందిన మహ్మద్ హమీద్ కుమారుడు మహ్మద్ జునైద్(19) నిర్లక్ష్యంగా కత్తి తిప్పుతూ పక్కన నిల్చుని చూస్తున్న సయ్యద్ హామెద్(15) మెడపై రెండు సార్లు గాయపరిచాడు. బాధితుడి మెడపై రెండు చోట్ల తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే టోలిచౌకిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి, అక్కడి నుంచి నానల్‌నగర్‌లోని మరో ఆసుపత్రికి తరలించారు. అర్ధరాత్రి దాటాక 2 గంటల సమయంలో బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. దీంతో తల్లి ఖైరున్ బేగం రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. హమీద్ స్థానిక కాకతీయ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. బాలుడి తండ్రి కొంత కాలం క్రితం మరణించాడు. తల్లి ఇళ్లలో పనిచేసి కుటుంబాన్ని పోషిస్తోంది. అతడికి అన్న, ఇద్దరు సోదరీలున్నారు. ఘటనతో బస్తీలో విషాదం నెలకొంది.





ప్రమాదం.. నిరసన

నగరంలోని ఆబిడ్స్‌లో శనివారం ఆర్టీసీ బస్సు ఓ ద్విచక్ర వాహన దారుడిని ఢీకొట్టింది. ఈ ఘటనలో అతనికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు, వాహనదారుడు కలిసి బస్సు ముందు బైఠాయించి, డ్రైవర్ తీరును నిరసించారు. అతనితో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా వాహనాల రాకపోకలకు కాసేపు అంతరాయం కలిగింది.

పండక్కి ప్రత్యేక బస్సులు 2,135

ఈనాడు,హైదరాబాద్



సంక్రాంతికి నగరం నుంచి సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏర్పాట్లు చేసింది. 2,135 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు సంస్థ అధికారి ప్రసాద్ తెలిపారు. ఈ నెల 5 నుంచి ఈ సర్వీసులు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఏపీలోని వివిధ పట్టణాలకు ప్రతిరోజు నడుపుతున్న 530 బస్సులకు ఇవి అదనమని ఆయన చెప్పారు. బీహెచ్ఈఎల్, మియాపూర్, కూకట్‌పల్లి, సీబీఎస్, ఈసీఐఎల్, ఎల్.బి.నగర్ ప్రాంతాల నుంచి ఇవి బయలుదేరతాయి.

50 శాతం అదనం..

ఈ బస్సుల్లో 50 శాతం అదనపు ఛార్జీ వసూలు చేస్తారు. తిరుగు ప్రయాణానికి ఆయా ప్రాంతాల నుంచి సంస్థ ప్రత్యేక బస్సులను నడుపుతుందని అధికారులు వివరించారు.

ఈ ప్రాంతాలకు...

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు తదితర ప్రాంతాలు.

తేదీ	బస్సులు
7న	31
8	87
9	259
10	353
11	463
12	700
13న	136

రిజర్వేషన్ ఇలా...

www.apsrtconline.in వెబ్‌సైట్‌లో.. లేదా అధీకృత ఏజెంట్ వద్ద టిక్కెట్లు రిజర్వు చేసుకోవచ్చు. ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌సుఖ్‌నగర్ బస్సు స్టేషన్లలోని సంస్థ టిక్కెట్ కేంద్రాల్లోనూ రిజర్వేషన్ టిక్కెట్లు పొందే అవకాశం ఉంది.

రాచకొండలో 29 మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ

పదోన్నతులు పొందిన వారికి పోస్టులు

హైదరాబాద్, న్యూస్‌టుడే: రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 29మంది ఇన్‌స్పెక్టర్లకు స్థాన చలనం కలిగిస్తూ కమిషనర్ మహేష్‌భగవత్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న వారితో పాటు ఇటీవల పదోన్నతులు దక్కిన ఇన్‌స్పెక్టర్లకు పోస్టులు ఇచ్చారు. ఎన్‌సీహెచ్ రంగస్వామి మీర్‌పేట పీఎస్ నుంచి సరూర్‌నగర్ ఎస్‌హెచ్‌వో, ఎ.మన్‌మోహన్ సరూర్‌నగర్ పీఎస్ డీఐ నుంచి మీర్‌పేట ఎస్‌హెచ్‌వో, కేవీ విజయ్‌కుమార్ కందుకూర్ పీఎస్ నుంచి సరూర్‌నగర్ డీఐ, ప్రకాష్ ఘట్‌కేసర్ పీఎస్ నుంచి ఎల్‌బీనగర్ ట్రాఫిక్-2, ఎ.వెంకటయ్య మల్కాజిగిరి ట్రాఫిక్ పీఎస్ నుంచి చౌటుప్పల్ పీఎస్, ఎస్.నవీన్‌కుమార్ చౌటుప్పల్ పీఎస్ నుంచి జవహర్‌నగర్ పీఎస్ డీఐ, ఎస్.జానకి రెడ్డి మల్కాజిగిరి పీఎస్ నుంచి ఎల్‌బీనగర్ ట్రాఫిక్-2, పి.అశోక్‌కుమార్ మోతకొండూర్ పీఎస్ నుంచి యాదగిరిగుట్ట ఎస్‌హెచ్‌వో, పి.వెంకటేశ్వర్లు ఎల్‌బీనగర్ ఎస్‌వోటీ నుంచి ఉప్పల్ ఎస్‌హెచ్‌వోగా బదిలీ అయ్యారు. ఎస్.లింగయ్య సీసీఎస్ మల్కాజిగిరికి బదిలీ కాగా ఎం.శ్రీధర్‌రెడ్డి హయత్ నగర్ డీఐ, పి.రఘువీర్ రెడ్డి ఘట్‌కేసర్ ఎస్‌హెచ్‌వో, ఎం.గంగాధర్‌రెడ్డి మల్కాజిగిరి ఎస్‌హెచ్‌వో, ఎం.గోపాల్ చౌటుప్పల్ ట్రాఫిక్ పీఎస్, ఎస్.రాజశేఖర్‌రెడ్డి భువనగిరి ట్రాఫిక్, కె.బీసన్న సీసీఎస్ భువనగిరి, టి.రవికుమార్ ఎల్‌బీనగర్ ఎస్‌వోటీ, ఎ.రాములు కుషాయిగూడ డీఐ, కె.శివశంకర్ భువనగిరి ట్రాఫిక్, ఎన్.శ్రేయ భువనగిరి ఉమెన్ పీఎస్, ఎస్.ప్రదీప్ బాబు టీటీఐ, కాశీ విశ్వనాథ్ ఎల్‌బీనగర్ సీసీఎస్, ఎం.మహేష్ చైతన్యపురి డీఐ, బి.ప్రవీణ్‌కుమార్ మల్కాజిగిరి ట్రాఫిక్, కె.మురళీమోహన్ పహడీషరీఫ్ డీఐ, బి.రాజు సీసీఎస్ ఎల్‌బీనగర్ అటాచ్ టు వనస్థలిపురం, ఎల్.కృష్ణంరాజు సీసీఎస్ ఎల్‌బీనగర్ అటాచ్ టు వనస్థలిపురం, ఎం.మధుసూదన్ మీర్‌పేట డీఐ, కె.సతీశ్ కందుకూర్ పీఎస్ ఎస్‌హెచ్‌వోలుగా బదిలీ అయ్యారు.

సమాచార వాహిని

మార్గదర్శి చిట్టి గ్రూపుల వివరాలివీ

హైదరాబాద్: మార్గదర్శి చిట్‌ఫండ్ దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న చిట్టి గ్రూపుల వివరాలు ఇలా ఉన్నాయి. అదనపు సమాచారం కోసం సి.వి.ఎం. శర్మ, బ్రాంచ్ మేనేజరు, దిల్‌సుఖ్‌నగర్‌ను సంప్రదించవచ్చు. ఫోన్ నెంబర్లు: 040-23449320/21 మొబైల్ నెంబర్లు: 8008771496, 8106022777

చిట్టి గ్రూపు	నెలలు	నెలసరి చిట్టి	చిట్టి విలువ
TT VV D	30	2,00,000	60,00,000
LT V D	50	1,00,000	50,00,000
LT D D	50	50,000	25,00,000
LT C D	50	30,000	15,00,000
LT X D	50	20,000	10,00,000
LT T D	50	10,000	5,00,000
LT S D	50	6,000	3,00,000
FT N D	40	12,500	5,00,000
FT U D	40	7,500	3,00,000
FT B D	40	5,000	2,00,000
FT W D	40	2,500	1,00,000
TT X D	30	20,000	6,00,000
TT T D	30	10,000	3,00,000
TT B D	30	5,000	1,50,000

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	86–00	86–00
రిటైల్	108–00	106–00
డ్రెస్డ్	157–00	154–00
స్కిన్‌లెస్	178–00	180–00

వెన్‌కాబ్: 9849219870
సుగుణ: 9346589121

మహిళను వేధించిన బాలురకు కౌన్సెలింగ్

హైదరాబాద్, న్యూస్‌టుడే: ఓ మహిళను వెకిలి చేష్టలు, ద్వంద్వార్థాలతో ఇబ్బంది పెడుతున్న నలుగురు బాలురలను షీ బృందం పోలీసులు పట్టుకున్నారు. శనివారం నెక్లెస్‌రోడ్డులోని సంజీవయ్య పార్కు దగ్గర మహిళతో ఆసిఫ్‌నగర్‌కు చెందిన బాలురు అసభ్యంగా వ్యవహరిస్తున్నారు. మఫ్టీలో ఉన్న షీ బృందం పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు. మరోసారి వేధింపులకు పాల్పడితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించి పంపించారు.

పెళ్లి చేసుకోమని యువకుడి వేధింపులు

షీ బృందాన్ని ఆశ్రయించిన యువతి



ముస్తఫాఖాన్

హైదరాబాద్, న్యూస్‌టుడే: ఫేస్‌బుక్‌లో పరిచయమైన యువతిని పెళ్లి పేరిట వేధిస్తూ చంపుతానని బెదిరిస్తున్న యువకుడిని షీ టీం పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం అదనపు కమిషనర్(క్రైం) స్వాతిలక్రా వెల్లడించిన వివరాల ప్రకారం తలాబ్‌కట్టాకు చెందిన ముస్తఫాఖాన్ స్థానికంగా కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాడు. ఫేస్‌బుక్‌లో కొంతకాలం కిందట ఓ యువతికి ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపించాడు. అమ్మాయి కూడా స్వీకరించింది. చాటింగ్ చేస్తూ స్నేహాన్ని కొనసాగించారు. గోల్కొండ వద్ద కలవాలని చెప్పడంతో యువతి అక్కడికి వెళ్లింది. పెళ్లి చేసుకోవాలని ఆమెను కోరడంతో తనకు నిశ్చితార్థం అయ్యిందని చెప్పింది. అయినా వినిపించుకోకుండా ఫేస్‌బుక్‌లో పాత చిత్రాలు, అసభ్యసందేశాలతో కూడిన సందేశాలు పంపడమే కాకుండా చంపేస్తానని బెదిరిస్తున్నాడని షీ టీం పోలీసులకు ఫిర్యాదు చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టి ముస్తఫాఖాన్‌ను అరెస్ట్ చేసి లంగర్‌హౌజ్ పోలీసులకు అప్పగించారు.

హస్త కళలకు ఆపన్న హస్తం

కళాకారులకు ప్రత్యేక శిక్షణ

క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ప్రత్యేక కృషి



ఈనాడు డిజిటల్, హైదరాబాద్

ఏదైనా ఒక ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలు తెలియాలంటే అక్కడి కళల గురించి తెలియాలి. అందులో ముఖ్యంగా హస్తకళలు నిజమైన సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. అలాంటి కళల కాణాచి తెలంగాణ రాష్ట్రం. బంజారా నీడిల్ వర్క్స్, కాంస్య, లోహ, రాతి, బిద్రి, డోక్రా, నిర్మల్ కొయ్య బొమ్మల ఉనికి ప్రశ్నార్థకమయ్యే పరిస్థితి తలెత్తుతోంది. భవిష్యత్తు అంతా ఇక ఆటోమేషన్‌దే అని అంటున్న ఈ తరుణంలో వీటిని కాపాడేది ఎవరు..? వాటినే నమ్ముకుని జీవిస్తున్న బడుగు జీవుల కడుపు నిండేది ఎలా..? ప్రభుత్వం మాత్రమే ఎంతవరకని వీరిని కాపాడుతుంది అని భావించిన ఓ స్వచ్ఛంద సంస్థ వీరిని ఆదుకునేందుకు సిద్ధమైంది.. పరిస్థితులతోపాటు మనమూ మారాలంటూ చేతివృత్తుల్లోని వారికి నూతన పాఠాలు నేర్పిస్తూ కళాకారుల కడుపు నింపుతోంది. వారు తయారు చేసిన వస్తువులను అమ్ముకునే వెసులుబాటు కల్పిస్తూ ఓ కల్పతరువుగా నిలుస్తోంది.."క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ" స్వచ్ఛంద సంస్థ.

రెండు చోట్ల సేవలు..

ఉమ్మడి రాష్ట్రంలో క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌గా 1987లో ఏర్పడింది ఈ ప్రభుత్వేతర సంస్థ. రాష్ట్రం విడిపోయిన తర్వాత విడిపోయి అటు ఆంధ్రప్రదేశ్‌లో ఇటు తెలంగాణలో రెండుచోట్ల తమ సేవలు అందిస్తోంది. కమలాదేవి చటోపాధ్యాయ ఈ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. ఇది వరల్డ్ క్రాఫ్ట్స్ కౌన్సిల్‌కు అనుబంధంగా పనిచేస్తోంది. మరుగున పడుతున్న హస్తకళలకు కొత్త ఊపిరిలూదడానికి పనిచేస్తోంది. బంజారా నీడిల్ వర్క్స్, గద్వాల, ఇత్తడి, కలంకారీ, కొండపల్లి, పుట్టపాక, సిల్వర్ పిలిగ్రీ, లెదర్ పప్పెట్, ఏటికొప్పాక, బిద్రి వస్తువుల ఉత్పత్తిని పెంచి వాటి మార్కెటింగ్ కోసం ఇది పనిచేస్తోంది. తద్వారా హస్తకళలపై ఆధారపడిన కుటుంబాలకు ఆపన్న హస్తం అందిస్తోంది. కేవలం తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న హస్తకళాకారుల ఉత్పత్తులు అమ్ముకోవడానికి సంవత్సరంలో మూడు సార్లు వేదికలను ఏర్పాటు చేస్తోంది.





విక్రయానికి ఉంచిన వివిధ రకాల హస్తకళా వస్తువులు

హస్తకళల సుస్థిరాభివృద్ధే లక్ష్యం

ఒక సంప్రదాయంగా వస్తున్న హస్తకళలను కాపాడుకోవడంతోపాటు సుస్థిరాభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ఈ స్వచ్ఛంద సంస్థ పనిచేస్తోంది. అంతేకాదు ఒక మూస ధోరణిలో కళాకారులు తమ చిత్రాలను కానీ కళాఖండాలను రూపొందించకుండా జాగ్రత్తలు తీసుకుంటుంది. హస్తకళల్లో నూతన మెలకువలను ఇక్కడి కళాకారులను నేర్పించడానికి దిల్లీ, తదితర రాష్ట్రాల నుంచి నైపుణ్యం గల వారితో శిక్షణ కూడా ఇప్పిస్తున్నారు. ఇందుకోసం వారి నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకపోవడం గమనార్హం. అంతేకాదు వీరిలో వ్యవస్థాపక నైపుణ్యాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తోంది. శిక్షణ అనంతరం కళాకారులు తయారు చేసిన వస్తువులను అమ్ముకోవడానికి ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేయడం విశేషం.

మేమే వేదికలు ఏర్పాటు చేస్తాం

– శ్రీలత, సీసీటీ సభ్యురాలు



ఏడాదిలో మూడు సార్లు నగరంలో వేదికలు ఏర్పాటు చేస్తాం. జనవరి, జులై నెలల్లో ఆకృతి వస్త్ర పేరుతో ఎన్‌కన్వెన్షన్ కేంద్రంలో, జులైలో అమీర్‌పేట కమ్మసంఘంలో వేదికలు ఉంటాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని హస్తకళాకారులతోపాటు దేశంలోని ఇతర రాష్ట్రాల్లోని వారిని పిలుస్తాం. ఇందుకోసం ఆ రాష్ట్రంలో ఉన్న మా అనుబంధ సంస్థను సంప్రదిస్తాం. అలా ఇక్కడికి వచ్చిన వారికి సుమారు 100 స్టాళ్లను ఏర్పాటు చేస్తాం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వారి నుంచి స్టాళ్ల కోసం ఎటువంటి ఛార్జీలు వసూలు చేయం.



ప్రారంభోత్సవంలో విజయ్ దేవరకొండ, అనుఇమాన్యుయేల్

కేఎల్ఎం ఫ్యాషన్‌మాల్ ప్రారంభం

మలక్‌పేట: నాకు చీరలంటే చాలా ఇష్టం.. సినిమా రంగంలో ఉండడంతోనే ఫ్యాషన్ దుస్తులు ధరిస్తున్నాను. ఇంట్లో, పండగలు, ఇతర వేడుకలకు చీరలను కడతానని సినీ నటి అను ఇమాన్యుయేల్ చెప్పారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని నూతనంగా ఏర్పాటు చేసిన కేఎల్ఎం ఫ్యాషన్ మాల్‌ను శనివారం సినీ నటుడు విజయ్ దేవరకొండతో కలిసి ఆమె ప్రారంభించారు. నిర్వాహకులు మాట్లాడుతూరెండు లక్షల డిజైన్లు అందుబాటులోఉన్నాయని తెలిపారు.



గురువులను సత్కరిస్తున్న స్వామిగౌడ్, నాయిని నరసింహారెడ్డి తదితరులు

కళలను పాఠ్యాంశంగా చేర్చాలి: స్వామిగౌడ్

రవీంద్రభారతి, న్యూస్‌టుడే: తెలుగును నిర్బంధంగా అమలు చేస్తున్నట్లే సంగీతం, నృత్యం వంటి కళలను పాఠ్యాంశంగా చేర్చాల్సిన అవసరం ఉందని శాసనమండలి ఛైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నృత్యాంజలి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శనివారం రవీంద్రభారతి వేదికపై 'జాతీయ స్థాయి శాస్త్రీయ నృత్య సమ్మేళనం' నిర్వహించారు. వంద మంది నృత్య కళాకారులతో ఆవిష్కరించిన వివిధ నృత్యాంశాలు ప్రేక్షకులను కనువిందు చేశాయి. అభినందన సభలో స్వామిగౌడ్ ప్రసంగం చేస్తూ.. నవతరం పిల్లలకు మనదైన సంస్కృతి, సంప్రదాయాలతోపాటు కళలపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. హోం శాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డి మాట్లాడుతూ.. మనమేంటో మన సంప్రదాయ కళలు ఆవిష్కరిస్తాయన్నారు. ప్రముఖ నర్తకీ, నాట్యగురువు డా. కె. శోభానాయుడు, సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య మాట్లాడుతూ.. మనం మనంగా బతకాలంటే కళలు అవసరమన్నారు. సంస్థ కన్వీనర్ మయూరి రాధ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాట్యగురువులను అతిథులు సత్కరించారు.

బైక్ అంబులెన్స్‌ల కోసం ఇంటర్వ్యూలు 9న

నాంపల్లి: జి.వి.కె.ఇ.ఎం.ఆర్.ఐ.-108 అత్యవసర వైద్య సేవలు సంస్థలో బైక్ అంబులెన్స్‌లలో పనిచేసేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ భూమా నాగేందర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీఎస్సీ లైఫ్ సైన్స్/ బీఎస్సీ నర్సింగ్ కోర్సులు పూర్తిచేసిన 22-30 ఏళ్లమధ్యగల పురుషులు అర్హులని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 9న నగరంలోని కింగ్‌కోఠి డిస్ట్రిక్ట్ ఆసుపత్రిలోని జి.వి.కె.ఇ.ఎం.ఆర్.ఐ-108 కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు. వివరాలకు 9100799259 నంబరులో సంప్రదించాలి.

సంప్రదాయ నృత్యం.. సమ్మోహనం

మాదాపూర్: శిల్పారామంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కళాప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. రాధారాణి శిష్య బృందం చూడ ముచ్చటైన భరత నాట్య ప్రదర్శనలో కళాప్రియులకు కనుల విందు చేశారు. వారు ప్రదర్శించిన నృత్యాంశాలు ఆద్యంతం చూడముచ్చటగా కొనసాగాయి.

అన్నమయ్యపురంలో.... మాదాపూర్‌లోని అన్నమయ్య పురంలో శనివారం నిర్వహించిన అన్నమయ్య నృత్యార్చన నయనానందకరంగా సాగింది. దివ్యశివనారాయణ శిష్య బృందం భరతనాట్యంతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. చూడముచ్చటైన నృత్యాభియనంతో సాగిన ఈ ప్రదర్శనలు అలరించాయి.



అన్నమయ్యపురంలో కళాకారుల నృత్య ప్రదర్శన

విద్యుత్తే.. భవిష్యత్తు

కరెంటు కారు.. బ్యాటరీ సైకిల్ ● హైటెక్స్‌లో ఆకట్టుకుంటున్న ఎక్స్‌పో

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: విద్యుత్తు వాహనాల, పునరుత్పాదక ఇంధనాల ఎక్స్‌పో శనివారం హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగింది. విద్యుత్తు, పవన విద్యుత్తు, సౌర ఫలకాలతో పనిచేసే వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శించారు. మహీంద్ర, లోహియా, ఎస్ఎంఈవీ, ఐఈఎస్ఏ, ఎన్ఐఆర్‌డీ తదితర సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శించి ఆకట్టుకున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహికులు ఎక్స్‌పోకు తరలివచ్చి తిలకించారు. బ్యాటరీతో నడిచే సైకిల్, కారు, ఆటో తదితర వాహనాలు చేసేందుకు ఔత్సాహికులు ఆసక్తి చూపారు. వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. కొంత మంది ఉత్పత్తిదారులతో ఒప్పందం చేసుకోవడానికి ముందుకొచ్చారు. ఈ నేపథ్యంలో విద్యుత్తు వాహనాలపై ప్రత్యేక కథనం.

విద్యుత్తు వాహనాల అవసరమేంటి...

రానున్న కాలంలో విద్యుత్తు వాహనాలదే హవా. పెట్రోలు బంకుల స్థానంలో వచ్చే పదేళ్లలో వాహనాలకు ఛార్జింగ్ చేసే స్టేషన్లు రానున్నాయి. 2030 నాటికి భారత్ డీజిల్, పెట్రోలు వాహనాలకు స్వస్తి చెప్పాలని నిర్ణయించి ఆ దిశగా సాగుతోంది. ఇప్పటికే మహానగరాల్లో వాహనాల రద్దీ పెరిగి వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరింది. దిల్లీలో ఎంత తీవ్రంగా ఉందో తెలిసిందే. రానున్న రోజుల్లో వాహనాల సంఖ్య రెండింతలయ్యే అవకాశం ఉంది. దేశ ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుండటంతో వాహనాల సంఖ్య అంతకంతకు పెరుగుతూ.. వాహనాలకు అవసరమైన ఇంధన దిగుమతి దేశానికి భారంగా మారుతోంది. మనం పెట్రోలును గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిందే. ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థపై భారం పడుతోంది. విద్యుత్తు, పునరుత్పాదక ఇంధనాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





హబ్ మోటార్

దీనిని ద్విచక్ర విద్యుత్తు వాహనం కోసం రూపొందించారు. రెండు కిలో వాట్ల బ్యాటరీని ఒక సారి ఛార్జింగ్ చేస్తే 100 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుంది. దాదాపు ఐదేళ్ల వరకు నిరంతరాయంగా పనిచేస్తుంది. అనంతరం బ్యాటరీని మార్చుకోవాల్సి ఉంటుంది.

స్మార్ట్ సైకిల్

ఈ సైకిల్ బ్యాటరీతో పనిచేస్తుంది. దీనిలో జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ ఉంటుంది. సెల్‌ఫోన్ ఛార్జింగ్, ఎన్ని కిలోమీటర్లు ప్రయాణించాం, బ్యాటరీ ఎంత మిగిలి ఉంది తదితర వివరాలు చూపే డిస్‌ప్లే ఏర్పాటు ఉంది. రెండు గంటలు ఛార్జ్ చేస్తే 60 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. గంటకు 25 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. లాక్ చేసుకొనే సౌకర్యం ఉంది. దీనికి కిలో మీటరుకు 7 పైసలు ఖర్చవుతుంది.

పరిశ్రమలకు త్రిశూల్



దీనిని పరిశ్రమల్లో కొద్ది పాటి దూరం ప్రయాణించడానికి వినియోగిస్తారు. ఒక్క సారి ఛార్జింగ్ చేస్తే 30 కిలో మీటర్లు ప్రయాణించవచ్చు. గంటకు 5 కిలో మీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. 75 కేజీల బరువును మోయగలదు.



గాలిమరతో వెలుగులు

ఈ గాలి మర సామర్థ్యం 500 వాట్లు. ఇది సెకనుకు 2.5 మీటర్ల గాలి వీచినా విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. ఇంటి పైకప్పు మీద అమర్చాలి. ఈ గాలిమర ఉత్పత్తి చేసే విద్యుత్తుతో ఇంట్లోని ఏసీ, టీవీ, ఫ్యాన్ తదితర గృహోపకరణాలు పని చేస్తాయి. నిర్వహణ ఖర్చు ఉండదు.

భారత్ అభివృద్ధి చెందుతోంది



భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. పునరుత్పాదక వనరుల వినియోగంలో మంచి ప్రగతిలో ఉంది. 2030 నాటికి భారత్ డీజిల్, పెట్రో వాహనాలను తగ్గించాలని లక్ష్యం పెట్టుకుంది. అందుకు అనుగుణంగా దేశీయ పారిశ్రామిక, ఔత్సాహిక సంస్థలను ప్రోత్సహించాలి. ఇక్కడ ఇంకా కొన్ని ప్రదర్శనలు, గదులు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

– క్రేస్టన్ మైకెల్‌సన్, జర్మనీ

అన్ని దేశాలు సిద్ధం కావాలి

– మినోర్ యమమోటు, జపాన్



ఇది యువ పారిశ్రామిక వేత్తలకు ఎంతో ఉపయోగకరం. మేము కొన్ని సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవడానికి నిర్ణయించుకున్నాం. రాబోయే కొన్నేళ్లలో విద్యుత్తు వాహనాల శకం ప్రారంభమవుతుంది. దానికి అన్ని దేశాలు సిద్ధంగా ఉండాలి.

70 స్టాళ్లలో ఎవరెక్స్ ప్రదర్శన ప్రారంభం

మాదాపూర్, న్యూస్‌టుడే: మాదాపూర్‌లోని హైటెక్స్‌లో 'ఎవరెక్స్ 2018' పేరిట ఏర్పాటు చేసిన విద్యుత్తు వాహనాల, పునరుత్పాదక ఇంధన వనరుల ప్రదర్శన శనివారం ప్రారంభమైంది. ఎకో షూర్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో పలు విద్యుత్తు వాహనాల తయారీ సంస్థలు రూపొందించిన సరికొత్త వాహనాలను ప్రదర్శించారు. వాయు, శబ్దకాలుష్యం నివారించేందుకు దోహదపడే వాహనాల ప్రదర్శన ఆకట్టుకుంది. సౌర విద్యుత్తు ఉపకరణాలను ప్రదర్శించారు. సుమారు 70 స్టాళ్లలో వివిధ ఉత్పత్తులను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు కె. ఎస్. మూర్తి అన్నారు. దక్షిణ భారతంలో మొదటిసారి ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజల్లోకి: పెద్దిరెడ్డి

హిమాయత్‌నగర్: ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ సమాయత్తమవుతోందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి చెప్పారు. శుక్రవారం తెదేపా జిల్లా కార్యాలయంలో నగర అధ్యక్షుడు ఎంఎన్ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వనం రమేష్‌తో కలిసి ఆయన మాట్లాడారు. తెరాస ప్రభుత్వం గత బల్దియా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో ఒక్క శాతమూ అమలు చేయలేదన్నారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు ఈనెల 18 నుంచి 70 రోజుల పాటు గడపగడపకు తెలుగుదేశం పేరుతో కార్యక్రమాలు చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా చురుగ్గా పనిచేసే వారిని నియోజకవర్గ బాధ్యులుగా నియమించబోతున్నట్లు వెల్లడించారు. జిల్లా కమిటీని కూడా మార్చి 29 తర్వాతే ప్రకటిస్తామన్నారు. తెరాసతో పొత్తు ప్రస్తావనే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూ అదే పార్టీతో ఎలా కలిసి పనిచేస్తామన్నారు. బద్రీనాథ్‌యాదవ్, ముఖ్తార్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



ఈ చిత్రంలో తెలుగుదనం ఉట్టిపడుతోంది కదూ. తెలుగు భాష ఔన్నత్యాన్ని, విద్య ఆవశ్యకతను ఇలా బొమ్మల రూపంలో చాటిచెప్పారు. మాదాపూర్‌లోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న క్రాఫ్ట్‌మేళాలో విశాఖ జిల్లా ఏటికొప్పాకకు చెందిన బ్రహ్మాజీ ఈ చిత్రానికి ప్రాణం పోశారు.

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 5, 2018 విజేతలు

1. ఈ. స్రవంతి, మంచిర్యాల; 2. కల్పన. భూపాలపల్లి; 3. జి. రుచిత, కోతిరాంపూర్, కరీంనగర్; 4. ప్రియాంక, తలమడుగు, ఆదిలాబాద్; 5. టి. అశ్విని, ఛత్రినాక, హైదరాబాద్; 6. పి. సబిత, రామాంతపూర్, హైదరాబాద్, 7. ఎం. భువనేశ్వరి, అంబర్‌పేట్, హైదరాబాద్, 8. జె. దుర్గాభవాని, గోదావరిఖని; 9. టి. వనజాత, నకిరేకల్, నల్గొండ; 10. శారదారాణి, ఖమ్మం. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.

ఓటు బ్యాంకు రాజకీయాలతోనే ముస్లిం మహిళలకు అన్యాయం: దత్తాత్రేయ

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం: కిషన్‌రెడ్డి



మాట్లాడుతున్న దత్తాత్రేయ, చిత్రంలో కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావు

గన్‌ఫౌండ్రి, న్యూస్‌టుడే: ఓటు బ్యాంకు రాజకీయాలతోనే ముస్లిం మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ బండారు దత్తాత్రేయ అన్నారు. ముమ్మారు తలాక్ బిల్లుకు రాజ్యసభలో ఆటంకం కలిగించడమే దీనికి నిదర్శనమన్నారు. శనివారం భాజపా న్యాయ విభాగం రాష్ట్ర సమావేశాన్ని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూసేకరణ వల్ల పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, న్యాయవాదులు వారి పక్షాన నిలబడాలని కోరారు. భాజపా శాసనసభాపక్ష నేత జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని దుయ్యబట్టారు. అప్రకటిత ఎమర్జెన్సీ సాగుతోందని, తెలంగాణలో కొనసాగుతున్న నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా న్యాయవాదులు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. భాజపా శాసన మండలి పక్ష నేత ఎన్.రాంచందర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు విభజన రాష్ట్ర ప్రభుత్వానికి ఇష్టం లేదని, భాజపాను రాజకీయంగా విమర్శలపాల్జేసేందుకే జాప్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. హడావిడిగా ఏర్పాటు చేసిన 31 జిల్లాల వల్ల న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, 31 జిల్లాల్లో కోర్టుల ప్రాంగణాలు నిర్మించి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సంక్షేమానికి రూ.వంద కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ ఒక్క రూపాయి కూడా వినియోగించలేదని విమర్శించారు. భాజపా న్యాయ విభాగం రాష్ట్ర కన్వీనర్ రవీందర్ విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్.ఇంద్రసేనారెడ్డి, భాజపా రాష్ట్ర న్యాయ వ్యవహారాల కమిటీ కన్వీనర్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



నష్టాలు పోతేనే... కష్టాలు తొలగేది!

ఎన్ని ప్రణాళికలు వేసినా ప్రయోజనమేదీ? ● నగరంలో తగ్గని నీటి సరఫరా నష్టాలు

ఈనాడు, హైదరాబాద్

జలమండలి ఎన్ని ప్రణాళికలు వేస్తున్నా సరే... నీటి సరఫరా నష్టాలను అరికట్టడంలో విఫలమవుతోంది. కొన్నేళ్లుగా సరఫరా నష్టాలు 40 శాతం ఉన్నా సరే పకడ్బందీగా దృష్టి సారించడం లేదు. ఇప్పుడిప్పుడు కొంత కార్యాచరణ కనిపిస్తున్నా... పరిస్థితిలో పెద్ద తేడా వచ్చే సూచనలు కనిపించడం లేదు. ప్రస్తుతం రోజూ 430 మిలియన్ గ్యాలన్ల నీటి సరఫరా జరుగుతోంది. ఇందులో 172 ఎంజీడీలు నీటికి అసలు లెక్కలే ఉండటం లేదు. అంటే దాదాపు రూ. 40 కోట్లు వరకు నెలకు జలమండలికి నష్టం వాటిల్లుతోంది. ఈ నష్టాలను అరికట్ట గలిగితే ఆ మేరకు జలమండలి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ఆ దిశగా పకడ్బందీ చర్యలు తీసుకునేందుకు జలమండలికి నిధుల సమస్య వెంటాడుతోంది. దీంతో అధికారుల చేతులు కట్టేసినట్లైంది. ప్రస్తుతం నగర వ్యాప్తంగా 1,500 కిలోమీటర్ల మేర పాత లైన్లు ఉన్నాయి. వీటిని మార్చాలంటే దాదాపు రూ.2 వేల కోట్లు అవసరం ఉంది. ఇక పకడ్బందీ మీటరింగ్, బిల్లుల వసూళ్లలో పక్కాగా వ్యవహరించాలి. పాతబస్తీ పరిధిలోకి వచ్చే డివిజన్ 1 నుంచి 4 వరకు బకాయిలు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని సెక్షన్లలో 70 శాతం వరకు నష్టాలు ఉంటున్నాయి. వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.

దిల్లీ తర్వాత మనమే...

దేశ రాజధాని దిల్లీ తర్వాత నీటి సరఫరా నష్టాల్లో బెంగళూరుతో హైదరాబాద్ పోటీ పడుతోంది. ఎన్నో వ్యయ ప్రయాసలు... ఎంతో ఖర్చుతో నగరానికి తరలిస్తున్న నీరు... ఇంటింటికీ చేరే సమయంలో ఎటు పోతోందో తెలియడం లేదు. మెట్రో నగరాలతో పోలిస్తే దిల్లీ తర్వాత అదే స్థాయిలో సరఫరా నష్టాలు నగరంలో ఉంటున్నాయి. ఒక మిలియన్ గ్యాలన్ల నీటితో దాదాపు 20 వేల మంది దాహార్తిని తీర్చవచ్చు. నగరంలో రోజూ లెక్కలు లేకుండా ఎక్కడకు పోతోందో తెలియని జీవ జలం సుమారు 172 మిలియన్ గ్యాలన్లు. ఆ నీటిని ఒడిసి పడితే మరో 32 లక్షల మంది దాహార్తిని తీర్చే అవకాశం ఉంది. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం సరఫరా నష్టాలు 10 శాతానికి మించ కూడదు. నగరంలో అవి 40 శాతం వరకు ఉన్నాయి. దిల్లీలో 45-48 శాతం వరకు నమోదవుతున్నాయి. పట్టించుకోకుండా వదిలేస్తే దిల్లీని మించి పోయే పరిస్థితి ఉందని అంటున్నారు. నష్టాలు వచ్చేందుకు లీకేజీలు అదేస్థాయిలో అక్రమ కనెక్షన్లు కారణమని అధికారులు చెబుతున్నారు. ప్రజల్లో అవగాహన పెంచడం వల్ల అక్రమ నల్లాలను నివారించే అవకాశం ఉంది. జలమండలి సరఫరా చేస్తున్న నీటితో 80 లక్షల మంది వరకు దాహార్తి తీర్చుకుంటున్నారు.

నానాటికీ పెరుగుతున్న విద్యుత్తు ఖర్చు

విద్యుత్తు బకాయి గుదిబండ

మరోవైపు విద్యుత్తు బకాయిలు ఏ నెలకానెల పెరుగుతున్నాయి. గడచిన డిసెంబరుకు రూ.82 కోట్లు వచ్చాయి. నవంబరు కంటే ఇది దాదాపు రూ.3 కోట్లు అదనం. ఆదాయంలో మూడొంతులు విద్యుత్తు కోసమే ఖర్చు చేస్తున్నారు. ఈ దశలో సరఫరా నష్టాలు 20 శాతానికి పరిమితం చేయగలిగితే మరో రూ.20 కోట్లు వరకు అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉంది. కొత్త పథకాలు చేపట్టేందుకు కొంత వెసులుబాటు ఏర్పడుతుంది. ఎండీగా దానకిషోర్ బాధ్యతలు చేపట్టాక కొత్త ప్రణాళికలతో ముందుకు వస్తున్నారు. అన్ని రిజర్వాయర్ల దగ్గర ఫ్లో మీటర్లు ఏర్పాటు చేశారు. ఏ రిజర్వాయర్‌కు ఎన్ని నీళ్లు వస్తున్నాయి... ఎంత సరఫరా చేస్తున్నారో గుర్తిస్తున్నారు. ప్రతి నల్లాకు మీటరు తప్పనిసరి చేశారు. అక్రమ నల్లాలు అరికట్టడానికి క్షేత్రస్థాయిలో ఇంకా దృష్టి సారించాలి. కొందరు సిబ్బంది చేతివాటం వల్ల అక్రమ నల్లాలు పెరుగుతున్నాయనేది బహిరంగ రహస్యం. లీకేజీలు అరికట్టడంతో అక్రమ నల్లాల నివారణకు పక్కా ప్రణాళిక అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణులు చెబుతున్నారు.

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో

మంచి వక్తగా మారండి!

Become a Dynamic Speaker

చక్కటి హావ భావాలతో, భావ వ్యక్తీకరణతో వేదికపైనుండి మాట్లాడే ధైర్యం, నిముషాలలో అందరినీ ఆకట్టుకోగలిగే నేర్పు, నైపుణ్యం సంపాదించాలనుకుంటే రెండు రోజుల ప్రాక్టికల్ పబ్లిక్ స్పీకింగ్ కోర్సులో శిక్షణ పొంది మంచి వక్తగా, బెస్ట్ కమ్యూనికేటర్‌గా మారి అందరి మన్ననలను పొందండి.

మీరు ఉత్తమ మేనేజర్‌గా, ఎంటర్‌ప్రెన్యూర్‌గా, టీం లీడర్‌గా, ఆఫీసర్‌గా, లాయర్‌గా, డాక్టర్‌గా, విద్యార్థిగా, యూనియన్ లీడర్‌గా, కార్పొరేటర్‌గా, వాలంటరీ ఆర్గనైజేషన్ లీడర్‌గా ఉన్నతస్థాయికి ఎదగడానికి ఈ పబ్లిక్ స్పీకింగ్ కోర్స్ చాలా ఉపయోగపడుతుంది.

ఈ శిక్షణలో అభ్యర్థిని నేరుగా వేదికపైన మాట్లాడించి పొరపాట్లను సరిదిద్దుతాం. మీరు అత్యుత్తమ వక్తలుగా మారటానికి ఈ వర్క్‌షాప్‌నకు హాజరు కండి. శిక్షణ తెలుగు, ఇంగ్లిషు మాధ్యమంలో ఉంటుంది. అభ్యర్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వబడతాయి.

శిక్షణ స్థలం : ఈనాడు కాంపౌండ్, సోమాజీగూడ, ఆర్టీఏ ఆఫీసు ఎదురుగా, హైదరాబాద్.

ఫీజు : రూ. 6000/- (బ్యాచ్‌కు 30 మంది)

శిక్షణ కాలం: జనవరి 20, 21 తేదీలు (2 రోజులు)

సమయం: ఉదయం పది నుండి సాయంత్రం ఆరు గంటల వరకు. వివరాలకు 9100024089, 8008551049 నంబర్లలో సంప్రదించగలరు.

గమనిక: ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 56263579 కు SMS చేయండి. ఉదా: HYD2 PUBLIC SPEAKING B.SRINIVAS

Online payments: http://crm.eenadu.net/vk

ఎదురు చూపులు... పని దొరికితేనే నిండేది కడుపులు



వీరంతా వివిధ జిల్లాల నుంచి నగరానికి వలస వచ్చిన వారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఉదయాన్నే నాంపల్లిలో ఓ చోట వేచి చూస్తున్నారు. అవసరమైన వారు ఎవరైనా వివిధ పనులు చేసేందుకు రోజువారీ కూలీలుగా వీరిని మాట్లాడుకుని తీసుకెళ్తుంటారు.

వడ్డెర్ల ఆర్థికాభివృద్ధికి చేయూతనందిస్తాం: మంత్రి హరీశ్‌రావు

బషీర్‌బాగ్: అన్ని రంగాల్లో వెనకబడిన వడ్డెర కులస్థుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత ఇస్తుందని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి టి.హరీశ్‌రావు చెప్పారు. శనివారం బషీర్‌బాగ్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర్ల లక్ష్య సాధన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ వడ్డెర కులస్థులకు యాంత్రీకరణ వల్ల ఉపాధి కరవైందని, కుల వృత్తి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వడ్డెర కులస్థులకు గనుల కేటాయింపు, నామినేషన్ పద్ధతిలో పనులు ఇప్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అదే విధంగా క్రషర్లకు విద్యుత్, పెట్టుబడి సబ్సిడీ ఇచ్చేందుకు కృషి చేస్తామని తెలియచేశారు. కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, తెరాస శాసనమండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, రాష్ట్ర ఆర్థిక కమిషన్ ఛైర్మన్ రాజేశంగౌడ్, తెలంగాణ రాష్ట్ర వడ్డెర్ల లక్ష్య సాధన కన్వీనర్ జె.రాములు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హరీశ్‌రావు

జీహెచ్‌ఎంసీ ఉద్యోగినంటూ డబ్బుతో పరారీ

కూకట్‌పల్లి: జీహెచ్‌ఎంసీ ఉద్యోగినని ఆస్తి పన్ను చెల్లించాలంటూ డబ్బు తీసుకొని ఓ దుండగుడు ఉడాయించిన సంఘటన శనివారం కూకట్‌పల్లిలో చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. కూకట్‌పల్లి మెట్రో వెనుక నివాసముంటున్న సత్యనారాయణ సింగ్, చంద్రకళ ఇంటికి ఉదయం ఓ వ్యక్తి వచ్చి ఆస్తి పన్ను చెల్లించాలని కోరాడు. వారి కుమారుడు భరత్‌కు ఫోన్ చేసి వచ్చిన వ్యక్తితో వారు మాట్లాడించారు. ఫోన్‌లో అతను పన్ను రూ.3,800 ఉందని చెప్పి వెంటనే కంప్యూటర్ రసీదు ఇస్తానని, ఆన్‌లైన్‌లో చెల్లింపునకు మధ్యాహ్నం వరకే అవకాశం ఉందని చెప్పారు. ఆధార్‌తో అనుసంధానం చేస్తామని వివరాలివ్వాలని కోరాడు. అతని నమ్మిన భరత్... తల్లిదండ్రులను డబ్బు, ఆధార్ వివరాలు ఇవ్వాలని సూచించాడు. సత్యనారాయణసింగ్ అతడికి డబ్బు ఇవ్వగానే రసీదు ఇచ్చే యంత్రం వాహనంలో ఉందంటూ అక్కడి నుంచి వెలుపలికి వచ్చి ద్విచక్ర వాహనంపై పరారయ్యాడు. విషయంపై భరత్ కూకట్‌పల్లి ఠాణాకు వెళ్లగా ఫిర్యాదు తీసుకొనేందుకు ఆసక్తి చూపలేదని భరత్ ఆవేదన వ్యక్తం చేశారు.

క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

రూ.15 లక్షల నగదు, ఇన్నోవా కారు, ఇతర సామగ్రి స్వాధీనం

గచ్చిబౌలి: బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఓ ముఠా గుట్టును మాదాపూర్, శంషాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు రట్టు చేశారు. నిందితుల నుంచి రూ.15 లక్షల నగదు, ఇన్నోవా కారు, 3 ల్యాప్‌టాప్‌లు, నోట్‌ ప్యాడ్, ఎల్‌ఈడీ టీవీ, కమ్యూనికేటర్‌తో పాటు చెక్‌బుక్, డెబిట్ కార్డులను స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్‌కు తరలించారు. శనివారం గచ్చిబౌలిలోని మాదాపూర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ విశ్వప్రసాద్, ఎస్‌ఓటీ అదనపు డీసీపీ దయానంద్‌రెడ్డి, కూకట్‌పల్లి ఏసీపీ భూజంగరావు వివరాలు వెల్లడించారు.. గుంటూరు జిల్లా రెంటచింతల ప్రాంతానికి చెందిన గొంటు రవికిరణ్‌రెడ్డి(33), పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వెంకిబాబు(40), కూకట్‌పల్లి అడ్డగుట్టకు చెందిన కాసాని కోటిరెడ్డి(30), కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన గున్ను అపన్న(42), అజయ్‌రెడ్డి(23) ముఠాగా ఏర్పడి క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. బాచుపల్లి ఠాణా పరిధిలోని ప్రగతినగర్ కాలనీలోని లక్ష్మినిలయం అపార్ట్‌మెంట్‌లో ఆరు నెలల క్రితం ఓ ఫ్లాట్‌ను అద్దెకు తీసుకున్నారు. ఇక్కడి నుంచి క్రికెట్ బెట్టింగ్ వ్యవహారాన్ని మొదలు పెట్టారు. వైజాగ్‌లో ఉంటున్న వెంకిబాబు బెట్టింగ్‌కు ప్రధాన బుకీగా వ్యవహరిస్తున్నాడు. అక్కడి నుంచే ఫోన్‌లో బెట్టింగ్‌కు పాల్పడుతున్నాడు. మన దేశంలో ఐపీఎల్ మ్యాచ్‌ల తరహాలో ఆస్ట్రేలియాలో బిగ్‌బాష్ పేరిట క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఈ మ్యాచ్‌లకు సంబంధించి బెట్టింగ్‌ను ప్రారంభించడంతో సమాచారం అందుకున్న ఎస్‌ఓటీ పోలీసులు బాచుపల్లి పోలీసుల సహకారంతో ప్రగతినగర్‌లోని సదరు ఫ్లాట్‌పై దాడులు చేసి నిందితుల్లో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన బుకీ వెంకిబాబు పరారీలో ఉన్నాడు.



నిందితులు, స్వాధీనం చేసుకున్న నగదు, సామగ్రిని చూపుతున్న పోలీసులు

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

రెజిమెంటల్‌బజార్: రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...కీసర, గోధుమకుంట ప్రాంతానికి చెందిన అంజయ్యకు ముగ్గురు కుమారులు. రెండో కుమారుడు సంతోష్‌గౌడ్ (26) ఓల్డ్ రామంతాపూర్‌లో కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి 9 గంటలకు ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ ప్రాంతంలోని మాధవరెడ్డి రైల్వే వంతెన వద్ద పట్టాలపై సికింద్రాబాద్ నుంచి వెళ్తున్న నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. పైలెట్ ఈ విషయాన్ని గుర్తించి జీఆర్పీ పోలీసులకు సమాచారం అందించారు. రాత్రి 10.30 గంటలకు జీఆర్పీ పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. శనివారం ఉదయం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. స్థానికులు, మృతుడి కుటుంబసభ్యుల ద్వారా సతీష్‌గౌడ్‌గా గుర్తించారు. ఆత్మహత్యకు గల కారణాలు ఏమీ తెలియరాలేదని దర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

రాజేంద్రనగర్

విద్యార్థులకు డిజిటల్ విద్య తప్పనిసరి

శంషాబాద్: డిజిటల్ విద్య విద్యార్థులకు తప్పనిసరి అని శ్రీమేధ డిగ్రీ కళాశాలల ఛైర్మన్ కోటేశ్వర్‌రావు అన్నారు. శంషాబాద్‌లోని లీడ్ ఇండియా ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు నిర్వహించిన కంప్యూటర్ శిక్షణ పాల్గొని విజయవంతగా పూర్తిచేసిన కళాశాల విద్యార్థులకు ఆయన శనివారం ధ్రువపత్రాలు అందజేశారు. డిజిటల్ తరగతులతో విద్యార్థులకు కంప్యూటర్ విద్యపై అహగాహన ఏర్పడిందన్నారు. లీడ్ ఇండియాను సేవలను అభినందించారు.

ప్రదక్షిణలు.. పైచూపులు

సిగ్నళ్లు అందకపోవడంతో లబ్ధిదారుల నిరీక్షణ



సమస్యను పరిష్కరించాం: శ్రీనివాస్, ఏఎస్‌వో

- రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారుల పడిగాపులు
- సిగ్నల్ అందక పనిచేయని ఈ-పోస్ యంత్రాలు
- 15వ తేదీ వరకే పంపిణీ అనడంతో ఇబ్బందులు

రేషన్ దుకాణాల చుట్టూ ప్రజలు ప్రదక్షిణలు చేస్తున్నారు. ఓవైపు గడువు ముంచుకొస్తుంటే.. సరకులు సమయానికి అందక ఇబ్బందులు పడుతున్నారు. రేషన్ పంపిణీలో పారదర్శకత పెంచడానికి అధికారులు పలు చర్యలు తీసుకుంటున్నప్పటికి అవస్థలు మాత్రం తప్పడం లేదు. అయితే ఈ నెల నుంచి రేషన్‌ను ప్రతినెలా 15వ తేదీలోగా మాత్రమే పంపిణీ చేయాలని డీలర్లకు ఆదేశాలు అందాయి. గతంలో 25వ తేదీ వరకు రేషన్ సరకులను పంపిణీ చేసేవారు. ఇప్పుడు పంపిణీ గడువు తగ్గించడంతో లబ్ధిదారులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మొత్తం 60 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ఒక్కో రేషన్ దుకాణానికి సగటున 600 నుంచి 1200 వరకు రేషన్‌కార్డులు ఉన్నాయి.

– న్యూస్‌టుడే, రాజేంద్రనగర్



రేషన్‌షాపులో సరకులు

ప్రస్తుతం డీలర్లకు ఈ-పోస్ యంత్రాలను ఇవ్వడంతో వాటి ద్వారా సరకులు పంపిణీ చేస్తున్నారు. అయితే ఈ యంత్రాలు ఎప్పుడు పనిచేస్తాయో ఎప్పుడు చేయవో తెలియని పరిస్థితి నెలకొంటుంది. గత మూడు రోజులుగా సర్కిల్లోని పలు దుకాణాల్లో ఈ-పోస్ యంత్రాలు సక్రమంగా పనిచేయడంలేదని డీలర్లు పలువురు వాపోతున్నారు. దీంతో లబ్ధిదారులకు రేషన్‌షాపుల చుట్టూ తిరుగుతున్నారు. ఒక్కొక్కరు ఇప్పటికే నాలుగైదుసార్లు వచ్చినా సరకులు మాత్రం లభించడం లేదు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో సుమారు 1200 కార్డులున్న ఓ దుకాణంలో ఇప్పటివరకు 200 మందికి కూడా సరకులు పంపిణీ చేయలేదు. గత మూడు రోజులుగా ఈ-పోస్ యంత్రాలకు సిగ్నళ్లు అందడంలేదని పలువురు డీలర్లు వాపోతున్నారు. మధుబన్‌కాలనీలో సుమారు 600 కార్డులు ఉన్న ఓ దుకాణంలో ఇప్పటికి కేవలం 70మందికి మాత్రమే పంపిణీ చేసినట్లు సమాచారం. గతంలో సరకులు ఇవ్వడంలో డీలర్లు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించేవారు. ఇంటి ముందు క్యూలైన్లు ఉన్నా సరకులు ఇవ్వడంలో ఆలస్యం చేసేవారు. అయితే ప్రస్తుతం కొత్తగా వచ్చిన ఈ-పోస్ యంత్రాల కారణంగా డీలర్లు సరుకులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా అవి సహకరించడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో 'అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్నట్లుగా అధికారులు ఎన్ని చర్యలు తీసుకున్నా ప్రజలకు పాట్లు మాత్రం తప్పడటం లేదని ఓ లబ్ధిదారుడు 'న్యూస్‌టుడే' ముందు ఆవేదన వ్యక్తం చేశారు.

గడువులోపు పంపిణీ సాధ్యమేనా..?

రేషన్ సరకులు 15వ తేదీలోగానే పంపిణీ చేయాలని ఆదేశాలు అందినట్లు డీలర్లు చెబుతున్నారు. దీని కారణంగా ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని అంటున్నారు. వాస్తవానికి లబ్ధిదారులు రేషన్‌షాపులకు వస్తున్నా యంత్రాలు పనిచేయకపోవడంతో వారికి సరకులు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతోందని డీలర్లు వాపోతున్నారు. గడువులోగా అందరికి పంపిణీ చేయకపోతే వారంతా నష్టపోయే అవకాశం ఉందంటున్నారు. డీలర్ల అక్రమాలకు దాదాపు చెక్ పెట్టిన అధికారులు ఈ యంత్రాల పనితీరుపై దృష్టి పెట్టి లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. రేషన్ సరకుల కోసం పేదలు తమ పని మానుకొని ప్రదక్షిణలు చేయాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. ఒక్కనెల ఇలాంటి వారు సరకులు వదులుకున్నా వారికి ఆ నెల గడవడం కూడా ఇబ్బందే. కాబట్టి అలాంటి నిజమైన అర్హులకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ-పోస్ యంత్రాలలో తలెత్తుతున్న సాంకేతిక సమస్యను పరిష్కరించాలని లబ్ధిదారులు, డీలర్లు కోరుతున్నారు.

ఈ-పోస్ యంత్రాలు సక్రమంగా పనిచేయడం లేదనే ఫిర్యాదులు అందాయని సహాయ పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించినట్లు చెప్పారు. శనివారం సాయంత్రం నుంచి అన్ని దుకాణాలలో యంత్రాలు పనిచేస్తున్నాయన్నారు. ఈ నెల నుంచి 15వ తేదీ లోగా సరకులు పంపిణీ చేయాలని డీలర్లకు ఆదేశించామని చెప్పారు. ఈ విషయంపై డీలర్లు ఉన్నతాధికారులను కలిశారని, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్, ఈఈ

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో గుత్తేదారులు నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు సూచించారు. డివిజన్‌లోని బృందావన్‌కాలనీలో రూ.1.50కోట్లతో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. సర్కిల్ ఈఈ లచ్చిరాం, డీఈ శివశంకర్‌గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డివిజన్‌లోను అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ అధికారులను కోరారు. పలుచోట్ల పనులు ప్రారంభించి గుత్తేదారులు నిలిపివేస్తున్నారని అన్నారు. అలాంటి గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. తెరాస నాయకులు పి.రవిందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, శివరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీ, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హక్కులు పొందాలి.. బాధ్యతలు నిర్వర్తించాలి



కార్యక్రమంలో మేజిస్ట్రేట్ విక్రమ్, సీఐ జగదీశ్వర్

రాజేంద్రనగర్: రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు పొందుతూనే మన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లిలోని 8వ మెట్రోపాలిటన్ కోర్టు మేజిస్ట్రేట్, మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ విక్రమ్ అన్నారు. శనివారం మైలార్‌దేవ్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విక్రమ్ మాట్లాడుతూ... దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించాలని అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు మనకు కల్పించిన హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలన్నారు. తెలిసి చేసినా... తెలియక చేసినా.. తప్పు చేస్తే శిక్షార్హులనే విషయం ప్రతి విద్యార్థి గుర్తించాలన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ నేతృత్వంలో ఉచితంగా న్యాయ సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. హక్కుల గురించి ఏవైనా విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తి ఉంటే రాతపూర్వకంగా లేఖ పంపితే వివరాలు అందజేయడానికి కృషి చేస్తామని అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి సీఐ జగదీశ్వర్, కోర్టు సిబ్బంది భాస్కర్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పోస్టులకు భారీగా దరఖాస్తులు

☛ శనివారంతో ముగిసిన గడువు

శంషాబాద్ గ్రామీణ: అయిదేళ్లుగా ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త, ఆయాల పోస్టులను భర్తీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఖాళీలు ఉన్న గ్రామాలకు చెందిన పదో తరగతి ఉత్తీర్ణత అయిన నిరుద్యోగ మహిళలు ఈ నెల 6వ తేది లోపు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. మండల పరిధిలో నానాజీపూర్, నర్కుడ, సంజయ్‌వాడ, గచ్చిబాయి తండా, పెద్దషాపూర్-1, పెద్దషాపూర్-2, రషీద్‌తండా, అహ్మద్‌నగర్, శంషాబాద్ సీపీఎస్ బాలికలు, కొత్వాల్‌గూడ-1 మొత్తం 10 అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. శంషాబాద్ సీపీఎస్ బాలికలు, హుడా కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, కిషన్‌గూడ, మల్కారం-2, నర్కుడ-1, సంజయ్‌వాడ, పెద్దషాపూర్, కవేలిగూడ, రుద్రకాలని, కేబీ దొడ్డి తదితర వాటిల్లో మొత్తం 11 కేంద్రాల్లో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంగన్‌వాడీ కార్యకర్త, ఆయాలకు జీతాలు భారీగా పెంచడంతో ఈ పోస్టులకు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో 500లకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు సీడీపీఓ షబానా తెలిపారు. దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి ఈ నెల 8న సదరు గ్రామ పంచాయతీల కార్యాలయాల వద్ద జాబితాలను ప్రకటిస్తామన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ నెల చివరికల్లా ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త, ఆయాల పోస్టులన్నింటిని భర్తీ చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

నాణ్యమైన విద్య అందించాలి: స్వామిగౌడ్



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న స్వామిగౌడ్

నార్సింగి, న్యూస్‌టుడే: శివారు గ్రామాల్లో పలు విద్యాసంస్థలు నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయమని శాసనమండలి ఛైర్మన్ కె.స్వామిగౌడ్ అన్నారు. శనివారం బండ్లగూడ టైమ్స్ స్కూల్ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామిగౌడ్ మాట్లాడుతూ.. నేటి బాలబాలికలను తీర్చిదిద్దటంలో విద్యాలయాలు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. పాఠశాల కరస్పాండెంట్ జయశ్రీ అయ్యర్ మాట్లాడుతూ.. విద్యార్థులను చదువుతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాలలో కూడా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు స్వామిగౌడ్ బహుమతులు అందించారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

గ్రామాల్లో అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

నార్సింగి: ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శనివారం గండిపేట మండలం మంచిరేవుల గ్రామంలో రూ.40లక్షల మండల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం, మిషన్‌కాకతీయ ద్వారా రైతులందరికి సాగునీటి సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. 24గంటల కరెంటుతో వ్యవసాయం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఎంపీపీ తలారి మల్లేష్, ఉపాధ్యక్షులు పాపిరెడ్డి, సర్పంచి ప్రవీణ్‌యాదవ్, నాయకులు కృష్ణ భగవాన్‌రెడ్డి, నర్సింహా, రామకృష్ణారెడ్డి, పొన్నరమేష్, సురేశ్‌గౌడ్, ఈశ్వరయ్య, డీఈ సంజీవరెడ్డి పాల్గొన్నారు.



మంచిరేవులలో పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రాజేంద్రనగర్: సర్కిల్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు శనివారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు ఎమ్మెల్యేకు వివరించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. విధుల్లో భాగంగా మృత్యువాత పడుతున్న కార్మికుల కుటుంబాలకు తగిన న్యాయం చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రాజేంద్రనగర్‌లో నూతనంగా కార్మిక సంఘం సభ్యులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చెన్నయ్య, సర్కిల్ నాయకులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

హనుమాన్ ఆలయ హుండీ చోరీ

నార్సింగి: ఖానాపూర్ గ్రామంలోని హనుమాన్ మందిరంలో హుండీని గుర్తుతెలియని ఆగంతకులు ఎత్తుకెళ్లారు. ఆలయానికి కొంత దూరంలో పగులగొట్టి అందులో నగదును ఎత్తుకువెళ్లారని ఆలయ కమిటీ సభ్యులు శనివారం నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పగులగొట్టిన హుండీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హుండీలో సుమారు రూ.3 వేల నగదు ఉండవచ్చునని అనుమానిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాజేంద్రనగర్

ఉపాధ్యాయులు ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలి

రాజేంద్రనగర్: తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాజేంద్రనగర్, గండిపేట్ మండల శాఖలు రూపొందించిన కాలమానినిని శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాజేంద్రనగర్, గండిపేట్ మండలాల పరిధిలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఐక్యమత్యంతో ఉండాలని అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడానికి తగిన సహకారం అందిస్తానని



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఉపాధ్యాయులు

చెప్పారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్‌దాస్‌గౌడ్, తెరాస నేత పడమటి శ్రీధర్‌రెడ్డి, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, భాస్కర్, గోవర్దన్, బాలకృష్ణ, చక్రపాణి, శ్రీనివాస్‌రెడ్డి, కిష్టయ్య, శ్రీనివాసచారి, కృష్ణగోపాల్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ మార్కెట్‌లో కూరగాయల ధరలు

శంషాబాద్: శంషాబాద్ మార్కెట్‌లో శనివారం నాటి కూరగాయల ధరలు కిలో.. టమాట 5, ఆలుగడ్డ 10, దొండకాయ 25, బెండకాయ 35, దోసకాయ 20, కాకరకాయ 30, వంకాయ తెల్లది 20, నల్లది 20, సొరకాయ 10, చింతకాయ 30, చేమగడ్డ 45, కందగడ్డ 35, ముల్లంగి 10, బీట్‌రూట్ 20.

పండుగలు కలిసిమెలిసి జరుపుకోవాలి

నెక్నాంపూర్ కైట్ ఫెస్టివల్‌లో ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి

నార్సింగి, న్యూస్‌టుడే: మనదేశ సంస్కృతిలో పండగలకు విశిష్ట స్థానం ఉందని...వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం నెక్నాంపూర్ పంచాయతీ పరిధి అల్కాపూర్ టౌన్‌షిప్‌లో నెక్నాంపూర్ లేక్స్ రిస్టోరేషన్ అండ్ డెవెలప్‌మెంట్ కోఆపరేటివ్ సొసైటీ ఇనిషియేటివ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇబ్రహీం లేక్ కైట్ ఫెస్టివల్‌లో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌తో కలిసి ఎంపీ కొండా విశ్వేశర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండగలు ఏవైనా కలిసిమెలిసి చేసుకోవాలని అన్నారు. స్థానికంగా చెరువు కాలుష్యం సంబంధించిన సమస్య తమ దృష్టిలో ఉందని, త్వరలో మరోమారు మంత్రి కేటీఆర్‌ను ఇక్కడికి తీసుకువస్తామన్నారు. అనంతరం ఫ్లోటిల్లా వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాషగౌడ్ స్థానికుల సమస్యలను విన్నారు. దోమల నిర్మూలనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, త్వరలో ప్రభుత్వ చర్యలు కార్యరూపం దాలుస్తాయన్నారు. అల్కాపూర్ కాలనీలో డ్రైనేజి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఎంపీపీ తలారి మల్లేష్, సర్పంచి ఉషేశ్‌కుమార్, రామకృష్ణారెడ్డి, రాజ్‌కుమార్, మహేందర్‌గౌడ్, వెంకటేశ్‌యాదవ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



పతంగుల పండుగను ప్రారంభిస్తున్న ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



పతంగులతో సందడి చేస్తున్న చిన్నాపెద్దా

ప్రభుత్వ విద్యార్థులకు చేయూత

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: రాజేంద్రనగర్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థకు చెందిన పలువురు ఉద్యోగులు తమ సేవాగుణాన్ని చాటుకున్నారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని పలువురు ఉద్యోగులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతనివ్వాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా శనివారం హనుమాన్‌నగర్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, బ్యాగులను పంపిణీ చేశారు. పేద విద్యార్థులను ఆదుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఉద్యోగులు తెలిపారు. డాక్టర్ జ్ఞానముద్ర, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పలకలు అందజేస్తున్న ఉద్యోగులు

ఆశ్రమంలోని కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సీఐ ఉమెందర్ శనివారం బుద్వేల్‌లోని అల్ఫాన్సా మానసిక వికలాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. గత మూడేళ్లుగా ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన ఉమెందర్ ఇటీవల బదిలీ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఐ గత మూడేళ్లుగా మానసిక వికలాంగుల ఆశ్రమాన్ని అనేకమార్లు సందర్శించి వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో బదిలీపై వెళ్లనున్న సీఐ మరోసారి ఆశ్రమాన్ని సందర్శించి పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానసిక వికలాంగుల ఆశ్రమంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొన్న ప్రతిసారి ఎంతో ప్రశాంతత లభించేదని అన్నారు. ఆశ్రమం నిర్వాహకులను అభినందించారు. ఫాదర్ థామస్, జాగృతి కన్వీనర్ శ్రావణ్‌కుమార్, అజయ్, జాన్‌ప్రవీణ్, ప్రణయ్, హ్యాపీలుక్స్ పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న సీఐ ఉమెందర్

షాదాన్‌లో మెట్‌కాన్ సదస్సు ప్రారంభం



జ్యోతి వెలిగించి సదస్సు ప్రారంభిస్తున్న అతిథులు

నార్సింగి: నగర శివారులోని షాదాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో అసోసియేషన్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో వైద్య విద్యపై ఏర్పాటు చేసిన 8వ వార్షిక సదస్సు మెట్‌కాన్-2018ను షాదాన్ విద్యాసంస్థల ఛైర్‌పర్సన్ షాదాన్ తహనియాత్ శనివారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైద్యరంగంలో వస్తున్న నూతన విషయాలను తెలుసుకునేందుకు వైద్యవిద్య బోధకులకు ఈ సదస్సులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అసోసియేషన్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి డా.పి.వి.చలం, ఎన్‌వీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. వైద్యరంగంలో మంచి డాక్టర్లను తయారు చేయాలనే ఉద్దేశంతో ఏటా తమ సంస్థ ఇలాంటి సదస్సులు నిర్వహిస్తోందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖ వైద్య నిపుణులు తమ అనుభవాలను ఈ సదస్సులో పంచుకోనున్నారన్నారు. షాదాన్ వైద్యకళాశాల డీన్ దినేష్‌రాజ్ మాథుర్, వీఆర్‌కే మెడికల్ కళాశాల డీన్ ఏవై చారి మాట్లాడుతూ.. ఆధునిక బోధనా పద్ధతులను అనురించి వైద్యవిద్యార్థులకు బోధిస్తున్నామన్నారు. బాలాజీ విద్యాపీఠం వీసీ డా.సేతురామన్, డా.అవంతకృష్ణన్ వివిధ విషయాలను వివరించారు. డా.రామకృష్ణ, డా.వసంత్‌ప్రసాద్, డా.భారతీరెడ్డి, డా.అనంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూపొందించిన న్యూస్‌లెటర్‌ను షాదాన్ తహనియాత్, ఇతర అతిథులు ఆవిష్కరించారు.

'సంస్కృతి, సంప్రదాయాలు వివరించాలి'

శంషాబాద్: విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి సంప్రదాయాలు నేర్పించాలని ఏబీవీపీ రంగారెడ్డి జిల్లా మహిళా కన్వీనర్ అంబిక అన్నారు. శంషాబాద్ ఆర్బీనగర్‌లో గ్రౌండ్‌లో శనివారం ఏబీవీపీ యువక్రాంతి క్రీడోత్సవాల్లో భాగంగా కళాశాల విద్యార్థినులకు రంగవల్లుల పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంబిక మాట్లాడుతూ.. విద్యార్థులు నేటి కార్పొరేట్ చదువుల పోటీలతో ఒత్తిడికి గురవుతున్నారని, వారిని మానసిక ప్రశాంతత కోసం ఆటలు, పాటలతో విద్యార్థులను ఉత్సాహపర్చేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఒక చదువే కాకుండా విద్యార్థులను అన్ని రంగాల్లో నిష్ణాతులను చేయాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు కొత్త ఉత్తేజాన్ని కలిగిస్తాయన్నారు. జిల్లా కన్వీనర్ సేవెళ్ల మహేందర్, నగర కార్యదర్శి పవన్, మండల మహిళా కన్వీనర్ విదూష, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



పోటీలో పాల్గొని ముగ్గులు వేస్తున్న యువతులు



చరిత్ర చెక్కిన సజీవ శిల్పాలు

పాతబస్తీ ఒడిలో దశాబ్దాలుగా కుటుంబాల వారసత్వం


సంప్రదాయ సోయగం.. కళాత్మక వైభవం

ఈనాడు, హైదరాబాద్ – చార్మినార్, న్యూస్‌టుడే

ఫలక్‌నుమాలో పర్షియన్లు చెక్కిన నగిషీలు.. పత్తర్‌గట్టీలో మురిపించే ముత్యాలు.. లాడ్‌బజార్‌లో సుగంధ ద్రవ్యాలు.. చరిత్ర చెక్కిన అందాలు.. సంప్రదాయానికి అద్దం పట్టే కళారూపాలు.. వారసత్వ సంస్కృతిని ప్రాణంగా కాపాడుకుంటూ వస్తున్న జీవితాలు.. పాతబస్తీకి దర్పణం పట్టే సజీవ సాక్ష్యాలు.

కాలం మారినా.. కంప్యూటర్ రాజ్యమేలుతున్నా ఇప్పటికీ అక్కడ ఎన్నో కుటుంబాలు హస్తకళలకు జీవం పోస్తున్నాయి. కళాత్మక వస్తువుల తయారీలో మనుగడ సాగిస్తున్నాయి. తాతలు.. తండ్రులు.. వేసిన బాటలో ఇప్పటి తరం నడుస్తోంది. రేపటి తరానికి.. చారిత్రక గుర్తులను పంచుతోంది. అయితే కాటేసే కాలనాగులు.. బంగారం స్మగ్లింగ్ చేసే ముఠాలు.. రౌడీల దందాలు..కుత్తుకలు తెగనరికే నేరగాళ్లు.. పాత నగరం అనగానే స్ఫురణకు వచ్చే గుర్తులు. కానీ.. మరో పార్శ్వంలో .. రాములోరి పెళ్లికి పంపే ముత్యాలు.. సంప్రదాయ వైద్యవిధానం ఆయుర్వేదంలో ఉపయోగించే మందులు.. సమైక్యతకు సారథులుగా నిలుస్తున్న కళాకారులు.. ఇలా ఎన్నో విశేషాలను పాతబస్తీ తన కడుపులో దాచుకుని సాకుతోంది.





జరీ మెరుపులు.. కార్చోబ్ అల్లికలు..

వస్త్రాలపై అందమైన డిజైన్లలో జరీ దారంతో అల్లికలు కళాత్మకంగా ఉంటాయి. తాడుబన్‌లోని హసన్‌అలీ జరీవర్క్ కేంద్రం కళాకారులు తయారు చేసే ఇటువంటి చాదర్‌లకు మంచి డిమాండ్ ఉంది. దేశ, విదేశాల్లోని దర్గాలకు ఇక్కడి చాదర్‌లను పంపుతుంటారు. సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ తమవద్ద సిద్ధం చేసిన జరీ చాదర్‌ను కడప దర్గాలో సమర్పించారని కళాకారుడు మహ్మద్ నహీం వివరించారు. సాధారణ చీరలపై కార్చోబ్ చమ్కీలు, అల్లికలతో వాటి ధరను నాలుగురెట్లు పెంచే సమర్థత ఈ కళలో దాగుండటం విశేషం. చేతివృత్తిగా పలువురు మహిళలకు జీవనోపాధి కల్పిస్తోందని శాలిబండలోని కార్చోబ్ కళాకారుడు ఫయాజ్ వివరించారు.



అల్యూమినియం బొమ్మలు.. గంగాళాలు..



సృజనాత్మకంగా కళాఖండాలను అల్యూమినియంతో రూపొందిస్తున్నారు. చార్మినార్ చౌక్‌మార్కెట్‌తోపాటు పాతనగరంలోని వివిధ ప్రాంతాల్లో అలంకరణ సామగ్రి, బొమ్మలు రూపుదిద్దుకుంటున్నాయి. అల్యూమినియం, బ్లాక్‌మెటల్ సమ్మిళితంగా బొమ్మ రూపుదిద్దుకోవడానికి నలుగురు కళాకారుల చేతులు మారాల్సి ఉంటుంది. ఒక చోట ముడి పదార్థంతో ఆకృతికి రూపమిస్తారు. దీనికి హంగులు అద్ది కళాత్మకంగా ఆకర్షణీయమైన రీతిలో తయారుచేస్తారు.

ఆక్సిడేషన్‌తో అల్యూమినియం ఆకృతులు లేత ఎరుపు రంగుల్లో తళుకులీనుతాయి. దేవతామూర్తుల బొమ్మలతోపాటు మ్యూజియంలోని వివిధ కళాఖండాల ప్రతి రూపాలు మార్కెట్‌లో లభ్యమవుతాయి. ఎంతో మంది చేతివృత్తి కళాకారులకు ఈ బొమ్మల తయారీ ఉపాధి కల్పిస్తోందని బొమ్మల తయారీదారు వహీద్ వివరించారు. ఇత్తడితో చార్మినార్ చౌక్ కళాకారులు కొప్పెరా..గంగాళం తయారు చేస్తారు.. ఈ పాత్రలు ఎప్పటికప్పుడు వన్నెతగ్గకుండా ఉండడానికి కళాయి పూత పూస్తారు.

గోల్కొండ నుంచి.. చార్మినార్ గల్లీ వరకూ..

కాకతీయులు.. కుతుబ్‌షాహీల కాలం నుంచే వజ్రాల వ్యాపారంలో గోల్కొండకు పేరుంది. ఇక్కడి వజ్రాల గనుల్లో వేలాదిమంది కార్మికులు పని చేసినట్లు మార్కోపోలో వంటి చరిత్రకారులు ఆనాడే పేర్కొన్నారు. పాతబస్తీ ముత్యాల వ్యాపారానికి చిరునామా. కుతుబ్‌షాహీ కాలం నుంచే భద్రాచలంలో ఏటా జరిగే సీతారాముల కల్యాణ మహోత్సవానికి గోల్కొండ పాలకులు ఇక్కడి నుంచే ముత్యాల తలంబ్రాలు పంపడం ఆనవాయితీ. ఆనాడు రత్నాలు, వజ్రాలు రాసులుగా పోసి అమ్మేవారని ప్రతీతి. సౌభాగ్యానికి గుర్తుగా మహిళలు ధరించే నల్లపూసలు ఇక్కడివే. సన్నటి వెండి రేకులు, మిశ్రమ లోహాలతో చేసిన కళారూపాలు.. మట్టి గాజుల మెరుపులు.. ఇవన్నీ ఇప్పటికీ పాతబస్తీలోని వేలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్నాయి.



తరాల నుంచి..

తరాలు మారుతున్నా..చూపు మందగించినా పింగాణీ పాత్రలపై నగిషీలు అద్దుతూ వచ్చే సంపాదనతో కాలం వెళ్లదీస్తున్న వృద్ధులెందరో వున్నారు. ఇరాన్, ఇరాక్ తదితర దేశాల నుంచే కాదు.. తెలుగు రాష్ట్రాలతోపాటు. మహారాష్ట్ర, కర్ణాటక, బిహార్ తదితర చోట్ల నుంచి ఇక్కడకు వ్యాపారులు వస్తుంటారు. డెబ్బై ఏళ్ల అయూబ్ తన తాత బిహార్ నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడినట్లు వివరించారు. నవాబుల కాలంలో వారి వద్ద వెండి, రాగి మిశ్రమంతో హుక్కా, అలంకరణ సామగ్రి తయారు చేసేవారని తెలిపారు.

ఎండు పండ్లు.. వనమూలికలు



డ్రైఫ్రూట్స్ (ఎండిన పండ్లు) అరబ్ దేశాల నుంచి ఇక్కడకు దిగుమతి అవుతుంటాయి. శక్తిని పెంచి పోషక విలువలను వృద్ధి చేసే వీటిని కొనుగోలు చేసేందుకు పలు రాష్ట్రాల నుంచి ఇక్కడకు వస్తుంటారు. పర్యాటకులు తప్పనిసరిగా ఈ పండ్లు తీసుకొని వెళుతుంటారు. ఇక్కడి దవాసాజ్(వన మూలికలు)దుకాణాల్లో ఆయుర్వేద మందులు, పలు రకాల వనమూలికలను అందుబాటులో ఉంచుతారు. కిడ్నీలో రాళ్లు, సోరియాసిస్, చర్మవ్యాధులు, శారీరక బలహీనత తదితరాలను నయం చేయడానికి వీటిని వినియోగించవచ్చని గుల్జార్‌హౌస్‌లోని మందుల వ్యాపారి డాక్టర్ పి.నవీన్‌కుమార్ వివరించారు.

వెండి తెరల 'ఫిల్లిగ్రీ'



వెండిని సన్నని నూలుపోగులుగా కరిగించి.. జరీలతో రూపొందించే వస్తువులను ఫిల్లిగ్రీగా వ్యవహరిస్తారు. గ్రీకు దేశం నుంచి వచ్చిన సంప్రదాయమైనా.. నిజాంకాలంలో బాగా ఆదరణ పొందినట్లుగా ఆనవాళ్లు ఉన్నాయి. వంటపాత్రలు, అలంకరణ సామగ్రి, జార్‌లు, ఆభరణాలు, దైనందిన అవసరాలకు ఉపయోగించే వస్తువులు, తాంబూలాలు దాచుకునే పెట్టెలు, కుంకుమ భరిణలు వైవిధ్యరూపాల్లో తయారు చేసేవారు. హైదరాబాద్, కరీంనగర్‌లో మాత్రమే ఈ కళాకారులు ఉన్నారు. ఇప్పటికీ వివాహాది శుభకార్యాల సమయంలో వీటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.



లాడ్‌బజార్‌లో రాళ్ల గాజుల తళుకులు



లాడ్‌బజార్.. అందమైన రాళ్ల గాజులకు ప్రసిద్ధి.. ఇక్కడ వందల సంఖ్యలో గాజులు, కాస్మోటిక్ వస్తువుల దుకాణాలు ఉన్నాయి. నిత్యం పలు ఆకృతుల్లోని రాళ్ల గాజులను చార్మినార్ సమీప మాదరీన్ క్యాంపులోని చేతివృత్తుల కళాకారులు అత్యంత నైపుణ్యంతో రూపొందించి దుకాణాల నిర్వాహకులకు కోరిక మేరకు అందజేస్తారు. గిట్టుబాటు కూలీ పొందడంతో పాటు నిత్యం రాళ్లు, లాక్ గాజులు జంబో సెట్లు, కంగన్ గోట్లు రూపొందిస్తారు. లక్కను కరిగించి.. అల్యూమినియం తీగెలతో గుండ్రని ఆకారంగా మలిచి.. రంగుల కంగన్ రాళ్లను వాటిపై అందమైన డిజైనుల్లో పొదుగుతారు.. గతంలో ఇందుకోసం చెకోస్లొవేకియా, ఆస్ట్రేలియాల నుంచి రాళ్లు దిగుమతి అయ్యేవి.. ప్రస్తుతం నాణ్యత అంతగాలేని చైనా రాళ్లు సరఫరా అవుతున్నాయి.. కళాకారులు కైరిక్ (మామిడికాయ) తదితర డిజైనుల్లో లాక్ రాళ్ల గాజులను రూపొందిస్తూ దేశ, విదేశీయులను ఆకట్టుకుంటున్నారు. సృజనాత్మకతలో ఎవరి ప్రత్యేకత వారిదే. మార్కెట్‌లోకి వచ్చేంత వరకూ తాము తయారుచేసే గాజుల వివరాలు బయటపెట్టరు. గంటల తరబడి వేడి సెగలో మగ్గుతూ.. అందమైన గాజులకు రూపమిస్తున్నారు. ఇంత కష్టం ఎందుకని ప్రశ్నిస్తే.. తమ చేతిలో రూపుదిద్దుకున్న గాజులు కనిపించగానే కష్టం మరచిపోతామంటున్నారు తయారీదారు గౌస్ మొహిద్దీన్.

కుటుంబానికి ఆధారం

కుటుంబం గడిచేందుకు.. పిల్లల చదువులకు ఇంటి వద్దనే వీటిని తయారు చేసేందుకు స్థానిక ముస్లిం మహిళలు ఆసక్తి చూపుతున్నారు. గుమ్మం దాటకుండా పిల్లల్ని చూసుకుంటూ ఈ పనిచేయటం గౌరవంగా భావిస్తామంటున్నారు పాతబస్తీ మహిళ ఆసియా. రెండు మూడు వేల కుటుంబాలు ఈ పనిలోనే ఉపాధి పొందుతున్నాయి. తాము రూ.నాలుగైదు వందలకు గాజుల సెట్‌ను తయారు చేసి ఇస్తే.. మార్కెట్‌లో వాటికి రెండుమూడింతలు ధరలు పలికే అవకాశం ఉంటుందని లాడ్‌బజార్‌లోని గాజులు తయారు చేసే కళాకారుడు మహ్మద్ ఉస్మాన్ తెలిపారు.





వారసత్వ అక్షరాలు

వందల ఏళ్లనాటి చరిత్ర గురించి తెలుసుకోవాలనుకుంటే.. నాటి చరిత్రకారులు రాసిన పుస్తకాలు ఇక్కడ మాత్రమే దొరుకుతాయి. చార్మినార్ వెనుక వైపు చౌక్‌మసీద్ సమీపంలో ఇటువంటి ఓ పుస్తకాల దుకాణం ఉంది. తాతల నుంచి వారసత్వంగా వీటిని విక్రయిస్తూ జీవనం కొనసాగిస్తున్నట్లు ఎనభై ఏళ్ల అహ్మద్ బిన్ మహ్మద్ బఫన్నా తెలిపారు. తాను అరబ్బీ, ఉర్దూ భాషలలో మాట్లాడగలనని తెలిపారు. తమ పూర్వీకులు చేపట్టిన పనిని కొనసాగించడం వారికి తామిచ్చే గౌరవం అని పేర్కొన్నారు.

చాందీ కా వరఖ్..



చార్మినార్ ప్రాంతానికి చేరామని చీకటిలోనైనా గుర్తించేందుకు వరఖ్ దుకాణాల నుంచి వచ్చే శబ్దమే ఆధారం. పలుచటి పొరలుగా వెండికి రూపమిచ్చేందుకు కార్మికులు పడే శ్రమ సామాన్యమైనది కాదు. హౌజరీ కాగితాల మధ్య ఉంచిన వెండి చూర్ణంను రాతిపై ఉంచి గంటల తరబడి సుత్తితో బలంగా కొడుతూ.. పొరలుగా మార్చాలి. ఒకేసారి హౌజరీ పొరల్లో రెండువందల యాభై నుంచి మూడువందల మేరకు వెండి రేకులు తయారవుతాయి. తులం రూ.నాలుగు వందల ఖరీదైన వెండి చూర్ణంతో తయారు చేసే ఈ రేకులను రూ.ఏడు వందలకు విక్రయిస్తారు. రూ.వందకు చిన్నసైజు రేకులు రెండువందల యాభై లభిస్తాయి. వీటిని మిఠాయిలు.. తీపి కిళ్లీలపై అతికిస్తారు. దేవతామూర్తుల విగ్రహాల అలంకరణలోనూ వినియోగిస్తారు.

ఆయుర్వేద మందులకు మాత్రమే

– యూసుఫ్‌ఖాన్, వెండి దుకాణదారుడు



యునాని మందుల్లో వాడేందుకు మాత్రమే వెండిపొరలు తయారు చేస్తున్నాం. మిఠాయిలు, తినుబండారాల్లో వినియోగించేందుకు దుకాణదారులు యంత్రాలపై చేసిన వాటిని కొనుగోలు చేస్తుంటారు. వారసత్వంగా కొనసాగిస్తున్న పని ఇది. అప్పట్లో దేశంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చి కొనుగోలు చేసుకెళ్లేవారు. ప్రస్తుతం అంతగా డిమాండ్ లేదు. దీన్నే నమ్ముకుని ఉండటంతో కొనసాగిస్తున్నాం. వెండిపొరలను మాంసాహార వంటకాల్లో ఉపయోగిస్తారనేది కేవలం అపోహ మాత్రమే. వందల కుటుంబాలకు జీవనోపాధి చూపిన ఈ పనిలో ఆదాయం లభించక ఆ సంఖ్య పదుల్లోకి చేరింది. ఈ తరంతోనే ఈ పని ఆగిపోతుందని అనిపిస్తుంటుంది.

బిద్రీ పరిశ్రమకు చిరునామా



బిద్రీ కళ.. పర్షియా నుంచి బహమనీ సుల్తానుల కాలంలో బిహార్ చేరింది. అక్కడి కళాకారుల వలసలతో దేశవ్యాప్తంగా విస్తరించింది. హైదరాబాద్ నవాబుల వద్దకు వస్తువులు విక్రయించేందుకు వచ్చిన కళాకారులు క్రమంగా ఇక్కడే మకాం వేశారు. ఈ కళ ద్వారా అలంకరణ సామగ్రి, కుండలు, హుక్కా తయారు చేస్తుంటారు. ప్రస్తుతం పాతబస్తీ బిద్రీకి చిరునామాగా మారింది. కర్ణాటకలోని బీదర్‌లో బిద్రీ పేరిట ఓ ప్రాంతమే ఉండటం కళకు లభించిన గుర్తింపునకు అద్దం పడుతోంది. తపాలాశాఖ బిద్రీ కళకు గుర్తుగా రెండు రూపాయల స్టాంపును విడుదల చేసింది.

ఆణి ముత్యాల హారాలు



ముత్యాలు పాతనగరానికి ఖ్యాతి తెచ్చి పర్యాటకులను.. కళాఖండాల అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. కుతుబ్‌షాహీ, నిజాం పాలకుల సమయంలో ఇరాక్ బస్రా, ఇరాన్ బైకరీ ముత్యాలు ముడి సరకులుగా వస్తే.. ఇక్కడి కళాకారులు సానపట్టి వాటికి వన్నె తెచ్చేవారు. ఇంతటి అందాలు అద్దడంలో చార్మినార్ పరిసర కళాకారుల నైపుణ్యం అనన్యం. ప్రస్తుతం చైనా, జపాన్, ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకునే ముత్యాలకు మెరుగులు దిద్ది.. మహిళలు మెచ్చే సత్‌లడా, చోకర్, పంచ్‌లడా.. పేరిట హారాలను రూపొందిస్తున్నారు. వీటిని గుల్జార్‌హౌస్ సమీపంలోని దుకాణాల్లో విక్రయిస్తారు. విడిగా ముత్యాలు తులానికి రూ.వంద నుంచి రూ.వేయి వరకు నాణ్యత ఆధారంగా అమ్ముతున్నారు. రసాయనిక చికిత్సతో ముడి ముత్యాలకు నాణ్యత, రంగులను సమకూర్చుతుంటారు. ఇప్పటికీ సుమారు 200 కుటుంబాలు ఈ పనినే నమ్ముకున్నాయి.

మోసపోవద్దు..

వినియోగదారులు కోరిన ప్రకారం ముత్యాల ఆభరణాలను తయారు చేసి అందజేస్తామని గుల్జార్‌హౌస్‌లోని ఓ దుకాణం నిర్వాహకురాలు నిషా అగర్వాల్, హైదరాబాద్ ముత్యాల వర్తకుల సంఘం కార్యదర్శి శ్యామ్‌సుందర్ అగర్వాల్ వివరించారు. కొందరు పాదబాటలపై నాణ్యతలేని ముత్యాల ఆభరణాలను విక్రయిస్తున్నారని అన్నారు. అలాంటి వాటిని చూసి పర్యాటకులు అసలైనవిగా భ్రమపడి మోసపోరాదని సూచించారు.



చార్మినార్ సమీపంలోని ఓ దుకాణంలో ముత్యాల హారాలను పరిశీలిస్తున్న యువతి



అలంకరణకు.. పాత అందాలు

నిజాం కాలంలో నవాబులు రాజరికం ఉట్టిపడేలా దుస్తులు ధరించేవారు. గృహాల్లో ఉపయోగించే వస్తు సామగ్రి దర్పానికి అద్దంపట్టేవి. రాజులు, నవాబులు లేకపోయినా.. నాటికాలపు వస్తువులు ప్రస్తుతం గృహాలంకరణలో కీలకంగా మారాయి. కాస్త ఖరీదు ఎక్కువైనా పర్లేదు అంటూ కొనుగోలు చేస్తున్నారు. పురాతన వస్తువులకు మహానగరంలో విపరీతమైన డిమాండ్ ఉందని పాతబస్తీకి చెందిన అజహర్ తెలిపారు. 120 ఏళ్లనాటి క్రిస్టల్స్, జపాన్ నుంచి వచ్చిన సిరామిక్, జర్మనీ అద్దాల ఉత్పత్తులు ఇక్కడ లభిస్తున్నాయని చెప్పారు. పాతకాలపు పరికరాలు ఇంటికి అందంతో పాటు దర్పాన్ని చాటుతాయంటున్నారు. పాతబస్తీలో 10 దుకాణాలుంటే.. నగరంలో 100కు పైగా ఉన్నట్లు తెలిపారు. దేశ, విదేశాల్లోని పురాతన వస్తువులను వేలంలో దక్కించుకునేందుకు ఇక్కడి వ్యాపారులు పోటీపడతారు. జయపురలో తాను ఓ చిన్న విగ్రహానికి రూ.12లక్షలు చెల్లించానని ఓ వ్యాపారి చెప్పారు. కుర్చీలు, బల్లలు, రేడియోలు, భోజన బల్లలు, గడియారాలు, సోఫాలు, పింగాణీ పాత్రలు కొనుగోలు చేసేందుకు నగర ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

వనితల టీ హబ్‌కు వడివడి అడుగులు



● షేక్‌పేటలో ఏర్పాటుకు సన్నాహాలు

● ప్రముఖ కళాశాలలో భవనం పరిశీలన

న్యూస్‌టుడే, షేక్‌పేట

రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలనుకుంటున్న మహిళా టీ హబ్‌కు వడివడిగా అడుగులు పడుతున్నాయి. సమాచార, సాంకేతిక శాఖ అధికారులు ఇందుకు కసరత్తు ప్రారంభించారు. సొంత భవనం అందుబాటులోకి వచ్చే వరకూ షేక్‌పేటలోని ఓ ప్రముఖ విద్యా సంస్థల్లో భవనాలను తీసుకుని నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కె.తారకరామారావు చొరవ తీసుకోవడంతో వనితల టీ హబ్ కార్యరూపం దాల్చుతోంది.

మహిళలు తమ సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణలకు రూపమిచ్చి పారిశ్రామిక వేత్తలుగా రాణించేందుకు ఇదో అవకాశం. ఇటీవల నగరంలో జరిగిన మహిళా ప్రాధాన్య ప్రపంచ పారిశ్రామిక వేత్తల సదస్సు(జీఈఎస్)లో మంత్రి ఈ విషయాన్ని ప్రస్తావించారు. దీంతో దేశంలోనే మొట్టమొదటి మహిళల టీహబ్ సన్నాహాలు వేగంగా సాగుతున్నాయి. షేక్‌పేటలోని మహిళా ఇంజినీరింగ్ కళాశాలను ఇందుకు ఎంపిక చేసినట్లు తెలిసింది. ఆ కళాశాలలో 5వేల చదరపు అడుగుల భవనంలో ఏర్పాటు చేయనున్నారు. రెండేళ్ల పాటు ఇక్కడ నిర్వహించి తర్వాత సొంత భవనంలోకి మార్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

మొదటి టీ-హబ్‌గా..

యువతులు నేడు పోటీ ప్రపంచంలో ధైర్యంగా ముందుకు దూసుకెళ్తున్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సరికొత్త ఆవిష్కరణలు తీసుకొస్తున్నారు. వారికి టీ-హబ్ వంటి వేదిక లభిస్తే పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవకాశం లభిస్తుంది. ఇదే ఉద్దేశంతో ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటి టీహబ్ ఏర్పాటు చేయాలని సంకల్పించింది. ఇందుకు ప్రాంగణాల కోసం అన్వేషించి షేక్‌పేటలోని సాంకేతిక విద్యా సంస్థను ఎంపిక చేసింది. ఆ భవనంలో అధికారులు సమూల మార్పులు చేసి వసతులు కల్పించనున్నారు.

ఆలోచన నుంచి పారిశ్రామికాభివృద్ధి వరకు

- ఆలోచనలతో వచ్చే స్త్రీలకు ఆవిష్కరణ.. అంకుర పరిశ్రమ.. ఓ పరిశ్రమ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు ఈ హబ్ ఉపయోగపడుతుంది.
- అంకుర సంస్థలను ఏర్పాటు చేసుకోవడానికి సాంకేతిక సౌకర్యాలు, నిర్దిష్ట మార్గంలో పయనించేందుకు సూచనలు ఇచ్చే వివిధ రంగాల్లో నైపుణ్యం ఉన్న మార్గదర్శకులు(మెంటర్స్), అంకుర సంస్థలను పారిశ్రామికంగా వృద్ధిలోకి తెచ్చుకునేందుకు ఆర్థిక సాయం చేసే పెట్టుబడిదారులకు టీ-హబ్ వేదికగా నిలుస్తుంది.
- విద్యార్థులు, యువత మధ్య పలు హ్యాకథాన్ల నిర్వహణ ద్వారా వారి ప్రతిభను వెలికితీస్తారు.
- యువతకు వివిధ రంగాల్లో పరిజ్ఞానాన్ని పంచే సదుస్సుల నిర్వహిస్తుంటారు.
- అంకుర సంస్థలను ప్రారంభించి ప్రపంచ స్థాయికి ఎదిగిన పారిశ్రామిక వేత్తలు, సీఈఓలు, పెట్టుబడిదారులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తారు.
- టీ హబ్‌లో అంకురించే సంస్థలు తమ ఉత్పత్తులను పెట్టుబడిదారుల ముందు ప్రదర్శించి పెట్టుబడులు సాధించే వెసులుబాటు కల్పిస్తారు.
- పారిశ్రామికవేత్తలుగా రాణించేందుకు ఊతం ఇస్తారు.
- ప్రపంచంలో వివిధ దేశాలకు ఉత్పత్తులను విస్తరించడం, ఆయా దేశాల సంస్థలతో భాగస్వామ్యం నెలకొల్పుకోవడంలోనూ టీహబ్ కీలకంగా నిలువనుంది.

టీ హబ్‌లకు కేంద్రం..

గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీలో తొలి దశ టీ హబ్ విజయవంతంగా కొనసాగుతోంది. రాయదుర్గంలోని హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ(హెచ్‌కేసీ)లో రెండో దశ టీహబ్ కూడా నిర్మాణం సంతరించుకుంటోంది. హెచ్‌కేసీ కూతవేటు దూరంలోనే మహిళా టీ హబ్ ఏర్పాటు చేయనున్నారు. వీటన్నింటితో నగరం టీ హబ్‌లకే కేంద్రంగా మారుతోంది. నగరంతోపాటు రాష్ట్ర, దేశంలోని వివిధ రాష్ట్రాల యువత దీన్ని వినియోగించుకునే టీహబ్‌లను వెసులుబాటు ఉంటుంది.



వినతిపత్రం ఇస్తున్న బాలనాథం, కిషన్ తదితరులు

‘దిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లొద్దు’

సుల్తాన్‌బజార్: ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా దిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లడాన్ని విరమించుకోవాలని జాతీయ మాలల ఐక్య వేదిక (జేఎంఐవీ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. స్వార్థ రాజకీయాల కోసం వర్గీకరణ పేరిట దళితుల్లో చిచ్చుపెడుతున్న తెరాస, భాజపాలకు మాలల సత్తా చూపిస్తామని హెచ్చరించింది. జేఎంఐవీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఆవుల బాలనాథం, రాష్ట్ర అధ్యక్షులు బేర బాలకిషన్ నేతృత్వంలో నేతల బృందం శనివారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించింది. జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఇన్‌ఛార్జి ఏఓ సరళావందనంను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించింది. అనంతరం కోఠి బ్యాంక్‌స్ట్రీట్‌లోని వేదిక కార్యాలయంలో ఆవుల బాలనాథం, బేర బాలకిషన్ మాట్లాడుతూ తెరాస, భాజపాలపై మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం మాదిగలను భుజాన మోస్తూ మాలలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. మంత్రివర్గం, నియమిత పదవుల్లోనూ మాలలను సీఎం విస్మరించారని ఆరోపించారు. భాజపా శాసనసభాపక్ష నేత కిషన్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణపై అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో జేఎంఐవీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.లక్ష్మీదేవి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎం.అభినవ్, ఉపాధ్యక్షులు రాకేష్, గ్రేటర్ అధ్యక్షులు కిషోర్ చింతలపూడి తదితరులు పాల్గొన్నారు.



జైళ్ల శాఖ స్టాల్‌లో డీజీ వీకే సింగ్

ఎగ్జిబిషన్‌లో మెప్మా బజార్ ప్రారంభం

అబిడ్స్: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన మెప్మా బజార్‌ను తెలంగాణ రాష్ట్ర పట్టణ పరిపాలన శాఖ సంచాలకులు, మెప్మా మిషన్ సంచాలకులు డాక్టర్ టీకే శ్రీదేవి శనివారం రాత్రి ప్రారంభించారు. నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్‌లో జరుగుతున్న 78వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో భాగంగా మెప్మా బజార్ పెవిలియన్‌ను సందర్శించి ఇందులోని 51 స్టాళ్లను ఆమె పరిశీలించారు. మెప్మా ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఎగ్జిబిషన్‌లో మెప్మా బజార్‌ను నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో మెప్మా అదనపు సంచాలకులు వందనా కుమార్, ఇక్కడి కార్యక్రమ ఇన్‌ఛార్జి పద్మ తదితరులు పాల్గొన్నారు.

జైళ్ల శాఖ స్టాల్‌ను ప్రారంభించిన డీజీ వీకే సింగ్: నుమాయిష్‌లో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను శనివారం రాత్రి ఆ శాఖ డైరెక్టర్ జనరల్ వీకే సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని పలు జైళ్లలో ఖైదీలు తయారు చేసిన వస్తువులను ప్రదర్శించారు. జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నగరంతోపాటు పలు ప్రాంతాల్లో 12 పెట్రోలు పంపులు నిర్వహిస్తున్నామని, త్వరలోనే వీటి సంఖ్యను రెట్టింపు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జైళ్ల శాఖ ఐజీ ఆకుల నర్సింహ, డీఐజీ బి.సైదయ్య, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ రాజేశ్, చర్లపల్లి జైలు సూపరింటెండెంట్ భాస్కర్, అర్జున్‌రావు, జైలర్ శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం కృషి: మంత్రి హరీశ్‌రావు



సభలో మాట్లాడుతున్న హరీశ్‌రావు

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమ కార్యక్రమాలని సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. భారతీ నగర్ డివిజన్ పరిధిలోని భెల్ ఎంఐజీ కాలనీలో రూ.6 కోట్లతో మంచి నీటి పైప్ లైన్లకి, రూ.30 లక్షలతో భూగర్భడ్రైనేజీ, రూ.10 లక్షలతో వరద నీటి కాలువ, రూ.46 లక్షలతో బీటీ రోడ్ల రీకార్పెటింగ్, రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు. స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలు ప్రజలకు ఎంతో ప్రయోజనాన్ని కలిగించే కార్యక్రమాలని వాటిని పూర్తి స్థాయిలో సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నామని వివరించారు. ఎంఐజీ కాలనీలో మన కూరగాయలు స్టాల్ ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు కొండా విశ్వేశ్వరరెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, శేరిలింగంపల్లి, పటాన్ చెరు శాసన సభ్యులు అరెకపూడి గాంధీ, గూడెపు మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్లు నాగేందర్ యాదవ్, తొంట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్‌లో 20 శాతం మందికి మాత్రమే ఉద్యోగాలు



విద్యార్థులతో వి.సి.రామచంద్రం

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థుల్లో కేవలం 20 శాతం మందికి మాత్రమే ఉద్యోగాలు లభిస్తున్నాయని ఉస్మానియా ఉప కులపతి రామచంద్రం అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. క్రియా లెర్నింగ్ అకాడమీ, దిల్లీ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో మారియట్ హోటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన ‘రీసెర్చ్ బేసిక్స్ ఫర్ యంగ్ అచీవర్స్’ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బట్టీ పట్టే చదువుల నుంచి విద్యార్థులు సొంతంగా ఆలోచించేందుకు కృషి చేస్తున్న ‘క్రియా’ సంస్థను ఆయన అభినందించారు. ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా సృజనాత్మకంగా ఆలోచిస్తూ సంపూర్ణ జ్ఞానం సంపాదించాలన్నారు. కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.హర్షగుప్తా, దిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ ఎం.కొమురయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



సంకీర్తనాచార్యుడికి జలాభిషేకం

ట్యాంక్‌బండ్‌పై ఉన్న మహనీయుల విగ్రహాలపై పేరుకున్న ధూళి తొలగిపోయేలా సిబ్బంది శనివారం నీటితో పరిశుభ్రం చేశారు



కాలమానిని ఆవిష్కరిస్తున్న కేంద్ర సహాయ మంత్రి డా.మహేష్ శర్మ, తదితరులు

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కాలమానినిని, గోడ పత్రికలను కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ సహాయ మంత్రి డా.మహేష్ శర్మ శనివారం రామోజీ ఫిలిం సిటీలోని సితార హోటల్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రి జోగు రామన్న, ఈఎఫ్ఎస్‌టీ ముఖ్య కార్యదర్శి రజత్‌కుమార్, టీఎస్‌పీసీబీ సభ్య కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

– ఈనాడు, హైదరాబాద్

అరచేతిలో.. అంగన్‌వాడీల సమాచారం


ఓ అంగన్వాడీ కేంద్రం

ప్రతి కేంద్రానికి జియో ట్యాగింగ్ ● క్లిక్ చేస్తే సమస్త సమాచారం తెలిసేలా ఏర్పాట్లు


ఇటీవల చెట్ల కింద అంగన్‌వాడీ టీచర్ల సమావేశం

చేవెళ్ల, న్యూస్‌టుడే

అంగన్‌వాడీ కేంద్రాల స్థితిగతులకు సంబంధించి పక్కా సమాచారాన్ని సేకరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి కేంద్రాన్ని జియో ట్యాగింగ్ చేయాలని నిర్ణయించింది. ఇందుకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. అంగన్‌వాడీ కేంద్రం జియో ట్యాగింగ్ యాప్‌లో వివరాలు నమోదు చేయడానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్లకు ప్రత్యేకంగా యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ ఇచ్చారు. ఈ యాప్‌తో జిల్లా, మండల, కేంద్రం వివరాలను పొందుపరిచి అంగన్‌వాడీ భవనం, అక్కడ పనిచేసే టీచర్, ఆయా, పిల్లలతో కూడిన ఫొటో తీసి అందులో అప్‌లోడ్ చేస్తారు. జియో ట్యాగింగ్ చేయడంతో కేంద్రాలకు సంబంధించిన పక్కా సమాచారం తెలుసుకోవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఇది వరకే చేపట్టిన కార్యక్రమం తుది దశకు చేరుకుంది.

జిల్లాలో ఏడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 1,368 ప్రధాన, 232 మినీ అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో ఆరు నెలల నుంచి ఆరు ఏళ్లలోపు వరకు ఉన్న చిన్నారులు 1.58 లక్షల మంది నమోదై ఉన్నారు. మాతా శిశు సంరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలు చాలా చోట్ల సమస్యలతో కునారిల్లుతున్నాయి. తగినంత మంది సూపర్‌వైజర్లు లేకపోవడంతో పర్యవేక్షణ కొరవడింది. కేంద్రాల పనితీరు నానాటికీ తీసికట్టుగా మారుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా.. ఆశించిన ఫలితాలు రావడం లేదు. ఇప్పటికీ మాతా శిశుమరణాలు పదుల సంఖ్యలో జరుగుతుండటం కలవరపెడుతోంది. పట్టణ కేంద్రాల్లో ఉన్న అంగన్‌వాడీ సెంటర్ల పరిస్థితి పర్వాలేదనిపించినా.. గ్రామాల్లో .సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. కేంద్రాల్లో నమోదై ఉన్న గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు చిన్నారులకు.. ప్రతిరోజూ హాజరయ్యే వారికి పొంతన కుదరడం లేదు. కొన్ని కేంద్రాలు ఎక్కడ ఉన్నాయని తెలుసుకోవడం అధికారులకు కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రతి కేంద్రాన్ని జియో ట్యాగింగ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాంకేతిక పరిజ్ఞానంతో సమగ్ర సమాచారాన్ని సేకరిస్తే సమస్యలను తెలుసుకుని పరిష్కరించవచ్చన్నది ప్రభుత్వ ఆలోచన. అంగన్‌వాడీ భవనం ప్రస్తుత స్థితిగతులు, అద్దె భవనమా.. లేక సొంత భవనమా.. కేంద్రం ఎక్కడ ఉంది అనే సమాచారం జియో ట్యాగింగ్ చేయనున్నారు. దీనివల్ల ప్రతి కేంద్రానికి సంబంధించి వివరాలన్నీ తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని అధికారులంటున్నారు. గుర్తించిన సమస్యలను పరిష్కరించడానికి అవకాశం ఏర్పడుతుందని చెబుతున్నారు. గూగుల్ ద్వారా కేంద్రం ఎక్కడ ఉందన్న విషయం తెలుసుకోవచ్చు.

అద్దె భవనాల్లో అవస్థలు

జిల్లాలో 421 అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చే అద్దె తక్కువగా ఉండటంతో చిన్న గదిని తీసుకొని నెట్టుకొస్తున్నారు. కొన్ని కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు కూర్చోవడానికి తగినంత స్థలం లేక ఇబ్బందులు తప్పడం లేదు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న వాటి పరిస్థితి ఇలా ఉంటే దశాబ్దాల క్రితం నిర్మించిన కొన్ని కేంద్రాలు శిథిలావస్థకు చేరాయి. ఇలాంటివి 180 వరకు ఉంటాయని అంచనా. వీటికి మరమ్మతులు చేపట్టక పోవడంతో ఎప్పుడు కూలతాయో తెలియని పరిస్థితి నెలకొంది. అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు ఉండటంతోపాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటే చిన్నారులను తల్లిదండ్రులు కేంద్రాలకు పంపడానికి ఆసక్తి చూపిస్తారు. చాలా కేంద్రాలు సమస్యల నడుమ కొనసాగుతుండటంతో పేర్లు నమోదు చేసినప్పటికీ పిల్లలను అక్కడికి పంపడానికి తల్లిదండ్రులు ఇష్టపడటం లేదు. జియో ట్యాగింగ్‌తో అయినా సమస్యలను గుర్తించి పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

వంద శాతం ఎల్ఈడీ రైల్వే డివిజన్‌గా హైదరాబాద్

భారతీయ రైల్వేలో ఈ ఘనతను సాధించిన రెండో డివిజన్‌గా గుర్తింపు


ఎల్ఈడీ వెలుగుల్లో కాచిగూడ రైల్వే స్టేషన్

కాచిగూడ, న్యూస్‌టుడే: వంద శాతం ఎల్ఈడీ విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేసిన ఘనతను దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ సొంతం చేసుకుంది. భారతీయ రైల్వేలో 100 శాతం ఎల్ఈడీ దీపాలు పూర్తి చేసుకున్న గుంతకల్లు డివిజన్ తర్వాత రెండో డివిజన్‌గా హైదరాబాద్ ఈ ఖ్యాతిని దక్కించుకుంది. రైల్వే హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ (డీఆర్ఎం) అరుణ్‌కుమార్ జైన్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని కాచిగూడతోపాటు జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూలు, కామారెడ్డి, నిజామాబాద్, బాసర, ఉమ్రి, ధర్మాబాద్ తదితర 100 రైల్వే స్టేషన్లు, 176 లెవెల్ క్రాసింగ్‌ల వద్ద పూర్తిగా ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేశారు. ఉమ్రి, నిజామాబాద్ రైల్వే కాలనీల్లో కూడా వంద శాతం ఎల్ఈడీ దీపాలను బిగించారు. దీంతో విద్యుత్తు వినియోగం లోడ్ రోజుకు 305.58 కిలోవాట్ల నుంచి 180.90 కిలోవాట్లకు తగ్గి ఏటా 5.46 లక్షల యూనిట్ల విద్యుత్తు ఆదా అవుతోంది. తద్వారా హైదరాబాద్ డివిజన్‌కు రూ.43.68 లక్షలు ఆదా అవుతున్నాయి. అందుకుగాను రైల్వే హైదరాబాద్ డివిజన్ సీనియర్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ బి.వెంకటరమణను డీఆర్ఎం అరుణ్‌కుమార్ జైన్ అభినందించారు.

వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో 'తమాషా కథలు'


ధ్రువపత్రాన్ని అందిస్తున్న నరేందర్‌గౌడ్

కాచిగూడ, న్యూస్‌టుడే: తెలుగు విశ్వవిద్యాలయం బాలసాహితీ పురస్కారాన్ని పొంది తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ, విదేశాల్లో లక్షకుపైగా కాపీలు అమ్ముడుపోయిన 'తమాషా కథలు' పుస్తకానికి లండన్ కేంద్రంగా ప్రపంచ వ్యాప్తంగా 170 దేశాల నుంచి వెలువడుతున్న ఇంటర్నేషనల్ వండర్ బుక్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. తమషా కథలు ప్రతి ఆదివారం కొన్ని దిన, వార పత్రికల్లో పదకొండేళ్లుగా నిరవధికంగా ప్రచురితమై 600 కథల మైలురాయిని దాటి బాలల సాహిత్యంలో అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. అందుకుగాను రచయిత పుట్టగుంట సురేశ్‌కుమార్‌కు శనివారం కాచిగూడలోని కార్యాలయంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయ ముఖ్య సమన్వయకర్త బింగినరేందర్‌గౌడ్ రికార్డ్స్ ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. తమషా కథల్లోని 'బాబోయ్ పోలీసులు' అనే కథను మహారాష్ట్ర ప్రభుత్వం ఏడో తరగతి తెలుగు వాచకంలో పాఠ్యాంశంగా చేర్చింది.

మీడియా నైతిక విలువలు పాటించాలి

కేంద్ర సమాచార కమిషనర్ మాడభూషి శ్రీధర్



సదస్సులో మాట్లాడుతున్న మూడభూషి శ్రీధర్

ఉస్మానియా యూనివర్సిటీ, న్యూస్‌టుడే: జర్నలిస్టులతో పాటు మీడియా సంస్థలు నైతిక విలువలు పాటించాలని కేంద్ర సమాచార కమిషనర్ ప్రొ.మాడభూషి శ్రీధర్ సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం విభాగం, తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ)లు సంయుక్తంగా 'ఎలక్ట్రానిక్ మీడియా నైతిక విలువలు' అనే అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. విభాగం అధిపతి ప్రొ.స్టీవెన్‌సన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొ.మాడభూషి శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని తొంభైశాతం మీడియాను కేవలం మూడు, నాలుగు సంస్థలు నియంత్రిస్తున్నాయని తెలిపారు. యూఎస్ఏలో కూడా కేవలం ఆరు సంస్థలు తొంభైశాతం మీడియాను నిర్వహిస్తున్నాయని వివరించారు. జర్నలిస్టులు నైతిక విలువలు గల వార్తల కోసం సమాచార హక్కు చట్టాన్ని వాడుకోవాలని సూచించారు. కార్పొరేట్ సంస్థలు యాజమాన్యంగా మారితే మీడియా వ్యాపారమయమై జాతీయ సమగ్రతకు సమస్యగా మారుతుందన్నారు. దేశంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఎన్ని మీడియా సంస్థలు వాటిపై కార్యక్రమాలు చేస్తున్నారని, ప్రస్తుతం ఎంతమంది ఎడిటర్లు స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్సీ ప్రొ.నాగేశ్వర్ మాట్లాడుతూ మీడియా కార్యక్రమాలు మార్కెట్‌కు అనుగుణంగా తయారు చేస్తున్నారని తెలిపారు. మీడియాలో ప్రభుత్వ జోక్యం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే మూడేళ్ల తరువాత శాటిలైట్‌తో సమాంతరంగా యూట్యూబ్ ప్రసారాలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కేంద్ర ప్రెస్ కౌన్సిల్ సభ్యుడు లక్ష్మణ్, ప్రొబ్స్‌టైమ్స్ ఎడిటర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

భయపడొద్దు.. భయపెట్టాలి


నృత్యం చేస్తున్న యువతులు


వివిధ వేషధారణల్లో...

రాచకొండ షీటీమ్స్ ఇన్‌ఛార్జి సలీమా

నాగోలు: సమస్యను ఎదుర్కొనే ధైర్యం ప్రతి యువతిలోనూ రావాలని.. పోకిరీలను చూసి భయపడొద్దని. . షీటీమ్స్ సహాయంతో వారిని భయపెట్టాలని క్రైమ్స్ అదనపు డీసీపీ, రాచకొండ షీటీమ్స్ ఇన్‌ఛార్జి సలీమా యువతులకు సూచించారు. రామంతాపూర్‌లోని మేఘా బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవం శనివారం నాగోలులోని నిమంత్రణ్ ఫంక్షన్‌ప్యాలెస్‌లో జరిగింది. కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై యువతుల్లో స్ఫూర్తి నింపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు, స్కిట్‌లు అలరించాయి. ఆయా రంగాల్లో ప్రతిభావనులైన సైనా, పీవీ సింధు, మిథాలీరాజ్, సుష్మాస్వరాజ్, కల్పనాచావ్లా, నిర్మలా సీతారామన్, ఐశ్వర్యారాయ్‌ల వేషధారణతో వేదికపై మెరిసిన విద్యార్థినులు ఆహూతుల్లో స్ఫూర్తి రగిలించారు. కార్యక్రమంలో మేఘా, ఓమేగా విద్యాసంస్థల ఛైర్మన్ నాగం మోహన్‌రెడ్డి, వైస్ ఛైర్‌పర్సన్ మాలతీరెడ్డి, కార్యదర్శి సీతారాంరెడ్డి, ప్రిన్సిపల్ లావణ్య ఆనంద్ పాల్గొన్నారు.

'ఎస్సీ, ఎస్టీ వర్గాలపై వేధింపులకు పాల్పడితే ఉపేక్షించం'


మాట్లాడుతున్న కె.రాములు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ వర్గాలు, ఉద్యోగులపై వేధింపులకు పాల్పడితే ఉపేక్షించమని ఎస్సీ, ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యుడు కె.రాములు స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం సుందరయ్య కళానిలయంలో ఆల్ ఇండియా జనరల్ ఇన్సురెన్స్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ రీజనల్ యూనిట్ ఆధ్వర్యంలో దేశంలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, ఎన్జీఓస్, ఎస్సీ, ఎస్టీ సంఘాల పాత్ర అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలపై వేధింపులకు పాల్పడే వారికి శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తాను నగరానికి వచ్చిన సందర్భంగా ఓరియంటల్ బీమా కంపెనీ డీజీఎం, ముగ్గురు ఆర్ఎంలు ప్రోటోకాల్ పాటించలేదని వారిపై తాను కేసు నమోదుకు చర్యలు తీసుకున్నానని చెప్పారు. ఇటీవల నిజామాబాద్ జిల్లాకు చెందిన భాజపా నేత భరత్‌రెడ్డి దళితులను అవమానపరిచారని కమిషన్‌కు ఫిర్యాదు అందిన వెంటనే విచారించి అరెస్టు చేయించామన్నారు. బీమా కంపెనీలకు చెందిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల పదోన్నతులు, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఆల్ ఇండియా జనరల్ ఇన్స్‌రెన్స్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మన్ దిలీప్ పవారీజని సత్కరించారు. సదస్సులో వై.రాములు, సీహెచ్ కాంతారావు, కె.గణేష్ భూపాల్‌రావు, బి.కుసుమలత, పి.వెంకటేశ్వర్‌రావు, కొర్ర నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఇతర భూములే ఎక్కువ..

రంగారెడ్డి జిల్లాలో 21.5 శాతం వ్యవసాయేతర భూమే.. ● దస్త్రాల ప్రక్షాళనలో వెలుగులోకి..

ఈనాడు-హైదరాబాద్

నగర శివారులు సహా రంగారెడ్డి జిల్లా పరిధిలో స్థిరాస్తి వ్యాపారం జోరుగా ఉండటం.. అనేక మంది ఇక్కడి భూములను వ్యవసాయం కోసం కాకుండా పెట్టుబడిగా భావించి కొనుగోలు చేస్తుండటంతో వ్యవసాయేతర భూమి క్రమంగా పెరిగిపోతోంది. దీనికితోడు కొన్ని ప్రాంతాల్లో నీటి వనరులు లేకపోవడంతో భూములను వృథాగా వదిలేస్తున్నారు. ప్రస్తుతం మొత్తం భూమిలో దాదాపు 21.5శాతం మేర వ్యవసాయేతర అవసరాలకే వినియోగిస్తుండటం గమనార్హం. ఇటీవల జరిగిన భూదస్త్రాల ప్రక్షాళన కార్యక్రమంలో ఈ విషయం మరోసారి తేటతెల్లమైంది.



వివరాలు ఇలా..

జిల్లాలో భూముల దస్త్రాల ప్రక్షాళనలో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఎంత మేర భూమిని వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తున్నారన్నది వెలుగులోకి వచ్చింది. ఆశ్చర్యం ఏమిటి అంటే జిల్లాలో దాదాపు ప్రతి ఐదు ఎకరాల్లో ఒక ఎకరం వ్యవసాయేతర అవసరాలకే వినియోగించపడుతుంది. జిల్లాలో 60,022 సర్వే నెంబర్ల పరిధిలో 12,36,952 ఎకరాల భూమి ఉంది. ఇందులో దాదాపు 2,65,657 ఎకరాల భూములు వ్యవసాయేతర భూములుగా గుర్తించారు. అంటే సుమారు 21.5 శాతం భూముల్లో వ్యవసాయం చేయడం లేదు. కొన్ని చోట్ల ఖాళీగా కూడా వదిలేస్తున్నారు. స్థిరాస్తి పెట్టుబడిగానే ఇక్కడి భూములను పరిగణిస్తున్నారు. నగరంతో సహా ఇతర ప్రాంతాలు, దేశాల్లో స్థిరపడ్డవారు రంగారెడ్డిజిల్లా పరిధిలో భూములు కొనుక్కుంటే వాటి విలువ కొద్ది సంవత్సరాల్లోనే భారీగా పెరుగుతుందన్న ఉద్దేశంతో కొనుగోలు చేస్తున్నారు. కొందరు వాటిని వ్యవసాయ క్షేత్రాలుగా మారుస్తుంటే మరికొందరు వృథాగానే ఉంచుతున్నారు. ఇలా ఇతర ప్రాంతాలకు చెందిన వారు కొంటుండటం వల్లనే భూముల దస్త్రాల ప్రక్షాళన సందర్భంగా గ్రామాల్లో భూయజమానులు కనిపించలేదు. వారికోసం ప్రత్యేకంగా సమాచారం ఇవ్వాల్సి వచ్చింది. కొందరు భూయజమానుల చిరునామాలు కూడా తెలుసుకోవడానికి చాలా శ్రమించాల్సి వచ్చిందని రెవెన్యూ అధికారులు ప్రైవేటు సంభాషణల్లో తెలిపారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో అధికం..

వ్యవసాయేతర భూములు అధికంగా రంగారెడ్డిజిల్లాలో అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఉన్నాయి. ఈ మండలంలోని 35 గ్రామాల పరిధిలో 7,843 సర్వేనెంబర్లలో మొత్తం 32,504.07 ఎకరాల భూమి వ్యవసాయేతర భూమిగా ఉందని తాజా పరిశీలనలో నిర్ధారణ అయింది. గండిపేట మండలంలో కూడా ఎక్కువగానే వ్యవసాయేతర భూమి ఉంది. గండిపేట మండలంలోని 24 గ్రామాల్లో 8130 సర్వే నెంబర్లల్లో 24,990 ఎకరాల భూమి ఇతర అవసరాలకోసం వినియోగంలో ఉంది. కనిష్ఠంగా ఆమన్‌గల్ మండలంలోని 9 గ్రామాల్లో 533 సర్వే నెంబర్ల పరిధిలో 621.29 ఎకరాలు వ్యవసాయేతర భూమి ఉంది.

మునిసిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలి

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులందరికీ కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సాయిబాబా ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో సుందరయ్య కళా నిలయం ఎదుట తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభలు ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు జరిగే మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన మున్సిపల్ కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ... ఈఎస్ఐ, పీఎఫ్‌లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండు చేశారు. 2015 సంవత్సరంలో కార్మికుల హక్కుల సమ్మెలో పాల్గొన్న 1600 మందికి నిలిపివేసిన నాలుగు నెలల వేతనాలు చెల్లించాలన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాడే కార్మిక సంఘాల నేతలపై ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఖమర్ అలీ అధ్యక్షత వహించగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సీఐటీయూ రాష్ట్ర, నగర అధ్యక్షుడు జె.వెంకటేష్, ఎస్. రమ, చుక్కా రాములు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాయిబాబా

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

గోల్నాక, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులతో ఉద్యమాలను ఆపలేదని తెలంగాణ ముదిరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి యాదగిరి ముదిరాజ్ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. శనివారం గోల్నాక జైస్వాల్‌గార్డెన్‌లోని కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో పోరాడే హక్కు ప్రతి పౌరుడికి ఉందని స్పష్టం చేశారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరాహార దీక్ష చేపట్టిన మంద కృష్ణ మాదిగను అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. ఆయనపై అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకుని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సతీశ్‌మాదిగ, నర్సయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యాదగిరి ముదిరాజ్

ప్రతిభకు సాన పెడితేనే భవిత

చినజీయర్ స్వామి

శామీర్‌పేట, న్యూస్‌టుడే: ప్రతిభకు సాన పెడితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చినజీయర్ స్వామి విద్యార్థుకు సూచించారు. శనివారం శామీర్‌పేట మండలం బాబాగూడ గ్రామంలోని శాంతినికేతన్ విద్యాలయంలో 2016-17 పదో తరగతిలో ప్రతిభ చూపిన వారికి ఆయన జ్ఞాపికలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గురువుల పట్ల ప్రతి విద్యార్థి కృతజ్ఞత భావంతో ఉండాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సమావేశంలో శాంతినికేతన్ విద్యాలయ ఛైర్మన్ సాగర్‌రావు, డైరెక్టర్ పురుషోత్తంరావు, ప్రిన్సిపల్ కామేశ్వరిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థికి జ్ఞాపిక అందజేస్తున్న జీయర్‌స్వామి

మిస్టర్ తెలంగాణగా రాహుల్

భువనగిరి క్రీడావిభాగం, న్యూస్‌టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి శారీరక దారుఢ్య పోటీలలో హైదరాబాద్‌లోని బాలానగర్‌కు చెందిన రాహుల్ మిస్టర్ తెలంగాణగా ఎంపికయ్యారు. ఈ మేరకు కార్యక్రమ నిర్వాహక ఇన్‌ఛార్జి రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలు 50 కిలోల నుంచి 100 కిలోల వరకు 10 విభాగాలలో జరిగాయి. అన్ని విభాగాల్లో నుంచి నిర్వహించిన పోటీలలో 65 కిలోల విభాగం నుంచి రాహుల్‌ను ఎంపిక చేశామని తెలిపారు. మిస్టర్ తెలంగాణగా ఎంపికైన రాహుల్‌కు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి రూ.25 వేలను నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ మిస్టర్ ఇండియా పోటీలకు తెలంగాణ నుంచి 10 మందిని ఎంపిక చేశారు. పోటీలను తిలకించేందుకు సినీ హీరో సుమన్ హాజరయ్యారు.





మెహిదీపట్నం మిరాజ్ హోటల్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగా పని చేయడం లేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

సందడిగా సాగిన ఆర్‌జే హంట్



ఆర్‌జే హంట్‌లో పాల్గొన్న శ్రీరామ్ తదితరులు

మాదాపూర్, న్యూస్‌టుడే : మాదాపూర్ ఇనార్బిట్ మాల్‌లో శనివారం రాత్రి ఫీవర్ ఎఫ్ఎం రేడియో ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్‌జే హంట్ ఉత్సాహంగా కొనసాగింది. సినీ గాయకులు శ్రీరాం, ప్రముఖ ఆర్‌జే అనురాగ్‌పాండే ముఖ్యఅతిథిలుగా విచ్చేసి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఆర్‌జే కోసం మొత్తం 1000 మంది పోటీ పడగా తుది పోటీకి నలుగురిని ఎంపిక చేశారు. వారికి వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ చాటిన వారిని ఫీవర్ ఆర్‌జేగా ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.





వేడుకలు ప్రారంభిస్తున్న జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, పాల్గొన్న చిన్నారులు

ఉత్సాహంగా క్రీడోత్సవం

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: గాడియం పాఠశాల క్రీడా వార్షికోత్సవాన్ని శనివారం గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చూడముచ్చటైన కవాతు ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అనంతరం సన్‌ఫ్లవర్ నృత్యం, చైనీస్ ఫ్యాన్ డ్రిల్, పాం-పాం డ్యాన్స్, బట్టర్‌ఫ్లై నృత్యం, జిమ్నాస్టిక్, తైక్వాండో తదితర క్రీడా ప్రదర్శనలతో కనువిందు చేశారు. ఈ కార్యక్రమానికి జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయా క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ నిత్యానంద్‌రెడ్డి, డైరక్టర్ కీర్తిరెడ్డి, కోశాధికారి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నగరంలో ఈనాడు

● గచ్చిబౌలి స్టేడియం నుంచి ఉదయం 6 గంటలకు 'ఆడపిల్లల విద్య' కోసం సేవా భారతి ఆధ్వర్యంలో 5కే, 10కే, 21కే పరుగు ● నాంపల్లి పబ్లిక్‌గార్డెన్స్‌లో ఉదయం 7గంటలకు 'ప్రోస్టేట్ అండ్ యూ'పై ఆరోగ్యపన్యాసం ● సంతోష్‌నగర్‌లోని కుతుబ్‌షాహీ టూంబ్స్‌లో ఉదయం 7.30 గంటలకు కృష్ణాకృతి ఆర్ట్ ఫెస్టివల్ వేడుకల్లో భాగంగా జాజ్ హెలెన్ సంగీత ప్రదర్శన ● ఎర్రగడ్డ రైతుబజార్‌లో ఉదయం 8 గంటలకు 'ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం'పై అవగాహన కార్యక్రమం ● కాచిగూడ బద్రుక కళాశాలలో ఉదయం 9 గంటలకు స్వామి వివేకానంద జయంతి వేడుకలు ● సికింద్రాబాద్ సెయింట్ ప్యాట్రిక్స్ హైస్కూల్‌లో ఉదయం 10 గంటలకు సౌతర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్-2018 కార్యక్రమం ప్రారంభం ● బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 1.30గంటలకు 'ట్రూ ఇండియాన్' పురస్కారాల ప్రదానోత్సవం ● నాంపల్లి పబ్లిక్‌గార్డెన్‌లో మధ్యాహ్నం 3గంటలకు తెలంగాణ ఉద్యోగుల అసోసియేషన్ 'దైనందిని', 'కాలమాని' ఆవిష్కరణ ● రవీంద్రభారతిలో సాయంత్రం 5గంటలకు 'స్పిరిట్ ఆఫ్ తెలంగాణ.. కల్చరల్ ఫెస్ట్' కార్యక్రమం ● నల్లకుంట శంకర్‌మఠంలో సాయంత్రం 5.30 గంటలకు 'కర్ణాటిక్' సంగీతం ● బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సాయంత్రం 6.30గంటలకు తెలంగాణ టెక్నికల్ ఇనిస్టిట్యూషన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ 'దైనందిని, కాలమాని' ఆవిష్కరణ

గమనిక: 'నగరంలో ఈనాడు' శీర్షికన ప్రచురించాల్సిన కార్యక్రమాల వివరాలను వాట్సాప్ నంబరు: 79955 64377కు పంపించగలరు.

అమ్మా.. ఆకలేస్తోంది..!

● సర్కారీ బడుల్లో పదో తరగతి విద్యార్థుల ఆకలి కేకలు

● ప్రత్యేక తరగతులతో నీరసించిపోతున్న వైనం

● అల్పాహారం లేక గంటల తరబడి అవస్థలు



అజీజ్‌నగర్‌లో ప్రత్యేక తరగతుల్లో పదో తరగతి విద్యార్థులు

న్యూస్‌టుడే, మొయినాబాద్

'ఖాళీ కడుపుతోనే బడికి వెళ్తున్నాం. ఉదయం సమయంలో కనీసం అల్పాహారం ఇవ్వడం లేదు. బడిలోనే ప్రత్యేక తరగతులకు సాయంత్రం 6 గంటల వరకు ఉంటున్నాం. మధ్యాహ్నం భోజనం తప్ప మరేమీ తినడానికి ఉండటం లేదు.' -సర్కారు బడిలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థి ఆవేదన.

ప్రత్యేక తరగతుల పేరిట ప్రతి రోజు 10 గంటల పాటు పదో తరగతి విద్యార్థులు బడుల్లోనే ఉంటున్నారు. వారికి ఉదయం, సాయంత్రం సమయంలో అల్పాహారం అందక అర్ధాకలితో అలమటిస్తున్నారు. విద్యార్థులకు 'మధ్యాహ్న భోజన'మే దిక్కుగా మారింది. శివారుతో పాటు రంగారెడ్డి జిల్లాలో 239 ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉండగా.. వీటి పరిధిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు 16వేల మంది వరకు ఉన్నారు. ప్రస్తుతం ప్రత్యేక తరగతుల నిర్వహణ చేపట్టారు. ఇందుకోసం 40 రోజుల ప్రణాళిక రూపొందించారు. ఈ 40రోజుల ప్రణాళికలో విద్యార్థులను ఏ విధంగా చదివించాలి. విద్యార్థుల అనుమానాలను ఎలా నివృత్తి చేయాలి. ఏయే సబ్జెక్టుపై ఏ రోజు స్లిప్‌టెస్టు నిర్వహించాలి తదితర అంశాలపై ప్రణాళికలో పొందుపరిచారు. ప్రస్తుతం ప్రత్యేక తరగతుల విద్యాబోధన ప్రతి రోజు ఉదయం 8.30గంటలకే ప్రారంభమవుతుండగా.. సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతున్నాయి. సిలబస్ అంతా ఇప్పటికే పూర్తి కావడంతో.. ప్రత్యేక బోధన కొనసాగిస్తున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు ఉదయం అల్పాహారం, సాయంత్రం ఏదైనా స్నాక్స్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ విధానం జిల్లాలో అమలుకు నోచుకోవడం లేదు. హైదరాబాద్ జిల్లాలోని సర్కారు బడుల్లో పదో తరగతి ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు ఉదయం ఏదైనా టిఫిన్, సాయంత్రం స్నాక్స్ ఇచ్చే ఏర్పాట్లు ఆ జిల్లా కలెక్టర్ ఏర్పాట్లు చేశారు. శివారు, రంగారెడ్డి జిల్లా విద్యార్థులు మాత్రం ఖాళీ కడుపులతోనే చదువులు కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని స్కూళ్లల్లో మాత్రం 'దాత'ల సహాయంతో సాయంత్రం పూట బిస్కట్లు అందిస్తున్నారు. విద్యార్థులకు ఇది ఎంత మాత్రం సరిపోవడం లేదు. ఉదయమే బడికి వెళ్లాల్సి ఉండటంతో.. ఇంట్లోనూ ఏమీ తినకుండానే వెళ్తున్నారు.

ఆరోగ్యంపై ప్రభావం..

సర్కారు బడుల్లో నిరుడూ ఇదే విధంగా విద్యార్థులు ఆకలితో సతమతమవగా.. ఈ సారి అదే పరిస్థితి పునరావృతమైంది. కేవలం మధ్యాహ్న భోజనంపైనే ఆధారపడటంతో.. విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మరో రెండు మాసాల్లో వార్షిక పరీక్షలు మొదలుకానున్న సమయంలో విద్యార్థులు ఆకలికడుపుతో అనారోగ్యాల బారిన పడుతుండటంతో.. విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రత్యేక తరగతుల బోధన సమయంలో స్నాక్స్ కోసం ఒక్కో విద్యార్థికి రూ.2 ఇవ్వాలన్న ఆలోచన అటకెక్కింది. గత నెల 27వ తేదీ నుంచి ప్రత్యేక తరగతుల విద్యాబోధన ప్రారంభమైంది. కేవలం పదిరోజుల వ్యవధిలోనే సింహభాగం విద్యార్థులు తిండిలేక నీరసించిపోతున్నారంటే పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇక స్లిప్ టెస్టులు నిర్వహిస్తున్నప్పటికీ.. నగర శివార్లలోని బడుల్లో మాత్రం ఈ తంతు తూతూమంత్రంగా కొనసాగుతోంది. శుక్ర, శని రెండు రోజుల్లో 'న్యూస్‌టుడే' శివారుల్లోని మొయినాబాద్, గండిపేట, శంషాబాద్ మండలాల్లోని కొన్ని బడుల్లో పర్యటించిన సమయంలో విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఏకరవు పెట్టారు.

సౌకర్యాలూ కరవు..

సర్కారు బడుల్లో చదువుకుంటున్న విద్యార్థులు కనీస సౌకర్యాలు లేకపోవడంతో సతమతమవుతున్నారు. కొన్ని బడుల్లో ల్యాబ్‌లూ లేవు. ఇక సరిపోయినన్ని తరగతులు లేకపోవడంతో ఆరుబయటే చదువుకోవాల్సి వస్తోంది. ప్రస్తుతం ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదో తరగతి విద్యార్థులు చెట్ల నీడే దిక్కుగా మారింది. మూడేళ్ల క్రితం నగర శివారుల్లోని కూకట్‌పల్లి, రాజేంద్రనగర్, చేవెళ్ల, కుత్బుల్లాపూర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, శేరిలింగంపల్లి, ఉప్పల్ నియోజకవర్గాలతో పాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు 'రాష్ట్ర మాధ్యమిక శిక్ష అభియాన్(ఆర్ఎంఎస్ఏ) ఫేజ్-3'లో 103 అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం రూ.32.72కోట్ల నిధులు మంజూరయ్యాయి. నిధులు విడుదలైన ఏడాది కాలంలోనే ఈ గదులను అందుబాటులోకి తేవాల్సి ఉండగా.. తీవ్ర జాప్యం జరుగుతోంది. కుత్బుల్లాపూర్, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, ఉప్పల్, కూకట్‌పల్లి నియోజకవర్గాల్లో రూ.9.98కోట్ల నిధులతో 32 తరగతి గదులను నిర్మించాల్సి ఉండగా.. వీటి పరిధిలో 15 చోట్ల గుత్తేదార్లు టెండర్లు దాఖలు చేయలేదు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, చేవెళ్ల నియోజకవర్గాల్లో మాత్రం చివరిదశలో ఉన్నాయి. ఇక ఎల్బీనగర్, మల్కాజిగిరి, మేడ్చల్ నియోజకవర్గాల్లో రూ.6.25కోట్ల నిధులు ఇవ్వగా.. ఇక్కడ స్థలాల కొరత సమస్యగా మారింది.



శంషాబాద్‌లో ఆగిన భవన నిర్మాణం



మహాగర్జనలో పాల్గొన్న చెరుపల్లి సీతారాములు, బాలకృష్ణ తదితరులు

పాలకుల దోపిడీ వల్లే మత్స్యకారుల జీవితాల్లో చీకట్లు

మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

శంషాబాద్, న్యూస్‌టుడే: పాలకుల దోపిడీ విధానాల వల్లే రాష్ట్రంలో మత్స్యకారుల జీవితాల్లో చీకట్లు కమ్ముకున్నాయని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. శంషాబాద్‌లో మత్స్యకార్మిక సంఘం మహాగర్జన శనివారం రెండోరోజు కొనసాగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన సీతారాములు మాట్లాడుతూ.. మూడేళ్ల కాలంలో ఉచిత చేపపిల్లలు, కొన్ని అరకొర సంక్షేమ పథకాలు తప్ప బడ్జెట్‌లో నిధులు గానీ, ఇతర ఏ రంగాల్లో రావాల్సిన వాటా దక్కడం లేదన్నారు. బీసీ సబ్ ప్లాన్ కమిటి రాష్ట్ర సెక్రటరీ రమణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మత్స్యకార్మికులకు న్యాయం జరగాలన్నారు. బాగా వెనుకబడిన కులాల్లో మత్స్యకారులు ఉన్నారని అన్నారు. మహాగర్జనలో 30 తీర్మాణాలు చేశారు. అనంతరం రాష్ట్ర మత్స్యకార్మిక నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మత్స్యకార్మిక సంఘం అధ్యక్షులుగా కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా లెల్లల బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా శ్రీను, మురారి మోహన్, రమేశ్, శేఖర్, విజయ్, శంకర్, కార్యదర్శులుగా జి.నర్సింహ, లలిత, కొప్పుపద్మ, చందు, శ్రీరాములు తదితరులను ఎన్నుకున్నారు.

హైదరాబాద్ జిల్లా టాక్సా కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: తెలంగాణ ఎయిడెడ్ కాలేజెస్ స్టాఫ్ అసోసియేషన్ (టాక్సా) హైదరాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని బాగ్‌లింగంపల్లిలోని డా.బీఆర్.అంబేడ్కర్ జూనియర్ కళాశాలలో శనివారం సాయంత్రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టాక్సా హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలిగా జి.అన్నామేరీ, ప్రధాన కార్యదర్శిగా ఎన్.జగ్గారావు, సహాయ అధ్యక్షుడిగా భాస్కర్, ఉపాధ్యక్షులుగా సంజుశ్రీ, ఎం.శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా ప్రేమ్‌చంద్, కమిటీ సభ్యులుగా సంజీవ రెడ్డి, సుజాత, యామిని, కె.సునీల్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టాక్సా రాష్ట్ర అధ్యక్షుడు విజయేందర్‌రావు, కోశాధికారి డా.కిషోర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు వెంకటరమణ, అసోసియేట్ అధ్యక్షుడు జాడి ప్రభాకర్, డా.ఉమారావుల పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా విజయేందర్‌రావు మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి ప్రతి నెల 1న జీతాలు చెల్లించాలన్నారు.



స్వర్ణోత్సవ సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న 'షిస్మా' ప్రతినిధులు

సమాజ నిర్మాణానికి తోడ్పాటు

షిస్మా అధ్యక్షుడు సుభాష్ అగర్వాల్

అమీర్‌పేట, న్యూస్‌టుడే: ఇటు నిర్మాణ రంగంతో పాటు అటు సమాజ నిర్మాణానికి తమ వంతు సాయం అందిస్తామని సికింద్రాబాద్, హైదరాబాద్ ఐరన్ అండ్ స్టీల్ మర్చెంట్స్ అసోసియేషన్(షిస్మా) అధ్యక్షుడు సుభాష్ అగర్వాల్ అన్నారు. షిస్మా స్వర్ణోత్సవాలను ఆదివారం శంషాబాద్ సమీపంలోని గ్రాండ్ ఫోర్ట్‌లో నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా షిస్మా ప్రతినిధులు శనివారం అమీర్‌పేటలోని గ్రీన్‌పార్క్ మ్యారీగోల్డ్ హోటల్‌లో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సుభాష్ అగర్వాల్ మాట్లాడుతూ నిర్మాణ రంగంలో ఆధునిక పోకడలకు అనుగుణంగా నాణ్యమైన ఐరన్, స్టీల్ ఉత్పత్తులతో వ్యాపారం సాగిస్తున్నామన్నారు. ఈ రంగంలో వ్యాపారులకు అవగాహన పెంచడం కోసం ఆదాయపు పన్ను, సెంట్రల్ ఎక్సైజ్ వంటి విభాగాలతో తరచూ సదస్సులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) కింద విద్యా వ్యాప్తికి కృషి చేస్తున్నామన్నారు. పెద్ద ఎత్తున షిస్మా స్వర్ణోత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. సావనీర్‌ను ఆవిష్కరించారు. షిస్మా ప్రధాన కార్యదర్శి పవన్ సొంతాలియా, సహ కార్యదర్శి నితిన్ గోయల్, కోశాధికారి అరుణ్ బన్సాల్ తదితరులు పాల్గొన్నారు.

నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగే వరకు పోరు: కోదండరాం



యాత్రగా బయలుదేరుతున్న కోదండరాం, సీపీఐ, సీపీఎం నాయకులు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: నేరెళ్ల ఘటన బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని తెలంగాణ రాజకీయ ఐకాస ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ప్రజా సంఘాలు, జేఏసీ ఆధ్వర్యంలో శనివారం సిద్ధిపేట్ నుంచి నేరెళ్లకు పాదయాత్రగా బయలుదేరే ముందు సికింద్రాబాద్ క్లాక్‌టవర్ లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడు మాసాలు గడిచిపోయినా, రాష్ట్రపతితో పాటు ప్రభుత్వాలను న్యాయం చేయాలని బాధితులు కోరినా ఇప్పటికీ ఫలితం లేకపోదని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇసుక మాఫియా నేరెళ్లలో ప్రమాదాల పేరిట ఎంతో మందిని హత్య చేశారని ఆరోపించారు. ఇటీవల కామారెడ్డిలో వీఆర్ఏను ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపారని పేర్కొన్నారు. విరసం నేత వరవరరావు మాట్లాడుతూ నేరెళ్ల ఘటనలో ఎస్పీ మీద కేసు నమోదు చేయలేదని, బాధితులకు కనీసం చికిత్స కూడా అందకుండా చేశారని తెలిపారు. బాధితులను మంత్రి కేటీఆర్ లొంగదీసుకుని వారికి ఉద్యోగాలు ఇప్పిస్తానని ఉద్యమం చేయకుండా చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఎంసీపీఐ, ఫార్వర్డ్ బ్లాక్, ఎస్‌యూసీఐ, టీపీఎఫ్ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కేశాలంకరణలో మహిళలు నయా విధానాలు అనుసరిస్తున్నారు. సరికొత్త వేషధారణలో మాదాపూర్‌లోని ఓ సెలూన్‌లో కనిపించిందీ మహిళ.

నగరవాసి.. ఆహ్లాద రాశి!




మేడిపల్లి పరిధి నారపల్లి నందనవనంలో పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాట్లు, కండ్లకోయ ఆక్సిజన్ పార్కులో ఆహ్లాదకర పరిసరాలు

● శివారుల్లో త్వరలో మరికొన్ని వనాలు అందుబాటులోకి..

● నడక, యోగాకు అనుగుణంగా వసతులు

ఈనాడు-హైదరాబాద్

స్వచ్ఛమైన గాలి పీల్చలేకపోతున్నాం.. అంతా కాలుష్యం.. ఉదయం కాసేపు నడకకు వెళ్లాలన్నా ఇబ్బందే అని సగటు నగరజీవి ఆవేదన చెందుతున్నాడు. పచ్చదనం నానాటికీ తగ్గిపోతుండటం.. కాంక్రీట్ జనారణ్యంగా నగరం మారిపోతుండటమే దీనికి కారణం. ఈ క్రమంలో నగర శివారుల్లో ఉన్న అటవీ ప్రాంతాలను ఆహ్లాదకర ప్రాంతాలుగా మార్చేందుకు కసరత్తు జరుగుతోంది. ఒక్కో ప్రాంతంలో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో సామాజికవనాలు అభివృద్ధి చేయనున్నారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు సైతం సిద్ధమయ్యాయి.

అడవిలో ఆహ్లాదం

అడవిలో పచ్చటి చెట్ల మధ్య కొద్దిసేపు నడక సాగిస్తే ఎలా ఉంటుంది..? కొద్ది సేపు ఆ పచ్చటి వాతవరణంలో యోగానో.. సైక్లింగ్ చేయడమో చేస్తే మనసుకు ఎంత ఉల్లాసం కలుగుతుంది? నగరవాసులకు ఆహ్లాదాన్ని చేరువ చేసేలా అటవీ శాఖ నారపల్లి, దూలపల్లి, మేడిపల్లిలో ఒక్కో చోట 20హెక్టార్ల చొప్పున అటవీ ప్రాంతంలో వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లు, కూర్చొని సేదతీరేందుకు బెంచీలు, యోగా చేసేందుకు అనువైన షెడ్లు అందుబాటులోకి తీసుకొస్తోంది. కండ్లకోయలోనూ ఇటీవలే మరో అటవీ ప్రాంతాన్ని ఈ తరహాలోనే అభివృద్ధి చేశారు.

కొత్తగా మరికొన్ని..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలో మరికొన్ని అటవీ బ్లాక్‌లను నగర వాసులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అటవీ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా నాగారం, గాజులరామారం, కీసర, కిష్టాపూరం, శామీర్‌పేట సమీపంలోని అటవీ బ్లాకులను గుర్తించారు. ఈ ప్రాంతం చుట్టూ మొదట ఫెన్సింగ్ నిర్మిస్తారు. ఇటీవలే ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తైంది. ఇందులో సదుపాయాలు కల్పించేందుకు ప్రతి హెక్టార్‌కు కనీసం రూ.2లక్షలు చొప్పున ఖర్చు అవుతుందని అంచనా.

అప్పటి షికారీ ఘర్‌లు

నగర శివారుల్లో హెక్టార్ల కొద్దీ అటవీ ప్రాంతం ఉన్నట్లు.. ఇతర ప్రాంతాలకు లేదని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. నిజాం పాలనలో శివారుల్లోని అటవీ ప్రాంతాలను షికారీ ఘర్‌లుగా పిలిచేవారు. వేట కోసం వీటిని పరిరక్షించేవారు.

నగరవాసులకు అనువుగా తీర్చిదిద్దుతాం

– సుధాకర్‌రెడ్డి, డీఎఫ్ఓ, మేడ్చల్ జిల్లా

నగరవాసులు సేద తీరేందుకు శివారుల్లో ఈ ఏడాది మరో ఐదు అటవీ బ్లాకులను అభివృద్ధి చేస్తాం. మొదట నాగారం, గాజులరామారం, కీసర బ్లాకులకు ప్రహరీలు నిర్మించి పనులు ప్రారంభిస్తాం. ఇవి పూర్తైన తరవాత వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరో రెండు బ్లాకులను నందనవనాలుగా, ఆక్సిజన్ పార్కులుగా అభివృద్ధి చేస్తాం. ఇప్పటికే నగరంలో అభివృద్ధి చేసిన కొన్ని అటవీ ప్రాంతాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది.

ప్రేమతో మార్పు తేవాలి : చుక్కా రామయ్య



మాట్లాడుతున్న చుక్కా రామయ్య

ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: నేరం చేసిన వారికి శిక్షలు విధించడం కంటే, ప్రేమతో మార్పు తీసుకొచ్చే ప్రయత్నాలు చేయాలని ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య సూచించారు. నేరం జరగడానికి గల కారణాలను గుర్తించి, మానసిక ప్రక్రియ ద్వారా మార్పు తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం పశ్చిమ మండలంలోని నిరుద్యోగులకు గోషామహల్ పోలీసు స్టేడియంలో కొద్దికాలంగా ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. వీరికి శనివారం మల్లేపల్లిలోని అన్వర్ ఉలూం కళాశాలలో నమూన పరీక్ష నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో చుక్కారామయ్య పాల్గొని మాట్లాడారు. సమస్యకు గల కారణాలు గుర్తిస్తే, పరిష్కరించడం సులవని చెప్పారు. సామాజిక సమస్యల కారణంగానే నేరాలు జరుగుతున్నాయని, సమాజంలో మార్పు కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని సలహా ఇచ్చారు. పోలీసులకు జీత భత్యాలు ఆశించిన స్థాయిలో ఉంటే, లంచాల సమస్యే ఉండదని పేర్కొన్నారు. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో పశ్చిమ మండలం డీసీపీ వెంకటేశ్వర్‌రావు పాల్గొని పోలీసుల విధులు, బాధ్యతల గురించి వివరించారు. గోషామహల్ ఏసీపీ నరేందర్‌రెడ్డి, హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ మధుకరస్వామి, అదనపు ఇన్‌స్పెక్టర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

విజయ్ సాయి కేసులో న్యాయవాది శ్రీనివాస్‌కు ముందస్తు బెయిలు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: సినీ హాస్యనటుడు విజయ్‌సాయి ఆత్మహత్య కేసులో నిందితుడిగా ఉన్న న్యాయవాది శ్రీనివాస్ ముందస్తు బెయిలును పొందారు. గత నెలలో విజయ్‌సాయి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు ముందు తీసుకున్న సెల్ఫీ వీడియోలో తన ఆత్మహత్యకు భార్య వనితతోపాటు న్యాయవాది శ్రీనివాస్, శశిధర్ కారణమంటూ చెప్పాడు. అప్పటికే శ్రీనివాస్.. వనిత, విజయ్‌సాయికి మధ్య విడాకుల కేసు వాదిస్తున్నారు. సంఘటన జరిగిన నాటి నుంచి శ్రీనివాస్ పరారీలో ఉన్నాడు. పోలీసులు అతని కోసం గాలించారు. తన చరవాణి అందుబాటులో లేకుండా ఉండటంతోపాటు ఇంటికి తాళం వేయడంతో పోలీసులు గుర్తించలేకపోయారు. రెండు రోజుల క్రితం శ్రీనివాస్ నాంపల్లి సెషన్స్ కోర్టులో ఈ కేసులో ముందస్తు బెయిలు పొందారు. బెయిలు పొందిన విషయం వాస్తవమేనని జూబ్లీహిల్స్ పోలీసులు స్పష్టం చేశారు. ఈ కేసులో ఎ-1గా ఉన్న వనిత ఇప్పటికే ఒకసారి జూబ్లీహిల్స్ పోలీసుల ముందుకు వచ్చి విచారణకు సహకరించారు. ఆమెకు 41 సీఆర్‌పీసీ కింద నోటీసులు జారీ చేసి పంపారు. మరో రెండు, మూడు రోజుల్లో మరోసారి వనితను విచారణకు పిలిచే అవకాశం ఉందని జూబ్లీహిల్స్ పోలీసులు స్పష్టం చేశారు.

తొలగించిన హోంగార్డులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి: ఆర్.కృష్ణయ్య



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: నియామక పత్రం లేదని సాకు చూపెట్టి అన్యాయంగా తొలగించిన హోంగార్డులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో పోలీసు శాఖలో తొలగించిన హోంగార్డులు, వారి కుటుంబసభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ 2002 నుంచి 2011 వరకు నగరంలోని వివిధ పోలీసుస్టేషన్లలో పని చేసిన 250 మంది హోంగార్డులను నియామక పత్రం లేదని సాకు చూపెట్టి అర్ధంతరంగా తొలగించారన్నారు. ఫలితంగా వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. వీరి వయో పరిమితి దాటిపోవడం వల్ల ఏ ఉద్యోగానికి కూడా అర్హత లేకుండా పోయిందని తెలియచేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వీరిని తక్షణమే తీసుకోవాలని, ఈ విషయమై ముఖ్యమంత్రి కేసీఆర్ మానవతా దృక్పథంతో స్పందించాలని కోరారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. భాజపా రాష్ట్ర శాసనమండలిపక్ష నేత ఎన్.రాంచందర్‌రావు మాట్లాడుతూ తొలగించిన హోంగార్డుల సమస్యలను మండలి దృష్టికి తీసుకువచ్చి వారికి న్యాయం జరిగేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, తొలగించిన హోంగార్డుల సంఘం ప్రతినిధులు రమేశ్‌గౌడ్, కృష్ణాగౌడ్, మనోహర్, బీసీ సంఘాల నేతలు నీల వెంకటేశ్, సి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరె కటిక శంఖారావం ఫిబ్రవరి 8న

సోమాజిగూడ, న్యూస్‌టుడే: ఆరెకటికల వృత్తిని రాష్ట్ర ప్రభుత్వం ఇతర కులాలకు అప్పగిస్తూ కులాల మధ్య చిచ్చుపెడుతోందని ఆరెకటిక పోరాట సమితి ఆందోళన వ్యక్తం చేసింది. మాసం విక్రయించే పనిని ఓ వైపు బహుళజాతి కంపెనీలు దోచుకుని పోతుంటే, ప్రభుత్వం గొల్లకురుమలకు అప్పగించడం సరికాదని పేర్కొంది. తమ వృత్తిని కాపాడుకుంటూ ఐక్యతను చాటేందుకు ఫిబ్రవరి 8న 'ఆరె కటిక శంఖారావం' నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షులు గోగికర్ సుధాకర్ తెలిపారు. సమితి ప్రతినిధులతో కలిసి శంఖారానికి చెందిన గోడపత్రికను శనివారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. తమ కుల జనాభా 12లక్షల దాకా ఉండగా ప్రభుత్వం 70వేలుగా చూపుతోందని ఆరోపించారు. దేశంలోని 12 రాష్ట్రాల్లో ఎస్సీలుగా ఉన్న ఆరెకటికల్ని తెలంగాణలోనూ ఆ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సమితి ఉపాధ్యక్షులు అనీల్, కార్యదర్శి గురుచరణ్, రాష్ట్ర నాయకులు సంతోష్, శివకుమార్ పాల్గొన్నారు.

'మందకృష్ణను విడుదల చేయాలి'

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణకు శాంతియుతంగా పోరాడుతున్న మందకృష్ణ మాదిగపై ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేసిందని, ఆయనపై కేసుల్ని ఎత్తివేసి విడుదల చేయాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత ద్రోహి అని, ఆయన తోవలోనే గవర్నర్ నరసింహన్ దళితుల్ని అవమానిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్, ఆయన కుటుంబంపై ఫిర్యాదు చేస్తే గవర్నర్ చర్యలు తీసుకోకుండా వంతపాడుతున్నారని, కేంద్రం బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యానారాయణ, మాజీ ఎంపీ రాజయ్య, శాసన సభ్యులు సంపత్‌కుమార్, మాజీ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ ఇంటిపార్టీ అధ్యక్షులు డా.చెరుకు సుధాకర్, విరసం నేత ఖాసీం, ప్రొ.గాలి వినోద్‌కుమార్ తదితరులు శనివారం సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశంలో ఈ ఆరోపణలు చేశారు. వర్గీకరణకోసం అవసరమైతే దీక్షను చేపట్టి ప్రాణాలైనా ఆర్పిస్తానని వ్యాఖ్యానించారు. రాజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులకే కాదు మహిళలకూ కనీస గౌరవం ఇవ్వకపోగా వారిని నీచంగా చూస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం నేత నాగయ్య, వివిధ సంఘాల నేతలు ముత్తయ్య, మాశినేని వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మందకృష్ణకు కేంద్ర మాజీ మంత్రి సర్వే పరామర్శ

చంచల్‌గూడ, న్యూస్‌టుడే: శనివారం చంచల్‌గూడ జైల్లో ఉన్న మందకృష్ణ మాదిగను కేంద్రమాజీ మంత్రి సర్వే సత్యనారాయణ పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గాంధేయ మార్గంలో దీక్షకు పూనుకున్న వ్యక్తిని అరెస్టు చేయడం అన్యాయమన్నారు.

లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ సైన్స్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

నాంపల్లి, న్యూస్‌టుడే: కాచిగూడలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ కళాశాలలో అయిదు నెలల లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ సైన్స్ సర్టిఫికెట్ కోర్సులల్లో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ డా.రామ్‌చందర్ పేర్కొన్నారు. ఇంటర్ ఆపై విద్యార్హతలు గల అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 17లోగా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 95425 39185 ఫోన్ నెంబర్లో సంప్రదించాలని ఆయన సూచించారు.



నాంపల్లి సమీపంలోని ఎల్బీ స్టేడియం వద్ద రహదారి మధ్యలో ఓ కాలుష్య మోతాదు ధ్రువపత్ర జారీ వాహనం ఆపి.. రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. అందులోని వ్యక్తి దర్జాగా నిద్రిస్తుండడం గమనార్హం.


గొంగడి కప్పు... చలికి టాటా చెప్పు!



గొంగళ్లను ప్రదర్శిస్తున్న దుకాణదారులు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: డెక్కని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో బేగంపేటలోని దారం షోరూంలో గొంగడి ప్రదర్శన శనివారం ప్రారంభమైంది. నల్ల గొర్రెగా పిలిచే డెక్కని జాతి గొర్రెల నుంచి తీసిన ఉన్నితో తయారు చేసిన సంప్రదాయ గొంగళ్లు కప్పుకొంటే చలి దరికి కూడా చేరదని దుకాణదారులు పేర్కొంటున్నారు. ప్రదర్శనకు హాజరైన సంఘం ప్రధాన కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ.. అరుదైన నల్ల గొర్రెల నుంచి తీసిన ఉన్నితో తయారు చేసే గొంగళ్లకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉందన్నారు. ఈ గొర్రె క్షీణించే దశకు చేరుకుందని, వాటిని సంరక్షించుకోవలసిన అవసరం ఉందన్నారు. రెండేళ్ల కిందట దిల్లీలో జరిగిన లివింగ్ లైట్‌లీ ప్రదర్శనలో తెలంగాణ గొంగడికి చోటు దక్కిందన్నారు. సంగారెడ్డి, సిద్దిపేట ప్రాంతాల్లో తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచామన్నారు.

బింబో & బబ్లూ — అండమాన్‌లో సాహసాలు 4



ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే

– సిసిరో

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు ఏమిటి ఎలా



ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

- పి.గోవిందరెడ్డి, ఇంటర్, బద్వేల్, కడపజిల్లా

జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, దృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

హాయ్! బుజ్జీ!!



బాబోయ్... బాంబ్ సైక్లోన్!

అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలోమీటర్లు ఉంటుంది.

బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్నమాట.

ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

చూడండి చెయ్యండి

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!



చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!



కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.



2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

సెమీఫైనల్లో తెలంగాణ

పాఠశాల క్రీడల త్రోబాల్



ఈనాడు, హైదరాబాద్: జాతీయ పాఠశాల క్రీడల త్రోబాల్‌లో తెలంగాణ బాలురు, బాలికల జట్లు సెమీఫైనల్లో అడుగుపెట్టాయి. క్వార్టర్‌ఫైనల్లో తెలంగాణ బాలుర జట్టు 15-11, 15-13తో కర్ణాటకపై విజయం సాధించింది. బాలికల జట్టు 15-12, 15-14తో మహారాష్ట్ర జట్టును ఓడించింది. చక్కని ప్రదర్శన చేసిన తెలంగాణ క్రీడాకారులను జాతీయ పాఠశాల క్రీడల సమాఖ్య అధ్యక్షుడు సుశీల్ కుమార్ అభినందిచారు.

దేశంలో కబడ్డీది రెండో స్థానం: ప్రదీప్ నర్వాల్

ఈనాడు, హైదరాబాద్: టీవీ వీక్షకుల ప్రకారం దేశంలో కబడ్డీ రెండోస్థానంలో ఉందని ప్రో కబడ్డీ స్టార్ ఆటగాడు, పట్నా పైరేట్స్ కెప్టెన్ ప్రదీప్ నర్వాల్ అన్నాడు. రోజురోజుకు కబడ్డీకి ఆదరణ పెరుగుతుందని తెలిపాడు. శనివారం నాచారం దిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్)లో డీపీఎస్ ప్రో కబడ్డీ అకాడమీ, పల్లవి మోడల్ స్కూల్ ప్రో కబడ్డీ అకాడమీలను రాష్ట్ర మంత్రి జగదీశ్వర్‌యాదవ్, ప్రదీప్ నర్వాల్, దీపక్ హుడా, నితిన్ తోమర్, శాట్స్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, డీపీఎస్ ఛైర్మన్ కొమరయ్య, డైరెక్టర్ పల్లవి రెండు అకాడమీలను ప్రారంభించారు. అనంతరం నర్వాల్ మాట్లాడుతూ "దేశంలో కబడ్డీకి ఆదరణ పెరుగుతోంది. ఐదో సీజన్‌ను వీక్షించిన సంఖ్య గణనీయంగా పెరిగింది. దేశంలో క్రికెట్ తర్వాత అత్యధికంగా చూసేది కబడ్డీ లీగ్‌నే. కబడ్డీకి ఇది శుభ పరిణామం. కబడ్డీని ఒలింపిక్స్‌లో చేర్చితే తొలి స్వర్ణం మనదే"నని అన్నాడు. "హైదరాబాద్ అంటే నాకు ప్రత్యేక అభిమానం. కబడ్డీ లీగ్‌లో మొదట తెలుగు టైటాన్స్‌కే ఆడాను. ఇక్కడ కబడ్డీకి మంచి ఆదరణ ఉంది. కబడ్డీతో పాటు ఇతర క్రీడలకు కూడా హైదరాబాద్ కేంద్రం. దేశంలో కబడ్డీకి విశేష ఆదరణ లభిస్తుంది. మిగతా క్రీడలతో పోల్చుకుంటే కబడ్డీ చాలా ముందుకెళ్లింది. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరడం ఖాయం" అని దీపక్ హుడా తెలిపాడు.



విద్యార్థులతో కబడ్డీ ఆడుతున్న నర్వాల్

కబడ్డీ ఆటగాళ్ల సందడి

అభిమాన ఆటగాళ్లు కళ్లముందు కనిపించడంతో చిన్నారులు ఆనందంతో కేరింతలు కొట్టారు. సుమారు 7000 మంది చిన్నారులు కబడ్డీ ఆరంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాలల మధ్య జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచ్ కూడా ఆకట్టుకుంది. క్రీడాకారులు హోరాహోరీగా పోరాడటంతో మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. కొద్దిసేపటికి ప్రదీప్ నర్వాల్, నితిన్ తోమర్ సైతం కోర్టులో అడుగుపెట్టారు. క్రీడాకారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. నర్వాల్, నితిన్ రైడ్‌లకు వెళ్ళి చిన్నారులను ఉత్సాహపరిచారు.

నిహారిక ఓటమి

రోహ్‌తక్: ఎలైట్ మహిళల జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ నుంచి తెలంగాణ అమ్మాయి నిహారిక గోనెల నిష్క్రమించింది. శనివారం జరిగిన బౌట్లో నిహారిక 9-5తో ఆసియా ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత సీమా పూనియా (ఆర్ఎస్‌పీబీ) చేతిలో ఓడిపోయింది. ఆరంభం నుంచే దాడికి దిగిన పూనియా.. నిహారికకు ఎలాంటి అవకాశమూ ఇవ్వలేదు.

రంగారెడ్డి మహిళల ఫుట్‌బాల్ జట్టిదే

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ అంతర్ జిల్లాల మహిళల ఫుట్‌బాల్ టోర్నీలో పాల్గొనే రంగారెడ్డి జిల్లా జట్టును ఎంపిక చేశారు. 17 మంది సభ్యుల జట్టుకు కాంచనగంగ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. టోర్నమెంట్ ఈ నెల 9 నుంచి 12 వరకు నిజామాబాద్‌లో జరుగుతుంది.

జట్టు: కాంచనగంగ (కెప్టెన్), వెన్నెల (గోల్‌కీపర్), సౌమ్య (గోల్‌కీపర్), సారిక, ఆకాంక్ష, రిధి, శారద, తన్వి, అలేఖ్య, త్రిష (గోల్‌కీపర్), కేశ్వర్ధిని, సృష్టి, సౌమ్య ప్రవీణ్, లిజా జోన్ పెతార్, సౌజన్య, భవాని, జేమ్స్ జక్రియాస్ (కోచ్)



ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 క్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
- ★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 01:30, సా. 06:30, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవీ (ఉ. 09:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పెదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లేవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ ఛీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: **శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, **శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

ఉదయం: 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

ఉదయం: 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

ఉదయం: 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందో బ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

ఉదయం: 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బెస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఏటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

ఉదయం: 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

ఉదయం: 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, **మధ్యాహ్నం:** 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నూక్స్: ది గ్రేటర్ గుడ్.

ఉదయం: 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హాజల్, 11-08 ప్రెడేటర్.

ఉదయం: 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

ఏ సినిమా ఏ హాల్లో...!

ఎంసిఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి): కార్నివల్:అమీర్‌పేట్, 1:30, 7:45, 10:45, ఏషియన్ జిపిఆర్ మల్టీప్లెక్స్: కూకట్‌పల్లి, 10:40, 4:40, 7:35, 10:30, ఏషియన్ సినీస్క్వేర్ మల్టీప్లెక్స్:ఉప్పల్, 10:35, 1:55, 7:40, 10:40, ఏషియన్ ఎమ్ క్యూబ్ మాల్:అత్తాపూర్, 10:40, 4:50, 7:20, ఏషియన్ రాధిక మల్టీప్లెక్స్: ఈసిఐఎల్, 10:30, 1:40, 7:20, 10:40, ఏషియన్ శాహేన్ష:చింతల్, 11:30, 6:30, ఏషియన్ స్వప్న 70:కాటేదాన్, 11:10, 8:55, ఏషియన్ శివ: దిల్‌సుఖ్‌నగర్, 11:15, 6:15, అంబ: మెహదీపట్నం, 11:30, 2:30, 6:30, 9:30, కార్నివల్:లియోనియా, శామీర్‌పేట్, 10:00, 4:15, 10:30, భుజంగ 70:జీడిమెట్ల, 11:00, 2:00, 6:00, 9:00, బివికె మల్టీప్లెక్స్ విజయలక్ష్మి: ఎల్‌బి నగర్, 1:50, 7:30, 10:20, భ్రమరాంబ 70: కూకట్‌పల్లి, 11:30, 2:45, 6:30, 9:45, సినీపోలిస్: మంత్ర మాల్, అత్తాపూర్, 10:00, 12:55, 6:35, 9:30, సినీపోలిస్:సిసిపిఎల్ మాల్, 10:15, 1:15, 7:15, 10:15, సినీప్లానెట్ మల్టీప్లెక్స్: కొంపల్లి, 1:25, 7:35, 10:15, సినీపోలిస్:మంజీర మాల్, కూకట్‌పల్లి, 10:15, 1:15, 7:10, 10:10, పివిఆర్:ఇనార్బిట్, 10:45, 1:50, 7:35, 10:40, పివిఆర్:ఆర్‌కె సినీప్లెక్స్, 10:45, 7:35, 11:00, గెలాక్సీ :టొలి చౌకీ, 2:00, 6:00, 9:00, గణేష్ 70: శంషాబాద్, 11:15, 2:15, 6:00, 9:00, గోకుల్ 70: ఎర్రగడ్డ, 11:15, 2:15, 6:15, 9:15, ఐనాక్స్: జివికె వన్, బంజారాహిల్స్, 5:10, 8:00, 10:30, ఐనాక్స్:మహేశ్వరి పరమేశ్వరీ మాల్, కాచిగూడ, 1:25, 4:20, 7:00, కృష్ణ: నగరం (దమ్మాయిగూడ), 11:00, 2:00, 6:00, 9:00, కళ్యాణి మూవీ మ్యాక్స్: బోయిన్‌పల్లి, 11:15, 2:30, 6:15, 9:30, లక్ష్మి కళా మందిర్:అల్వాల్, 11:30, 2:30, 6:30, 9:30, మీరజ్ సినిమాస్: శాలిని శివానీ, 1:15, 8:00, 10:30, మంజు: కళాసిగూడ, 11:00, 2:00, 6:00, 9:00, ప్రసాద్స్: 10:15, 1:00, 3:45, 5:15, 8:35, 11:15, పివిఆర్: పంజాగుట్ట, 10:35, 4:25, 7:45, 10:50, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: కూకట్‌పల్లి, 10:05, 1:10, 4:50, 7:55, 11:00, శ్రీదేవి: చిలకలగూడ, 11:30, 2:30, 6:30, 9:30, సుష్మ: వనస్థలిపురం, 11:15, 2:15, 6:15, 9:15, సెన్సేషన్: ఖైరతాబాద్, 11:00, 2:00, 6:00, 9:00, శ్రీ లక్ష్మి డీలక్స్: కర్మన్‌ఘాట్, 12:00, 3:00, 7:00, 10:00, శ్రీలత మరియు శ్రీదేవి: చందానగర్, 11:00, 2:00, 6:00, 9:00, సూపర్: బాలాపూర్, 11:15, 2:15, 6:15, 9:15, శ్రీ ప్రేమ: తుక్కుగూడ, 11:00, 2:00, 6:00, 9:00, శ్రీ రమణ 70: అంబర్‌పేట్, 11:00, 2:00, 6:00, 9:00, సాయి రంగా: మియాపూర్, 11:00, 2:00, 6:00, 9:00, శ్రీ కృష్ణ 70:ఉప్పల్, 11:15, 2:15, 6:15, 9:15, శ్రీ రాములు 70:మూసాపేట్, 11:30, 2:30, 6:30, 9:30, శ్రీ సాయి రామ్: మల్కాజ్‌గిరి, 11:15, 2:15, 6:15, 9:15, సుదర్శన్ 35: ఆర్టీసి ఎక్స్ రోడ్స్, 11:00, 2:15, 5:45, 9:15, ఎస్‌విఆర్ట్స్ శివ శక్తి: కాప్రా, 11:00, 2:00, 6:00, 9:00, మేఘ: దిల్‌సుఖ్ నగర్, 11:15, 2:15, 6:15, 9:15, తాళ్లూరి థియేటర్స్: కుషాయిగూడ, 11:00, 2:00, 6:00, 9:00, టివోలి: 7:30, టివోలి: 4:30, వైజయంతి: నాచారం, 11:00, 2:00, 6:00, 9:00, ఎస్వీ సినీస్క్వేర్: పటాన్‌చెరు, 11:00, 2:00, 6:00, 9:00, విమల్ 70:బాలానగర్, 11:15, 2:15, 6:15, 9:15, విశ్వనాథ్ 70: కూకట్‌పల్లి, 11:45, 2:45, 6:45, 9:45.

హాలో! : ఏషియన్ షా:చింతల్, 2:30, 9:30, ఏషియన్ లక్ష్మీకళ: మూసాపేట్, 11:30, 2:45, 6:30, 9:45, కార్నివల్: అమీర్‌పేట్, 2:40, 8:00, ఏషియన్ జిపిఆర్: కూకట్‌పల్లి, 11:00, 1:50, 4:50, 7:45, ఏషియన్ సినీస్క్వేర్: ఉప్పల్, 10:50, 1:50, 4:50, 7:45, ఏషియన్ ఎమ్ క్యూబ్ మాల్:అత్తాపూర్, 1:50, 7:50, అర్జున్ 70: కూకట్‌పల్లి, 11:30, 2:30, 6:30, 9:30, ఏషియన్ రాధిక: ఈసిఐఎల్, 1:50, 7:40, ఏషియన్ గంగా: దిల్‌సుఖ్ నగర్, 2:00, 9:00, ఏషియన్ జ్యోతి: ఆర్‌సి పురం, 11:15, 2:15, 6:00, 9:00, ఏషియన్ స్వప్న 35: కాటేదాన్, 2:10, 5:55, కార్నివల్:లియోనియా, శామీర్‌పేట్, 10:30, 7:40, బివికె విజయలక్ష్మి:ఎల్‌బి నగర్, 11:10, 1:45, 4:30, సినీపోలిస్:మంత్ర మాల్, అత్తాపూర్, 3:50, సినీ టౌన్: మియాపూర్, 2:45, 6:15, సినీపోలిస్:సిసిపిఎల్ మాల్, 4:15, 7:10, సినీప్లానెట్: కొంపల్లి, 1:40, 4:40, 7:40, 10:15, సినీపోలిస్:మంజీర మాల్, కూకట్‌పల్లి, 4:15, పివిఆర్:ఇనార్బిట్, 11:45, 8:10, పివిఆర్:ఆర్‌కె సినీప్లెక్స్, 1:50, ఐనాక్స్:జివికె వన్, బంజారాహిల్స్, 11:50, 7:15, ఐనాక్స్:మహేశ్వరి పరమేశ్వరీ మాల్, కాచిగూడ, 1:10, మీరజ్: శాలిని శివానీ, 2:00, 4:30, నాగేంద్ర: కర్మన్‌ఘాట్, 12:00, 3:00, 7:00, 10:00, ప్రసాద్స్: 10:30, 1:10, 8:10, 10:45, పివిఆర్: పంజాగుట్ట, 1:40, 10:30, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: కూకట్‌పల్లి, 11:20, 8:10, 10:50, రాజధాని 70: దిల్‌సుఖ్‌నగర్, 11:00, 2:00, 6:00, 9:00, రాఘవేంద్ర 70: మల్కాజ్‌గిరి, 11:15, 2:15, 6:15, 9:15, శాంతి: నారాయణగూడ, 11:00, 2:00, 6:00, 9:00, సంపూర్ణ 70:వనస్థలిపురం, 11:15, 2:15, 6:15, 9:15, తాళ్లూరి థియేటర్స్:కుషాయిగూడ, 11:15, 2:15, 6:15, 9:15, టివోలి: 1:50, 4:45, 10:20.

2 కంట్రీస్: ఏషియన్ ఎమ్ క్యూబ్ మాల్:అత్తాపూర్, 1:30, కోణార్క్: దిల్‌సుఖ్‌నగర్, 11:15, 2:15, 6:15, 9:15, ఏషియన్ శివ: దిల్‌సుఖ్ నగర్, 2:15, అరాధన: 11:00, 2:00, 6:00, 9:00, శ్రీనివాస్: ఉప్పల్, 11:30, 2:30, 6:30, 9:30, రాఘవేంద్ర 35: మల్కాజ్‌గిరి, 11:15, 2:15, 6:15, 9:15, ఏషియన్: ఉప్పల్, 4:30, 10:40, విజేత 70:బోరబండ, 11:00, 2:00, 6:00, 9:00, ఏషియన్ లక్ష్మీకళ: మూసాపేట్, 6:15, 9:45, నర్తకి: అల్వాల్, 11:30, 2:30, 6:30, 9:30, శారద 70:కాప్రా, 11:00, 2:00, 6:00, 9:00, శివ పార్వతి: కూకట్‌పల్లి, 11:15, 2:30, 6:15, 9:30, సినీప్లానెట్: కొంపల్లి, 1:30, ఏషియన్ జిపిఆర్: కూకట్‌పల్లి, 4:30, సినీ టౌన్:మియాపూర్, 9:15, జగదాంబ: ఘట్‌కేసర్, 10:45, 2:15, 5:45, 9:15, జ్యోతి: ఐడిపి బొలారం, 11:15, 2:15, 6:15, 9:15, శ్రీ వెంకట సాయి 70: కీసర, 11:00, 2:00, 6:00, 9:00, సంతోష్: ఇబ్రహీంపట్నం, 11:00, 2:00, 6:00, 9:00, రుక్మిణి: పటాన్‌చెరు, 11:00, 2:00, 6:00, 9:00.

ఒక్క క్షణం: ఏషియన్ షా:చింతల్, 11:15, 6:15, ఏషియన్ లక్ష్మీకళ: మూసాపేట్, 11:15, 2:30, 6:15, 9:30, కార్నివల్:అమీర్‌పేట్, 10:00, 4:15, 10:35, ఏషియన్ జిపిఆర్: కూకట్‌పల్లి, 10:45, 1:40, 10:35, ఏషియన్ సినీస్క్వేర్: ఉప్పల్, 10:50, 1:30, 4:35, 7:50, 10:35, ఏషియన్: అత్తాపూర్, 10:35, 4:40, 7:20, 10:45, ఏషియన్ రాధిక: ఈసిఐఎల్, 10:40, 4:35, 7:35, ఏషియన్ గంగా: దిల్‌సుఖ్ నగర్, 11:00, 6:00, ఏషియన్ శాహేన్ష: చింతల్, 2:45, ఏషియన్ స్వప్న 35: కాటేదాన్, 11:15, ఏషియన్ స్వప్న 70: కాటేదాన్, 2:10, 5:55, కార్నివల్: లియోనియా, శామీర్‌పేట్,01:20, 10:20, బివికె విజయలక్ష్మి:ఎల్‌బి నగర్, 11:00, 4:40, 10:30, సినీపోలిస్: మంత్ర మాల్, అత్తాపూర్, 11:00, 1:50, 7:40, సినీ టౌన్: మియాపూర్, 11:15, 6:00, 9:15, సినీపోలిస్:సిసిపిఎల్ మాల్, 10:15, 2:10, 7:30, సినీప్లానెట్: కొంపల్లి, 10:30, 4:20, 7:30, సినీపోలిస్:మంజీర మాల్, కూకట్‌పల్లి, 10:20, 1:45, 7:40, పివిఆర్:ఇనార్బిట్, 11:00, 4:30, 10:50, పివిఆర్:ఆర్‌కె, 1:10, 7:20, బిఆర్ హైటెక్ 70:మాదాపూర్, 11:00, 2:15, 6:00, 9:15, ఇంద్ర: కర్మన్‌ఘాట్, 12:00, 3:00, 7:00, 10:00, ఐనాక్స్:జివికె వన్, బంజారా హిల్స్, 11:00, 4:25, 10:10, ఐనాక్స్: మహేశ్వరి పరమేశ్వరీ మాల్, కాచిగూడ, 4:10, 10:10, లక్ష్మి: శంషాబాద్, 11:30, 2:30, 6:15, 9:15, మల్లికార్జున 70: కూకట్‌పల్లి, 11:15, 2:30, 6:15, 9:30, మీరజ్: శాలిని శివానీ, 10:45, 1:45, 7:15, ప్రశాంత్: సికింద్రాబాద్, 11:00, 2:00, 6:00, 9:00, ప్రసాద్స్: 11:15, 2:15, 8:05, 11:05, అలంకార్ (ప్రతాప్): లంగర్ హౌస్, 11:00, 2:00, 6:00, 9:00, పివిఆర్: పంజాగుట్ట, 11:15, 4:30, 10:40, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: కూకట్‌పల్లి, 11:00, 1:30, 5:15, 11:00, రాజధాని: దిల్‌సుఖ్ నగర్, 11:00, 2:00, 6:00, 9:00, రాజ్యలక్ష్మి 70:ఉప్పల్, 11:00, 2:00, 6:00, 9:00, రాఘవేంద్ర మినీ:మల్కాజ్‌గిరి, 11:15, 2:15, 6:15, 9:15, రంగా 70: జీడిమెట్ల, 11:00, 2:00, 6:00, 9:00, సత్యం: అమీర్‌పేట్ , 11:45, 2:45, 6:45, 9:45, సెలెక్ట్: బొలారం, 12:00, 3:00, 7:00, 10:00, శ్రీలత మరియు శ్రీదేవి: చందానగర్, 11:00, 2:00, 6:00, 9:00, సంధ్య 35:ఆర్టీసి ఎక్స్ రోడ్, 11:00, 2:00, 6:00, 9:00, శ్రీ రమణ :అంబర్‌పేట్, 11:15, 2:15, 6:15, 9:15, శ్రీ సాయి పూజ:సూరారం, 11:00, 2:00, 6:00, 9:00, తాళ్లూరి థియేటర్స్:కుషాయిగూడ 11:15, 2:15, 6:15, 9:15, టివోలి: 11:00, 7:20, 10:30, విష్ణు: వనస్థలిపురం, 11:15, 2:15, 6:15, 9:15.

హిందీ

టైగర్ జిందా హై : ఏషియన్ లక్ష్మీకళ: మూసాపేట్, 2:30, 9:50, కార్నివల్:అమీర్‌పేట్, 10:30, 1:00, 4:30, 7:15, ఏషియన్ జిపిఆర్: కూకట్‌పల్లి, 10:20, ఏషియన్: ఉప్పల్, 1:30, 7:40, 10:55, ఏషియన్ :అత్తాపూర్, 10:30, 1:35, 7:40, 10:30, ఏషియన్ రాధిక: ఈసిఐఎల్, 4:30, 10:30, ఏషియన్ శాహేన్ష: చింతల్, 9:45, ఏషియన్ స్వప్న 35: కాటేదాన్, 8:55, ఏషియన్ శివ: దిల్‌సుఖ్ నగర్, 9:15, కార్నివల్: లియోనియా, శామీర్‌పేట్, 1:00, 4:30, 7:15, బివికె విజయలక్ష్మి:ఎల్‌బి నగర్, 4:15, 7:30, సినీపోలిస్: మంత్ర మాల్, అత్తాపూర్, 10:00, 11:00, 1:15, 4:30, 7:45, 11:00, సినీ టౌన్: మియాపూర్, 11:00, 2:15, 9:15, సినీపోలిస్: సిసిపిఎల్ మాల్, 1:25, 7:00, 10:20, సినీప్లానెట్: కొంపల్లి, 10:35, 4:25, 10:20, సినీపోలిస్: మంజీర మాల్, కూకట్‌పల్లి,01:30, 7:15, 10:30, పివిఆర్:ఇనార్బిట్, 10:30, 1:15, 4:45, 7:25, 11:00, పివిఆర్:ఆర్‌కె, 10:05, 4:00, 11:05, ఐనాక్స్: జివికె వన్, బంజారాహిల్స్, 11:10, 1:10, 1:55, 4:00, 7:30, 10:00, ఐనాక్స్:మహేశ్వరి పరమేశ్వరీ మాల్, కాచిగూడ, 10:10, 11:35, 12:55, 4:30, 7:15, 9:40, 10:00, మీరజ్:శాలిని శివానీ, 10:00, 4:45, 7:30, 11:00, ముక్త ఎ2 సినిమాస్: అబిడ్స్, 11:15, 2:30, 6:00, 9:15, ప్రసాద్స్: 10:30, 1:35, 4:40, 7:45, 10:50, ప్రసాద్స్:లార్జ్ స్క్రీన్, 5:10, 8:15, ప్రియా: మల్లేపల్లి, 6:30, 9:30, పివిఆర్: పంజాగుట్ట, 11:00, 4:10, 7:35, 10:10, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: కూకట్‌పల్లి, 10:05, 11:15, 2:20, 4:45, 7:05, 10:30, శ్యామా: 11:45, 2:45, 6:00, 9:00, టివోలి: ఎక్స్‌ట్రీమ్, 2:00, 10:40, టివోలి: 4:30, 7:30.

హసీనా: పద్మావతి: కాచిగూడ, 11:30, 2:30, 6:00, 9:15, ప్రియా: మల్లేపల్లి, 12:00, 3:00, శ్రీ సాయి రాజా:ముషీరాబాద్ 11:30, 2:30, యాదగిరి: సంతోష్ నగర్, 11:30, 2:30, 6:00, 9:00.

అమెజాన్ ఓభిజాన్: ఏషియన్: అత్తాపూర్, 10:25, సంతోష్: అబిడ్స్, 11:30, 2:30, 6:00, 9:15, సెన్సేషన్ ఇన్సోమ్నియ:ఖైరతాబాద్ 12:00, 3:00, 7:00, 10:00, శ్రీ సాయి రాజా: ముషీరాబాద్, 6:00, 9:00, మెట్రో:బహదూర్‌పుర, 11:30, 2:30, 6:00, 9:00, మీరజ్: శాలిని శివానీ, 4:15, సినీపోలిస్:మంత్ర మాల్, అత్తాపూర్, 2:05, ఏషియన్ రాధిక: ఈసిఐఎల్, 1:40.

ఇన్సిడీయస్: ది లాస్ట్ కీ: వెంకటరమణ: కాచిగూడ, 11:30, 2:30, 6:00, 9:15.

జ్యూమంజి: వెల్కమ్ టూ ది జంగల్: రామకృష్ణ 70 - ఇంద్ర: అబిడ్స్, 11:30, 2:30, 6:00, 9:15.

ఇంగ్లీష్

ఇన్సిడీయస్: ది లాస్ట్ కీ: ఏషియన్ లక్ష్మీకళ: మూసాపేట్ 11:30, 6:30, కార్నివల్:అమీర్‌పేట్, 12:20, 2:30, 10:40, ఏషియన్ జిపిఆర్: కూకట్‌పల్లి, 1:45, 7:40, ఏషియన్ :ఉప్పల్, 10:45, 1:55, 7:50, ఏషియన్: అత్తాపూర్, 11:00, 2:00, 4:50, 10:10, ఏషియన్ రాధిక: ఈసిఐఎల్, 4:40, 10:15, కార్నివల్:లియోనియా, శామీర్‌పేట్, 2:30, 10:10, బివికె విజయలక్ష్మి:ఎల్‌బి నగర్, 11:30, 7:45, సినీపోలిస్: మంత్ర మాల్, అత్తాపూర్, 11:25, 2:50, 5:10, 7:50, 10:50, సినీ టౌన్: మియాపూర్, 11:30, 2:30, 6:30, సినీపోలిస్:సిసిపిఎల్ మాల్, 11:50, 2:20, 4:40, 10:50, సినీప్లానెట్: కొంపల్లి 10:50, 4:35, 7:50, 10:30, సినీపోలిస్:మంజీర మాల్, కూకట్‌పల్లి, 11:20, 2:15, 4:50, 10:50, పివిఆర్:ఇనార్బిట్, 10:50, 5:00, 10:10, పివిఆర్:ఆర్‌కె, 1:30, 10:55, ఐనాక్స్:జివికె వన్, బంజారాహిల్స్, 11:35, 2:15, 8:10, 11:00, ఐనాక్స్:మహేశ్వరి పరమేశ్వరీ మాల్, కాచిగూడ, 10:40, 2:50, 7:25, 10:30, మీరజ్: శాలిని శివానీ, 11:15, 5:00, 10:00, ప్రసాద్స్: 10:45, 3:45, 5:55, ప్రసాద్స్:లార్జ్ స్క్రీన్, 12:30, 11:15, పివిఆర్: పంజాగుట్ట, 10:40, 1:10, 5:30, 8:00, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: కూకట్‌పల్లి, 11:50, 5:50, 8:20, 11:00, తారకరామా: కాచిగూడ, 11:15, 2:15, 6:00, 9:00, టివోలి: 11:45, 5:15, టివోలి: 10:15.

జ్యూమంజి: వెల్కమ్ టూ ది జంగల్ - 3డి: కార్నివల్:అమీర్‌పేట్, 12:00, 5:00, 7:40, 10:20, కార్నివల్:లియోనియా, శామీర్‌పేట్, 12:00, 5:15, బివికె విజయలక్ష్మి:ఎల్‌బి నగర్, 1:45, 10:00, సినీపోలిస్:మంత్ర మాల్, అత్తాపూర్, 11:30, 2:00, 5:05, 7:25, 10:00, సినీపోలిస్:సిసిపిఎల్ మాల్, 11:10, 1:45, 4:35, 7:35, 10:10, సినీపోలిస్:మంజీర మాల్, కూకట్‌పల్లి, 11:30, 2:10, 5:00, 7:45, 10:10, పివిఆర్:ఇనార్బిట్, 11:10, 1:50, 4:55, 7:50, 10:30, పివిఆర్:ఆర్‌కె సినీప్లెక్స్, 10:30, 4:25, 7:50, ఐనాక్స్:జివికె వన్, బంజారాహిల్స్, 10:40, 1:20, 4:50, 7:20, 10:50, ఐనాక్స్:మహేశ్వరి పరమేశ్వరీ మాల్, కాచిగూడ, 11:20, 1:55, 5:10, 7:45, 10:20, మీరజ్: శాలిని శివానీ, 11:00, 1:45, 7:15, 10:45, ప్రసాద్స్: 6:35, 11:05, ప్రసాద్స్:లార్జ్ స్క్రీన్, 10:00, 2:40, పివిఆర్:పంజాగుట్ట, 11:05, 1:45, 7:30, 11:00, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: కూకట్‌పల్లి, 11:15, 2:00, 2:40, 5:20, 8:00, 10:40, టివోలి: 11:30, 2:00, 7:45.

పిచ్ పర్ఫెక్ట్ 3: కార్నివల్:అమీర్పేట్, 5:30, ఏషియన్:ఉప్పల్, 10:30, కార్నివల్:లియోనియా, శామీర్‌పేట్, 7:50, సినీపోలిస్:మంత్ర మాల్, అత్తాపూర్, 8:10, సినీపోలిస్:సిసిపిఎల్ మాల్, 5:20, సినీపోలిస్: మంజీర మాల్, కూకట్‌పల్లి, 4:50, పివిఆర్:ఇనార్బిట్, 1:55, 8:05, పివిఆర్:ఆర్‌కె సినీప్లెక్స్, 4:40, ఐనాక్స్:జివికె వన్, బంజారాహిల్స్, 2:30, 8:30, ఐనాక్స్:మహేశ్వరి పరమేశ్వరీ మాల్, కాచిగూడ,11:05, 8:00, ప్రసాద్స్: 6:30, 9:00, పివిఆర్:పంజాగుట్ట, 2:30, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: కూకట్‌పల్లి, 12:25, 2:00, 8:30.

ఆల్ ది మనీ ఇన్ ది వరల్డ్: సినీపోలిస్:మంత్ర మాల్, అత్తాపూర్, 4:30, 10:20, సినీపోలిస్:మంజీర మాల్, కూకట్‌పల్లి, 4:40, 10:30, పివిఆర్:ఇనార్బిట్, 2:35, 7:10, 10:20, ఐనాక్స్:జివికె వన్, బంజారాహిల్స్, 10:20, 4:25, 10:40, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్:కూకట్‌పల్లి, 11:10, 2:10, 7:40, 10:40.

కోకో - 3డి: ప్రసాద్స్: 4:00, పివిఆర్:ఇనార్బిట్, 2:10, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: కూకట్‌పల్లి, 5:05.

ఫెర్డినాండ్ - 3డి: పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: కూకట్‌పల్లి, 2:40.

వాండర్ : ఐనాక్స్:జివికె వన్, బంజారాహిల్స్, 2:40, పివిఆర్:ఇనార్బిట్, 4:40, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్:కూకట్‌పల్లి, 5:10.

స్టార్ వార్స్:ది లాస్ట్ జేడీ - 3డి: ప్రసాద్స్: 1:00, ఐనాక్స్:జివికె వన్, బంజారాహిల్స్, 5:20, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: కూకట్‌పల్లి, 10:50.

జ్యూమంజి: వెల్కమ్ టూ ది జంగల్ - తెలుగు: సప్తగిరి: ఆర్టీసి ఎక్స్ రోడ్స్, 11:00, 2:00, 6:00, 9:00.

ప్రాజెక్ట్ జెడ్: ఏషియన్: అత్తాపూర్, 4:40, ఏషియన్:ఉప్పల్, 4:50, ఏషియన్ లక్ష్మీకళ: మూసాపేట్, 2:45, పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: కూకట్‌పల్లి, 2:15, 10:45, సినీప్లానెట్: కొంపల్లి, 1:50.

గృహం: టివోలి: 11:15, 2:00.

మళ్ళీ రావా: పివిఆర్ ఫోరమ్ సుజన మాల్: కూకట్‌పల్లి, 4:15.

మాతంగి: స్వప్న: అబిడ్స్, 2:30, 6:00, 9:00, వెంకటాద్రి 70: 11:15, 2:15, 6:15, 9:15, అంజలి: సికింద్రాబాద్, 11:15, 2:15, 6:15, 9:15.

సారథి: ఏషియన్ సినీస్క్వేర్: ఉప్పల్, 10:55.

చిలుకూరు బాలాజీ: స్వప్న సినిమాస్: అబిడ్స్, 11:30, దేవి 70: ఆర్టీసి ఎక్స్ రోడ్స్, 11:00, 2:15, 5:45, 9:15, గెలాక్సీ: టొలి చౌకి, 11:00.

అమెజాన్ అడ్వెంచర్ : సంధ్య 70: ఆర్టీసి ఎక్స్ రోడ్స్, 11:00, 2:00, 6:00, 9:00, ఏషియన్ సినీస్క్వేర్: ఉప్పల్, 4:50.

అర్జున్ రెడ్డి: శ్రీ కృష్ణ: అలియాబాద్ (శామీర్‌పేట్), 11:00, 2:00, 6:00, 9:00.

ఇన్సిడీయస్: ది లాస్ట్ కీ - తెలుగు: శ్రీ మయూరి: ఆర్టీసి ఎక్స్ రోడ్స్, 11:15, 2:15, 6:15, 9:15.

- నెలకు 4-5 వేల వరకు శస్త్ర చికిత్సలు
- ఒకప్పుడు 2 వేలు గొప్ప విషయం
- సరైన జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు



కిడ్నీలకు.. రాళ్ల దెబ్బ!



ఈనాడు, హైదరాబాద్: మూత్రపిండాలకు(కిడ్నీలకు) రాళ్ల దెబ్బ తగులుతోంది. గతంతో పోల్చితే కిడ్నీల్లో రాళ్ల సమస్యతో నిమ్స్‌కు వస్తున్న రోగుల సంఖ్య రెండింతలు పెరిగింది. నిత్యం 150-170 మంది మూత్ర సంబంధిత(యురాలజీ) సమస్యలతో వైద్యులను సంప్రదిస్తున్నారు. ఇందులో 50-70 శాతం మంది కిడ్నీల్లో రాళ్లతోనే వస్తున్నారు. ఒకప్పుడు నెలకు 2 వేల వరకు ఈ తరహా శస్త్ర చికిత్సలు చేయడం ఒక రికార్డు. ప్రస్తుతం ఆ సంఖ్య 4-5 వేలకు చేరిందని వైద్యులు చెబుతున్నారు. రోగుల్లో 30-35 ఏళ్ల లోపు యువత కూడా ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. కేవలం నిమ్స్‌లోనే ఈ పరిస్థితి ఉంటే ఇక నగరంలో ఇతర ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో తీసుకుంటే ఈ సంఖ్య భారీగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటానికి రకరకాల కారణాలు దోహదం చేస్తాయి. ముఖ్యంగా చాలామంది దాహం వేస్తే తప్ప నీళ్లు తాగరు. అది కూడా ఒకటి అరా గ్లాసుతో సరిపెట్టుకుంటున్నారు. నీళ్లు తక్కువగా తీసుకునే వారిలో మూత్ర పిండాల్లో రాళ్లు వచ్చే అవకాశం ఎక్కువ. ఇక టమోటా, క్యాబేజీ, పాలకూర తదితర ఆకుకూర, కాయగూరల్లో కాల్షియం ఆక్సిలేట్ ఎక్కువగా ఉంటుంది. ఈ కూరలు తరచూ ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడా అవి మూత్ర పిండాల్లో రాళ్లు ఏర్పడానికి దోహదం చేస్తాయి. కొందరు తరచూ కోలాలు ఎక్కువగా తీసుకుంటారు. కూల్ డ్రింక్స్‌లో ఉన్న అధిక శాతం యూరిక్ ఆమ్లం కూడా మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటానికి దారి తీస్తాయని వైద్యులు పేర్కొంటున్నారు. ఇక జన్యుపరమైన సమస్యల వల్ల కూడా కిడ్నీల్లో రాళ్ల సమస్యకు దారి తీస్తుందన్నారు.

వణకాల్సిన అవసరంలేదు

కిడ్నీల్లో రాళ్లంటే వణికి పోవాల్సిన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు. సాధారణంగా 2 ఎంఎం నుంచి 6 ఎంఎం రాళ్లు పెద్ద ప్రమాదం కాదు. ద్రవపదార్థాలను ఎక్కువగా తీసుకుంటే వాటంతట అవే యూరిన్ ద్వారా బయటకు వచ్చేస్తాయి. ఒక సెంటీమీటరు కంటే ఎక్కువ ఉంటే మాత్రం చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు. వివిధ పరీక్షల తర్వాత ఔషధాలు.. లేదంటే శస్త్ర చికిత్స అవసరమో వైద్యులు నిర్ణయిస్తారు. ముఖ్యంగా కిడ్నీల్లో రాళ్లు ఉన్నట్లైతే రకరకాల లక్షణాలు బయటకు కన్పిస్తాయి. కొందరిలో తీవ్రమైన కడుపు నొప్పి వస్తుంది. కొన్నిసార్లు ఇది కడుపుపై భాగంలోనూ పొత్తి కడుపులో వస్తుంది. కొన్నిసార్లు వెన్నెముక కింద భాగంలో వస్తుంది. అప్పుడప్పుడు జ్వరం వస్తుంది. వాంతులతోపాటు వికారంగా అన్పిస్తుంది. మరికొందరికి మూతంలో రక్తం కూడా పడుతుంది. ఇక ఇంకొందరిలో ఎలాంటి లక్షణాలు లేకుండానే సాధారణ పరీక్షల్లో కిడ్నీలు, బ్లాడర్‌లో రాళ్లు ఉన్నట్లు తేలుతుంది. ఎలాంటి లక్షణాలు లేవు కాబట్టి నిర్లక్ష్యం చేసేందుకు వీల్లేదు. వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకోవాలి. నిర్లక్ష్యం చేయడం వల్ల అది మూత్ర పిండాల వైఫల్యానికి దారి తీయొచ్చు. అదేవిధంగా మధుమేహం ఉన్న వారిలో మూత్రపిండాల్లో ఇన్‌ఫెక్షన్‌కు కారణమవుతాయి. ఎలాంటి కిడ్నీ వ్యాధులనైనా నిర్లక్ష్యం చేసేందుకు వీల్లేదని వైద్యులు చెబుతున్నారు.

చిన్న చిన్న జాగ్రత్తలతో దూరం

- గతంతో పోల్చితే కిడ్నీల్లో రాళ్లతో బాధపడుతూ ఎక్కువ మంది చికిత్స తీసుకోవడానికి వస్తున్నారు. ఇందులో అన్ని వయసుల వారు ఉంటున్నారు. మొత్తం 3 శస్త్రచికిత్స థియేటర్లు ఉన్నాయి. ని త్యం 10-12 వరకు మేజర్ శస్త్ర చికిత్సలు చేస్తాం. మరో 10-12 వరకు మైనర్ చికిత్సలు జరుతుంటాయి.
- చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకోవడం వల్ల కిడ్నీల్లో రాళ్లు రాకుండా చూసుకోవచ్చు. 24 గంటల్లో 1.5-2 లీటర్ల నీళ్లు తాగాలి. వ్యక్తులను బట్టి ఈ పరిమాణం మారుతుంది. బాగా ఎండలో పనిచేసే వారు ఇంకా ఎక్కువే తీసుకోవాలి.
- చెమట ఎక్కువ పోతుంటే తద్వారా సోడియం, పోటాషియం బయటకు పోతుంటాయి. వాంతులు, నీళ్ల విరోచనాలు అయ్యే సమయంలో ఇదే జరుగుతుంది. ఫలితంగా కిడ్నీల వైఫల్యానికి దారి తీస్తుంది. ఇలాంటప్పుడు ఎప్పటికప్పుడు వాటిని తిరిగి శరీరంలోకి పంపాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, ఉప్పు కలిపిన నిమ్మరసం లేదంటే ఎలక్ట్రాల్ పౌడర్ నీటిలో కలిపి అందించాలి.
- యూరిక్ ఆమ్లం, కాల్షియం ఆక్సిలైట్ ఎక్కువగా ఉండే పదార్థాలను తరచూ తీసుకోవడం తగ్గించాలి. కిడ్నీల్లో రాళ్ల ఉన్న లక్షణాలు కన్పిస్తే వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.

– డాక్టర్ రామిరెడ్డి, యురాలజీ విభాగాధిపతి, నిమ్స్



లక్కీ డ్రా తీస్తున్న కళాంజలి డైరెక్టర్ శైలజాకిరణ్

'మా బంగారు కళాంజలి' విజేత శోభ

సైఫాబాద్ షోరూమ్‌లో లక్కీ డ్రా తీసిన శైలజాకిరణ్

నారాయణగూడ: లాభాలను తగ్గించుకొని, సరసమైన ధరలకే నాణ్యమైన ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కళాంజలి డైరెక్టర్ శైలజా కిరణ్ తెలిపారు. గత డిసెంబరు నుంచి జనవరి 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కళాంజలిలో 'మా బంగారు కళాంజలి మహోత్సవం' నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం సైఫాబాద్ కళాంజలి (హ్యాండీక్రాఫ్ట్ ఎంపోరియం)లో వినియోగదారుల సమక్షంలో శైలజా కిరణ్ మూడో లక్కీ డ్రా తీశారు. శోభ చెన్నుభొట్ల (కూపన్ నంబరు 020999)ను విజేతగా ప్రకటించారు. గతవారం జూబ్లీహిల్స్ షోరూమ్‌లో నిర్వహించిన లక్కీ డ్రా విజేత అరుంధతి రెడ్డికి బంగారు హారాన్ని అందజేసి, అభినందించారు. అనంతరం శైలజా కిరణ్ మాట్లాడుతూ.. తమ దగ్గరకు వచ్చే వినియోగదారులకు క్రిస్మస్, నూతన నంవత్సరం సందర్భంగా 'మా బంగారు కళాంజలి' మహోత్సవానికి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. గత డిసెంబరు నుంచి తమ లాభాలను తగ్గించుకొని, అన్ని వర్గాల ప్రజలకు కళాంజలి వస్త్రశ్రేణి అందుబాటులోకి తీసుకురావాలని ధరలు కూడా తగ్గించుకోన్నట్లు వెల్లడించారు. నాణ్యత విషయంలో కళాంజలి ఎప్పుడూ రాజీపడలేదన్నారు. వెయ్యి రూపాయల చీర మొదలుకొని ఆపై ధరల్లో ఇక్కడ వస్త్రశ్రేణి ఉందన్నారు.

సీఎం ముందుచూపుతోనే వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్తు



మాట్లాడుతున్న దేవులపల్లి ప్రభాకర్‌రావు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపు, విద్యుత్తు ఇంజినీర్లు, ఉద్యోగుల సమష్టి కృషితోనే వ్యవసాయ రంగానికి నిరంతర ఉచిత విద్యుత్తు పంపిణీ ఘనత సాధించామని జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు స్పష్టం చేశారు. బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధరకు విద్యుత్తు కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని, దీనిపై ఎలాంటి విచారణకైనా ఎప్పుడైనా, ఎక్కడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధమని సవాల్ విసిరారు. శనివారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కళా భవన్‌లో విద్యుత్తు అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (వీఏఓఏటీ) ఆధ్వర్యంలో నూతన సంవత్సర దైనందిని, కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. 2014 జూన్ 2న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు ఉందన్నారు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్తు 14,913 మెగావాట్లు అని చెప్పారు. టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి, టీఎస్ఎన్‌పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివాజీ, వీఏఓఏటీ అధ్యక్షుడు ఎన్.అశోక్, ప్రధాన కార్యదర్శి అంజయ్య, విజయ్, విద్యుత్తు శాఖలోని ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఉప రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో...

నేడు, రేపు ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, న్యూస్‌టుడే: ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు నగరంలో పర్యటించనున్న నేపథ్యంలో ఆది, సోమవారాలు నిర్దేశించిన పలు మార్గాల్లో ఆంక్షలు, దారి మళ్లింపులు ఉంటాయని నగర సీపీ వి.వి.శ్రీనివాసరావు తెలిపారు.

ఆఫీసర్ వద్ద పనిచేయుటకు డ్రైవర్ మరియు కుక్ కావలెను. జీతం: 14,000 నేడు సాయంత్రం 4 గం॥లకు యూసఫ్‌గూడలో సంప్రదించగలరు. ✆ 9440440429

మెహిదీపట్నంలో ఇంటి కారు నడుపుటకు 5సం॥లు అనుభవం ఉన్న "కారుడ్రైవరు" కావలెను. సంప్రదించండి. ✆ 9885890222 / 9674107074

UBER లో అనుభవం గల డ్రైవర్ ఇండికా కారు నడుపుటకు కావలెను. అంబర్‌పేట, రామంతాపూర్, DSNR ప్రాంతాల వారికి ప్రాధాన్యత డైలీ, వీక్లీ పేమెంట్. ✆ 8186809450

అమీర్‌పేట అనుభవం గల డ్రైవరు వెంటనే కావలెను. జీతం: రూ॥ 12,000/- అమీర్‌పేట పరిసర ప్రాంతముల వారికి ప్రాధాన్యత. ఫోన్: 9490000356/ 9160131170

వెంటనే బ్యాడ్జి నెం ఉన్నా/ లేకున్నా ఆఫీస్ వెహికిల్స్/ ఇంటి బండ్లు నడుపుటకు డ్రైవర్స్ కావలెను. ఫ్యామిలి/ బ్యాచిలర్ అకామిడేషన్ డ్యూటీలు కలవు. జీ: 13-16వేలు+ESI, PF. ✆ 9100020742/ 9100020743

ఉద్యోగ అవకాశాలు: హైదరాబాద్ నందు ఒక ప్రముఖ Pvt కంపెనీలో పనిచేయుటకు మంచి అనుభవం గల డ్రైవర్స్ & ఆఫీస్‌బాయ్స్ కావలెను. జీతం + ఉచిత భోజన వసతి ఇవ్వబడును. ✆ 9100666350

అనుభవం కల్గిన బ్యాచ్‌నెంబర్ కల్గిన డ్రైవర్స్ OLA UBER క్యాబ్స్ కొరకు సికింద్రాబాద్ పరిసరాల నందు నివసించువారు కావలెను. ✆ 9949777360

డ్రైవర్లు కావలెను. ఇంటి కార్లపై డ్యూటీ కొరకు హైదరాబాద్ అన్ని ఏరియాలలో 3సం॥ల అనుభవం జీ॥ 12K-14K. Ph: 9030266644, 9030266688.

డ్రైవర్లు: Eurokids స్కూల్ KPHB నందు పనిచేయుటకు స్కూల్ బస్ డ్రైవర్ కావలెను. ✆ 9866669922

బండ్లగూడ జాగిర్‌లోగల గ్యాస్‌ఏజెన్సీలో పనిచేయుటకు సొంత ఆటో కలిగిన Delivery Cum Drivers కావలెను. ✆ 9502383223/ 8978414509.

ACCOUNTING

Wanted Employees with B.Com, MBA (Fin/ HR), M.Com, CA, CMA (Qualified/ Semiqualified) Freshers/ having Experience in Chartered Accountants Office. Mail your resume to: camnreddy@gmail.com

Required Senior Accountant having Exp. 8 to 10 Yrs, Well Versed with Accountancy, Taxation & Balance Sheet for a Mfg. Unit. Located @ IDA Cherlapally, Near by people are Preferred. Mail: venugopal@gopalandco.com; ✆ 9391029085

LG AC Dealer In Ameerpet Requires Accounts Asst With 1-2 Yrs Tally Exp, Office Asst With Good Computer Knowledge. 9848017069, 9848915333

Female Accountant Required with Tally Knowledge for Factory Admin Office @L.B.Nagar ✆ 9866549954

Wanted Assistant Accountant with Two Wheeler For Our Oil Distribution Firm, Near L.B.Nagar Hyd. Cont: 7675007111

Wanted Receptionist Cum Accountant with 2 Yrs Exp. In Tally Package for Construction Company @ Hitex to Kondapur Rd. 9701240001

Req: Qualified & Exp Accountant, Salary Negotiable Send Resume: ExcelofficeSystems@yahoo.co.in Excel Office Systems Jeedimetla ✆ 040-65227721

బ్రాహ్మణపల్లి (తుర్కయాంజాల్, నాగార్జున సాగర్ రోడ్డు)లో ప్రముఖ ఫార్మ కంపెనీలో పనిచేయుటకు అకౌంటెంట్ 1-2సం॥ అనుభవం (లేడీస్) కావలెను. Ph: 9849016762

ARCHITECTS / INTERIOR DESIGNERS

Wanted Auto-Cad Drafts Men, Exp. In Interiors 1 to 2 Yrs Exp. with Sketch Up & 3DS Max Preferable. Ph: 8099911197

ENGINEERING

Wanted Civil Engineers Exp. 3 to 5Yrs & Exp Drivers. A.S.R Constructions, 105, Vijaya Apts, D.K.Road, Ameerpet. ✆ 23750280/ 8919113902

Asst. Surveyors (Training for total stations & DGP's) Qly: Civil, ITI, Diploma, Inter, walk-in with original Certificates, Ideal Survey Ameerpet ✆ 8555061881.

Require Civil Engineers B.Tech/ Dip (Civil) with 2-5 Yrs Experience for a Housing Project near BHEL ✆ 8309235943.

MEDICAL

Medical Practice -Slot Vaccant for Morning Session for Practitioners at Modernized Clinic in Vijaya Nagar Colony, Hyd. ✆ 9849825280

Wanted Exp. Salesmen (Min 2yrs Exp.) Computer Operatros, Pharmacist, Helpers. High Salary (Upto 20K) + Buspass. M/F P/F Time, Walk-in anyday 2 PM- 6 PM, Meet Mr. Shailesh, Mukesh Medical Hall, Opp: Nims, Panjagutta.

Happy Hospital @ Madinaguda Req. Neonatalogists, Pediatricians, Administrators, HR, Marketing Executives Lab Technicians, & Drivers ✆ 9347333386/ 9885230646

Medical Representatives required @ Hyd for Atlanta Biotec 1-2 Years Exp. or Fresh Graduates. Send your Resume to : atlantabiotecjobs@gmail.com

Asian Hospitals Motinagar Requires DMO's, Executives, Nurses, Receptionist, Pharmacists ,MKTG Exec. Ph: 9949015009/ 8885577878 Email:lvuyyuru@gmail.com

Wanted: Staff Nurses / Aayas with Good Exp in PICU / NICU for Children Hospital Beeramguda ✆ 9912211772 / 9550050664

A Corporate Medical Centre in Gachibowli, Hyderabad Requires - Radiologist, Gynaecologist / Sonographer, Pharmacist, Marketing Executive, Front Office. Send CV to: contact@arMD.in / 9959055121

Wanted Dental Doctors for Siddipet (7671909090) Godavarikhani (7893218299)

Wanted NICU & Staff Nurses, Lab Technicians Contact: JJ Hospital Near S.R. Nagar. ✆ 040-23704778/ 9849203345

Wanted Nusing Staff Pharmacist, Billing, House Keeping Supervisor, Security for Spark Hospital, Boduppal. Exp. must.✆ 9951442104, 7032099966.

మెడికల్ హాల్‌లో పనిచేయుటకు అనుభవంగల సేల్స్‌మెన్స్ కావలెను మంచి వేతనం సంప్ర॥ కరుణ మెడికల్ హాల్ నల్లకుంట ✆ 9848188674

DMLT LAB Tech M/F, ANM, GNM పార్ట్/ ఫుల్‌టైం అర్జంటుగా కావలెను. జీతం: 5-15వేలు, సుష్మ థియేటర్ దగ్గర, వనస్థలిపురం ✆ 8341862148/ 9848698694

SECURITY GUARDS

Wanted Security Guards/ Supervisors for Varun Motors onroll Job + Attr. Sal + 8 Hrs. Duty + Ince ✆ 9966588867/ 7569296887/ 9985593332.

Wanted Security Guards Sal: 12,000/- Sup 14,000/- Field Officer 20,000/- Contact ✆ 7032015296/ 9246883448/ 8977220011

మేడ్చల్ ఏరియాలో పనిచేయుటకు అర్జెంటుగా సెక్యూరిటీగార్డ్స్ కావలెను. Sal-10K. సంప్రదించండి. 9246815300 / 040-27795300

ఫీల్డ్ ఆఫీసర్లు, A.S.O, సెక్యూరిటీ గార్డ్స్ & S.O. (ఎక్స్-సర్వీస్ మాత్రమే) బేగంపేట & రామాంతాపూర్ ఏరియాల కొరకు కావలెను ✆ 9030776216/ 7799347625

లింగంపల్లి, హైటెక్‌సిటీ, కూకట్‌పల్లి ఏరియాలలో సెక్యూరిటీగార్డ్స్‌గా పని చేయుటకు అనుభవం ఉన్న వారు కావలెను. ✆ 8978333883 / 8074965869

సెక్యూరిటి గార్డ్సు కావలెను. బంజారాహిల్స్‌లో ప్రముఖ కార్పొరెట్ ఆపిస్‌కి సెక్యురిటిగార్డు. జీతం:13400 ✆ 8247782047.

BEAUTICIAN

Wanted Experience Female Beauticians for Salon in Vanasthalipuram Contact ✆ 9000946562

TOURS & TRAVELS



Srilanka Ramayan Yatra 7Days 11/4/18 Tkt 39,999/-, Nepal Muktinath Yatra 13Days 20/4/18 Tkt 32,500/- Kakatiya Holidays. Call: 09716179357.

Nava Durga Yatra 12th March 10 Days Tkt: 17,000/- Chardham Yatra 14 Days 30th April 13th May, 24th May Tkt: 20,000/-, Amaranath Yatra 16 Days 25th June Tkt: 24,000/- Call Kakatiya Holidays ✆ 09716179357

Jan:28 మహరాష్ట్ర సంపూర్ణయాత్ర 5 ద్వాదశ జ్యోతిర్లింగాలు +2 శక్తి పీఠాలు + అష్టగణపతులు & ప్రముఖ దివ్యక్షేత్రాల దర్శనం. కోణార్క్ ట్రావెల్స్ ✆ 9030712221

శివరాత్రికి రామేశ్వర జ్యోతిర్లింగ దర్శనం, త్రివేంద్రం, మధురై, కన్యాకుమారి, తంజావూరు, శ్రీరంగం + 30 క్షేత్రంల దక్షిణయాత్ర ఫిబ్రవరి 8న. లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

శిరిడి, కొల్హాపూర్ మహాలక్ష్మీ, పండరీపూర్, త్రయంబకం, ఘృష్ణేశ్వర్, పరళివైద్యనాథ్, ఔండానాగనాథ్, భీమశంఖర్, + 20 క్షేత్రములు జనవరి 30న. లక్ష్మీటూర్స్. ✆ 98662 46466.

18-1 గంగాసాగర్ 22 యా॥ 15 రో॥ 21,500/- 22-2 85 వైష్ణవ దివ్య దేశాలు, 18 రో॥ 26-3 అష్ట జ్యోతిర్లింగాలు పంచద్వారకాలు 18 రో॥ 3/5 చార్‌ధామ్ 15 రో॥ 18 యా॥. భాస్కర్రావు 9848486847

గోవా, కర్ణాటక టూర్ గోకర్ణ శృంగేరి, ధర్మస్థలి, కుక్కి, ముకాంబికా, బేలూరు, ఉడిపి, హంపి, మైసూరు, బెంగుళూరు, త్రిశక్తి పీఠాలతో 20 క్షే॥ జనవరి 19న. లక్ష్మీ టూర్స్. ✆ 98662 46466.

సాయిటూర్స్: TN: రామేశ్వరం, కన్యాకుమారి, మదురై, శ్రీరంగం Jan-19, రూ॥7200/- ★ GT: సోమనాథ్, నాగనాథ్, 3 ద్వారకలు, ఉజ్జయిని, ఓంకారేశ్వర్ 13,400/- Feb-5. 9848664831

శ్రీశారదాంబటూర్స్ అంబర్‌పేట Hyd. 10/2 & 21/3 4 జ్యో॥ +5 ద్వా॥ మ॥ ప్రదేశ గుజ్రాత్, రాజస్థాన్ యాత్ర 5/3 21/3 కాశీ లో (9 ని॥), గయ, అయోధ్య నైమిశరణ్యం అలహాబాద్, భైద్వనాథ్ జ్యో॥, జనకపూర్, నేపాల్, ఖాఠ్మండ్ ముక్తినాథ్ యాత్ర 22/3 & 28/3 పంచారాములు అన్నవరం, భద్రాచలం యాత్ర 10/2 & 22/4 కన్యాకుమారి, రామేశ్వరం యాత్ర 25/4 & 28/4 షిర్డీయాత్ర 5/5 కర్ణాటక 5/5 & 27/5 చార్‌దామ్ యాత్ర. 28/6 అమర్‌నాథ్ యాత్ర రై+ A/C బ+టీ+ టీ+భీ+వతో సంప్ర: ఏ. సంతోష్ ✆ 9666388301/ 7981134650.

శ్రీశృంగేరి శంకర ట్రావెల్స్ కర్ణాటక 5రో॥ ప్రతినెల 8వ, 22వ తేదిలలో శృంగేరి, హుర్నాడు దర్మస్థలి, కుక్కిసుబ్రహ్మణ్యం, మంగళూరు ఉడిపి, మూకాంబిక, మురుడేశ్వర్ ఇడుగుంజి గణపతి, గోకర్ణం, AC బస్సు, 6000/- నాన్ AC రూమ్స్‌తో ✆ 9963234879.

సాయిటూర్స్: MH షిరిడీ, భీమశంకర్, అష్టగణపతులు, కోలాపూర్ రూ॥ 9900/-, Jan-11, Feb-16 ★ KL గురువాయర్. కొచ్చిన్, త్రివేంద్రం, మున్నర్ రూ॥ 8500/-, Feb-26. భో+వ ★ KA Mar-6. ✆ 9848664831

శృంగేరి యాత్ర 21-1/ కాశీయాత్ర 6-3/ పాతాళ భువనేశ్వర్ 16-2/ ఛార్‌ధామ్ 25-4/ ఆదికైలాష్ 8-6/ నార్త్‌ఈస్ట్ 12-4/ ఉజ్జయినీ, ఓంకారేశ్వర్ 21-2/ వేద నిలయం. 9550266396

శ్రీలంక శాంకరీదేవి 16/2,20/3 రూ॥ 29,999/- సింగపూర్, మలేషియా టూర్ 2/2, 26/3, 15/4 రూ॥ 49,999/- నెపాల్, ముక్తినాథ్ 25/2, 25/3 రూ॥ 22500/- చార్‌ధామ్ 25/4 ✆ 9849747093.

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశి 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారా॥ 20/2 & 6/3 దివ్యదేశ॥ 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

శివోహంవారి సంక్రాంతి సూపర్ బొనాంజా ఆఫర్. ఛార్‌దామ్ 7/5 15 రో॥, రూ. 24 వేలు, అమర్‌నాథ్ 8/7, 16 రో॥ రూ. 21 వేలు. ప్రతి 6 టికెట్లకి 1 టికెట్ ఫ్రీ. ✆ 96766 37578.

12/4/18 అమృత్‌సర్, వైష్ణవి, శ్రీనగర్, హిమాచల్ ప్రదేశ్ యాత్ర ★ 24/4 నేపాల్, ముక్తినాథ్ యాత్ర ★ మరియు చార్‌ధామ్, అమర్‌నాథ్ యాత్రలకు సంప్ర: జంగం శ్రావణ్ స్వామి (శరణప్ప) Ph: 9704841370

శ్రీవిఘ్నేశ్వర టూర్స్: తమిళనాడు Fef-18, కర్ణాటక ఏప్రిల్-4, అష్టగణపతులు జనవరి-27, నేపాల్-మే2, చార్‌ధామ్ మే20, వైష్ణోదేవి జూన్12. ✆ 9059125230/ 9030123243

అర్చిషటూర్స్ ప్రతి అదివారం కోమరవెళ్ళి జాతరకు టూర్స్ 23/2 కోళ్ళపూర్ ✆ 9704200648, 9703606214.

22/1,5/2 కాశీలో 9నిద్రలు, శివరాత్రి 27/1 కాశీ, గయ, అయోధ్య, నైమిశరణ్యం త్రివేణి 17/2, 25/2, 8/3, 15/3, కాశీ, నేపాల్, ముక్తినాథ్ Ph: 8019998452/ 9515228452.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్ఠంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్
డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్ పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూధన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్
బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్
డి) ఎం.ఎస్. స్వామినాథన్

5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలిసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ
బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్
డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్ఠాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ

8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)



ఎ) జమ్మూ కశ్మీర్
బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం
డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారుచేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్
బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే
డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93%
బి) 12.93%
సి) 14.93%
డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు
బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు
డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్
బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్
డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్
బి) ఇటానగర్
సి) కోహిమా
డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్‌హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి
బి) బెంగళూరు
సి) విశాఖపట్నం
డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73%
బి) 16.73%
సి) 20.73%
డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ
బి) బెంగళూరు
సి) చెన్నై
డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1
బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3
డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగా వాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్టీలకు రూ. 50 వేలు, ఎస్సీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.

All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?

A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.


A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.

'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).



Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, but he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of no more than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer
- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to:
pratibhadesk@eenadu.net

వృద్ధులకు ఉచిత శిబిరం నేడు

బర్కత్‌పుర: మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వారి కోసం నల్లకుంట ఫీవరాసుపత్రి ఎదురుగా గల మహిళా మండల్ భవన్‌లో ఆదివారం ఉచిత శిబిరం నిర్వహించనున్నట్లు హ్యూమానిటి ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ఇతర వివరాలకు 9949238492 ఫోన్ నంబరును సంప్రదించాలని సూచించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌కు జీహెచ్‌ఎంసీ సమాయత్తం

☆ పారిశుద్ధ్య నిర్వహణ మెరుగునకు చర్యలు
☆ పార్కుల్లో పచ్చదనంపై దృష్టి

న్యూస్‌టుడే, కాచిగూడ

స్వచ్ఛ సర్వేక్షణ్ కోసం జీహెచ్‌ఎంసీ అంబర్‌పేట సర్కిల్-16 సమాయత్తమవుతోంది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేను హైదరాబాద్‌తోపాటు దేశవ్యాప్తంగా అన్ని నగరాల్లో నిర్వహిస్తున్నారు. 2018 స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకు కోసం దిల్లీ నుంచి కేంద్ర బృందం ఈ ఏడాది ఫిబ్రవరిలో నగరానికి రానుంది. వారు పారిశుద్ధ్యంతోపాటు జీహెచ్‌ఎంసీ మూత్రశాలలు, పార్కుల నిర్వహణ తదితర వాటిని పరిశీలించనున్నారు. వీటితోపాటు మూత్రశాలల వినియోగం తదితర వాటిపై ప్రజల అభిప్రాయాలను తీసుకోనున్నారు. వీటన్నింటికీ మార్కులు కేటాయించనున్నారు. ఈ మార్కుల ఆధారంగా దేశవ్యాప్తంగా అన్ని నగరాలతో పోల్చి నగరానికి స్వచ్ఛత ర్యాంకు కేటాయించనున్నారు. దీని కోసం సర్కిల్‌లో బల్దియా పారిశుద్ధ్య విభాగం అధికారులు సమాయత్తమవుతున్నారు.



జీహెచ్‌ఎంసీ మూత్రశాలలు


మున్సిపల్ పార్కు

క్యూసీఐ బృందం తనిఖీ

నగరంలో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, బహిరంగ మల, మూత్ర విసర్జన తదితర అంశాలను పరిశీలించడానికి గత నెలాఖరులో దిల్లీ నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) బృందం జీహెచ్‌ఎంసీ అంబర్‌పేట సర్కిల్‌కు వచ్చింది. బృంద సభ్యుడు బాలగంగాధర్ తిలక్‌నగర్‌లో పర్యటించారు. అక్కడ వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగాన్ని పరిశీలించి స్థానికులతో మాట్లాడాడు. జీహెచ్‌ఎంసీ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, బహిరంగ మూత్ర విసర్జనకు చేపట్టిన చర్యలకుగాను క్యూసీఐ బృందం నగరానికి 1400 మార్కులను ఇచ్చినట్లు బల్దియా అధికార వర్గాల సమాచారం. క్యూసీఐ బృందం తనిఖీ నేపథ్యంలో సర్కిల్ పరిధిలోని 25 మున్సిపల్ మూత్రశాలల నిర్వహణ, పారిశుద్ధ్యం మరింత మెరుగైంది.

ఫిబ్రవరిలో దిల్లీ బృందం రాక

జీహెచ్‌ఎంసీ తడి, పొడి చెత్త సేకరణ, పునర్వినియోగం, మూత్రశాలల నిర్వహణ, పార్కుల్లో వర్మీ కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటు, పారిశుద్ధ్య సిబ్బంది బయోమెట్రిక్ హాజరు, వారి ఏకరూప దుస్తులు తదితర అంశాలను పరిశీలించడానికి ఫిబ్రవరిలో దిల్లీ నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం నగరానికి రానుంది. అన్ని కూడా సక్రమంగా ఉంటే జీహెచ్‌ఎంసీకి నాలుగు వేల మార్కులు దక్కనున్నాయి. ఈ మార్కుల ఆధారంగా దేశవ్యాప్తంగా అన్ని నగరాలకు స్వచ్ఛత ర్యాంకులను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఇవ్వనుంది. 2017లో మెట్రో నగరాల్లో హైదరాబాద్‌కు నంబరు వన్ స్వచ్ఛత ర్యాంకు రాగా, దేశవ్యాప్తంగా అన్ని నగరాలు, పట్టణాలలో 22వ ర్యాంకు సాధించడం విశేషం. ఈ ఏడాది కూడా మంచి మార్కులు సాధించి స్వచ్ఛత ర్యాంకుల్లో మొదటి స్థానంలో నిలువడానికి సర్కిల్ బల్దియా పారిశుద్ధ్య విభాగం అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారు.

రైల్వే ఉద్యోగులు, సిబ్బంది ధర్నా


నినాదాలు చేస్తున్న రైల్వే ఉద్యోగులు

కాచిగూడ, న్యూస్‌టుడే: డిమాండ్ల సాధనలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ఆధ్వర్యంలో కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద రైల్వే ఉద్యోగులు, సిబ్బంది నిరసన ధర్నా చేపట్టారు. శనివారం జరిగిన కార్యక్రమంలో రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ హైదరాబాద్ డివిజనల్ అధ్యక్షుడు కేవీఆర్ ప్రసాద్, కార్యదర్శి భిక్షపతి, కాచిగూడ బ్రాంచి కార్యదర్శి ఎస్‌కే మస్తాన్ మాట్లాడారు. రైల్వే రన్నింగ్ స్టాఫ్ సిబ్బందికి అదనపు రిస్క్ అలవెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. రైల్వే గార్డులకు ఓటీని క్రమం తప్పకుండా ఇవ్వాలని కోరారు. రైల్వే ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు, పదోన్నతులను ఇవ్వాలన్నారు. తమ డిమాండ్లను ఆమోదించకుంటే ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

కాలమానిని ఆవిష్కరణ


కాలమానిని విడుదల చేస్తున్న పులిజగన్ తదితరులు

గోల్నాక: అంబర్‌పేట, రామంతాపూర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం నూతన సంవత్సరం కాలమానిని విడుదల చేశారు. శనివారం న్యూపటేల్‌నగర్ సామాజిక భవనంలో జరిగిన కార్యక్రమంలో అంబర్‌పేట కార్పొరేటర్ పులిజగన్ కాలమానిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నేతలు మాణిక్ ముదిరాజ్, మహేందర్, మహేశ్, ప్రకాశ్, కృష్ణ, సీహెచ్ కృష్ణ, నర్సింహ్మ, కనకయ్య, అంజయ్య, రాములు, శంకర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో పతకాలు


అభినందిస్తున్న కార్పొరేటర్ ఎక్కాల చైతన్య

కాచిగూడ, న్యూస్‌టుడే: అఖిల భారత కరాటే పోటీల్లో కాచిగూడ నింబోలిఅడ్డకు చెందిన బాలలు పతకాలను సాధించారు. ముంబయిలో గత ఏడాది డిసెంబరులో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీలో ప్రద్యూత్‌సింగ్ జూనియర్ విభాగంలో కాంస్యం, సిద్దార్థసింగ్ సబ్ జూనియర్‌లో క్యాంస్య పతకాలను సాధించారు. వారిని శనివారం చప్పల్‌బజార్‌లోని కాచిగూడ డివిజన్ తెరాస కార్యాలయంలో కార్పొరేటర్ ఎక్కాల చైతన్య అభినందించారు. కార్యక్రమంలో సుధేందుసింగ్, కిట్టూ, మున్నాసింగ్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కాంస్య పతకం

బర్కత్‌పుర, న్యూస్‌టుడే: దిల్లీలోని చత్రశాల ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న 63వ జాతీయ స్థాయి పాఠశాలల ట్యాంగ్ సుడో అండర్-14,17,19 కరాటే పోటీల్లో అండర్-19 విభాగంలో తమ అకాడమీ విద్యార్థిని కందుకూరి మహిత కాంస్య పతకం కైవసం చేసుకుందని బర్కత్‌పురలోని జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3న ప్రారంభమైన పోటీలు ఈ నెల 9 వరకు కొనసాగుతాయని చెప్పారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలలో తమ అకాడమీ విద్యార్థికి పతకం రావడం ఎంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు.



సాధించిన పతకంతో మహిత

అనాథ బాలలను అక్కున చేర్చుకోవాలి

గోల్నాక, న్యూస్‌టుడే: అనాథ బాలలను అక్కున చేర్చుకోవాలని ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి కోరారు. ప్రభుత్వంతోపాటు ప్రభుత్వేతర, స్వచ్ఛంద సేవా సంస్థలు అనాథ బాలలను అన్ని రకాలుగా ఆదుకోవాలన్నారు. శుక్రవారం రాత్రి గోల్నాక అన్నపూర్ణనగర్‌లోని బెతెల్ గాస్పెల్ చర్చిలో ఆటల పోటీల విజేతలైన అనాథ బాలల బహుమతుల ప్రదానం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనాథ బాలలకు విద్యాబుద్ధులు చెప్పించి ప్రయోజకులుగా తయారు చేయాలని సూచించారు. ఆర్డీవో చంద్రకళ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మధుమోహన్, ఎస్సీ కార్పొరేషన్ ఎండీ ఆనంద్‌కుమార్, కార్పొరేటర్లు పులిజగన్, పద్మావతి, జీహెచ్‌ఎంజీ మాజీ ఫ్లోర్‌లీడర్ కాలేరు వెంకటేశ్ తదితరులు బాలలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మేరీ ప్రిసిల్లా, కిరణ్ పాల్, సారా క్రిసోలైట్, పాస్టర్ డాక్టర్ కె.సుధాకర్, లిల్లీ రోజ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అనాథ బాలలతో ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి

భాజపా అంబర్‌పేట కార్యదర్శిగా కె.బాలేశ్

గోల్నాక, న్యూస్‌టుడే: భాజపా అంబర్‌పేట డివిజన్ కార్యదర్శిగా కె.బాలేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు శనివారం భాజపా శాసనసభా పక్షనేత జి.కిషన్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. బాలేశ్ గతంలో బీజేవైఎం డివిజన్ ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా పనిచేశారు. డివిజన్‌లో పార్టీ కార్యక్రమాలు, కేంద్రంలోని మోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతానని బాలేశ్ అన్నారు.

అంతర్గత బస్తీల్లో రోడ్ల ఆధునికీకరణ

విద్యానగర్, న్యూస్‌టుడే: నల్లకుంట డివిజన్‌లోని అంతర్గత బస్తీల్లో రోడ్లను ఆధునికీకరిస్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి తెలిపారు. శనివారం డివిజన్‌లోని విజ్ఞానపురి కాలనీలో రూ. 21 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రోడ్లపై ఏర్పడిన గుంతలను మరమ్మతులు చేయడంతోపాటు పూర్తిగా దెబ్బతిన్న ప్రాంతాల్లో కొత్తగా సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. నిర్దేశిత సమయానికి పనులు పూర్తయ్యేలా స్థానికులు చూడాలని ఆమె కోరారు. వీధి దీపాలు వెలగకున్న, రోజు చెత్త సేకరించకున్నా, స్థానికేతరులు చెత్త, వ్యర్థాలను కూడళ్లలో పడేసినా తన దృష్టికి తీసుకురావాలని స్థానికులకు ఆమె సూచించారు. కార్యక్రమంలో తెరాస నాయకుడు గరిగంటి రమేష్, రాజుగౌడ్, రామకృష్ణ, శ్యామ్, భాగ్యలక్ష్మి, లక్ష్మి, కల్పన, దుర్గేష్ పాల్గొన్నారు.


పనులను ప్రారంభిస్తున్న గరింగటి శ్రీదేవి

శిక్షణ తరగతులకు బస్సు



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న బీవీ రమణ

గోల్నాక, న్యూస్‌టుడే: తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులకు బస్సును ప్రారంభించారు. ఈ నెల 6, 7లలో నాగార్జునసాగర్‌లో టీఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. శిక్షణ తరగతులకు వెళ్లడానికి శనివారం అంబర్‌పేటలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బీవీ రమణ బస్సును ప్రారంభించారు. కార్యక్రమంలో నేతలు అంజయ్య, సురేశ్, రాహుల్, భీమ్, ఎల్లయ్య, యాదయ్య, రాఘవులు పాల్గొన్నారు.

నల్లకుంట భాజపా సమావేశం నేడు

నల్లకుంట: భాజపా నల్లకుంట డివిజన్ కార్యకర్తల సమావేశం ఆదివారం జరగనున్నట్లు ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి తెలిపారు. డివిజన్‌లోని టీఆర్టీ క్వార్టర్స్‌లో కుసుమ హరనాథ ఆశ్రమం హాలులో సాయంత్రం సమావేశం జరుగుతుందన్నారు. డివిజన్ కార్యకర్తలు విధిగా హాజరు కావాలని ఆయన సూచించారు.

కూరగాయల ధరలు

తిలక్‌నగర్: (శనివారం నాటివి.. కిలో రూపాయలలో) ... టమాట-8, ఆలుగడ్డ-15, వంకాయ 25, క్యాబేజీ-30, బెండకాయ-40, దొండకాయ-25, కాకరకాయ-40, బీన్స్-35, దోసకాయ-25

అంబర్‌పేట



ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకోరేం..?

- కంచె లేని నియంత్రికలు
- నేలను తాకుతున్న తీగలు

నల్లకుంట, న్యూస్‌టుడే: స్తంభాల వద్ద ఉన్న విద్యుత్తు బాక్సులు, తీగలు నేలను తాకుతున్నాయి. దీనికితోడు వాటికి రక్షణ కంచె ఏర్పాటు చేయలేదు. వాటి పక్క నుంచి వాహనదారులు, పాదచారులు భయం భయంగా రాకపోకలు సాగిస్తున్నారు. ఆడుకునే క్రమంలో చిన్నారులు విద్యుదాఘాతానికి గురవుతారేమోనని తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. అయినా సంబంధిత అధికారులు, సిబ్బంది చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

డివిజన్‌లోని ప్రాంతాలు...

నల్లకుంట డివిజన్‌లో వివిధ ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాల వద్ద, నియంత్రికల నిర్వహణ సరిగా లేదు. దీంతో స్థానికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్తు శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నియంత్రికలు, తీగలు ప్రమాదకరంగా మారాయని పలువురు ఆరోపించారు. డివిజన్‌లోని గోల్నాక మార్కెట్‌లోని ఖార్ఖానాగల్లి, న్యూనల్లకుంట నుంచి మొరం క్వారీకి వెళ్లే దారిలో, ఫీవరాసుపత్రి గేటు లేన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాల వద్ద తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. తిలక్‌నగర్‌రోడ్డు, క్షత్రియ టవర్స్ లేన్, నల్లకుంట మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో నియంత్రికలకు రక్షణ కంచె ఏర్పాటు చేయలేదు. ఆయా ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. స్తంభాల వద్ద ఉన్న తీగలు నేలను తాకుతున్నాయి. రాకపోకల సమయంలో కాళ్లకు, చేతలకు తాకేలా ఉన్నాయి. దీంతో ఎప్పుడు ఎవరు ప్రమాదానికి గురవుతారోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.


ఖార్ఖానాగల్లీలో వేలాడుతున్న తీగలు


మొరం క్వారీలేన్‌లో కంచె లేని నియంత్రిక

స్పందన లేదు...

స్తంభాల వద్ద విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, వాటిని సరిచేయాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా వారు స్పందించడంలేదని పలువురు వాపోయారు. స్థానిక సిబ్బంది బస్తీకి వచ్చినప్పుడల్లా సమస్య గురించి చెబుతున్నామని, వారు అధికారులకు చెబుతామని, సరిచేస్తామని పేర్కొంటున్నారని, కానీ సమస్యను పరిష్కరించడంలేదని ఆయా కాలనీల ప్రజలు పేర్కొన్నారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు తీగలను కాస్త పైకి ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

కంచె ఏర్పాటు చేయాలి...

విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు, నియంత్రికల వద్ద రక్షణ కంచె ఏర్పాటుచేయాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు. ఫ్యూజ్ బాక్సులు పిల్లలకు అందకుండా ఎత్తులో బిగించాలని, విజ్ఞప్తి చేస్తున్నారు. నియంత్రికలు, స్తంభాల పక్క నుంచి పిలలను పంపించాలంటే భయమేస్తుందని పలువురు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్తు శాఖ ఉన్నతాధికారులు స్పందించి కిందికి వేలాడుతున్న తీగలను సరిచేసి, నియంత్రికల వద్ద కంచెలను ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

హత్యకు కుట్రపన్నిన కేసులో అరెస్ట్

గోల్నాక: ఆస్తి తగాదాల కారణంగా మహిళ హత్యకు కుట్ర పన్నిన ఘటనలో కుమారుడు, అల్లుడిని అంబర్‌పేట పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌కుమార్ కథనం ప్రకారం... తులసీనగర్ లంకలో ఉండే పి.కుమారికి ఇంటి విషయంలో కుమారుడు శివారెడ్డి, కూతుళ్లు సీత, సుజాత, లక్ష్మికి మధ్య వివాదం జరుగుతోంది. ఈ క్రమంలో కుమారిని కడతేర్చాలని కుమారుడు శివారెడ్డి, కూతురు లక్ష్మి భర్త దేవ కుట్రపన్నారు. పోలీసులు నిందితులు శివారెడ్డి, దేవ, రషీద్‌ను అంబర్‌పేట వాటర్ వర్క్స్ మైదానం వద్ద అదుపులోకి తీసుకుని వారి నుంచి కొడవలి, ఇనుపరాడ్ స్వాధీనం చేసుకుని శనివారం రిమాండ్‌కు తరలించారు.

చైల్డ్ హెల్ప్‌లైన్‌కు బాలుడి అప్పగింత

కాచిగూడ: తప్పిపోయి వచ్చిన బాలుడిని కాచిగూడ రైల్వే పోలీసులు చైల్డ్ హెల్ప్‌లైన్‌కు అప్పగించారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ విజయ్‌లాల్ కథనం ప్రకారం... గుంతకల్లుకు చెందిన నిజాముద్దీన్ భాషా కుమారుడు షేక్ నూర్ మహమ్మద్ (10) మదనపల్లి నుంచి గుంతకల్లుకు రైలులో శుక్రవారం నానమ్మతో కలిసి వస్తున్నాడు. గుంతకల్లులో బాలుడి నానమ్మ దిగిపోగా షేక్ నూర్ మహమ్మద్ రైలులో కాచిగూడకు వచ్చాడు. అతను స్టేషన్‌లో తచ్చాతుండగా గుర్తించిన రైల్వే ఎస్సై సంగమేశ్వర్ బాలుడి వివరాలను తెల్సుకుని చైల్డ్ హెల్ప్‌లైన్‌కు అప్పగించారు. బాలుడి సమాచారాన్ని కుటుంబ సభ్యులకు చేరవేశారు.

భాజపా కార్యవర్గ సభ్యుడిగా ఈశ్వర్

గోల్నాక: భాజపా నగర కార్యవర్గ సభ్యుడిగా అంబర్‌పేటకు చెందిన జి.ఈశ్వర్ నియమితులయ్యారు. ఈశ్వర్ గతంలో బూత్ ఇన్‌ఛార్జిగా, అంబర్‌పేట డివిజన్ ఉపాధ్యక్షుడిగా పనిచేశాడు. ఆయనను పార్టీ నగర కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి, నగర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు ప్రకటించారు.

వైభవంగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు


ప్రసంగిస్తున్న శోభాశంకర్


కీర్తనలు ఆలపిస్తున్న చిన్నారులు

విద్యానగర్, న్యూస్‌టుడే: సరస్వతి సంగీత విద్యాలయం 62వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సద్గురు త్యాగరాజ స్వామి 171వ ఆరాధనోత్సవాలను వైభవంగా నిర్వహించారు. బాగ్ అంబర్‌పేట డివిజన్ శివం రోడ్డులోని షిర్డి సాయిబాబా సంస్థాన్ ఆధ్యాత్మిక కేంద్రంలో శనివారం రాత్రి నిర్వహించిన ఆరాధనోత్సవాలకు ప్రముఖ టీవీ దర్శక, నిర్మాత శోభాశంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. త్యాగరాజ స్వామి కీర్తనలు ప్రతిభకు పదును పెడుతాయని అన్నారు. బాల్యంలో కీర్తనలను సాధన చేయాలని ఆమె సూచించారు. సంస్కృతి, సంప్రదాయాలు నేర్పించాలని సూచించారు. కీర్తనల్లో ప్రతిభ కనబర్చిన చిన్నారులకు ఆమె ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ బోనాల ప్రకాశ్, మల్లాది శాంతామూర్తి, పోపూరి రామ్మోహన్‌శర్మ, విద్యాలయ ప్రిన్సిపల్ పోపూరి శ్రీనివాస శర్మ పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

విద్యానగర్, న్యూస్‌టుడే: అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని బాగ్ అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ కె.పద్మావతి స్థానికులకు సూచించారు. డివిజన్‌లోని డీడీ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను శనివారం జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యతతో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్గత బస్తీల్లో నిర్మిస్తున్న రోడ్లను సకాలంలో పూర్తిచేయాలని కోరారు కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు ఏఈ ప్రేరణ, రవి, స్థానికులు ప్రభాకర్‌రెడ్డి, సురేందర్, రాఘవేందర్, మహేశ్ పాల్గొన్నారు.


పరిశీలిస్తున్న కె.పద్మావతి, అధికారులు

ఫీవరాసుపత్రిలో పెరుగుతున్న రోగులు

నల్లకుంట, న్యూస్‌టుడే: రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతుండటంతో ఆసుపత్రుల బాట పట్టే రోగుల సంఖ్య పెరుగుతోంది. జ్వరాలు, జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి సమస్యలతోనే ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. నల్లకుంటలోని ఫీవరాసుపత్రికి ఇటీవల వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతోంది. శనివారం 1092 మంది రోగులు ఓపీలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 19 మంది ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఇన్‌పేషెంట్‌గా చేర్చుకొని వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం వాతావరణ మార్పుల కారణంగా జ్వరంగా అన్పించినా వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే వ్యాధి తీవ్రమై ప్రాణాలకే ప్రమాదం రావచ్చని వైద్యులు హెచ్చరించారు.

దరఖాస్తుల ఆహ్వానం

నల్లకుంట, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య ద్వారా డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సింధూ డిగ్రీ కళాశాల సమన్వయకర్త జేవీ.చలపతి తెలిపారు. పది, ఇంటర్ ఉత్తీర్ణులైన, అనుత్తీర్ణులైన వారు బీఏ, బీకాం, బీబీఏ, బీఎస్సీ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. డిగ్రీ పూర్తి చేసిన వారు ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంబీఏ, బీఎల్‌ఐఎస్సీ, ఎంఎల్‌ఐఎస్సీ, పీజీ డిప్లొమో కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. నల్లకుంట, చిక్కడపల్లి, మోహదీపట్నం, ఈసీఐఎల్ ప్రాంతాల్లో శాఖలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9908860079, 9491634518 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



బహదూర్‌పుర

నిఘానేత్రాల ఏర్పాటులో చాంద్రాయణగుట్ట పోలీసుల కృషి అభినందనీయం



పరిశీలిస్తున్న ఎల్బీనగర్ డీసీపీ ఎం.వి.రావు

కేశవగిరి, న్యూస్‌టుడే: నిఘా నేత్రాల వ్యవస్థ పటిష్ఠంగా ఏర్పాటు చేయడంలో చాంద్రాయణగుట్ట పోలీసుల కృషి అభినందనీయమని ఎల్బీనగర్ డీసీపీ ఎం.వి.రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు రాచకొండ కమిషనరేట్ పోలీసులు ఎల్బీనగర్ డీసీపీ ఎం.వి.రావు, వనస్థలిపురం ఏసీపీ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి చాంద్రాయణగుట్ట ఠాణా పరిధిలోని ముంతాజ్‌బాగ్ బస్తీలో సీసీ కెమెరాల వ్యవస్థను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీసీపీ ఎం.వి.రావు 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన దక్షిణ మండలం, ఫలక్‌నుమా డివిజన్‌లోని చాంద్రాయణగుట్ట పోలీసుల కృషిని మెచ్చుకున్నారు. ప్రజల సహకారంతో పటిష్ఠమైన సీసీ కెమెరాల వ్యవస్థను అతి తక్కువ సమయంలో నెలకొల్పడం అభినందనీయమన్నారు. ఇదే తరహాలో రాచకొండ కమిషనరేట్‌లోని ఠాణాల పరిధుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని డీసీపీ ఎం.వి.రావు అన్నారు. స్నేహపూర్వక పోలీసింగ్‌తోనే సీసీ కెమెరాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడంలో సఫలీకృతం అయ్యామని ఫలక్‌నుమా ఏసీపీ సయ్యద్ ఫయాజ్, చాంద్రాయణగుట్ట అదనపు ఇన్‌స్పెక్టర్ ఎ.భోజ్యా డీసీపీకి వివరించారు. స్థానిక బస్తీవాసులను సైతం నిఘా నేత్రాలపై డీసీపీ ఎం.వి.రావు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వనస్థలిపురం ఏసీపీ రవీందర్‌రెడ్డి, మీర్‌పేట్, బాలాపూర్, పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌సీహెచ్ రంగస్వామి, మోహన్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, చాంద్రాయణగుట్ట అదనపు ఇన్‌స్పెక్టర్ ఎ.భోజ్యా, ఎస్సైలు వి.చిరంజీవి, ఎ.శివతేజ్, ఎస్.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు తప్పక పాటించాలి



మాట్లాడుతున్న ఆర్టీఓ పురుషోత్తం

బార్కాస్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన వాహన నిబంధనలను తూచా తప్పకుండా యజమానులు పాటించాల్సి ఉంటుందని రవాణ శాఖ అధికారి పురుషోత్తం అన్నారు. శనివారం సాయంత్రం పాతబస్తీ చాంద్రాయణగుట్ట సెగ్మంట్ బార్కాస్ డివిజన్ బండ్లగూడ వద్దనున్న దక్షిణ మండల ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయం, కార్మికాశాఖ వారి సంయుక్త ఆధ్వరంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోటార్ వాహనాల చట్టం ప్రకారం ప్రతి వాహనదారుడు తమ వద్ద పని చేసే కార్మికుడి వివరాలు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారులు ఏఎల్‌వో ఐ.జ్యోతి, మహ్మద్ నిజాముద్దీన్, సయ్యద్ వలీఉల్లా, ఎస్.అర్చనతోపాటు వెహికల్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ షకీల్ అహ్మద్, ఏఓ నీల్ విక్టర్, బసంత్, గోవిందుస్వామి, వాహన యజమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే శాంతి



సీఐ ప్రకాష్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ ప్రతినిధులు

కేశవగిరి, న్యూస్‌టుడే: చాంద్రాయణగుట్ట న్యూఇందిరానగర్‌లో నిర్మాణంలో ఉన్న శ్రీ భోలేనాథ్ దేవాలయంలో శనివారం గడప పూజల్లో సీఐ ప్రకాష్‌రెడ్డి, ఎస్సై వి.చిరంజీవి పాల్గొన్నారు. స్థానిక బస్తీవాసులతో కలిసి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం స్థానికంగా ఓ ఇంటిలో తవ్వకాల్లో శివలింగం బయటపడ్డ సమయంలో బస్తీవాసులు వివాదాలకు తావివ్వకుండా సామరస్యంగా వ్యవహరించడం అభినందనీయమన్నారు. స్థానికులందరూ శ్రీభోలేనాథ్ ఆలయాన్ని నిర్మించడం విశేషమన్నారు. ఆధ్యాత్మికతతోనే శాంతి నెలకొంటుందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఎం.నారాయణరెడ్డి, కె.యాదగిరియాదవ్, రవి, శ్రీహరి, నరేష్‌కుమార్, రంజిత్‌కుమార్, యాదయ్య, అశోక్, సంతోష్, సర్వర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు. సీఐ ప్రకాష్‌రెడ్డికి ఆలయ కమిటీ ప్రతినిధులు జ్ఞాపికను అందజేశారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రయోజనం

చాంద్రాయణగుట్ట: రాచకొండ పోలీసులు శనివారం దక్షిణ మండలంలోని శాలిబండ పోలీసుస్టేషన్‌ను సందర్శించి, నేను సైతం కార్యక్రమం గురించి తెలుసుకున్నారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ మల్లారెడ్డి, ఇబ్రహీంపట్నం, కందుకూరు, మహేశ్వరం పోలీసుస్టేషన్‌ల ఇన్‌స్పెక్టర్లు శాలిబండ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. శాలిబండ ఇన్‌స్పెక్టర్ ఎన్.లింగయ్య నేనుసైతం గురించి వారికి వివరించారు.

ముందస్తు సమాచారం లేక అవస్థలు



అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనదారులు



చార్మినార్ వెళ్లే దారిలో ఎక్కడికక్కడ ట్రాఫిక్‌జామ్



వాహనదారుల్ని దారి మళ్లిస్తున్న పోలీసులు

చార్మినార్ వద్ద పాదచారుల జోన్ పనులు జరుగుతున్న నేపథ్యంలో శనివారం నుంచి ద్విచక్రవాహనాలు, కార్లు వెళ్లకుండా నిలిపేశారు. శాలిబండ నుంచి వచ్చే వాహనాలను ఖిల్వంత్ నుంచి దారి మళ్లిస్తున్నారు. దీంతో ఉదయం గంటల తరబడి ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా వాహనాలను ఆపేయడంతో జనం ఇబ్బంది పడ్డారు.



ఈ దారిలో ట్రాఫిక్ మళ్లిస్తే మేలు..



వాహనాలతో కిక్కిరిసే చార్మినార్ ప్రాంతం ఖాళీగా...



శాలిబండ పిస్తా హౌస్ వద్ద వాహనాల బారులు

కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న కార్పొరేటర్ లలిత

గౌలిపుర, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గౌలిపురా కార్పొరేటర్ ఆలె లలిత పేర్కొన్నారు. గౌలిపురాలోని ఆలె నరేంద్ర క్రీడా భవన సముదాయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ లలిత పాల్గొని కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, కళ్యాణలక్ష్మీ వంటి పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాలు పక్కదారి పట్టకుండా అర్హులకు అందినపుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. సంక్షేమ పథకాల కోసం పలువురు మీసేవ కేంద్రాల్లో చేసుకుంటున్న దరఖాస్తులు సంబంధిత అధికారులకు సకాలంలో చేరడం లేదని, దీనిపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో పది మంది లబ్ధిదారులకు కార్పొరేటర్ లలిత చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో బండ్లగూడ ఆర్ఐ సాయికిరణ్, వార్డుకమిటీ సభ్యులు జి.అశోక్‌కుమార్, జె.అశోక్, ఇ.సుమన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ సమస్యలపై టీమాస్ సర్వే



స్థానిక మహిళలతో ఆశాలత

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: జంగమ్మెట్ డివిజన్‌లోని ఎరుకల బస్తీలో టీమాస్ ప్రతినిధులు శనివారం సర్వే నిర్వహించి, స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. బస్తీలో నెలకొన్న సమస్యలను, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు ఉపాధి కరవైందని, బస్తీలో మంచినీటి, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని స్థానిక మహిళలు తెలిపారు. టీమాస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆశాలత మాట్లాడుతూ.. టీమాస్ బస్తీల్లో సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ హైదరాబాద్ సౌత్‌జిల్లా కార్యదర్శి ఎ.కృష్ణనాయక్‌తోపాటు టీమాస్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఏరియాసభ ప్రతినిధులు



ఏరియాసభ ప్రతినిధులతో కార్పొరేటర్ అబ్దుల్ రెహమాన్

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: జంగమ్మెట్ డివిజన్ ఏరియాసభ ప్రతినిధులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. డివిజన్ ఏరియాసభ ప్రతినిధులుగా ఎల్.నర్సింగ్, వి.అనూరాధ, ముక్తార్ అహ్మద్, మహ్మద్ ఇస్మాయిల్‌ఖాన్, మహ్మద్ అబ్దుల్ అలీం సయీద్, సబాహనాబాను, మహ్మద్ వజియుద్దీన్, ఖాజా షరీఫ్, మహ్మద్ జవహర్‌ఖాన్ ఇటీవల నియమితులయ్యారు. శనివారం జంగమ్మెట్ వార్డు కార్యాలయంలో జంగమ్మెట్ డివిజన్ కార్పొరేటర్ అబ్దుల్ రెహమాన్, జీహెచ్ఎంసీ ఏఈ చిట్టిబాబు సమక్షంలో ఏరియాసభ ప్రతినిధులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ను, ఏరియాకమిటీ సభ్యులను స్థానికులు సన్మానించారు. ఏరియాసభ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, బస్తీల్లో సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తామన్నారు.

చాంద్రాయణగుట్ట

నిఘానేత్రాల ఏర్పాటులో చాంద్రాయణగుట్ట పోలీసుల కృషి అభినందనీయం


పరిశీలిస్తున్న ఎల్బీనగర్ డీసీపీ ఎం.వి.రావు

కేశవగిరి, న్యూస్‌టుడే: నిఘా నేత్రాల వ్యవస్థ పటిష్ఠంగా ఏర్పాటు చేయడంలో చాంద్రాయణగుట్ట పోలీసుల కృషి అభినందనీయమని ఎల్బీనగర్ డీసీపీ ఎం.వి.రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు రాచకొండ కమిషనరేట్ పోలీసులు ఎల్బీనగర్ డీసీపీ ఎం.వి.రావు, వనస్థలిపురం ఏసీపీ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి చాంద్రాయణగుట్ట ఠాణా పరిధిలోని ముంతాజ్‌బాగ్ బస్తీలో సీసీ కెమెరాల వ్యవస్థను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీసీపీ ఎం.వి.రావు 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన దక్షిణ మండలం, ఫలక్‌నుమా డివిజన్‌లోని చాంద్రాయణగుట్ట పోలీసుల కృషిని మెచ్చుకున్నారు. ప్రజల సహకారంతో పటిష్ఠమైన సీసీ కెమెరాల వ్యవస్థను అతి తక్కువ సమయంలో నెలకొల్పడం అభినందనీయమన్నారు. ఇదే తరహాలో రాచకొండ కమిషనరేట్‌లోని ఠాణాల పరిధుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని డీసీపీ ఎం.వి.రావు అన్నారు. స్నేహపూర్వక పోలీసింగ్‌తోనే సీసీ కెమెరాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడంలో సఫలీకృతం అయ్యామని ఫలక్‌నుమా ఏసీపీ సయ్యద్ ఫయాజ్, చాంద్రాయణగుట్ట అదనపు ఇన్‌స్పెక్టర్ ఎ.భోజ్యా డీసీపీకి వివరించారు. స్థానిక బస్తీవాసులను సైతం నిఘా నేత్రాలపై డీసీపీ ఎం.వి.రావు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వనస్థలిపురం ఏసీపీ రవీందర్‌రెడ్డి, మీర్‌పేట్, బాలాపూర్, పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్లు, ఎన్‌సీహెచ్ రంగస్వామి, మోహన్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, చాంద్రాయణగుట్ట అదనపు ఇన్‌స్పెక్టర్ ఎ.భోజ్యా, ఎస్సైలు వి.చిరంజీవి, ఎ.శివతేజ్, ఎస్.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు తప్పక పాటించాలి


మాట్లాడుతున్న ఆర్టీఓ పురుషోత్తం

బార్కాస్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన వాహన నిబంధనలను తూచా తప్పకుండా యజమానులు పాటించాల్సి ఉంటుందని రవాణ శాఖ అధికారి పురుషోత్తం అన్నారు. శనివారం సాయంత్రం పాతబస్తీ చాంద్రాయణగుట్ట సెగ్మెంట్ బార్కాస్ డివిజన్ బండ్లగూడ వద్దనున్న దక్షిణ మండల ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయం, కార్మికాశాఖ వారి సంయుక్త ఆధ్వరంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోటార్ వాహనాల చట్టం ప్రకారం ప్రతి వాహనదారుడు తమ వద్ద పని చేసే కార్మికుడి వివరాలు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారులు ఏఎల్‌వో ఐ.జ్యోతి, మహ్మద్ నిజాముద్దీన్, సయ్యద్ వలీఉల్లా, ఎస్.అర్చనతోపాటు వెహికల్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ షకీల్ అహ్మద్, ఏఓ నీల్ విక్టర్, బసంత్, గోవిందుస్వామి, వాహన యజమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే శాంతి


సీఐ ప్రకాష్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ ప్రతినిధులు

కేశవగిరి, న్యూస్‌టుడే: చాంద్రాయణగుట్ట న్యూఇందిరానగర్‌లో నిర్మాణంలో ఉన్న శ్రీ భోలేనాథ్ దేవాలయంలో శనివారం గడప పూజల్లో సీఐ ప్రకాష్‌రెడ్డి, ఎస్సై వి.చిరంజీవి పాల్గొన్నారు. స్థానిక బస్తీవాసులతో కలిసి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం స్థానికంగా ఓ ఇంటిలో తవ్వకాల్లో శివలింగం బయటపడ్డ సమయంలో బస్తీవాసులు వివాదాలకు తావివ్వకుండా సామరస్యంగా వ్యవహరించడం అభినందనీయమన్నారు. స్థానికులందరూ శ్రీభోలేనాథ్ ఆలయాన్ని నిర్మించడం విశేషమన్నారు. ఆధ్యాత్మికతతోనే శాంతి నెలకొంటుందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఎం.నారాయణరెడ్డి, కె.యాదగిరియాదవ్, రవి, శ్రీహరి, నరేష్‌కుమార్, రంజిత్‌కుమార్, యాదయ్య, అశోక్, సంతోష్, సర్వర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు. సీఐ ప్రకాష్‌రెడ్డికి ఆలయ కమిటీ ప్రతినిధులు జ్ఞాపికను అందజేశారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రయోజనం

చాంద్రాయణగుట్ట: రాచకొండ పోలీసులు శనివారం దక్షిణ మండలంలోని శాలిబండ పోలీసుస్టేషన్‌ను సందర్శించి, నేను సైతం కార్యక్రమం గురించి తెలుసుకున్నారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ మల్లారెడ్డి, ఇబ్రహీంపట్నం, కందుకూరు, మహేశ్వరం పోలీసుస్టేషన్‌ల ఇన్‌స్పెక్టర్లు శాలిబండ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. శాలిబండ ఇన్‌స్పెక్టర్ ఎన్.లింగయ్య నేనుసైతం గురించి వారికి వివరించారు.

ముందస్తు సమాచారం లేక అవస్థలు


అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనదారులు


చార్మినార్ వెళ్లే దారిలో ఎక్కడికక్కడ ట్రాఫిక్‌జామ్


వాహనదారుల్ని దారి మళ్లిస్తున్న పోలీసులు

చార్మినార్ వద్ద పాదచారుల జోన్ పనులు జరుగుతున్న నేపథ్యంలో శనివారం నుంచి ద్విచక్రవాహనాలు, కార్లు వెళ్లకుండా నిలిపేశారు. శాలిబండ నుంచి వచ్చే వాహనాలను ఖిల్వాంత్ నుంచి దారి మళ్లిస్తున్నారు. దీంతో ఉదయం గంటల తరబడి ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా వాహనాలను ఆపేయడంతో జనం ఇబ్బంది పడ్డారు.


ఈ దారిలో ట్రాఫిక్ మళ్లిస్తే మేలు..


వాహనాలతో కిక్కిరిసే చార్మినార్ ప్రాంతం ఖాళీగా...


శాలిబండ పిస్తా హౌస్ వద్ద వాహనాల బారులు

కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న కార్పొరేటర్ లలిత

గౌలిపుర, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గౌలిపురా కార్పొరేటర్ ఆలె లలిత పేర్కొన్నారు. గౌలిపురాలోని ఆలె నరేంద్ర క్రీడా భవన సముదాయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ లలిత పాల్గొని కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, కళ్యాణలక్ష్మీ వంటి పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాలు పక్కదారి పట్టకుండా అర్హులకు అందినపుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. సంక్షేమ పథకాల కోసం పలువురు మీసేవ కేంద్రాల్లో చేసుకుంటున్న దరఖాస్తులు సంబంధిత అధికారులకు సకాలంలో చేరడం లేదని, దీనిపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో పది మంది లబ్ధిదారులకు కార్పొరేటర్ లలిత చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో బండ్లగూడ ఆర్ఐ సాయికిరణ్, వార్డుకమిటీ సభ్యులు జి.అశోక్‌కుమార్, జె.అశోక్, ఇ.సుమన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ సమస్యలపై టీమాస్ సర్వే


స్థానిక మహిళలతో ఆశాలత

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: జంగమ్మెట్ డివిజన్‌లోని ఎరుకల బస్తీలో టీమాస్ ప్రతినిధులు శనివారం సర్వే నిర్వహించి, స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. బస్తీలో నెలకొన్న సమస్యలను, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు ఉపాధి కరవైందని, బస్తీలో మంచినీటి, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని స్థానిక మహిళలు తెలిపారు. టీమాస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆశాలత మాట్లాడుతూ.. టీమాస్ బస్తీల్లో సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ హైదరాబాద్ సౌత్‌జిల్లా కార్యదర్శి ఎ.కృష్ణనాయక్‌తోపాటు టీమాస్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.


ఏరియాసభ ప్రతినిధులతో కార్పొరేటర్ అబ్దుల్ రెహమాన్

బాధ్యతలు స్వీకరించిన ఏరియాసభ ప్రతినిధులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: జంగమ్మెట్ డివిజన్ ఏరియాసభ ప్రతినిధులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. డివిజన్ ఏరియాసభ ప్రతినిధులుగా ఎల్.నర్సింగ్, వి.అనూరాధ, ముక్తార్ అహ్మద్, మహ్మద్ ఇస్మాయిల్‌ఖాన్, మహ్మద్ అబ్దుల్ అలీం సయీద్, సబాహానాబాను, మహ్మద్ వజియుద్దీన్, ఖాజా షరీఫ్, మహ్మద్ జవహర్‌ఖాన్ ఇటీవల నియమితులయ్యారు. శనివారం జంగమ్మెట్ వార్డు కార్యాలయంలో జంగమ్మెట్ డివిజన్ కార్పొరేటర్ అబ్దుల్ రెహమాన్, జీహెచ్ఎంసీ ఏఈ చిట్టిబాబు సమక్షంలో ఏరియాసభ ప్రతినిధులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ను, ఏరియాకమిటీ సభ్యులను స్థానికులు సన్మానించారు. ఏరియాసభ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, బస్తీల్లో సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తామన్నారు.

చార్మినార్

నిఘానేత్రాల ఏర్పాటులో చాంద్రాయణగుట్ట పోలీసుల కృషి అభినందనీయం


పరిశీలిస్తున్న ఎల్బీనగర్ డీసీపీ ఎం.వి.రావు

కేశవగిరి, న్యూస్‌టుడే: నిఘా నేత్రాల వ్యవస్థ పటిష్ఠంగా ఏర్పాటు చేయడంలో చాంద్రాయణగుట్ట పోలీసుల కృషి అభినందనీయమని ఎల్బీనగర్ డీసీపీ ఎం.వి.రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు రాచకొండ కమిషనరేట్ పోలీసులు ఎల్బీనగర్ డీసీపీ ఎం.వి.రావు, వనస్థలిపురం ఏసీపీ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి చాంద్రాయణగుట్ట ఠాణా పరిధిలోని ముంతాజ్‌బాగ్ బస్తీలో సీసీ కెమెరాల వ్యవస్థను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీసీపీ ఎం.వి.రావు 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన దక్షిణ మండలం, ఫలక్‌నుమా డివిజన్‌లోని చాంద్రాయణగుట్ట పోలీసుల కృషిని మెచ్చుకున్నారు. ప్రజల సహకారంతో పటిష్ఠమైన సీసీ కెమెరాల వ్యవస్థను అతి తక్కువ సమయంలో నెలకొల్పడం అభినందనీయమన్నారు. ఇదే తరహాలో రాచకొండ కమిషనరేట్‌లోని ఠాణాల పరిధుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని డీసీపీ ఎం.వి.రావు అన్నారు. స్నేహపూర్వక పోలీసింగ్‌తోనే సీసీ కెమెరాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడంలో సఫలీకృతం అయ్యామని ఫలక్‌నుమా ఏసీపీ సయ్యద్ ఫయాజ్, చాంద్రాయణగుట్ట అదనపు ఇన్‌స్పెక్టర్ ఎ.భోజ్యా డీసీపీకి వివరించారు. స్థానిక బస్తీవాసులను సైతం నిఘా నేత్రాలపై డీసీపీ ఎం.వి.రావు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వనస్థలిపురం ఏసీపీ రవీందర్‌రెడ్డి, మీర్‌పేట్, బాలాపూర్, పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్లు, ఎన్‌సీహెచ్ రంగస్వామి, మోహన్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, చాంద్రాయణగుట్ట అదనపు ఇన్‌స్పెక్టర్ ఎ.భోజ్యా, ఎస్సైలు వి.చిరంజీవి, ఎ.శివతేజ్, ఎస్.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు తప్పక పాటించాలి


మాట్లాడుతున్న ఆర్టీఓ పురుషోత్తం

బార్కాస్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన వాహన నిబంధనలను తూచా తప్పకుండా యజమానులు పాటించాల్సి ఉంటుందని రవాణ శాఖ అధికారి పురుషోత్తం అన్నారు. శనివారం సాయంత్రం పాతబస్తీ చాంద్రాయణగుట్ట సెగ్మెంట్ బార్కాస్ డివిజన్ బండ్లగూడ వద్దనున్న దక్షిణ మండల ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయం, కార్మికాశాఖ వారి సంయుక్త ఆధ్వరంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోటార్ వాహనాల చట్టం ప్రకారం ప్రతి వాహనదారుడు తమ వద్ద పని చేసే కార్మికుడి వివరాలు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారులు ఏఎల్‌వో ఐ.జ్యోతి, మహ్మద్ నిజాముద్దీన్, సయ్యద్ వలీఉల్లా, ఎస్.అర్చనతోపాటు వెహికల్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ షకీల్ అహ్మద్, ఏఓ నీల్ విక్టర్, బసంత్, గోవిందుస్వామి, వాహన యజమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే శాంతి


సీఐ ప్రకాష్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ ప్రతినిధులు

కేశవగిరి, న్యూస్‌టుడే: చాంద్రాయణగుట్ట న్యూఇందిరానగర్‌లో నిర్మాణంలో ఉన్న శ్రీ భోలేనాథ్ దేవాలయంలో శనివారం గడప పూజల్లో సీఐ ప్రకాష్‌రెడ్డి, ఎస్సై వి.చిరంజీవి పాల్గొన్నారు. స్థానిక బస్తీవాసులతో కలిసి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం స్థానికంగా ఓ ఇంటిలో తవ్వకాల్లో శివలింగం బయటపడ్డ సమయంలో బస్తీవాసులు వివాదాలకు తావివ్వకుండా సామరస్యంగా వ్యవహరించడం అభినందనీయమన్నారు. స్థానికులందరూ శ్రీభోలేనాథ్ ఆలయాన్ని నిర్మించడం విశేషమన్నారు. ఆధ్యాత్మికతతోనే శాంతి నెలకొంటుందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఎం.నారాయణరెడ్డి, కె.యాదగిరియాదవ్, రవి, శ్రీహరి, నరేష్‌కుమార్, రంజిత్‌కుమార్, యాదయ్య, అశోక్, సంతోష్, సర్వర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు. సీఐ ప్రకాష్‌రెడ్డికి ఆలయ కమిటీ ప్రతినిధులు జ్ఞాపికను అందజేశారు.

సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రయోజనం

చాంద్రాయణగుట్ట: రాచకొండ పోలీసులు శనివారం దక్షిణ మండలంలోని శాలిబండ పోలీసుస్టేషన్‌ను సందర్శించి, నేను సైతం కార్యక్రమం గురించి తెలుసుకున్నారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ మల్లారెడ్డి, ఇబ్రహీంపట్నం, కందుకూరు, మహేశ్వరం పోలీసుస్టేషన్‌ల ఇన్‌స్పెక్టర్లు శాలిబండ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. శాలిబండ ఇన్‌స్పెక్టర్ ఎన్.లింగయ్య నేనుసైతం గురించి వారికి వివరించారు.

ముందస్తు సమాచారం లేక అవస్థలు


అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనదారులు


చార్మినార్ వెళ్లే దారిలో ఎక్కడికక్కడ ట్రాఫిక్‌జామ్


వాహనదారుల్ని దారి మళ్లిస్తున్న పోలీసులు

చార్మినార్ వద్ద పాదచారుల జోన్ పనులు జరుగుతున్న నేపథ్యంలో శనివారం నుంచి ద్విచక్రవాహనాలు, కార్లు వెళ్లకుండా నిలిపేశారు. శాలిబండ నుంచి వచ్చే వాహనాలను ఖిల్వంత్ నుంచి దారి మళ్లిస్తున్నారు. దీంతో ఉదయం గంటల తరబడి ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా వాహనాలను ఆపేయడంతో జనం ఇబ్బంది పడ్డారు.


ఈ దారిలో ట్రాఫిక్ మళ్లిస్తే మేలు..


వాహనాలతో కిక్కిరిసే చార్మినార్ ప్రాంతం ఖాళీగా...


శాలిబండ పిస్తా హౌస్ వద్ద వాహనాల బారులు

కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న కార్పొరేటర్ లలిత

గౌలిపుర, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గౌలిపురా కార్పొరేటర్ ఆలె లలిత పేర్కొన్నారు. గౌలిపురాలోని ఆలె నరేంద్ర క్రీడా భవన సముదాయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ లలిత పాల్గొని కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, కళ్యాణలక్ష్మీ వంటి పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాలు పక్కదారి పట్టకుండా అర్హులకు అందినపుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. సంక్షేమ పథకాల కోసం పలువురు మీసేవ కేంద్రాల్లో చేసుకుంటున్న దరఖాస్తులు సంబంధిత అధికారులకు సకాలంలో చేరడం లేదని, దీనిపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో పది మంది లబ్ధిదారులకు కార్పొరేటర్ లలిత చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో బండ్లగూడ ఆర్ఐ సాయికిరణ్, వార్డుకమిటీ సభ్యులు జి.అశోక్‌కుమార్, జె.అశోక్, ఇ.సుమన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ సమస్యలపై టీమాస్ సర్వే


స్థానిక మహిళలతో ఆశాలత

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: జంగమ్మెట్ డివిజన్‌లోని ఎరుకల బస్తీలో టీమాస్ ప్రతినిధులు శనివారం సర్వే నిర్వహించి, స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. బస్తీలో నెలకొన్న సమస్యలను, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు ఉపాధి కరవైందని, బస్తీలో మంచినీటి, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని స్థానిక మహిళలు తెలిపారు. టీమాస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆశాలత మాట్లాడుతూ.. టీమాస్ బస్తీల్లో సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ హైదరాబాద్ సౌత్‌జిల్లా కార్యదర్శి ఎ.కృష్ణనాయక్‌తోపాటు టీమాస్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఏరియాసభ ప్రతినిధులు


ఏరియాసభ ప్రతినిధులతో కార్పొరేటర్ అబ్దుల్ రెహమాన్

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: జంగమ్మెట్ డివిజన్ ఏరియాసభ ప్రతినిధులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. డివిజన్ ఏరియాసభ ప్రతినిధులుగా ఎల్.నర్సింగ్, వి.అనూరాధ, ముక్తార్ అహ్మద్, మహ్మద్ ఇస్మాయిల్‌ఖాన్, మహ్మద్ అబ్దుల్ అలీం సయీద్, సబా హనాబాను, మహ్మద్ వజియుద్దీన్, ఖాజా షరీఫ్, మహ్మద్ జవహర్‌ఖాన్ ఇటీవల నియమితులయ్యారు. శనివారం జంగమ్మెట్ వార్డు కార్యాలయంలో జంగమ్మెట్ డివిజన్ కార్పొరేటర్ అబ్దుల్ రెహమాన్, జీహెచ్ఎంసీ ఏఈ చిట్టిబాబు సమక్షంలో ఏరియాసభ ప్రతినిధులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ను, ఏరియాకమిటీ సభ్యులను స్థానికులు సన్మానించారు. ఏరియాసభ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, బస్తీల్లో సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తామన్నారు.

కంటోన్మెంట్

నేడు ముగ్గుల పోటీలు

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంతోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం ఒకటో వార్డు పరిధి న్యూ బోయిన్‌పల్లిలోని కంటోన్మెంట్ మైదానంలో ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు స్వామి వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శశిరాజ్‌యాదవ్ తెలిపారు. పలువురు ప్రముఖులు హాజరుకానున్న ఈ కార్యక్రమానికి స్థానికులు పెద్దసంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.



హలో ఈనాడు

కంటోన్మెంట్, బోయిన్‌పల్లి – 8008573361
మారేడుపల్లి – 8008573365
రెజిమెంటల్‌బజార్–8008573363
రసూల్‌పురా కార్ఖానా – 8008902816

కంటోన్మెంట్, న్యూస్‌టుడే

❑ **సమస్య:** ఆరో వార్డు పరిదిలోని నందమూరినగర్ బస్తీలోకి రాకపోకలు సాగించే రహదారిలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. చర్యలు తీసుకోండి.
–నరహరి, నందమూరినగర్

పరిష్కారం: బస్తీకి వెళ్లే రహదారిలో వీధి కుక్కలను ఏరివేయడానికి చర్యలు తీసుకుంటాం.
–దేవేందర్, సూపరింటెండెంట్(శానిటేషన్)

పార్ధీ బస్తీలో రెండు పడక గదుల నిర్మాణం

న్యూస్‌టుడే, కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఏడో వార్డు పరిధిలోని లాల్‌బజార్, శాస్త్రినగర్‌లోని పార్ధీబస్తీలో అయిదు దశాబ్దాలకుపైగా పదుల సంఖ్యలో పార్ధీల(పిట్టలోళ్లు) కుటుంబాలు చిన్నపాటి ఇళ్లను ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నాయి. వీరికి 1995లో రాష్ట్ర ప్రభుత్వం పట్టాలను పంపిణీ చేసింది. అయితే కాలక్రమేణా కుటుంబసభ్యుల సంఖ్య పెరుగుతుండడం, ఆ చిన్నపాటి ఇళ్లల్లో వారు నివసించడానికి ఇళ్లు సరిపోకపోతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ బస్తీలో రెండు పడక గదుల ఇళ్లను నిర్మించేందుకు అనుమతులివ్వాలని కొద్ది నెలల క్రితం స్థానిక ఎమ్మెల్యే సాయన్న ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ మేరకు ప్రభుత్వం పార్ధీ బస్తీలో ఇళ్ల నిర్మాణానికి పచ్చజెండా ఊపడం విశేషం.

సుమారు 1200 గజాల స్థలంలో...

పిట్టలోళ్ల బస్తీగా పిలవబడే పార్ధీబస్తీలో ప్రస్తుతం 27 ఇళ్లు ఉన్నాయి. వాటిల్లో సుమారు 50కిపైగా కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. పార్ధీలు అధికశాతం లాల్‌బజార్, తిరుమలగిరిలతోపాటు ఆ పరిసర ప్రాంతాల్లో వివిధ రకాల పండ్లను విక్రయించకుంటూ జీవనం సాగిస్తుండగా, మరికొందరు కిరాయి ఆటోలను నడుపుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ప్రభుత్వం ఈ బస్తీలో రెండు పడక గదుల ఇళ్లను మంజూరు చేయడంతో కొద్దినెలల క్రితం హౌసింగ్, రెవెన్యూ శాఖల అధికారులు 40ఇళ్లకు సంబంధించిన స్థలంలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేశారు. అయితే ఇందుకు పలు కుటుంబాలు ఒప్పుకోకపోతుండడంతో వారి ఇళ్లను మినహాయించి మిగతా సుమారు 1200గజాల స్థలంలో ఏర్పాటైన ఇళ్ల స్థలాల్లో రెండు పడక గదుల ఇళ్లను నిర్మించేలా కొత్తగా ప్రణాళిక రూపొందించాలంటూ ఇటీవలే రెవెన్యూ శాఖ అధికారులు, జీహెచ్ఎంసీ హౌసింగ్ అధికారులకు లేఖను రాశారు. హౌసింగ్ అధికారులు కొత్తగా రూపొందించిన ప్రణాళిక రెండు రోజుల్లో అందుబాటులోకి వస్తుందని, అనంతరం వారం రోజుల్లో సర్వేను పూర్తి చేసి ప్రొవిజనల్ జాబితాను జారీ చేసి, ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నట్లు తిరుమలగిరి తహసీల్దార్ సునీల్ తెలిపారు.

స్థానికులతో ఎమ్మెల్యే సాయన్న చర్చలు



పార్ధీ బస్తీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పేదలకు ఎమ్మెల్యే భరోసా

పార్ధీబస్తీలోని ప్రతి ఒక్క కుటుంబానికి రెండు పడక గదుల ఇళ్లు ఇప్పిస్తామని ఎమ్మెల్యే సాయన్న పేర్కొన్నారు. ఇళ్ల కేటాయింపు విషయంలో పలు కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయన్న విషయాన్ని ఇటీవలే స్థానిక నేతలు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన తహసీల్దార్ సునీల్, స్థానిక నేతలతో కలిసి బస్తీవాసులతో మాట్లాడారు. అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని సాయన్న భరోసా కల్పించారు. కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ సభ్యురాలు వినీత, కేబీ శంకర్‌రావు, రంగా రవీందర్‌గుప్తా, జయశీలన్, సరిత, తేజ్‌పాల్, సంతోష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

అల్వాల్ రైతు బజార్‌లో

అల్వాల్, న్యూస్‌టుడే: (శనివారంనాటివి..కిలో రూ.లలో) టమాటా 11, వంకాయలు 15, బెండకాయలు 31, పచ్చిమిర్చి 29, కాలీఫ్లవర్ 25, క్యాబేజీ 13, క్యారెట్ 44, దొండకాయలు 19, ఆలుగడ్డ 16, ఉల్లి 40, సొరకాయ 15, పొట్లకాయ 11, బీన్స్ 20, గోరుచిక్కుడు 33, చిక్కుడు 33, దోసకాయ 18, బీరకాయ 31, కాకరకాయ 31, చామగడ్డ 38, కీర 9, క్యాప్సికం 38, బీట్‌రూట్ 13, కందగడ్డ 25.

మోండా మార్కెట్‌లో ..

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: టమాట 8, వంకాయ 30, బెండ 40, పచ్చిమిర్చి 30, క్యాలీఫ్లవర్ 30, క్యాబేజి 20, క్యారెట్ 40, దొండ 30, ఆలు 15, ఉల్లి 40, సొరకాయ 15, బీన్స్ 30, చిక్కుడు 40, దోస 25, బీర 45, కాకరకాయ 30, బీట్‌రూట్ 30, చామగడ్డ 40, కందగడ్డ 40, కీరా 20, క్యాప్సికం 40, మునగకాయ 15, ఉల్లిపొరక 40, నిమ్మకాయ 10, అల్లం 50, వెల్లుల్లి 80.

మహిళలకు రుణాల అందజేత



రుణాలను అందజేస్తున్న జంపన ప్రతాప్

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: వివిధ బ్యాంకులు అందజేస్తున్న పావలా వడ్డీ రుణాలను మహిళలు సద్వినియోగపరుచుకోవాలని, రుణాలను తిరిగి చెల్లించి ఆర్థికంగా నిలదొక్కుకోవడం సంతోషకరమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. ఒకటో వార్డు పరిధి న్యూ బోయిన్‌పల్లి, బాపూజీనగర్‌కు చెందిన శివసాయి మహిళా పొదుపు సంఘానికి రూ.3లక్షలు, వెంకటేశ్వర మహిళ పొదుపు సంఘానికి రూ.5లక్షల పావలా వడ్డీ రుణాలను బ్యాంకులు మంజూరు చేశాయి. ఈ రుణాలను జంపన ప్రతాప్ శనివారం ఆయా సంఘాల మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో రజిని, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీఆర్పీ ఏఆర్ ఇన్‌స్పెక్టర్‌గా శేఖర్‌బాబు



రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ రైల్వే జీఆర్పీ ఏఆర్ ఇన్‌స్పెక్టర్‌గా శేఖర్‌బాబు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. డీజీపీ కార్యాలయంలోని స్టోర్‌లో ఎస్సైగా పని చేస్తున్న శేఖర్‌బాబు ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఎస్పీ ఆదేశాల మేరకు సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వేస్టేషన్లలో భద్రత ఏర్పాట్లు, అలాగే వీఐపీలకు సిబ్బందితో సెక్యూరిటీని ఇచ్చే విధులను ఆయన నిర్వహిస్తుంటారు. 2009లో పోలీసుశాఖలో ఎస్సైగా చేరారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైళ్లు రైల్వేస్టేషన్లలో తనిఖీలతో పాటు ప్రయాణికుల భద్రతను కల్పిస్తామని ఆయన తెలియజేశారు.

త్వరలో బోర్‌వెల్ ఏర్పాటు చేస్తాం

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఐదోవార్డు పరిధిలోని సంజీవయ్య వీకర్ సెక్షన్‌లో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు జె.రామకృష్ణ తెలిపారు. శనివారం బస్తీలో పాదయాత్ర చేసిన ఆయన అక్కడి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. బస్తీలో త్వరలోనే కొత్తగా బోర్‌వెల్‌ను ఏర్పాటు చేయించి నీటి ఎద్దడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భూమయ్య, రాజయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను తెలుసుకుంటున్న రామకృష్ణ

ఎస్వీఐటీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్‌లోని స్వామి వివేకానంద సాంకేతిక కళాశాల(ఎస్వీఐటీ)లో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. కళాశాల సమావేశ మందిరంలో జరిగిన ఈ సమ్మేళనంలో పూర్వవిద్యార్థులు సుమారు 300మంది వరకు పాల్గొన్నారు. 2008 నుంచి 2016 బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులందరు పాల్గొని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐటీ ఇండస్ట్రీస్‌కు చెందిన అమిత్ సాహూ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సరియైన ప్రణాళిక లక్ష్యం ఏర్పాటు చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ కొమరయ్య, కార్యదర్శి అనిల్‌కుమార్, డైరెక్టర్ పాండురంగ మూర్తి, కన్వీనర్ బి శ్రీనివాస్, ప్రిన్సిపల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న అతిథులు, కళాశాల ప్రతినిధులు



నృత్య ప్రదర్శన

సీపీఎస్ రద్దు కోసం పాదయాత్ర

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సీపీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగులతో త్వరలో రాష్ట్ర వ్యాప్త పాదయాత్ర చేపట్టనున్నట్లు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాముక కమలాకర్ అన్నారు. శనివారం ఆయన సికింద్రాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ..ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వరకు ఈ పాదయాత్ర కొనసాగుతుందని చెప్పారు. ఓపీఎస్ సాధన కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలన్ని సంఘటితమవుతున్నాయన్నారు. ఆదివారం జరిగే రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మాచన రఘునందన్, రాష్ట్ర సహ అధ్యక్షులు మోకేన్‌పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమలాకర్

ఆధ్యాత్మిక సాంఘిక సేవ నేడు

బొల్లారం(అల్వాల్), న్యూస్‌టుడే: బొల్లారంలోని దివ్య జీవన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఒక రోజు ఆధ్యాత్మిక సాంఘిక సేవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా విశ్వశాంతి కోరుతూ 108 యజ్ఞకుండములతో సామూహిక దేవయజ్ఞాన్ని ఏర్పాటు చేశారు. వేకువజామున 4:30 గంటల నుంచి ఈ కార్యక్రమం మొదలవుతుందని, 8 గంటల నుంచి యజ్ఞం ప్రారంభమవుతుందని సంఘం ప్రతినిధులు చెప్పారు. యజ్ఞంలో పాల్గొనే దంపతులు పంచె, చేనేత, పట్టువస్త్రాలతో హాజరుకావాల్సి ఉంటుందన్నారు. స్వామి చిదానంద స్వామి, శివానంద స్వామి, దేవానంద స్వామి కార్యక్రమానికి హాజరుకానున్నట్లు సభ్యులు తెలిపారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఆరో వార్డు పరిధిలో సమస్యలను ఎప్పటికిప్పుడు పరిష్కరిస్తున్నామని బోర్డు సభ్యుడు పాండుయాదవ్ అన్నారు. వార్డు పరిధిలోని క్షేత్రపాల్ రోడ్డులోని ఏషియన్ పెయింట్స్ కాలనీ సమీపంలో రూ.10లక్షల బోర్డు నిధులతో కొత్తగా నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను పాండుయాదవ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో ఇటుగా రాకపోకలు సాగించే వాహనదారులు కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. బీటీ రోడ్డు నిర్మాణంతో సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో కల్నల్ డాక్టర్ ప్రసాద్, సిద్దిరామిరెడ్డి, అనిల్, గోవింద్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న పాండుయాదవ్

కంటోన్మెంట్

ఆర్ట్స్ కళాశాల ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా గణేష్

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని శనివారం ప్రకటించారు. కళాశాల అధ్యక్షులుగా పి.గణేష్, కార్యదర్శిగా ప్రశాంత్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఓయూ ఎస్ఎఫ్ఐ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్, మూర్తి మాట్లాడుతూ ఓయూలో విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసేందుకు నూతన కమిటీని ప్రకటించినట్లు తెలిపారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు



పనులను ప్రారంభించిన ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే

కంటోన్మెంట్: కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నీటి ఎద్దడి సమస్యను పూర్తిస్థాయిలో నివారించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సాయన్న పేర్కొన్నారు. నాలుగో వార్డు పరిధి పికెట్, ఫిషర్‌పురా బస్తీలో ఎమ్మెల్యే నిధులతో కొత్తగా ఏర్పాటు చేయనున్న పవర్ బోర్‌వెల్ పనులను మల్లారెడ్డి, సాయన్న, బోర్డు సభ్యురాలు నళినికిరణ్‌లతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కొద్దిరోజులుగా జలమండలి ప్రతిరోజు 60లక్షల గ్యాలన్ల నీటిని సరఫరా చేస్తుండటంతో బోర్డు పరిధిలో చాలావరకు మంచినీటి ఎద్దడి సమస్య పరిష్కారమైందన్నారు. బస్తీలు, మురికివాడ ప్రాంతాల్లో సరిపడా వాడుక నీటిని అందించేందుకు బోర్‌వెల్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేతలు పి.వెంకట్‌రావు, టీఎన్ శ్రీనివాస్, వినోద్, రామ్మోహన్, గంగారాం, శశికపూర్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే వంతెన కమాన్‌ను ఢీకొట్టిన డీసీఎం



రోడ్డుకు అడ్డుగా పడిపోయిన కమాన్

రెజిమెంటల్‌బజార్: సికింద్రాబాద్ రేతిఫైల్ బస్టాండ్ సమీపంలోని ఓలిఫెంట రైల్వే బ్రిడ్జి వద్ద భారీ వాహనాలను నివారించేందుకు ఏర్పాటు చేసిన కమాన్‌ను డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది. శనివారం సాయంత్రం గాంధీ ఆసుపత్రి నుంచి సికింద్రాబాద్ వైపు వెళుతున్న డీసీఎం వ్యాన్ డ్రైవర్ కమాన్‌ను గుర్తించకుండా వాహనాన్ని నడపడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. వాహన పై భాగం ఎత్తుగా ఉండి తగలడంతో కమాన్ రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. వెంటనే రైల్వే ఆర్పీఎఫ్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు విషయాన్ని గుర్తించి కమాన్‌ను పక్కకు తొలగించి, డీసీఎం డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు.

మానసికస్థితి సరిగాలేని గృహిణి అదృశ్యం

కంటోన్మెంట్: మానసిక పరిస్థితి సరిగాలేని ఓ గృహిణి శనివారం అదృశ్యమైంది. మారేడుపల్లి ఎస్సై రాంబాబు కథనం ప్రకారం..మహబూబ్‌నగర్ జిల్లా నారాయణ్‌పేట్ మండలం శేషన్‌పల్లి గ్రామానికి చెందిన గొల్ల రాములు కొంత కాలం క్రితం కుటుంబసభ్యులతో కలిసి నగరానికి వచ్చాడు. పికెట్, లక్ష్మినగర్‌కాలనీలో స్థిరపడ్డ రాములు రోజువారి కూలీగా పనిచేసుకుంటుండగా, అతని భార్య అనాజలమ్మ(35) ఇంట్లోనే ఉంటుంది. గత కొంత కాలంగా అనాజలమ్మ మానసిక పరిస్థితి బాగాలేదు. ఈనెల 5న ఇంట్లో ఎవరూలేని సమయంలో బయటకు వెళ్లిన ఆమె తిరిగిరాలేదు. బంధువులు, తెలిసినవారిని ఆరా తీసినప్పటికీ ఫలితం లేకపోవడంతో రాములు పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అడ్డగుట్టలో యువతి..

అడ్డగుట్ట, న్యూస్‌టుడే: యువతి అదృశ్యమైన సంఘటన తుకారాంగేట్ పీఎస్ పరిధిలో చోటుచేసుకొంది. ఎస్సై శ్రీను కథనం ప్రకారం.. అడ్డగుట్ట ఏ సెక్షన్ నివాసి ఖాదర్‌పాషా కూతురు ఆసియాబేగం(20) సికింద్రాబాద్ పాలిఖా బజార్‌లో టైలరింగ్ చేస్తోంది. ఎప్పటి మాదిరిగా ఈ నెల 2న టైలరింగ్ పనికి వెళ్తున్నట్లుగా ఇంట్లో చెప్పి ఉదయం వెళ్లింది. ఇంత వరకు జాడ లేదు. బంధువులు, స్నేహితుల వద్ద ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. శనివారం ఆసియాబేగం అన్నయ్య షేక్‌హుస్సేన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పేదలు ఆత్మగౌరవంతో జీవించాలి



లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేస్తున్న మంత్రి తలసాని

మారేడుపల్లి, న్యూస్‌టుడే: పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను నిర్మించి ఇస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. వెస్ట్‌మారేడుపల్లిలోని ఆయన నివాసం వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో బన్సీలాల్‌పేట డివిజన్ హమాలీ బస్తీకి చెందిన 60 మంది డబుల్‌బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇరుకైన ఇళ్లలో సరైన వసతులు లేని బస్తీలలో పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి పేద ప్రజలు ఆత్మగౌరవంతో నివసించాలనే ఆకాంక్షతో వీటి నిర్మాణం చేపట్టారన్నారు. హమాలీబస్తీలో 180 ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ..15.57కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత ముషీరాబాద్ తహసీల్దార్ శైలజ, నాయకులు లక్ష్మిపతి, కుషాల్ తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మక శక్తిని వెలికితీయాలి



బహుమతి ప్రదానం చేస్తున్న వేణుగోపాలచారి, సాయన్న

మారేడుపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి ప్రోత్సహిస్తే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని దిల్లీలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి వేణుగోపాలచారి సూచించారు. మహేంద్రహిల్స్‌లో మాతా అమృతానందమయి ఆశ్రమ విద్యాలయంలోని అమృత శిల్పకళా ఆకృతి కార్యక్రమంలో భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఆశ్రమం ఇన్‌చార్జి బ్రహ్మచారి రఘునాథ్‌స్వామిజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వేణుగోపాలచారి ముఖ్య అతిథిగా, శాసన సభ్యుడు సాయన్న, బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ, టీఎన్.శ్రీనివాస్, పిట్ల నగేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వేణుగోపాలచారి, సాయన్నలు ప్రసంగించారు. విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లోనూ రాణించాలన్నారు. చదువుతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని విద్యార్థులు తప్పక ఉన్నత చదువులు పూర్తిచేయాలని కోరారు. మన మాతృభాష తెలుగు, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలన్నారు. క్రీడలు, చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు. పిల్లలు ఫుడ్‌కోర్టులో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను విక్రయించగా వచ్చిన డబ్బులను అనాథాశ్రమానికి వితరణ చేయనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ బ్రహ్మచారి శ్రీకుమారి తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సహాయం



అంగన్‌వాడీ విద్యార్థులకు సామాగ్రి అందజేత

సికింద్రాబాద్, న్యూస్‌టుడే: సీతాఫల్‌మండికి చెందిన కారుణ్య వెల్ఫేర్ అసోసియేషన్ అంగన్‌వాడీ కేంద్రాలకు అండగా నిలిచి తన ఉదారతను చాటుకుంది. డివిజన్‌లోని కిందిబస్తీ, ఎరుకలబస్తీ, చింతబావి అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలులేవని, ఇబ్బందులు పడుతున్నారని అప్సా ప్రతినిధుల ద్వారా తెలుసుకున్న అసోసియేషన్ ఛైర్మన్ వీణాసరస్వతీ సదుపాయాలను కల్పించేందుకు సమ్మతించారు. వాటర్‌ఫిల్టర్‌లు, స్టీల్‌బౌల్స్, పళ్లాలు, గ్లాసులు, కుండలు, బకెట్లు, మగ్‌లు, చెప్పుల స్టాండ్‌లు, ఆట వస్తువులను శనివారం అందజేశారు. వీణాసరస్వతీ, తోబు విష్ణు చూపిన ఉదారతను పలువురు అభినందించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి లక్ష్మీకుమారి, అప్సా డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రతినిధులు బసవరాజు, హంసవేణి, కవిత, రాజేశ్వరి, అనసూయ, అంగన్‌వాడి టీచర్లు కౌసల్య, వనిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవాసమితి దైనందిని ఆవిష్కరణ



దైనందిని విడుదల చేస్తున్న పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యాశంకరభారతీస్వామి

సికింద్రాబాద్, న్యూస్‌టుడే: బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి దైనందినిని ఆవిష్కరించారు. సమితి అధ్యక్షుడు ఆర్వీఎల్లెన్ ప్రసాద్ ఆధ్వర్యంలో నామాలగుండులోని వెంకటేశ్వరాలయంలో జరిగిన కార్యక్రమంలో పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యాశంకరభారతీస్వామి చేతుల మీదుగా దైనందిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో దిల్లీలో ప్రభుత్వ వేణుగోపాలచారి, ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, అధికార భాషా సంఘం ఛైర్మన్ దేవులపల్లి ప్రభాకర్‌రావు, తెలంగాణ బ్రాహ్మణ సమాఖ్య పరిషత్ సభ్యులు సుమలతశర్మ, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరమణి, కార్పొరేటర్ నరేంద్ర ఆచార్యులు, సమితి ప్రతినిధులు కృష్ణమోహన్, రాజ్‌సుందర్, సంజీవరావుశర్మ, జీఎస్ఎస్ శర్మ పాల్గొన్నారు.

19 నుంచి ఇంటింటికి తెదేపా కార్యక్రమం



మాట్లాడుతున్న ముప్పిడి మధుకర్

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: కంటోన్మెంట్ నియోజకవర్గంలో తెదేపాను బలోపేతం చేయడానికి వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్లు పార్టీ సీనియర్ నేత ముప్పిడి మధుకర్ పేర్కొన్నారు. నాలుగో వార్డు పరిధి వెస్ట్‌మారేడుపల్లి రోడ్డులోని శివఅరుణ్ కాలనీలో శనివారం తెదేపా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మధుకర్ పాల్గొని మాట్లాడుతూ... ఈ నెల 18న పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను పెద్దఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాల వద్ద కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. ఈ నెల 19నుంచి ఇంటింటికి తెదేపా కార్యక్రమాన్ని చేపట్టి స్థానిక సమస్యలను తెలుసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేతలు బద్రినాథ్‌యాదవ్, మనోహర్, సువర్ణ, అనురాధ, శ్రీనివాస్, ఎస్‌కే బాబు, నర్సింగ్, ప్రమోద్, హేమంత్, అంజయ్య, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

నిఘానేత్రాలకు నిధులు మంజూరు



మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎంపీ మల్లారెడ్డి

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: నేరాలను నియంత్రించడంలో నిఘానేత్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని మల్కాజ్‌గిరి ఎంపీ సీహెచ్ మల్లారెడ్డి అన్నారు. న్యూ బోయిన్‌పల్లిలోని ఆకాశ్‌నగర్, వాయునగర్, జయనగర్‌లలో నిఘానేత్రాల ఏర్పాటుకుగాను రూ.12లక్షల ఎంపీ నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు శనివారం ఆయా కాలనీల ప్రతినిధులతో సమావేశమైన ఎంపీ మాట్లాడుతూ... పోలీసుల సూచనలమేరకు కాలనీలు, బస్తీల సంఘాలు ముందుకొచ్చి తమ ప్రాంతాల్లో నిఘానేత్రాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గత కొంతకాలంగా నగరంలో జరిగిన వివిధ ఘటనలకు సంబంధించి నిందితులను త్వరతగతిన గుర్తించడంలో సీసీ ఫుటేజ్‌లు ఎంతగానో దోహదపడ్డాయన్నారు. నిఘానేత్రాల ఏర్పాటుకు సంబంధించి విడుదలైన నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో చౌదరి, ఎల్లప్ప, కేఆర్ రెడ్డి, శివదాసన్ తదితరులు పాల్గొన్నారు.

గోషామహల్



నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

జాంబాగ్: 33/11 కె.వి. సీతారామ్‌బాగ్, కుల్సుంపుర, జియాగూడ విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టీపీసీపీడీసీఎల్ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట మధ్య ఈ ఫీడర్ల పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.

తవ్విపోశారు.. మట్టికుప్పలు మిగిల్చారు!


కేసరిహనుమాన్ ఆలయ ప్రాంతంలో గుంతలమయంగా రోడ్డు


దరియాబాగ్‌లో నివాస ప్రాంతాల వద్ద చెత్తకుప్పలు


తాళ్లగడ్డలో రోడ్డు పక్కన పడేసిన రాళ్లు

కార్వాన్, న్యూస్‌టుడే: నిర్వహణ లోపంతో కార్వాన్ రోడ్లు మట్టికుప్పలు, రాళ్లదిబ్బలుగా మారుతున్నాయి. అసలే అంతంత మాత్రంగా ఉండే కార్వాన్ బస్తీల్లోని రోడ్లపై పైపులైన్ల కోసం గుంతలు తవ్వి ఆనక తవ్వి పోశాం.. మా పనైపోయింది అన్న చందంగా వ్యవహరిస్తుండటంతో ప్రయాణికులు ఇక్కట్ల పాలవుతున్నారు. కార్వాన్‌లోని పలు ప్రాంతాల్లో పైపులైన్ల పనుల అనంతరం రాళ్లు, మట్టికుప్పల్ని అలానే వదిలేస్తుండటంతో వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారుల ఉదాసీనత, గుత్తేదారుల నిర్లక్ష్యంతో రోడ్లు మరింత అధ్వానంగా మారుతున్నాయని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరం పొడవునా పైపులైన్ల పనులంటూ రోడ్లపై గుంతలు తవ్విపోస్తుండటంతో ప్రయాణికులు ఆపసోపాలు పడుతున్నారు. పనుల అనంతరం కూడా మట్టి, రాళ్లకుప్పల్ని తొలగించకుంటే ఎలా

ఇక్కట్లలో పాదచారులు, వాహనదారులు

అంటూ ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. రోడ్లు తవ్విన అనంతరం నెలల గడుస్తున్నా తొలగించడం లేదని గిర్కపల్లి, దరియాబాగ్, సబ్జిమండి, హనుమాన్‌స్ట్రీట్, పంచ్‌బాయ్‌అల్వా, రాంసింగ్‌పురా, పన్నీపురా, న్యూగంగానగర్ తదితర ప్రాంతాల వాసులు ఆరోపిస్తున్నారు. తవ్విన రోడ్లను తూతూమంత్రంగా పూడ్చివెళుతున్నారని జనం వాపోతున్నారు. రోడ్లపై సగం వరకూ వచ్చిన మట్టికుప్పలు, రాళ్లు ప్రయాణికుల్ని ముప్పుతిప్పలు పెడుతున్నాయి. రాత్రులే కాక పగలు సైతం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు పేర్కొంటున్నారు. గుంతల్లో పడుతున్న వాహనాలు మట్టిలో ఇరుక్కుపోయి కదలడం లేదని వివరిస్తున్నారు. పని పూర్తయిన తర్వాత సిమెంట్ కాంక్రీట్‌తో నిర్మాణాత్మకంగా పూడ్చాల్సిన గుంతల్ని నామ్‌కే వాస్తేగా పూడుస్తుండటంతో సమస్య తలెత్తుతోందని వివరిస్తున్నారు. వాహనాలే కాకుండా పాదచారులు ముఖ్యంగా వృద్ధులు గుంతల్లో నడవలేక ఆపసోపాలు పడుతున్నారని పేర్కొంటున్నారు. అడుగడుగునా గుంతలు, రాళ్లు ప్రయాణికుల పాలిట సైంధవుడిలా అడ్డుపడుతున్నాయని ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. మట్టికుప్పలు, రాళ్లతో వీధులు నిండిపోతుండటంతో ఆటోలు రావట్లేదని బస్తీల జనం పేర్కొంటున్నారు. పెద్దవాళ్లను, అనారోగ్యంతో ఉన్న వారిని ఆసుపత్రులకు తీసుకెళ్లాలంటే మా తిప్పలు దేవుడికెరుకని వాపోతున్నారు. రాత్రిళ్లు వీధిదీపాలు అంతంత మాత్రంగా వెలుగుతుండటంతో చీకటి పడ్డ తర్వాత ప్రయాణం దుర్భరంగా మారిందని ఆందోళన చెందుతున్నారు. సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని కార్వాన్ బస్తీల జనం విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆకట్టుకున్న సుస్వరాల జల్లు

నారాయణగూడ, న్యూస్‌టుడే: యువ, ఔత్సాహిక సంగీత కళాకారులు కురిపించిన సుస్వరాల జల్లులో సంగీతాభిమానులు తడిసి ముద్దయ్యారు. వాసవి సంగీత, నృత్య కళాశాల (వీసీఎండీ) వార్షికోత్సవం శనివారం రాత్రి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ కళామందిరంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి కార్యాలయం ప్రత్యేకాధికారి దేశపతి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. వాసవి విద్యా సంస్థల అధ్యక్షులు పి.రామమోహన్‌రావు అధ్యక్షోపన్యాసం చేశారు. సభ్యులు వేముల రామకృష్ణ వందన సమర్పణ చేశారు. అంతకు ముందు కళాకారులు వీణ, వయోలిన్, తబలా వంటి సంగీత వాద్యాలతో చక్కటి సంగీతాన్ని పలికిస్తే.. కర్ణాటక గాత్ర కచేరీతో ప్రేక్షకులను ఓలలాడించారు. అనంతరం కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చిన్నారి కళాకారులు దేశపతి శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందించారు.

బడీచౌడిలో మెట్రో పనులు వేగవంతం చేయాలి

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: సుల్తాన్‌బజార్, బడీచౌడి ప్రాంతాల్లో కొనసాగుతున్న మెట్రో పనులను వేగవంతం చేయాలని సుల్తాన్‌బజార్ వ్యాపార సంఘాల ఐకాస ఛైర్మన్ గోవింద్‌రాఠీ డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ మేరకు మెట్రో, జలమండలి అధికారులు, స్థానిక వ్యాపారులతో కలిసి గోవింద్‌రాఠీ శనివారం బడీచౌడి ప్రాంతంలో పర్యటించి మెట్రో పనులను పరిశీలించారు. మెట్రో పనులు నత్తనడకన సాగుతుండటంతో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారి, తీవ్రమైన కాలుష్యంతో స్థానిక వ్యాపారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని, వ్యాపారాలు సాగక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఏడాదిలో పూర్తి చేస్తామని చెప్పినా పనులు నత్తనడకన సాగుతున్నాయని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా, మెట్రో ఎండీ దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోతోందన్నారు. పనులను సత్వరమే పూర్తి చేయకుంటే స్థానిక వ్యాపారులతో కలిసి ఆందోళనలు


పనులు పరిశీలిస్తున్న గోవింద్‌రాఠీ తదితరులు

చేపడతామని గోవింద్‌రాఠీ హెచ్చరించారు. పది రోజుల్లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి పరిస్థితులు చక్కదిద్దుతామని అక్కడే ఉన్న హెచ్ఎంఆర్ అధికారి వినోద్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జలమండలి జీఎం రఘు, డీజీఎం వినోద్, మేనేజర్ చారితోపాటు స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు.

సందర్శకులతో కిటకిటలాడిన ఎగ్జిబిషన్

అబిడ్స్: నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో జరుగుతున్న 78వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో శనివారం అత్యధిక సంఖ్యలో సందర్శకులు పాల్గొన్నారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచే ఎగ్జిబిషన్‌కు సందర్శకుల రాక ప్రారంభం కావడంతో సాయంత్రం ఏడు గంటల వరకు ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లన్నీ సందర్శకులతో కిటకిటలాడాయి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా జనవరి 1న ప్రారంభమైన ఎగ్జిబిషన్ ఫిబ్రవరి 15వ తేదీతో ముగియనుంది. ఎగ్జిబిషన్ ప్రవేశ రుసుము రూ.30 కాగా.. ఎగ్జిబిషన్‌లోని అమ్యూజ్‌మెంట్ విభాగం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. సందర్శకుల కోసం సొసైటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. భద్రతా పరంగా అబిడ్స్ ఏసీపీ బిక్షంరెడ్డి నేతృత్వంలో సీఐ శ్రీనివాస్‌రావు, ఎస్సై సుధాకర్ నేతృత్వంలో 300 మంది సిబ్బందితో మూడంచెల భద్రతా చర్యలు చేపట్టారు.


ఎగ్జిబిషన్‌లో సందర్శకుల సందడి

స్థానికులే అభివృద్ధి పనుల్లో నాణ్యత పరిశీలించాలి

బేగంబజార్, న్యూస్‌టుడే: స్థానికులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అభివృద్ధి పనుల్లో నాణ్యత పరిశీలించాలని బేగంబజార్ కార్పొరేటర్ గొంటి శంకర్‌యాదవ్ అన్నారు. రూ.2 లక్షల వ్యయంతో బేగంబజార్ డివిజన్‌లోని ఉస్మాన్‌షాహిలో నిర్మించతలపెట్టిన మంచినీటి పైపులైన్ నిర్మాణ పనులకు శనివారం ఆయన స్థానికులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం అఫ్జల్‌గంజ్, అశోక్‌బజార్, ఉస్మాన్‌షాహి, గౌలిగూడ తదిరత ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శంకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా గౌలిగూడలో కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ప్రజల సమస్యలను వార్డు, ఏరియా కమిటీ సభ్యులు గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రమేశ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మురళి, భాజపా సీనియర్ నేతలు రఘునందన్ యాదవ్, కట్ట రమేశ్, శ్రీకాంత్, రామారావు, మహేశ్ వర్మ, శ్రీనివాస్, రమేశ్‌లాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ శంకర్‌యాదవ్

'అభివృద్ధిలో దేశానికే తెలంగాణ ఆదర్శం'

సుల్తాన్‌బజార్: అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్ పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పార్టీ నేతలతో కలిసి రాథోడ్ శనివారం రాంకోఠిలోని శ్రీశక్తిగణపతి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాథోడ్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా రైతులకు 24 విద్యుత్ సరఫరాకు సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దూసుకుపోతుంటే తమ ఉనికిని కాపాడుకునేందుకు విపక్షాలు గత్యంతరం లేని పరిస్థితిలో అనవసర రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. పార్టీ నేతలు ఆనంద్‌కుమార్ గౌడ్, మనోహర్ సూర్యవంశీ, రాంభాయ్, జగ్గూ, శివాయాదవ్, శ్రీనివాస్, నాగమణి, శశికళ పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న ప్రేమ్‌సింగ్ రాథోడ్, ఆనంద్‌కుమార్ గౌడ్ తదితరులు

జూబ్లీహిల్స్

ఎర్రగడ్డ రైతుబజారులో కూరగాయల ధరలు

అమీర్‌పేట: (ఇవి శనివారం నాటి ధరలు) టమోట 11, నల్ల వంకాయ 15, పొడుగు వంకాయ 23, బెండ 31, పచ్చిమిర్చి 29, బజ్జి మిర్చి 25, క్యాప్సికం 38, పచ్చకాకర 31, తెల్ల కాకర 19, బీర 19, క్యాబేజి 13, క్యారెట్ 46, దొండ 25, గుండుబీన్స్ 28, గింజ చిక్కుడు 38, చిక్కుడు 19, కీరా 11, దోస 20, బీట్‌రూట్ 19, ఉల్లి 40, ఆలు 16, చామ 41, నిమ్మకాయలు(కేజీ) 20, అల్లం(కోహిర్) 40, అల్లం(తెల్లది) 40, వెల్లుల్లి 60.

కదిలించిన కథనం



పాఠశాలలో సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ షఫీ

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: 'ముక్కులు మూసుకోవాల్సిందే' అనే శీర్షికన ఈనాడు దినపత్రికలో శనివారం ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. రహ్మత్‌నగర్‌లోని శ్రీరామ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో దుర్వాసనతో విద్యార్థినులు ముక్కులు మూసుకుని తరగతి గదుల్లో కూర్చుంటున్న కథనాన్ని రెండు చిత్రాలతో ఈనాడు దినపత్రికలో ప్రచురితం చేయడంతో స్పందించిన కార్పొరేటర్ ఎం.ఎ.షఫి శనివారం పాఠశాలను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. గతేడాది మే మాసంలో పాఠశాల ప్రాంగణంలో కొత్తగా బోరు వేసిన అధికారులు దానికి మోటారు బిగించకపోవడంతో పాఠశాలలో నీటి సమస్య వేధిస్తోంది. పాఠశాల ప్రాంగణంలోని పంపులో అరకొరగా వచ్చే నీటిని వినియోగిస్తున్నట్లు, అనీరు సరిపోవడం లేదని విద్యార్థులు, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో మరుగుదొడ్లున్నా... నీటి సౌకర్యం లేకపోవడంతో దుర్వాసన వస్తుందని, బోరుకు మోటర్‌ను బిగిస్తే సమస్య పరిష్కారం అవుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగయ్య తెలిపారు. వెంటనే సమస్యను పరిష్కరించడానికి కృషిచేస్తానని షఫి అన్నారు.

నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపీనాథ్



పాల్గొన్న కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. యూసుఫ్‌గూడ, ఎల్లారెడ్డిగూడ రీజియన్ పరిధిలోని కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం శ్రీకృష్ణదేవరాయనగర్ కాలనీలోని మిని ఇండోర్ స్టేడియంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్యలో సభ్యులైన అన్ని కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొని తమ కాలనీలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గోపీనాథ్, సంబంధిత అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. పత్రాలను స్వీకరించిన గోపీనాథ్ ప్రతి సమస్యను పరిష్కరిస్తానని సంక్షేమ హామీ నిచ్చారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సర్కిల్ నెం.17 ఉపకమిషనర్ శ్రీనివాస్, జలమండలి జీఎం ప్రభు, డీజీఎం చిట్టిబాబు, మేనేజర్ సోమయ్య, కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య అధ్యక్షులు త్రిపుర్నేని సత్యనారాయణ, నాయకులు శివరావు, రమణ దాస్, రాజశేఖర్ గుప్త, ప్రసాద్, మురళీ, 23 కాలనీలకు చెందిన కాలనీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు..

కల్యాణ్‌నగర్ కాలనీ వెంచర్-1లో సుమారుగా 2800 చదరపు గజాల స్థలం కబ్జాకు గురికాకుండా గత 20 ఏళ్లుగా న్యాయస్థానంలో పోరాడి గెలిచాన విలువైన ఈ స్థలం అందరికీ ఉపయోగకరంగా ఉండేలా అందులో పార్కును ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకురావాలి. ఏ వీధిలో చూసిన చెట్లతో కాలనీలో పచ్చదనం కనిపిస్తోంది. విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తరచూగా సిబ్బంది నరికేస్తున్నారు. విద్యుత్ తీగల స్థానంలో బంచ్‌కేబుల్ (ప్లాస్టిక్ తీగలను) వేస్తే సమస్య తీరుతుంది.

– త్రిపుర్నేని సత్యనారాయణ, కల్యాణ్‌నగర్ సంఘ అధ్యక్షులు

గ్రంథాలయం ఏర్పాటు చేయాలి..

శాలివాహనగర్ కాలనీ లేఅవుట్‌లో గల చిన్నపాటి ఖాళీ స్థలాన్ని అధికారులు పార్కు స్థలంగా బోర్డును ఏర్పాటు చేశారు. వినియోగంలో లేని స్థలంలో గ్రంథాలయం ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. శాలివాహనగర్‌కాలనీ వాసులు వర్షకాలంలో వరదనీటి సమస్యను ఎదుర్కొంటున్నారు.

– శివరావు, శాలివాహననగర్‌కాలనీ

ఔట్‌పోస్ట్‌ను ప్రారంభించాలి..

ప్రధాన పార్కులో పచ్చదనం లేకపోవడంతో అంధవికారంగా మారింది. చెట్లు, మొక్కలు పెంచేలా చర్యలు చేపట్టాలి. కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఔట్‌పోస్ట్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. ఔట్‌పోస్ట్ చిరువ్యాపారులను తొలగించాలి.

– వెంకట మురళీ, ప్రగతినగర్

డ్రైనేజీ సమస్య తీర్చాలి..

శ్రీకృష్ణదేవరాయనగర్‌కాలనీలో తరచూగా డ్రైనేజీ సమస్య వేధిస్తోంది. కాలనీ ఏర్పటు చేసిన కొత్తలో వేసిన సీవరేజీ పైపుల స్థానంలో కొత్తగా సామర్థ్యం పెంచేలా పైపులు వేసేలా చర్యలు తీసుకోవాలి. కాలనీలో పలుచోట్ల సీసీ రోడ్లకు బీటీతో మరమ్మతులు చేపట్టారు. దీంతో రోడ్డు హెచ్చుతగ్గులుగా మారింది.

–వి.రామకృష్ణరావు, శ్రీకృష్ణదేవరాయనగర్‌కాలనీ

పార్కు అభివృద్ధి చేపట్టాలి..

జయపక్రాష్‌నగర్‌కాలనీలోని పార్క్ అభివృద్ధికి నోచుకోలేదు. పార్కులో పచ్చదనం పెంచాలి. వాకింగ్ ట్రాక్ చేడిపోవడంతో ఉదయం, సాయంత్రం పార్క్‌లో నడకకు వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారు.

- ఖాలేద్ అహ్మద్‌ఖాన్, జయప్రకాష్‌నగర్‌కాలనీ

ఓవర్‌హెడ్ ట్యాంకు తొలగించండి..

వెంగళ్‌రావునగర్ కాలనీలో శిథిలావస్థలో గల ఓవర్‌హెడ్ ట్యాంకును వెంటనే తొలగించాలి. కూలడానికి సిద్ధంగా ఉన్న ట్యాంకు వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలి.

–కె.రాజశేఖర్‌గుప్త, వెంగళ్‌రావునగర్‌కాలనీ

బంగారు దుకాణ యజమాని సంచి చోరీకి యత్నం


●పట్టుకొని పోలీసులకు అప్పగించిన స్థానికులు



నిందితుడు సాయిలక్ష్మణ్

జూబ్లీహిల్స్: ఓ బంగారు దుకాణ యజమాని సంచిని చోరీ చేసేందుకు యత్నించిన యువకుడిని స్థానికులు వెంటపడి పట్టుకొని పోలీసులకు అప్పగించారు. అయితే పట్టుబడిన నిందితుడు ఆకలి తీర్చుకొనేందుకు దొంగతనం చేశానంటూ పోలీసుల విచారణలో అంగీకరించడం గమనార్హం. వివరాల్లోకి వెళితే.. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీకృష్ణనగర్‌లోని సూరజ్ జువెలర్స్ యజమాని గోవింద్‌గౌడ్ శనివారం ఉదయం తన దుకాణం తెరిచేందుకు చేతిలోని సంచి పక్కన పెట్టాడు. ఈ విషయం గమనించిన యువకుడు సంచిని దొంగిలించి పారిపోయేందుకు ప్రయత్నించాడు. దీంతో గోవింద్‌గౌడ్ కేకలు వేస్తు వెంటపడటంతో స్థానికులు యువకుడిని పట్టుకొని పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. యువకుడు పేరు సాయిలక్ష్మణ్(25) విజయవాడకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆకలి వేయడంతోనే దొంగతనానికి పాల్పడినట్లు యువకుడు విచారణలో తెలిపాడు. సంచిలో రూ.5వేల నగదుతో పాటు, వెండి పట్టీలు ఉన్నాయని గోవింద్‌గౌడ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు నిందితుడైన సాయిలక్ష్మణ్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



విద్యార్థినుల నృత్యాలు

షేక్‌పేట: షేక్‌పేట జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం సందడిగా సాగింది. అమెరికాలోని ప్రముఖ సంస్థలో కీలక పదవిలో ఉన్న పూర్వ విద్యార్థిని అరుణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. 20 ఏళ్ల క్రితం కళాశాలలో చదివిన విద్యార్థులు వివిధ ఐటీ కంపెనీలు, ప్రైవేటు సంస్థల్లో ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. చాలా కాలం తర్వాత వీరంతా కలవడంతో తమ పాత జ్ఞాపకలను నెమరేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత విద్యార్థినులు చేసిన సంప్రదాయ, ఆధునిక నృత్యాలు వారిని ఆకట్టుకున్నారు. పూర్వ విద్యార్థినులు కూడా నృత్యాలు చేసి సందడి చేయడంతో ప్రాంగణం కోలాహలంగా మారింది. కళాశాల సంయుక్త కార్యదర్శి శ్రీవిద్యారెడ్డి మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని ప్రస్తుత విద్యార్థులతో పంచుకొని మార్గదర్శకం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.రమేష్‌రెడ్డి, మాధవి, గాయత్రి పాల్గొన్నారు.

విద్యార్థులకు సామాజిక బాధ్యతను తెలియజేయాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆచార్య సీతారామారావు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: విద్యార్థులకు కేవలం విద్యాబుద్ధులే కాకుండా సామాజిక బాధ్యతను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. సీతారామారావు సూచించారు. సామాజిక బాధ్యతతో పాటు సామాజిక విలువలను నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే భవిష్యత్తు మరింత అద్భుతంగా ఉంటుందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్ ఆత్మకూరి రామారావు పాఠశాలలో శనివారం వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన కీలక ప్రసంగం చేశారు. విద్యార్థులకు దశ, దిశ నిర్దేశం చేసే గురువులు సామాజిక బాధ్యతను, విలువలను తెలియజేయాలన్నారు. స్కూల్ మేనేజింగ్ కమిటీ ఛైర్మన్ ఎస్.గోపాలకృష్ణన్ మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల దారుడ్యానికి, మేధాశక్తిని పెంచేందుకు ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడాంశాలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు అతిథులు బహుమతులు, ప్రోత్సాహక పత్రాలను అందించారు. అన్ని విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల బృందంతో కూడిన శ్రీరామ హౌజ్‌కు ప్రత్యేక బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో భవన్స్ విద్యాశ్రమం సీనియర్ ప్రిన్సిపల్ రమాదేవి, పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.ఎ.రాణి పాల్గొన్నారు.

నోబుల్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

బోరబండ: చదువు పూర్తిచేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారికి తమ సొసైటీ తరపున ఉచిత శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నోబుల్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు డి.సురేశ్ కుమార్ పేర్కొన్నారు. బోరబండ ప్రాంతంలోని సొసైటీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పదోతరగతి పాసై, ఇంటర్మీడియేట్, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన యువతకు డాటా ఎంట్రీ ఆపరేటర్, ఎలక్ట్రికల్ కోర్సుల్లో శిక్షణనిస్తామని తెలిపారు. 60రోజుల శిక్షణ అనంతరం కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. 18 నుంచి 27 ఏళ్లలోపు వయసు గల వారు ఈ కోర్సులు చేసేందుకు అర్హులని వెల్లడించారు. వివరాలకు 8-4-369/కె, అర్జున్ ఆర్కేడ్, న్యూ శాస్త్రినగర్, మోతీనగర్, బోరబండ, హైదరాబాద్ చిరునామాలో గాని, చరవాణి నెంబర్లు 8074234349, 8790478042లలో సంప్రదించాలని కోరారు.

దేశభక్తిని పెంపొందించాలి

ఫిలింనగర్: జూబ్లీహిల్స్ కిండర్ గార్డెన్ స్కూల్లో 'ద సూపర్ హీరోస్' పేరిట చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అదరహో అనిపించాయి. ఈ కార్యక్రమానికి హాజరైన జేహెచ్‌పీఎస్ ప్రిన్సిపల్ ఎం.వరలక్ష్మీ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు దేశ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన విషయాలను కథలుగా చెప్పి వారిలో దేశభక్తిని పెంపొందింపజేయాలని సూచించారు. జేహెచ్‌పీఎస్ ప్రీ ప్రైమరీ హెడ్ సోనియా నాగ్‌పాల్ మనకు మంచిని, ధైర్యాన్ని చెప్పిముందుకు నడిపించే మార్గదర్శకులందరూ సూపర్ హీరోలే అన్నారు. జూబ్లీహిల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు శ్రీ కృష్ణదేవరావ్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయుల ప్రతిభ చాలా అభినందనీయమన్నారు. మనం మన భారతీయ చరిత్రను, సంస్కృతిని మరచిపోతున్నామని దేశ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాల గొప్పదనాన్ని పిల్లలకు నేర్పించాలని కోరారు. అకాడమిక్ డైరెక్టర్ జి.శ్రీదేవి మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుంచే మానవత విలువలతో పాటు దేశం కోసం పాటుపడి తమ జీవితాలను త్యాగం చేసిన అనేక మంది త్యాగధనుల వల్ల ఇంత స్వేచ్ఛగా బతుకుతున్నామన్నారు. హెడ్ మిస్ట్రెస్ జి.దుర్గ తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్

యూపీఎస్‌సీ పరీక్షలకు ఏర్పాట్లు

షేక్‌పేట, న్యూస్‌టుడే: షేక్‌పేట జి.నారాయణమ్మ మహిళా కళాశాలలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఇంజినీరింగ్ సర్వీసెస్.. ప్రిలిమినరీ) పరీక్షలకు ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ రెండు దశల్లో ఈ పరీక్షలు జరగనున్నాయి. వేయి మంది వరకూ అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు.

తడిచెత్తతో సేంద్రియ ఎరువు తయారీపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అరుణశేఖర్

వెంగళ్‌రావునగర్,న్యూస్‌టుడే: నగరాన్ని సుందరంగా తీర్చిదిద్ది, స్వచ్ఛ హైదరాబాద్ ర్యాంకు పెంచుటకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని జీహెచ్ఎంసీ సర్కిల్-19 డీఎంసీ రమేష్ తెలిపారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు తడి పొడి చెత్తలను ఇంటివద్దనే సేంద్రియ ఎరువుగా తయారు చేసే విధానంపై శనివారం రాజీవ్‌నగర్ సామాజిక భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన డీఎంసీ రమేష్ మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ నమస్కార్ పేరిట జీహెచ్ఎంసీ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాలు , కాలనీ వాసులు భాగస్వాములై విజయవంతం చేయటానికి సహకరించాలని కోరారు. వేస్ట్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ కంపెనీ యజమాని, యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యురాలు అరుణశేఖర్ హాజరై శాస్త్రీయంగా సేంద్రియ ఎరువులు తడిపొడి చెత్త నుంచి తయారు చేసే విదానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్‌నగర్ అధ్యక్షులు కృష్ణశర్మ, ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్.వి.ప్రసాదరావు, ఉపాధ్యక్షులు భుజంగరావు, చంద్రశేఖర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు సుబ్బరాజు, రాజశేఖర్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీస్‌లో నేడు ధ్యాన శిబిరం

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం శ్రీనగర్‌కాలనీ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ధ్యాన శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కోపాన్ని అదుపులో ఉంచుకోవడం అనే అంశంపై తరగతిని నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాల కొరకు ఫోన్ నెంబరు 8790407771 లో సంప్రదించగలరు.

సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న గోపినాథ్, సంజయ్‌గౌడ్‌లు

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలో రూ.12.02లక్షల వ్యయంతో కూడిన రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ సంజయ్‌గౌడ్‌తో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. వెంకటగిరి ప్రాంతంలో రూ.1.02 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పనులకు, ఎల్లారెడ్డిగూడ ఆర్బీఐ క్వార్టర్స్ వద్ద రూ.11 లక్షల వ్యయంతో కూడిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ కృష్ణచైతన్య, ఏఈ సౌందర్య, నాయకులు బస్వరాజ్, సత్యనారాయణ, పెరుక రవి, నర్సింగ్‌దాస్, వెంకటేష్‌యాదవ్, కనకయ్యగౌడ్, అజర్, హసన్, గీతాగౌడ్, మాధవి, నాగమణి, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

ఫిల్మ్‌నగర్: వెంకటగిరిలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే మాగంటీ, కార్పొరేటర్ గుర్రం సంజయ్ గౌడ్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెరాస డివిజన్ అధ్యక్షులు బసవరాజ్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌దాస్‌లు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్: షేక్‌పేట డివిజన్‌లోని ధోబీఘాట్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చేయూతనిచ్చారు. విగ్రహ ఏర్పాటుకు రూ.33వేల చెక్కును శనివారం జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో షేక్‌పేట డివిజన్‌కు చెందిన రజక సంఘం నాయకులకు అందించారు. కార్యక్రమంలో తెరాస నాయకులు చెరక మహేష్‌తో పాటు రజక సంఘం ప్రధాన కార్యదర్శి గణేష్, ఉపాధ్యక్షులు బాలయ్య, నవీన్, కార్యవర్గ సభ్యులు రాజు, ప్రభాకర్, బాబు, ప్రవీణ్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న మాయా చింతామణ్ ఇవ్‌నాతే

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యురాలు మాయా చింతామణ్ ఇవ్‌నాతే అన్నారు. యూసుఫ్‌గూడ, రహ్మత్‌నగర్, వెంగళ్‌రావునగర్ డివిజన్ల ఎరుకల ప్రజా సంఘాల సమావేశాన్ని శనివారం సాయంత్రం రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని కార్మికనగర్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాయా చింతామణ్ మాట్లాడుతూ.. సంచార జాతుల వారందరికీ మౌళిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తామని, అర్హులైన వారందరికీ రెండు పడకల ఇళ్లను అందించడానికి కృషి చేస్తానన్నారు. గుడిసెలలో నివాసం ఉంటున్న తమకు శౌచాలయాలు లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలపడంతో.. శౌచాలయాలు నిర్మించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు మాయా చింతామణ్ సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిఖిత, జీహెచ్ఎంసీ సెంట్రల్‌జోన్ జోనల్ కమిషనర్ రఘుప్రసాద్, సర్కిల్ నెం.19 ఉపకమిషనర్ రమేష్, ఈఈ కృష్ణచైతన్య, ఖైరతబాద్ మండల తహసీల్దార్ సైదులు, ఎరుకల సంఘం నాయకులు మనోహర్, సీతారాములు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల సమస్యల పరిష్కారానికి కృషి



గ్రంథాలయాన్ని సందర్శించిన ప్రసన్న

యూసుఫ్‌గూడ: గ్రంథాలయాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని నగర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ప్రసన్న అన్నారు. రహ్మత్‌నగర్ కూడలీ వద్ద గల గ్రంథాలయాన్ని శనివారం ప్రసన్న, స్థానిక కార్పొరేటర్ ఎం.ఎ.షఫితో కలిసి సందర్శించారు. రహ్మత్‌నగర్‌లోని గ్రంథాలయానికి మరిన్ని వసతులు కల్పించేలా కృషి చేస్తామని, అధనంగా మరిన్ని పుస్తకాలు సమకూర్చి పాఠకుల సంఖ్య పెంచేలా కృషి చేస్తామన్నారు. ఎస్పీఆర్‌హిల్స్ ప్రాంతంలో ప్రభుత్వం స్థలాన్ని కేటాయిస్తే ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని ప్రసన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎం.ఎ.షఫి, తెరాస నాయకులు ఇక్బాల్, ధనూజ, మేఘన పద్మ, భారతమ్మ, గ్రంథపాలకుడు శ్రీనివాస్, అడవయ్య, పాల్గొన్నారు.

ప్రధాన రహదారి విస్తరణకు సన్నాహాలు

బోరబండ: బోరబండ ప్రధాన రహదారి విస్తరణకు సన్నాహాలు కొనసాగుతున్నాయి. విస్తరణలో భాగంగా కూల్చివేతకు గురయ్యే నిర్మాణాలు, వాటి వైశాల్యాన్ని జీహెచ్ఎంసీ సిబ్బంది సేకరించి రికార్డుల్లో నమోదు చేస్తున్నారు. మార్కింగ్ ప్రకారం ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాలకు చెందిన ఎంత భాగం కూల్చివేతకు గురవుతుందన్న వివరాలను సిబ్బంది శనివారం సేకరించారు. వివరాలను ప్రధాన కార్యాలయంలో సోమవారం అందించనున్నట్లు సిబ్బంది తెలిపారు. సోమవారం నాటికి వివరాల సేకరణ పూర్తిచేస్తామని పేర్కొన్నారు. ఆ మేరకు స్థలం కోల్పోయే బాధితులకు పరిహారం చెల్లిస్తామన్నారు.

పైపులైను మరమ్మతు పనుల పరిశీలన



మరమ్మతులు పరిశీలిస్తున్న జలమండలి అధికారులు, తెరాస నాయకులు

వెంగళ్‌రావునగర్: వెంగళ్‌రావునగర్ డివిజన్ తూర్పు రహ్మత్‌నగర్ ప్రాంతంలో పైపులైను మరమ్మతు పనులను శనివారం డివిజన్ తెరాస నాయకులు పరిశీలించారు. గత కొన్ని రోజులుగా మంచి నీరు కలుషితమై సరఫరా అవుతుండటంతో డివిజన్ తెరాస నాయకులు జలమండలి డీజీఎం కు ఫిర్యాదు చేశారు. స్పందించిన జలమండలి అధికారులు శనివారం సిబ్బందితో మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్, కార్యదర్శి విజయ్‌ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ శాంరావు, నాయకులు నర్సింహ, శ్రీనివాస్‌గౌడ్, రాములుముదిరాజ్, జనార్ధన్, ఇమ్మడి లింగయ్య, దశరథ్, జలమండలి మేనేజర్ శంకర్ బాబు, వర్క్ ఇన్‌స్పెక్టర్ జకీర్ తదితరులు పాల్గొన్నారు.

నవ సమాజం మాసపత్రిక ఆవిష్కరణ



పత్రికను ఆవిష్కరిస్తున్న సీఐ వహిదుద్దీన్, సీఆర్‌పీ రాష్ట్ర కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి

వెంగళ్‌రావునగర్: ప్రతి వినియోగదారుడు తమ హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శి పి.వి.రవిశేఖర్ రెడ్డి అన్నారు. వినియోగదారుల హక్కులపై రూపొందించిన నూతన సంవత్సర నవసమాజం మాసపత్రికను శనివారం ఎస్సార్‌నగర్ ఠాణా ఇన్‌స్పెక్టర్ వహిదుద్దీన్, సీఆర్‌పీ రాష్ట్ర సెక్రటరీ రవిశేఖర్‌రెడ్డి, ఎస్సైలు రాజేంద్రగౌడ్, పి.మహేందర్, ట్రాఫిక్ ఎస్సై ఎం.రాఘవేంద్రలు ఆవిష్కరించారు. తనకు కావల్సిన వస్తుసేవలను ఎంపిక చేసుకునే హక్కు వినియోగదారునికి ఉందని, వినియోగదారుల స్వప్రయోజనాలు న్యాయస్థానంలో పరిరక్షింపబడతాయని నవ సమాజం మాసపత్రిక నిర్వాహకులు తెలిపారు.

కార్వాన్

మెహిదీపట్నం రైతుబజార్‌లో కూరగాయల ధరలు

మెహిదీపట్నం, న్యూస్‌టుడే: (శనివారం నాటి ధరలు) టమాట 11, వంకాయ 15, బెండకాయ 31, పచ్చిమిర్చి 29, కాకరకాయ 31, బీరకాయ 31, క్యాబేజీ 13, బీన్స్ 20, క్యారెట్ 44, దొండ 13, చిక్కుడుకాయ 33, గోకరకాయ 33, బీట్‌రూట్ 13, క్యాప్సికం 38, ఆలుగడ్డ 16, ఉల్లిగడ్డ 40, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ11, కంద 25 కీరా 9, చామగడ్డ 38.



రాయితీ ఎల్ఈడీ దీపాల విక్రయం నేడు

మెహిదీపట్నం: రాయితీపై ఎల్ఈడీ దీపాలను విక్రయించనున్నట్లు గుడిమల్కాపూర్ కార్పొరేటర్ బంగారి ప్రకాష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9:30 గంటలకు గుడిమల్కాపూర్ వివేకానంద చౌరస్తా సమీపంలోని డివిజన్ కార్యాలయంలో విక్రయాలు ప్రారంభం అవుతాయన్నారు. ఎల్ఈడీ బల్బులు, ట్యూబులైట్లు, ప్రముఖ కంపెనీల ఫ్యాన్లు కూడా విక్రయిస్తారన్నారు.

వచ్చేనెల 10న సీఎం కేసీఆర్‌కు సత్కారం

నాంపల్లి: ముస్లిం, మైనార్టీల సంక్షేమం, అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ఫిబ్రవరి 10న ఎల్బీ స్టేడియంలో సత్కరించనున్నట్లు ముస్లిం, మైనార్టీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు మీర్ ఇనాయత్‌అలీ బక్రీ, అధ్యక్షులు తాహెర్ కమాల్‌ఖుంద్‌మిరీ పేర్కొన్నారు. శనివారం హైదర్‌గూడలోని న్యూస్‌సెంటర్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. ముస్లింల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు.



వాలీబాల్ టోర్నీ ప్రారంభం

ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: డా. బీఆర్ అంబేడ్కర్ వాలీబాల్ క్లబ్, చింతల్‌బస్తీ నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో రాంలీలా మైదానంలో డా. బీఆర్ అంబేడ్కర్ వాలీబాల్ టోర్నమెంట్ శనివారం ప్రారంభం అయ్యింది. రెండు రోజుల పాటు జరిగే పోటీల్లో మొత్తం 45 జట్లు పాల్గొంటుండగా, 20 బాలికలు, 25 బాలుర జట్లు ఉన్నాయి. శనివారం బాలికల పోటీలు నిర్వహించారు. సెయింట్ ఆన్స్ బాలికల పాఠశాల జట్టు(విజయనగర్‌కాలనీ), హోలీమేరీ బాలికల పాఠశాల జట్టుపై విజయం సాధించింది. క్రీడాకారులను భాజపా శాసనసభా పక్షనేత జి. కిషన్‌రెడ్డి, ఎస్సీ కమిషన్ జాతీయ సభ్యుడు రాములు పరిచయం చేసుకున్నారు.



తవ్విపోశారు.. మట్టికుప్పలు మిగిల్చారు!


కేసరిహనుమాన్ ఆలయ ప్రాంతంలో గుంతలమయంగా రోడ్డు


దరియాబాగ్‌లో నివాస ప్రాంతాల వద్ద చెత్తకుప్పలు


తాళ్లగడ్డలో రోడ్డు పక్కన పడేసిన రాళ్లు

కార్వాన్, న్యూస్‌టుడే: నిర్వహణ లోపంతో కార్వాన్ రోడ్లు మట్టికుప్పలు, రాళ్లదిబ్బలుగా మారుతున్నాయి. అసలే అంతంత మాత్రంగా ఉండే కార్వాన్ బస్తీల్లోని రోడ్లపై పైపులైన్ల కోసం గుంతలు తవ్వి ఆనక తవ్వి పోశాం.. మా పనైపోయింది అన్న చందంగా వ్యవహరిస్తుండటంతో ప్రయాణికులు ఇక్కట్ల పాలవుతున్నారు. కార్వాన్‌లోని పలు ప్రాంతాల్లో పైపులైన్ల పనుల అనంతరం రాళ్లు, మట్టికుప్పల్ని అలానే వదిలేస్తుండటంతో వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారుల ఉదాసీనత, గుత్తేదారుల నిర్లక్ష్యంతో రోడ్లు మరింత అధ్వానంగా మారుతున్నాయని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరం పొడవునా పైపులైన్ల పనులంటూ రోడ్లపై గుంతలు తవ్విపోస్తుండటంతో ప్రయాణికులు ఆపసోపాలు పడుతున్నారు. పనుల అనంతరం కూడా మట్టి, రాళ్లకుప్పల్ని తొలగించకుంటే ఎలా

ఇక్కట్లలో పాదచారులు, వాహనదారులు

అంటూ ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. రోడ్లు తవ్విన అనంతరం నెలల గడుస్తున్నా తొలగించడం లేదని గిర్కపల్లి, దరియాబాగ్, సబ్జిమండి, హనుమాన్‌స్ట్రీట్, పంచ్‌బాయ్‌అల్వా, రాంసింగ్‌పురా, పన్నీపురా, న్యూగంగానగర్ తదితర ప్రాంతాల వాసులు ఆరోపిస్తున్నారు. తవ్విన రోడ్లను తూతూమంత్రంగా పూడ్చివెళుతున్నారని జనం వాపోతున్నారు. రోడ్లపై సగం వరకూ వచ్చిన మట్టికుప్పలు, రాళ్లు ప్రయాణికుల్ని ముప్పుతిప్పలు పెడుతున్నాయి. రాత్రులే కాక పగలు సైతం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు పేర్కొంటున్నారు. గుంతల్లో పడుతున్న వాహనాలు మట్టిలో ఇరుక్కుపోయి కదలడం లేదని వివరిస్తున్నారు. పని పూర్తయిన తర్వాత సిమెంట్ కాంక్రీట్‌తో నిర్మాణాత్మకంగా పూడ్చాల్సిన గుంతల్ని నామ్‌కే వాస్తేగా పూడుస్తుండటంతో సమస్య తలెత్తుతోందని వివరిస్తున్నారు. వాహనాలే కాకుండా పాదచారులు ముఖ్యంగా వృద్ధులు గుంతల్లో నడవలేక ఆపసోపాలు పడుతున్నారని పేర్కొంటున్నారు. అడుగడుగునా గుంతలు, రాళ్లు ప్రయాణికుల పాలిట సైంధవుడిలా అడ్డుపడుతున్నాయని ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. మట్టికుప్పలు, రాళ్లతో వీధులు నిండిపోతుండటంతో ఆటోలు రావట్లేదని బస్తీల జనం పేర్కొంటున్నారు. పెద్దవాళ్లను, అనారోగ్యంతో ఉన్న వారిని ఆసుపత్రులకు తీసుకెళ్లాలంటే మా తిప్పలు దేవుడికెరుకని వాపోతున్నారు. రాత్రిళ్లు వీధి దీపాలు అంతంత మాత్రంగా వెలుగుతుండటంతో చీకటి పడ్డ తర్వాత ప్రయాణం దుర్భరంగా మారిందని ఆందోళన చెందుతున్నారు. సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని కార్వాన్ బస్తీల జనం విజ్ఞప్తి చేస్తున్నారు.


టప్పాచబుత్రలో రాళ్లకుప్పలు, మురుగునీళ్లతో నిండిన రోడ్డు


రాంసింగ్‌పురా-గిర్కపల్లి రోడ్డు మీద రాళ్లకుప్పలు


హనుమాన్‌స్ట్రీట్ నుంచి దరియాబాగ్ వెళ్లే దారిలో..

బస్తీబాటలో సమస్యల వెల్లువ

జియాగూడ, న్యూస్‌టుడే: బస్తీ బాట పేరిట జియాగూడ కార్పొరేటర్ మిత్రకృష్ణ, వివిధ శాఖల అధికారులు కలిసి శనివారం జియాగూడలో నిర్వహించిన పాదయాత్రలో స్థానిక ప్రజలు సమస్యలతో వారికి స్వాగతం పలికారు. రంగనాథస్వామి దేవస్థానం వద్ద ప్రారంభమైన ఈ పాదయాత్ర రంగనాథ్‌నగర్, కంచరబస్తీ, కురుమబస్తీ, లక్ష్మీనర్సింహనగర్, దుర్గానగర్, భీమ్‌నగర్, వెంకటేశ్వరనగర్ తదితర ప్రాంతాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా రంగనాథ్‌నగర్ వీధిలో ఉన్న పురాతన బావిలోకి డ్రైనేజీ మురుగునీరు వచ్చి చేరిందని, దీంతో బావిలోని నీరంతా కలుషితమైందని పలుమార్లు ఫిర్యాదులు చేసినా సీవరేజీ బోర్డు అధికారులు స్పందించలేదంటూ స్థానిక యువకులు కె. సత్యనారాయణ, జె. శ్రీధర్, నర్సింగ్‌రావు కార్పొరేటర్ మిత్రకృష్ణను, అధికారులను నిలదీశారు. కంచరబస్తీలో రావిచెట్టు వద్ద జనావాసాల మధ్య నుంచి చెత్తకుండీని తొలగించడంలోనూ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కంచరబస్తీలోని చారిత్రాత్మక కంచి కామాక్షి దేవాలయంలో ఫ్లోరింగ్ చేయాలని స్థానికులు కోరారు. దీంతో కార్పొరేటర్ మిత్రకృష్ణ స్పందిస్తూ రంగనాథ్‌నగర్, కంచరబస్తీలో ఆయా సమస్యలను పరిష్కరించడంతోపాటు కంచి కామాక్షి దేవాలయానికి ఫ్లోరింగ్ ఒక్కటే కాకుండా ఆలయాన్ని సకల వసతులతో సర్వాంగ సుందరంగా పునర్నిర్మించేందుకు కృషి చేస్తానని భక్తులకు భరోసా కల్పించారు. లక్ష్మీనర్సింహనగర్‌లో బంగారు మైసమ్మ దేవాలయం ఎదురు వీధిలో పురాతన డ్రైనేజీ పైప్‌లైన్ కారణంగా తరచూ డ్రైనేజీ లీకేజీలు ఏర్పడుతున్నాయని, కొత్త పైప్‌లైన్‌ను నిర్మించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరారు. జియాగూడ మెయిన్‌రోడ్‌పై ఎక్కడ పడితే అక్కడ మురుగు నీరు నిల్వ ఉంటోందని, చెత్తాచెదారాలను సకాలంలో తొలగించక పోవడమే కాకుండా బస్తీల్లో ఫాగింగ్ ప్రక్రియ చేపట్టడంలో నిర్లక్ష్యం కారణంగా దోమలు విపరీతంగా వేధిస్తున్నాయంటూ స్థానిక ప్రజలు ఆరోపించారు. ఆయా సమస్యలపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని వివిధ శాఖల అధికారులకు మిత్రకృష్ణ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్, జీహెచ్ఎంసీ, శానిటేషన్, ఎలక్ట్రిసిటీ, టౌన్ ప్లానింగ్, సీవరేజీ తదితర విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, తెరాస వార్డు కమిటీ ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


బస్తీబాటలో కార్పొరేటర్ మిత్రకృష్ణ, వివిధ శాఖల అధికారులు

విద్యుత్ వినియోగదారుల
సమస్యల పరిష్కారానికి చర్యలు



సమస్యలు తెలుసుకుంటున్న ప్రతినిధులు

కార్వాన్, న్యూస్‌టుడే: విద్యుత్ వినియోగదారుల సమస్యల నివృత్తికి శనివారం కార్వాన్ ట్రాన్స్‌కో సెక్షన్ కార్యాలయంలో పరిష్కార వేదికను నిర్వహించారు. దీర్ఘకాలంగా ఉన్న విద్యుత్ సమస్యలతోపాటు బిల్లుల్లోని హెచ్చుతగ్గులు, రీడింగ్ మీటర్లలో లోపాలు, అధిక, అల్ప విద్యుత్ సమస్యలు, కొత్త సర్వీసులు ఇవ్వడంలో జాప్యం, పేరు మార్పు, కేటగిరీ మార్పు తదితర అనేక సమస్యల పరిష్కారానికి వినియోగదారుల నుంచి అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా ఈ వేదికను ఏర్పాటు చేసినట్లు సీతారాంబాగ్ ట్రాన్స్‌కో డివిజన్ ఏడీఈ ఎం. శ్రీనివాస్ తెలిపారు. సాధ్యమైనంత త్వరలో సమస్యల్ని పరిష్కరిస్తామని ప్రతినిధులు వినియోగదారులకు వివరించారు. కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు, అధికారులు భజరంగ్‌బాబు, పాండ్య, శోభారాణి, అంజద్‌అలీతోపాటు కార్వాన్ సెక్షన్ ఏఈ సిరాజ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: (శనివారం నాటి ధరలు)కిలో రూ.లలో టమోట 11, వంకాయ 23, బెండకాయ 31, పచ్చిమిర్చి 29, బజ్జిమిర్చి 25, కాకర 31, బీర 31, క్యాబేజీ 13, బీన్స్ 20, క్యారెట్ 44, గోబీ 25, దొండ 19, చిక్కుడు 33, గోరుచిక్కుడు 33, బీట్‌రూట్ 13, క్యాప్సికం 38, ఆలుగడ్డ 16, కీర 9, దోస 18, సోర 15, పోట్ల 11, కందగడ్డ 25, ఉల్లిపొరక 31, ఉల్లిగడ్డ 40, చింతకాయ 25, అరటికాయ 8- 9, చామగడ్డ 38, ముల్లంగి 3- 4.

చెత్త ఆటోలనూ వదలని అవినీతి..!

రద్దు చేస్తామంటూ లంచాలు డిమాండ్ ☛ జంట సర్కిళ్లలో దుస్థితి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే



ఏసీబీకి చిక్కిన ఎస్ఆర్‌పీ లింగయ్య

పారిశుద్ధ్య విభాగంలో అక్రమాలకు తెరపడటం లేదు. ఏదో ఒక రూపంలో అవినీతి కొనసాగుతోంది. దీనంతటికీ అవుట్‌సోర్సింగ్ సిబ్బందే కారణమవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇష్టారాజ్యంగా వ్యవహరించడం.. అక్రమ వసూళ్లకు పాల్పడటం సర్వసాధారణంగా మారింది. దొరికితే దొంగగా ముద్ర పడుతుంది తప్పా.. దొరకని దొంగలెందరో దర్జాగా ఈ విభాగంలో కొనసాగుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొన్నటి వరకు పారిశుద్ధ్య కార్మికుల నుంచే అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు అందరికీ తెలిసిన బహిరంగ సత్యం. తాజాగా ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించే కష్టజీవులను కూడా వదలడం లేదని స్పష్టమైంది. వాస్తవంగా ఆటోల కేటాయింపుల్లోనే అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వినిపించాయి. ఈ పరిస్థితుల మధ్యే కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసేశారు. అనంతరం చెత్త సేకరించడం లేదంటూ అక్రమార్కులు బెదిరింపులకు దిగుతూ అక్రమ వసూళ్లకు తెరలేపారు. దీంతో చేసేది లేక కొందరు అంతో ఇంతో ఇచ్చి వారి బెడద నుంచి తప్పించుకోగా.. అధిక మొత్తం డిమాండ్ చేయడంతో చేసేది లేక కొందరు కార్మికులు అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించారు. దీంతో తాజాగా ఈ వ్యవహారంలో వసూళ్ల పర్వం వెలుగు చూసింది. అయితే తెర వెనుక గుట్టుగా జరుగుతున్న వ్యవహారాలపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం కనిపిస్తోంది. మూసాపేట, కూకట్‌పల్లి సర్కిళ్లలో చెత్త ఆటోల వారి నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది వ్యవహారంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

ఇలా మొదలైంది..

మూసాపేట, కూకట్‌పల్లి సర్కిళ్లలో ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించేందుకు ఆటో ట్రాలీలను ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. గతంలో రిక్షాలతో చెత్త సేకరణ చేపట్టగా.. ఆశించిన స్థాయిలో సేకరణ జరగడం లేదని భావించిన ప్రభుత్వం ఆటో ట్రాలీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే ఆటోల కేటాయింపులపై తొలుత ఉన్నత స్థాయిలో చర్చ చేపట్టారు. చెత్త రిక్షాలు నడుపుకొంటున్న వారికే ఆటోలు ఇవ్వాలని నిర్ణయించి ఆ దిశగా ఏర్పాట్లు చేశారు. అయితే చాలా మందికి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడంతో కొత్తవారికి అవకాశం కల్పించారు. మరి కొందరు రిక్షా కార్మికులు అప్పటికప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ పొందారు. అనంతరం డ్రైవింగ్ లైసెన్స్ పొందినా కేటాయింపులు అప్పటికే పూర్తవడంతో వారిని ఆటో ట్రాలీలు కేటాయించకుండా అధికారులు చేతులెత్తేశారు. అనంతరం కొంతకాలం రిక్షా, ఆటో కార్మికులకు మధ్య ఇళ్ల కేటాయింపు విషయంలోనూ అంతర్యుద్ధం చోటు చేసుకుంది. ఆటోవాలలకు ఎక్కువ ఇళ్లు కేటాయించడంతో తాము ఉపాధి కోల్పోతామని రిక్షాకార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వివాదాలకు దారితీసిన వైనం..

ఆటోవాలాలకు, రిక్షాకార్మికులకు మధ్య నెలకొన్న అంతర్యుద్ధం కొట్లాటకు దారితీసి చివరికి ఠాణాలో కేసు నమోదు వరకు వెళ్లింది. దీంతో యూనియన్ నేతలు, అధికారులు కలిసి ఈ సమస్యకు తెరదించి ఇరువురికి ఆమోదయోగ్యమైన రాజీ చేసి అందుకు అనుగుణంగా ఇళ్ల కేటాయింపు పూర్తి చేశారు.

కూకట్‌పల్లి, మూసాపేట రెండు సర్కిళ్లలో ప్రస్తుతం 244 ఆటో ట్రాలీలతో చెత్త సేకరిస్తున్నాయి. ఇందులో కూకట్‌పల్లి సర్కిల్‌లో 136, మూసాపేటలో 108 ఆటోలను వినియోగిస్తున్నారు. ఆటోల కేటాయింపులలో ఎస్ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడ్డారన్న ఆరోపణలు వినిపించాయి. కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, మోతీనగర్ తదితర ప్రాంతాల్లో డబ్బులు ఇచ్చిన వారికే కేటాయింపులు చేశారన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇదే విషయాన్ని అప్పట్లోనే రిక్షాకార్మికులు అధికారులకు సైతం ఫిర్యాదు చేశారు. అయినా అధికారులు పట్టించుకోలేదన్న ఆరోపణలు వెల్లువెత్తాయి.

ప్రస్తుత తంతు ఇదీ..!

ఆటో ట్రాలీల వారు తమకు కేటాయించిన ఇళ్ల నుంచి ప్రతి రోజు చెత్త సేకరించాలి. అయితే కొందరు సరిగా సేకరించకుండా ఇబ్బంది పెడుతున్నారన్న ఆరోపణలున్నాయి. ఈ విషయాన్ని అవకాశంగా మలుచుకొన్న కొందరు ఎస్ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు చెత్త సేకరణ సరిగా చేయడం లేదని.. ఇలా చేస్తే ఆటోల కేటాయింపులను రద్దు చేస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో కార్మికులు ఆందోళనకు గురై అంతో ఇంతో లంచంగా ఇచ్చి తమ జోలికి రాకుండా చేసుకుంటున్నారు. మోతీనగర్ ఎస్ఆర్‌పీ లింగయ్య ఇదే తరహాలో అక్కడ ఆటో ట్రాలీల వారిని బెదిరించి ఒక్కో ఆటో రిక్షా వారి నుంచి రూ.80వేలు డిమాండ్ చేశాడు. వారు డబ్బులు లేవని చెబుతున్నప్పటికీ ఇవ్వకపోతే ఆటోలు పోతాయని హెచ్చరించడంతో ఆయన అడిగిన రూ.2.40 లక్షలు కాకుండా రూ.1.80లక్షలు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చి డబ్బులు ఇస్తూ శుక్రవారం రాత్రి ప్రత్యక్షంగా ఆయనను పట్టించారు. ఇలా ఈ ఒక్కచోటే కాదు.. ఇదే తరహాలో అన్ని డివిజన్లలో తెరవెనుక తతంగం కొనసాగుతోందని ఆటో ట్రాలీ కార్మికులు వాపోతున్నారు. కష్టపడి ఇంటింటికి తిరిగి చెత్త సేకరించే వారిపై అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ప్రతాపం చూపడంపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఈ సంఘటనతో స్పష్టమైంది.

వాంబే గృహాల్లో ఆక్రమణదారులపై చర్యలకు వినతి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: వాంబే గృహాల్లో ఆక్రమణదారులు ప్రవేశించి లబ్ధిదారులకు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని భాజపా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు జిల్లా కలెక్టర్ ఎం.వి.రెడ్డిని శనివారం కలిసి ఫిర్యాదు చేశారు. లబ్ధిదారులకు భయపెట్టి పేదలను ఇళ్లను ఆక్రమణ దారులు ఆక్రమించకుండా చూడాలని కోరారు. గృహాల్లో పరిశీలన చేపట్టి అసలు లబ్ధిదారులే ఇళ్లలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అక్కడి వారికి రక్షణ కల్పించాలన్నారు. ఇళ్లకు ఇంటి నంబర్లు కేటాయించాలన్నారు. వినతి పత్రం సమర్పించిన వారికిలో భాజపా నేతలు సత్తిరెడ్డి, కేశవరావు, రాములు, కృష్ణసాగర్, వెంకటయ్య, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

హిజ్రాల ఆగడాలను అరికట్టాలని వినతి



ఏసీపీ భుజంగరావుకు వినతిపత్రం ఇస్తున్న కావ్యారెడ్డి

మూసాపేట, న్యూస్‌టుడే: మూసాపేట కైత్లాపూర్ నుంచి కేపీహెచ్‌బీ కాలనీ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో హిజ్రాల ఆగడాలు శృతిమించుతున్నాయని, వారిని కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి ఆధ్వర్యంలోని పలువురు శనివారం కూకట్‌పల్లి ఏసీపీ భుజంగరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహ సముదాయం, శ్రీరాంనగర్, అంబేడ్కర్‌నగర్ పరిసర వాసులు ఈ మార్గంలో రాకపోకలు సాగించే సమయంలో హిజ్రాలు అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. దీంతో మహిళలు, యువతులు రాకపోకలు సాగించేందుకు భయపడాల్సి వస్తోందన్నారు. కార్యక్రమంలో యాదగిరి, ఆనంద్, రహీం, శ్రీను, ఇమ్రాన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి



కాలనీలో సమస్యలు పరిశీలిస్తున్న సబిహాబేగం

వెంగళ్‌రావునగర్ (అల్లాపూర్)న్యూస్‌టుడే: అల్లాపూర్ జె.కె.పాయింట్ ప్రాంతంలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ సబిహాబేగం అధికారులకు సూచించారు. శనివారం కార్పొరేటర్ సబిహాబేగం, నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌసుద్దీన్, నాయకులు అబ్దుల్ రహీం తదితరులు అధికారులతో కలిసి జె.కె.పాయింట్ ప్రాంతంలో పర్యటించారు. ఇటీవల నిర్మించిన డ్రైనేజీని, దెబ్బతిన్న రోడ్డు, రహదారుల వెంట మట్టి కుప్పలు తదితర సమస్యలను వారు పరిశీలించారు. శిథిలమైన రోడ్డు, మట్టి కుప్పలతో సమస్యగా ఉందని స్థానికులు కార్పొరేటర్‌కు విన్నవించారు. ఈ సమస్యలపై స్పందించిన కార్పొరేటర్ మట్టికుప్పలు వెంటనే తొలగించాలని జీహెచ్ఎంసీ సిబ్బందిని ఆదేశించారు. రోడ్డు పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని ఏఈ సంతోష్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరారెడ్డి, నాయకులు రహీం, సంపత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ సీఐగా కిషన్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



కిషన్‌కుమార్

బాలానగర్, న్యూస్‌టుడే: బాలానగర్ పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా బి.కిషన్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఠాణా సీఐగా పనిచేస్తున్న పి.భిక్షపతిరావు సైబర్ క్రైమ్స్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కిషన్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. కంట్రోల్ రూమ్‌లో పని చేస్తూ కిషన్‌కుమార్ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

పాఠశాలకు లయన్స్‌క్లబ్ చేయూత

మూసాపేట : మోతీనగర్ పరిధి బబ్బుగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బంజారాహిల్స్‌లోని లయన్స్ క్లబ్ ప్రతినిధులు నీటి శుద్ధి యంత్రాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ తూము శ్రావణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు లయన్స్‌క్లబ్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం సమీపంలోని పలువురు చిరు వ్యాపారులకు గొడుగులను సైతం ప్రతినిధులు అందజేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సుబ్బారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంత, నేతలు సి.హెచ్.సత్యనారాయణ, ప్రసాద్, నాగభూషణం పాల్గొన్నారు.



నీటిశుద్ధి యంత్రం బహుకరిస్తున్న శ్రావణ్ తదితరులు

క్రీడలతో మానసిక ఉల్లాసం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి అన్నారు. శనివారం భువన విజయం మైదానంలో రసూల్ మెమోరియల్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో మొత్తం 32 జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శోభ, శ్రీనివాస్, రాజిరెడ్డి, భాతరమ్మ, మహేష్, ప్రమోద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చెప్పినా.. మనసు పెట్టరా..?

హైదర్‌నగర్ డివిజన్ హైటెన్షన్ లైన్‌లో మంత్రి కేటీఆర్ గతంలో మొక్కలు నాటారు. రూ.లక్షలు వెచ్చించి నాటిన మొక్కలను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి పేర్కొన్నారు. అయినా అధికారులు మంత్రి ఆదేశాలను విస్మరించారు. మొక్కల సంరక్షణపై నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో మొక్కలు మోడు వారుతున్నాయి. మొక్కల రక్షణకు ఏర్పాటు చేసిన ట్రీగార్డులు పడిపోతున్నాయి.



హైదర్‌నగర్ డివిజన్ హైటెన్షన్ లైన్‌లో మొక్కల దుస్థితి

గ్యాస్ సమాచారం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే : ఇండేన్ గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్ ఫోన్ నంబర్: 98488 24365, హెచ్‌పీ గ్యాస్ బుకింగ్ ఆన్‌లైన్ నంబర్: 96660 23456.

కూకట్‌పల్లి

సమస్యల పరిష్కారానికి కృషి

బాలానగర్, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని మానస సరోవర్, వైశ్యా బ్యాంక్‌కాలనీ ప్రాంతాల్లో శనివారం ఆయన పాదయాత్ర నిర్వహించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పారిశుధ్యం, డ్రైనేజీ, దోమలు తదితర సమస్యలను స్థానికులు ఆయనకు వివరించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈ అరవింద్, తెరాస నేతలు కర్రె జంగయ్య, ఎజాజ్, చైతన్య, చందు, తిరుపతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం

ఫతేనగర్, న్యూస్‌టుడే: డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు శనివారం కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. మీనాకుమారి, వరహాస్వామికి రూ. 75,116 చెక్కు అందించారు. కార్యక్రమంలో తెరాస నేతలు దత్తారావు, లక్ష్మణ్, ఎల్లయ్యగౌడ్, కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో భిక్షపతిరావు కృషి అభినందనీయం



భిక్షపతిరావును సన్మానిస్తున్న కాలనీవాసులు

బాలానగర్, న్యూస్‌టుడే: బాలానగర్ సీఐ భిక్షపతిరావును శనివారం పలు కాలనీలవాసులు కలిసి సన్మానించారు. సీఐగా పనిచేసి బదిలీపై వెళ్తున్న భిక్షపతిరావు సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. శ్రీకల్యాణీనగర్, సాయినగర్ వాసులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా మన నగరం
మంత్రి కేటీఆర్ సమీక్ష



కేటీఆర్‌తో ప్రజాప్రతినిధులు, అధికారులు

మియాపూర్, న్యూస్‌టుడే: మియాపూర్‌లో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో మననగరం కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. మంత్రి కేటీఆర్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరైన ఈ సమావేశానికి వివిధ కాలనీల నుంచి ఎంపిక చేసిన ప్రతినిధులు సైతం విచ్చేశారు. ప్రత్యేకంగా జారీ చేసిన పాసులు ఉన్నా వారిని మాత్రమే సమావేశంలోకి అనుమతించారు. దీంతో చాలా మంది సమావేశ ప్రాంగణం వెలుపలే కేటీఆర్ రాక కోసం వేచిఉన్నారు. 11 గంటల వేళ మంత్రి కేటీఆర్ సమావేశానికి విచ్చేసి సుమారు ఐదు గంటల పాటు సమీక్షించారు. మంత్రి కేటీఆర్‌తో పాటు మేయర్ బొంతు రామ్మోహన్, ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, డిప్యూటీ మేయర్ బాబాఫసీయుద్దీన్, గ్రేటర్ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి మహేందర్‌రెడ్డి, గ్రేటర్ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, జలమండలి ఎండీ దానకిషోర్, నోడల్ అధికారిగా వ్యవహరించిన జోనల్ కమిషనర్ హరిచందన, చందానగర్ ఉప కమిషనర్ వెంకన్న, ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు జగదీశ్వర్‌గౌడ్, పూజిత, నవతారెడ్డి, మేకా రమేష్ తదితరులు తెలుగులో ఏర్పాటు చేసిన మన నగరం అక్షరాల వద్ద ఫొటోలు దిగారు. మియాపూర్ ఏసీపీ రవికుమార్, మియాపూర్, చందానగర్ సీఐలు హరిశ్చంద్రారెడ్డి, తిరుపతిరావు, ట్రాఫిక్ సీఐ వాసు భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పోటీ ప్రపంచంలో ప్రతిభతోనే అవకాశాలు



సదస్సులో పాల్గొన్న ఇంజినీరింగ్ విద్యార్థులు



జ్యోతి వెలిగిస్తున్న వెంకటరమణారెడ్డి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే : పోటీ ప్రపంచంలో ప్రతిభతోనే అవకాశాలను అందిపుచ్చుకోవాలని జేఎన్‌టీయూ ఇండస్ట్రీ ఇంట్రాక్షన్ కేంద్రం డైరక్టర్ ప్రొఫెసర్ సి. హెచ్. వెంకటరమణారెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ యూఐఐసీ, టైమ్ ఆధ్వర్యంలో శనివారం వర్సిటీ ఆడిటోరియంలో ఇంజినీరింగ్ విద్యార్థులకు ఇంజినీరింగ్ విభాగంలో అవకాశాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇంజినీరింగ్‌కు సంబంధించి ప్రధానంగా పబ్లిక్ సెక్టార్ కంపెనీల్లో మంచి అవకాశాలున్నాయన్నారు. గేట్ పరీక్ష రాసే విధానం, ర్యాంకు సాధనకు చేయాల్సిన కసరత్తుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎమ్‌డీఐ డైరక్టర్ ఎన్. కె. నంద, డాక్టర్ నరేంద్ర, పి. విశ్వనాథ్, ఎం. వి. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రికి వినతి



హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రైతుబజార్ సిబ్బంది

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: ఉద్యోగ భద్రత కల్పించాలని కూకట్‌పల్లి రైతుబజార్ సిబ్బంది మంత్రిని కోరారు. శనివారం మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావును ఆయన నివాసంలో కలిసి ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిపత్రం అందజేసి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏళ్లుగా పనిచేస్తున్న తమను ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఆరోగ్య బీమా కార్డులు అందజేయాలని కోరారు. ప్రస్తుతం అందుతున్న వేతనంతో కుటుంబ పోషణ కష్టతరంగా మారిందని, వేతనాలు పెంచేలా చూడాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. ఇటీవల జీహెచ్ఎంసీ పరిసరాల పరిశుభ్రత విషయంలో కూకట్‌పల్లి రైతుబజార్‌ను ఉత్తమ రైతుబజార్‌గా ఎంపిక చేసిన విషయాన్ని మంత్రికి దృష్టికి తీసుకెళ్లగా ఆయన అభినందనలు తెలిపారని ఈఓ సుధాకర్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో రైతుబజార్ సూపర్ వైజర్లు వాసు, కిరణ్, బక్కారెడ్డి తదితరులున్నారు.

ఆహా ఏమి రుచి..!

రామచిలక కొట్టిన జామ పండ్లు మహా రుచిగా ఉంటాయని అంతా ఆ పండ్లను ఇష్టపడతారు. కూకట్‌పల్లిలో ఓ పండ్ల వ్యాపారి జామ పండ్లను విక్రయించేందుకు బండిపై ఇలా బొమ్మ రామచిలుకలతో జామ పండ్లను అందంగా అలంకరించి అందరినీ ఆకట్టుకుంటున్నాడు. చూడగానే నోరూరేలా జామ పండ్లను అలంకరించి ఫలప్రదమైన ఆలోచన చేశాడు. దీంతో అటుగా వెళ్లే వారు ఆ పండ్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపారు.



వెంకన్న సన్నిధిలో ధనుర్మాస పూజలు



ప్రత్యేక అలంకరణలో వెంకన్నస్వామి

బాలానగర్, న్యూస్‌టుడే : బాలానగర్ సాయినగర్‌లోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి, అమ్మవార్లు ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అభిషేకం, అర్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా అభివృద్ధి పనులు

బాలానగర్, న్యూస్‌టుడే: డివిజన్‌లో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య తెలిపారు. గీతానగర్‌లో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శనివారం ఆయన పర్యవేక్షించారు. పనుల్లో నాణ్యత పాటించాలని గుత్తేదారులకు సూచించారు. పనులన్నీ వేగంగా పూర్తయ్యేలా చూడాలని, క్యూరింగ్ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏఈ రషీద్, తెరాస నేతలు సులోచనరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, చంద్రపాల్, శ్యామ్, మందడి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి శాంతినగర్‌లో నూతనంగా నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డు పనులను శనివారం కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. సీసీ రోడ్డు పనులు వేగంగా పూర్తిచేయడంతో పాటు నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. దశలవారీగా పనులు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సమస్యలను తన దృష్టికి తేవాలని స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అనిల్ కుమార్, శంకర్‌లింగం, కామేశ్వరరావు, రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఎల్.బి.నగర్

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

వనస్థలిపురం, న్యూస్‌టుడే: వనస్థలిపురం ఆటోనగర్‌లోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, సికింద్రాబాద్‌లోని మా ఈఎన్‌టీ, మా రిసర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో విద్యార్థులకు గొంతు, చెవి, ముక్కు సమస్యలు ఉన్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. సమస్యలు ఉన్న విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ జైపాల్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఇలాంటి వైద్య శిబిరాల్లో విద్యార్థులకు ఉన్న సమస్యలు గుర్తించి వారికి మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైద్యులు డా. అమిత్‌రాయ్, సిబ్బంది సుజాత తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములు కావాలి



సాయిరాంనగర్‌కాలనీ రహదారి పక్కన చెత్తను తొలగించి శుభ్రం చేసి ముగ్గులు వేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

చంపాపేట, న్యూస్‌టుడే: కాలనీవాసులు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములు కావాలని ఎల్బీనగర్ ఉప కమిషనర్ విజయకృష్ణ అన్నారు. లింగోజిగూడ డివిజన్ పరిధి సాయిరాంనగర్‌కాలనీ ప్రధాన రహదారి పక్కన పేరుకపోయిన చెత్తచెదారాన్ని ఆయన శనివారం స్థానిక కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావుతో కలిసి పాల్గొని, పారిశుద్ధ్య కార్మికులతో చెత్తను తొలగించి శుభ్రం చేయించి ముగ్గులు వేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌వాసులు కాలనీలు బస్తీల్లోని రహదారుల పక్కన, ఖాళీ ప్రదేశాలు, ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయకుండా రిక్షా కార్మికులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాజశేఖర్, తెరాస నాయకులు నాగేశ్వరరావు, శ్రీధర్, పారిశుద్ధ్య అధికారి అజీమ్, జవాన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తను వేరు చేద్దాం...

కర్మన్‌ఘాట్, న్యూస్‌టుడే: తడి, పొడి చెత్తను వేరు చేసి కుటుంబాలుగా కలిసి ఉండామని హస్తినాపురం కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్ అన్నారు. స్వచ్ఛ హస్తినాపురం కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధి ఆదర్శనగర్ కాలనీలో శనివారం 'బొట్టు' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ స్వచ్ఛతను పాటించాలని బొట్టుపెట్టి అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త ఒకే దగ్గర వేయడంతో ముర్గి దోమలకు నిలయంగా మారే అవకాశం ఉంటున్నారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తడి, పొడి చెత్త వేరు చేసి రిక్షాల్లోనే వేయాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, వార్డు సభ్యులు రాజుగౌడ్, అరుణ్‌కుమార్, విష్ణుగౌడ్, కాంతమ్మ, మణెమ్మ, పెద్దకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదు

హయత్‌నగర్, న్యూస్‌టుడే: కాలనీలో బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేయరాదని జీహెచ్ఎంసీ అందించిన చెత్తబుట్టల్లో తడి, పొడిచెత్తను వేర్వేరుగా వేయాలని వార్డుకమిటీ సభ్యుడు ఆనంద్ యాదవ్ కోరారు. మన్సూరాబాద్ డివిజన్ ప్రగతి నగర్ కాలనీలో చెత్తపాయింట్ సమీపంలో పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి ముగ్గులు వేశారు. కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యుడు కె.కె.ఎల్. గౌడ్, ఎస్ఎఫ్ఏ మధు పాల్గొన్నారు.

కళేబరాల డంపింగ్‌పై పోలీసులకు ఫిర్యాదు

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: ఆటోనగర్ పాత డంపింగ్ యార్డు ప్రాంతంలో జంతుకళేబరాలను డంప్ చేస్తున్న ప్రాంతాన్ని గుర్తించిన మన్సూరాబాద్ డివిజన్ హిమపురికాలనీ వాసులు శనివారం వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత ఎన్నో ఏళ్లుగా కొందరు వ్యక్తులు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి జంతు కళేబరాలు తీసుకొచ్చి ఆటోనగర్ నిర్మానుష్య ప్రాంతంలోని ఒక పాత భవనంలో డంప్ చేస్తున్నారు. ఈ విషయంపై పలు పర్యాయాలు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని కాలనీ ప్రతినిధులు సంతోష్‌కుమార్‌గుప్తా, వంశీకృష్ణారావు బద్రీనాథ్, రవికిరణ్, వెంకటాచార్యులు తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ డంపింగ్ యార్డు దుర్గంధంతో కాలనీలో ఉండలేకపోతున్నామని, వీరిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దీంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. డంప్ చేసిన ప్రాంతంలో పనులు నిర్వహిస్తున్న ముగ్గుర్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



డంప్ చేస్తున్న కళేబరాలు, చర్మాలను చూపిస్తున్న హిమపురి కాలనీవాసులు

విధిగా రిజిస్టర్లు నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కృష్ణ

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా అంతా రిజిస్టర్లు నిర్వహించాలని ఎల్బీనగర్ ఉప కమిషనర్ విజయ్‌కృష్ణ అన్నారు. తన ఛాంబర్‌లో ఏఎంహెచ్‌వో మల్లికార్జునరావు అధ్యక్షతన ఎస్ఎఫ్ఏలు, జవాన్లు, ట్రాన్స్‌పోర్టు సిబ్బందితో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛసర్వేక్షణ్‌పై నగరంలో స్వచ్ఛభారత్ మిషన్ ప్రతినిధి బృందం త్వరలో పర్యటించనుందన్నారు. స్వచ్ఛసర్వేక్షణ్ నిర్వహణ, పారిశుద్ధ్య కార్యక్రమాల మెరుగు, మరుగుదొడ్ల నిర్వహణ, తడిపొడి చెత్త వేరు చేయడం, డస్ట్‌బిన్‌ల ఉపయోగం, మెరుగైన పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రశ్నలడగనున్నారు. ఈ ఆరు ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు టోల్‌ఫ్రీ నంబరు 1969కు ఫోన్ చేయొచ్చన్నారు.

మెగాసిటీ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

హయత్‌నగర్, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతోపాటు భారతీయ సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలలో అన్నిరకాల పండగలను నిర్వహిస్తున్నామని మెగాసిటీ హైస్కూల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేశారు. విద్యార్థులు హరిదాసు వేషధారణతో అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిపంటలు ఆశాజనకంగా ఉండి సంక్రాంతి పండగకు పంట దిగుబడులు ఇంటికి వచ్చేసమయంలో చేసే పండగగా విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



వేడకల్లో పాల్గొన్న డైరెక్టర్, విద్యార్థులు

ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై ఫిర్యాదు

చైతన్యపురి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ స్థానిక తెరాస నాయకులు జహీర్‌ఖాన్ చైతన్యపురి ఠాణాలో శనివారం ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రిని కించపరుస్తూ మాట్లాడిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేయలేదని ఫిర్యాదు విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఇన్‌స్పెక్టర్ సైదయ్య తెలిపారు.

నియామకం

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: వస్స్ హ్యూమన్‌రైట్స్ ఫౌండేషన్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులుగా శుభోదయకాలనీకి చెందిన చెరుకు రామకృష్ణగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంస్థ డైరెక్టర్ రియాజ్‌షేక్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



చిన్నారులను అభినందిస్తున్న విరల్‌రెడ్డి తదితరులు

మన్సూరాబాద్, న్యూస్‌టుడే: మన్సూరాబాద్ నాగార్జున మాంటిస్సోరీ, ఐఐటీ ఒలింపియాడ్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఇటీవల కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి శీతాకాలం ఈత పోటీల్లో రాజ్‌శ్రీలాస్య, రాజ్‌లక్ష్మీ కలిసి 11 పతకాలు సాధించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల యాజమాన్యం వారిని అభినందించింది. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఛైర్మన్ గుమ్మకొండ విరల్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల అభిరుచి, నైపుణ్యాలను తల్లిదండ్రులు గుర్తించి వారిని ఆయా రంగాల్లో ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఛైర్‌పర్సన్ జి.రజనీరెడ్డి, ప్రిన్సిపల్ రేఖావెంకట్, ఇన్‌ఛార్జిలు రామకృష్ణ, హరిత, వాణి, సంధ్యతోపాటు పీఈటీ రాము తదితరులున్నారు.

అలరించిన చిన్నారులు



గీతాలు ఆలపిస్తున్న చిన్నారులు

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: శ్రీచైతన్య దిల్‌సుఖ్‌నగర్ జోన్ పరిధిలోని పాఠశాలల విద్యార్థులతో ట్యూన్స్ టినిటాట్స్ పేరుతో శనివారం మన్సూరాబాద్ ఎంఈరెడ్డి గార్డెన్స్‌లో సంగీతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి రచయిత అందె శ్రీధర్‌రెడ్డి, వనస్థలిపురం సీఐ మురళీకృష్ణ, సత్యసాయి యోగ ట్రైనర్ అనూరాధ హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సన్మార్గంలో నడిచే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్నారులు దేశభక్తిగీతాలతోపాటు పలు గేయాలు ఆలపించారు. అలాగే నృత్యాలతో అందర్నీ అలరించారు. కార్యక్రమంలో ఏజీఎం సతీష్, ప్రవీణ్, రవి, స్వర్ణలత, తదితరులున్నారు.

ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

చైతన్యపురి, న్యూస్‌టుడే: దోమలు వృద్ధి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ బల్దియా ఎంటమాలజీ విభాగం సిబ్బంది శనివారం కొత్తపేట మోహన్‌నగర్‌లో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాగర్ రెడ్డి పాల్గొన్నారు.

స్పెల్‌బీ పోటీలో సత్తా చాటిన విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ఛైర్మన్, డైరెక్టర్లు

హయత్‌నగర్, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతోపాటు వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో నిష్ణాతులను చేయడానికి కృషి చేస్తున్నామని శ్లోక పాఠశాల ఛైర్మన్ బిట్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డిసెంబరు 22న అకెక్స్ సంస్థ నిర్వహించిన స్పెల్‌బీ ఆంగ్లపోటీలో శ్లోక పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి వారిని అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు శైలజారెడ్డి, వీణసంగమేశ్వర గుప్త, జోనల్ కో-ఆర్డినేటర్ చిరంజీవి, ప్రిన్సిపల్ సంతోషిరాణి, ఇన్‌ఛార్జి ప్రమోద్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్.బి.నగర్

విద్యార్థినిని కొట్టిన ఉపాధ్యాయుడిపై కేసు

దిల్‌సుఖ్‌నగర్, న్యూస్‌టుడే: విద్యార్థినిని కొట్టిన డ్యాన్స్ టీచర్‌పై సరూర్‌నగర్ ఠాణాలో కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టరు మన్‌మోహన్ కథనం ప్రకారం కొత్తపేట శ్రీచైతన్య పాఠశాలలో అక్షయ 4వతరగతి చదువుతోంది. పాఠశాలలో ప్రతివారం డ్యాన్స్ తరగతులు కూడా నిర్వహిస్తుంటారు. అందుకు సంబంధించి ప్రభాకర్ అనే ఉపాధ్యాయుణ్ని పాఠశాల నియమించుకుంది. గురువారం విద్యార్థిని అక్షయ డ్యాన్స్ సరిగా చేయడంలేదంటూ టీచర్ చెంపపై కొట్టాడు. విషయం తెలుసుకున్న చిన్నారి మేనమామ రమేష్ శనివారం పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లడంతోపాటు సరూర్‌నగర్ ఠాణాలో ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు చేశాడు.







ఫిజియోథెరపీ కేంద్రానికి నిధులు సమకూర్చాలి



వయోవృద్ధులను సత్కరిస్తున్న ఉప కమిషనర్, కార్పొరేటర్

దిల్‌సుఖ్‌నగర్, న్యూస్‌టుడే: దిల్‌సుఖ్‌నగర్ కోదండరామ నగర్‌లోని సంక్షేమ సంఘం భవనంలో వయోవృద్ధుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ కేంద్రానికి నిధులు మంజూరు చేయాలని ఉప కమిషనర్ కృష్ణయ్యకు వయోవృద్ధులు విజ్ఞప్తి చేశారు. ఫిజియోథెరపీ కేంద్రం ఏర్పాటు చేసి 2 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంక్షేమ సంఘం భవనంలో 75 సంవత్సరాలు వయస్సు పైబడిన 11 మందికి సన్మానం చేశారు. కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్య, స్థానిక కార్పొరేటర్ భవానీ ప్రవీణ్ విచ్చేశారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు భరద్వాజ, ప్రధాన కార్యదర్శి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ నగరంలోని ఇతర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఫిజియోథెరపీ కేంద్రాలకు బల్దియా నిధులు సమకూరుస్తుందని తమకు అదే విధంగా సమకూర్చాలని కోరారు. అదే విధంగా లైబ్రరీ నిర్వహణకు కూడా సహకరించాలని కోరారు. అందుకు పరిశీలిస్తామని డీసీ తెలిపారు. కార్పొరేటర్ మాట్లాడుతూ వయోవృద్ధులకు అవసరమైన చేయూత ఇవ్వడానికి తాను సిద్ధమన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు వెంకటేశ్వర్‌రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చంపాపేటను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతా

కర్మన్‌ఘాట్, న్యూస్‌టుడే: ప్రతి కాలనీలోనూ అభివృద్ధి పనులు చేపట్టి జీహెచ్‌ఎంసీలోనే చంపాపేట డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని స్థానిక కార్పొరేటర్ సామ రమణారెడ్డి అన్నారు. డివిజన్ పరిధి సాగర్ రోడ్డులోని మాధవనగర్ కాలనీలో రూ.18 లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు కాలనీ వాసులతో కలసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలనీలోని 3, 6, 7 వీధుల్లో రోడ్డు గుంతలమయంగా మారడంతో వాహనదారులతోపాటు కాలనీ వాసులు పలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.38 లక్షలు కేటాయించి కాలనీలోని పలు వీధుల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, వార్డు సభ్యులు శేఖర్‌రెడ్డి, అనసూయ, చందునాయక్, బాలవర్ధన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రావు, గోపాల్‌ముదిరాజ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

వనస్థలిపురం: బీఎన్‌రెడ్డినగర్‌లోని అన్ని కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న అన్నారు. శనివారం డివిజన్‌లోని హరిహరపురం కాలనీలో రూ.18లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఆమె కాలనీవాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌ను అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, కార్యదర్శి రఘునందన్‌గౌడ్, డా. నారాయణరెడ్డి, లీడర్ యాదయ్య, ప్రవీణ్ రాయుడు, వార్డు కమిటీ సభ్యులు ఇందిరా రెడ్డి, రాధికలతోపాటు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం కాపాడాలని వినతి

దిల్‌సుఖ్‌నగర్: కొత్తపేట గ్రామంలో రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జా చేయడానికి యత్నిస్తున్నారని ఆ స్థలాన్ని కాపాడాలని కోరుతూ గ్రామానికి చెందిన ఐక్య కార్యచరణ సమితి ప్రతినిధులు ఉప్పల్ మండల తహసీల్దారు రమేష్‌కుమార్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. కొత్తపేటలోని 2.12 ఎకరాల స్థలం అన్యాక్రాంతమవుతుందని గతంలో ఫిర్యాదు చేయడంతో అప్పట్లో అధికారులు స్పందించడంతో కొంత కాలం కబ్జాదారులు మిన్నకుండి తిరిగి ఇటీవల ఆ స్థలాన్ని తన్నుకుపోవడదానికి యత్నిస్తున్నారని పేర్కొన్నారు. తహసీల్దారును కలిసిన వారిలో జంగారెడ్డి, భూమయ్య, సుధాకర్‌రావు, మల్లయ్య, ఎల్లన్న తదిరులు ఉన్నారు.

రిజిస్ట్రేషన్ సమస్యపై చర్చకు రావాలి

వనస్థలిపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని నాగోలు, బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం, హయత్‌నగర్ డివిజన్‌లలో గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి కేటీఆర్ ప్రకటించారని.. ఈ నేపథ్యంలో ఈ నెల 11 లేదా 12 తేదీల్లో మంత్రి దగ్గరకు వెళ్లడానికి సంబంధిత కాలనీ ప్రతినిధులు సిద్ధంగా ఉండాలని తెరాస ఎల్బీనగర్ బాధ్యులు రామ్మోహన్‌గౌడ్ కోరారు. శనివారం బీఎన్‌రెడ్డినగర్‌లోని ఆయన నివాసంలో విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ ప్రాంతంలో మూడు దశాబ్దాలుగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారమైందని, ఎల్బీనగర్‌లో రూ.440 కోట్లతో ఫ్లైఓవర్‌లు, అండర్ పాస్ పనులు జరుగుతున్నాయని డిసెంబర్ నాటికి పూర్తవుతాయన్నారు. ఎల్బీనగర్‌లో పార్టీ ఎమ్మెల్యే లేకపోయినా తెరాస ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సమస్యను పరిష్కరించేందుకు భారీ నిధులు కేటాయిస్తుందని చెప్పారు. రిజిస్ట్రేషన్ సమస్య ఉన్న ప్రాంత కాలనీ ప్రతినిధులు మంత్రులు, కేటీఆర్, మహమూద్ అలీ ఇతర రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తారని దానికి అందరూ హాజరుకావాలని కోరారు.

దైనందిని ఆవిష్కరణ

వనస్థలిపురం, న్యూస్‌టుడే: గ్రేటర్ ఆర్టీసీ హైర్ బస్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 దైనిందినిని శనివారం బస్‌భవన్‌లో ఆర్టీసీ ఎండీ జి.వి.రమణారావు చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు ఆ సంఘం ప్రతినిధులు ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.ప్రభాకర్, కార్యదర్శి వి.యాదయ్య, గ్రేటర్ అధ్యక్షులు వి.మహిపాల్‌రెడ్డి, మహేశ్ లింగం, ఎస్.నవీన్‌రెడ్డి, వెంకటేశ్వరచారి, డి.గోపాల్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మలక్‌పేట



సరూర్‌నగర్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

బాలాపూర్, న్యూస్‌టుడే: శనివారం నాటి కూరగాయల ధరలు, కిలో రూ. టమోటా (11), వంకాయ (23), బెండకాయ (31), పచ్చిమిర్చి (29), కాకరకాయ (31), బీరకాయ (31), క్యాబేజీ (13), బీన్స్ (20), క్యారెట్ (44), గోబీ (25), దొండకాయ (19), చిక్కుడుకాయ (33), గోకరకాయ (33), బీట్‌రూట్ (13), క్యాప్సికం (38), ఆలుగడ్డ (16), దోసకాయ (18) ఉల్లిగడ్డ (40).

యోగాతో ఒత్తిడిని జయించవచ్చు


కార్యక్రమంలో మాట్లాడుతున్న రాజేష్

చంచల్‌గూడ, న్యూస్‌టుడే: యోగా సాధనతో ఒత్తిడిని జయించేందుకు అవకాశాలున్నాయని చంచల్‌గూడ జైలు పర్యవేక్షణాధికారి ఎర్రం శెట్టి రాజేష్ తెలిపారు. శనివారం జైల్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఖైదీలకు యోగా సాధన ద్వారా ప్రశాంతంగా ఎలా అనే అంశంపై జరిగిన శిక్షణ శిబిరంలో ఆయన అతిథిగా పాల్గొన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన రుషిదేవ్ రథ్ యోగాచార్యుడు ఖైదీలకు శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా మెదడుపై ఒత్తిడి కలిగించకుండా ఆందోళనగా ఉన్న సమయంలో యోగాను సాధన చేయడం ద్వారా మనసు ప్రశాంతంగా ఉంచుకోవచ్చని వివరించారు. కమతం సునీత ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జైలు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ కార్యకర్త దీపిక, జైలు ఉప పర్యవేక్షణాధికారులు సమ్మయ్య, సాయిబాబ, జైలరు శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

నిబంధనలు విస్మరిస్తే చట్టరీత్యా చర్యలు


అవగాహన కార్యక్రమంలో ఆర్టీఓ నాగరాజు తదితరులు

సైదాబాద్, న్యూస్‌టుడే: మోటారు రవాణా కార్మికుల చట్టం 1961లోని నిబంధనలు విస్మరిస్తే మోటారు రవాణా సంస్థ యజమానులు చట్టరీత్యా చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తూర్పు మండలం ప్రాంతీయ రవాణా అధికారి (ఆర్టీఓ) అందె నాగరాజు సూచించారు. చట్టానుసారం రవాణా వాహన యజమానులు రవాణా శాఖ నుంచి పర్మిట్ పొందిన నెలలోపు పూర్తి వివరాలతో కార్మిక శాఖ వద్ద నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. మలక్‌పేటలోని ప్రాంతీయ రవాణా కార్యాలయంలో కార్మిక శాఖకు చెందిన సహాయ అధికారులు జి. ప్రభాకర్, కె.జాషువ పాల్‌లతో కలిసి 'చట్టం 1961'పై లారీ ఓనర్స్ అసోసియేషన్, కాంటాక్ట్ క్యారేజ్ బస్ ఓనర్స్ అసోసియేషన్, ట్రావెల్ బస్సుల నిర్వాహకులతో శనివారం ఈ మేరకు ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. ప్రతి మోటారు వాహన యజమాని ప్రతి సంవత్సరం నమోదు పత్రాన్ని నవీకరించుకోవాలని, ఆ సమయంలో నిర్ణీత రుసుముతోపాటు సంస్థలో పనిచేసే కార్మికుల నిమిత్తం లేబర్ వెల్ఫేర్ ఫండ్ కూడా చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి అందజేస్తున్న సంక్షేమ పథకాలు ఈ సందర్భంగా రవాణా కార్మికులకు సక్రమంగా చేరుతుందని పేర్కొన్నారు. మోటారు రవాణా సంస్థ యజమానులు తమ వివరాలు నమోదు చేసుకునే పద్ధతులపై ఈ సందర్భంగా కార్మిక శాఖ సహాయ అధికారులు వివరించారు. అనంతరం వాహన యజమానులు పలు సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

మల్లన్నస్వామి కల్యాణ మహోత్సవాలు 10 నుంచి


బ్రోచర్ ఆవిష్కరణలో దేవాలయ కమిటీ ప్రతినిధులు

సైదాబాద్, న్యూస్‌టుడే: నాలుగు శతాబ్దాల చరిత్రతో ప్రసిద్ధిగాంచిన మల్లికార్జునస్వామి దేవాలయంలో ఈనెల 10 నుంచి 'కరణ్‌బాగ్ మల్లన్నస్వామి కల్యాణ మహోత్సవాలు' కొనసాగనున్నాయి. 14 వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం ఆలయ పాలక మండలి సైదాబాద్ డివిజన్ కరణ్‌బాగ్ కాలనీలోని దేవాలయంలో బ్రోచర్లను ఆవిష్కరించింది. అనంతరం ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలమూరు రామకృష్ణయ్య, ఆలయ పూర్వీకులు మెంగణి దేవుని మధుసూదన్‌రావు, కోశాధికారి మడిగెల లక్ష్మారెడ్డి, సభ్యురాలు పునుకోట్ల లక్ష్మీకుమారి మాట్లాడారు. 10న ఉదయం ఎనిమిది గంటలకు గాయత్రి హోమంతో మహోత్సవాలు ఆరంభం కానున్నాయి. భక్తులు హోమగుండాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 12న అభిషేకం, బిల్వార్చన, యజ్ఞం, గంగతెప్ప అనంతరం మల్లన్న స్వామి ఊరేగింపు కొనసాగనుంది. 13న కొట్నం, బలిజ మెడలదేవి, గొల్ల కేతమ్మ సమేత మల్లన్నస్వామి కల్యాణోత్సవం జరుగుతుందని వివరించారు. అన్నదాన కార్యక్రమం తదుపరి సదరు పటం, అగ్నిగుండాలు, గొలుసు తెంపడంతోపాటుగా ఒగ్గు పూజారులు, శివశక్తులకు సన్మాన కార్యక్రమాలు జరుగనున్నాయి. రాత్రి మల్లన్నస్వామి ఊరేగింపు నిర్వహిస్తున్నారు. 14న సాయంత్రం ఆరు గంటలకు ఆలయ ప్రాంగణంలోని రేణుకా ఎల్లమ్మ, నల్ల పోచమ్మ, మహాంకాళి అమ్మవార్లకు బోనాలు, వడిబియ్యం పోస్తారు. సంక్రాంతి నుంచి ఉగాది వరకు ప్రతి ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగుతాయి. ఫిబ్రవరి 13న మహాశివరాత్రి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. సమావేశంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో పరిశుభ్రతపై దృష్టి


చెత్త, వ్యర్థాల తొలగింపును పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్

సైదాబాద్, న్యూస్‌టుడే: కాలనీలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక దృష్టిసారించాలని కాలనీవాసుల సంక్షేమ సంఘాలను సైదాబాద్ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలత పేర్కొన్నారు. చెత్త, వ్యర్థాలు పేరుకుపోకుండా తక్షణం సమాచారం బల్దియా అధికారులు లేదా తనకు తెలియజేయాలని కోరారు. సైదాబాద్ కాలనీలోని పలు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తచెదారం, వ్యర్థాలు తొలగింపు పనులు కొనసాగాయని శనివారం ఆమె ఓ ప్రకటనలో తెలిపారు. బల్దియా అధికారులు వాహనాలు సకాలంలో పంపకపోవడంతోనే చెత్త వ్యర్థాల తొలగింపులో పలు ఆటంకాలు కలుగుతున్నాయని పలువురు వివరించారు. డివిజన్‌లో చెత్త తరలింపునకు వచ్చే వాహనాల వివరాలు తప్పనిసరిగా నమోదు చేసేలా తగిన చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ హామి ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్.సత్యనారాయణరెడ్డి, ప్రతినిధులు మల్లారెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని కొట్టిన ఉపాధ్యాయుడిపై కేసు

దిల్‌సుఖ్‌నగర్, న్యూస్‌టుడే: విద్యార్థినిని కొట్టిన డ్యాన్స్ టీచర్‌పై సరూర్‌నగర్ ఠాణాలో కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టరు మన్‌మోహన్ కథనం ప్రకారం కొత్తపేట శ్రీచైతన్య పాఠశాలలో అక్షయ 4వతరగతి చదువుతోంది. పాఠశాలలో ప్రతివారం డ్యాన్స్ తరగతులు కూడా నిర్వహిస్తుంటారు. అందుకు సంబంధించి ప్రభాకర్ అనే ఉపాధ్యాయుణ్ని పాఠశాల నియమించుకుంది. గురువారం విద్యార్థిని అక్షయ డ్యాన్స్ సరిగా చేయడంలేదంటూ టీచర్ చెంపపై కొట్టాడు. విషయం తెలుసుకున్న చిన్నారి మేనమామ రమేష్ శనివారం పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లడంతోపాటు సరూర్‌నగర్ ఠాణాలో ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు చేశాడు.

ఫిజియోథెరపీ కేంద్రానికి నిధులు సమకూర్చాలి


వయోపౌరులను సత్కరిస్తున్న ఉప కమిషనర్, కార్పొరేటర్

దిల్‌సుఖ్‌నగర్, న్యూస్‌టుడే: దిల్‌సుఖ్‌నగర్ కోదండరామనగర్‌లోని సంక్షేమ సంఘం భవనంలో వయోపౌరుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ కేంద్రానికి నిధులు మంజూరు చేయాలని ఉప కమిషనర్ కృష్ణయ్యకు వయోపౌరులు విజ్ఞప్తి చేశారు. ఫిజియోథెరపీ కేంద్రం ఏర్పాటు చేసి 2 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంక్షేమ సంఘం భవనంలో 75 సంవత్సరాలు వయస్సు పైబడిన 11 మందికి సన్మానం చేశారు. కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్య, స్థానిక కార్పొరేటర్ భవానీ ప్రవీణ్ విచ్చేశారు. ఈ సందర్భంగా వయోపౌరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు భరద్వాజ, ప్రధాన కార్యదర్శి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ నగరంలోని ఇతర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఫిజియోథెరపీ కేంద్రాలకు బల్దియా నిధులు సమకూరుస్తుందని తమకు అదే విధంగా సమకూర్చాలని కోరారు. అదే విధంగా లైబ్రరీ నిర్వహణకు కూడా సహకరించాలని కోరారు. అందుకు పరిశీలిస్తామని డీసీ తెలిపారు. కార్పొరేటర్ మాట్లాడుతూ వయోపౌరులకు అవసరమైన చేయూత ఇవ్వడానికి తాను సిద్ధమన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు వెంకటేశ్వర్‌రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బీజేవైఎం సభ్యుడి నియామకం


ఎమ్మెల్యే లక్ష్మణ్ నుంచి నియామక పత్రం అందుకుంటున్న క్రాంతిగౌడ్

సైదాబాద్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) కార్యవర్గ సభ్యుడిగా సైదాబాద్‌కు చెందిన నక్క క్రాంతిగౌడ్ నియమితులయ్యారు. శనివారం భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే లక్ష్మణ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. బీజేవైఎం సభ్యుడిగా ఎన్నికవ్వడానికి సహకరించిన డాక్టర్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి జి. మనోహర్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్‌గౌడ్, భాజపా నాయకులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



ఉచిత వైద్య శిబిరానికి స్పందన


విద్యార్థిని పరీక్షిస్తున్న వైద్యులు

వనస్థలిపురం, న్యూస్‌టుడే: వనస్థలిపురం ఆటోనగర్‌లోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, సికింద్రాబాద్‌లోని మా ఈఎన్‌టీ, మా రిసర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో విద్యార్థులకు గొంతు, చెవి, ముక్కు సమస్యలు ఉన్న విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. సమస్యలు ఉన్న విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ జైపాల్ మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాల్లో విద్యార్థులకు ఉన్న సమస్యలు గుర్తించి వారికి మందులు పంపిణీ చేస్తున్నామన్నారు.

'ముంతాజ్' ప్రిన్సిపాల్‌గా మీసాఖ్ సమీ హజారీ



సైదాబాద్, న్యూస్‌టుడే: మలక్‌పేట ముంతాజ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ మీసాఖ్ సమీ హజారీ నియమితులయ్యారు. గత కొన్నేళ్లుగా ప్రిన్సిపాల్ పదవి ఖాళీగా ఉంది. నగరంలోని అన్వరులూం ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ కార్యదర్శిగా ఉన్న ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడంతో శుక్రవారం నుంచి పదవి బాధ్యతలు స్వీకరించారని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి.

మల్కాజిగిరి

అల్వాల్ రైతు బజార్‌లో కూరగాయల ధరలు

అల్వాల్: (శనివారం నాటివి.. కిలో రూ.లలో) టమాటా 11, వంకాయలు 15, బెండకాయలు 31, పచ్చిమిర్చి 29, కాలీఫ్లవర్ 25, క్యాబేజీ 13, క్యారెట్ 44, దొండకాయలు 19, ఆలుగడ్డ 16, ఉల్లి 40, సొరకాయ 15, పొట్లకాయ 11, బీన్స్ 20, గోరుచిక్కుడు 33, చిక్కుడు 33, దోసకాయ 18, బీరకాయ 31, కాకరకాయ 31, చామగడ్డ 38, కీర 9, క్యాప్సికం 38, బీట్‌రూట్ 13, కందగడ్డ 25.

'రైల్వేస్టేషన్‌లో లిఫ్టు ఏర్పాటు చేయాలి'



ఎంపీకి వినతి పత్రం అందచేస్తున్న కాంగ్రెస్ నేతలు

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, వయోవృద్ధుల కోసం మల్కాజిగిరి రైల్వేస్టేషన్‌లో లిఫ్టు సదుపాయం కల్పించాలని కోరుతూ టీపీసీసీ కార్యదర్శి బి.సురేష్‌యాదవ్ శనివారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు మల్లారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ప్లాట్‌ఫామ్స్‌పైకి చేరుకునేందుకు పై వంతెన ఏర్పాటు చేయగా.. వయోవృద్ధులు, వికలాంగులు వంతెన మీదుగా పట్టాలు దాటడానికి ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ అంశాన్ని పరిశీలించి లిఫ్టు ఏర్పాటు చేయిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాదగిరి, ఐఎన్‌నగర్ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్, ఏకలవ్య నగర్ కమిటీ అధ్యక్షుడు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన త్యాగరాజ ఆరాధనోత్సవాలు



కీర్తనలు ఆలపిస్తున్న కళాకారులు

డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే: త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో భాగంగా శనివారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధి డిఫెన్స్‌కాలనీ శ్రీ రామాలయంలో కళాకారులు ఆలపించిన త్యాగరాయ సంకీర్తనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంగీత విద్వాంసులు రవికాంత్, శాంతిచంద్రిక, గౌతంశర్మ, సంగీత ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. అంతకుముందు ఆలయ ప్రధానార్చకులు వెంకటేశ్వరచార్యులు సమక్షంలో త్యాగరాయస్వామి చిత్రపటాన్ని పూలతో అందంగా అలంకరించారు. స్థానిక మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక డిఫెన్స్‌కాలనీ, భరణీకాలనీ, జేజేనగర్, నిర్మల్‌నగర్, సైనిక్‌పురికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

అర్ధాంతరంగా ఆపేశారు



జవహర్ నగర్‌లో అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు నిర్మాణం

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: తూర్పు ఆనంద్‌బాగ్ డివిజన్ జహహర్‌నగర్‌లో నాలుగు నెలల క్రితం ప్రారంభించిన రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులను అర్ధాంతరంగా వదిలేయడంతో రహదారంతా గుంతలమయమైంది. ఫలితంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులకు ఫిర్యాదు చేసినా, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా ఏటువంటి చర్యలు తీసుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. వీలైనంత త్వరగా రహదారి నిర్మాణం పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

ఉపాధ్యాయుడిపై చీటింగ్ కేసు

మల్కాజిగిరి: మల్కాజిగిరి పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయునిపై శనివారం పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం చౌదరిగూడకు చెందిన పి.విద్యాసాగర్(54) ప్రశాంత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పని చేస్తున్నారు. 2016లో కొన్ని బ్యాంకులు, చిట్‌ఫండ్ కంపెనీల నుంచి రుణాలు తీసుకునేందుకు తాను పని చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ సంతకాన్ని ఫోర్జరీ చేశారు. రుణాలు ఇచ్చిన సంస్థలు, బ్యాంకు సిబ్బంది విచారణకు రాగా విద్యాసాగర్ చేసిన మోసం బయటపడింది. తన దృష్టికి రాకుండా తన రబ్బరు సీలును ఉపయోగించుకుని సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లుగా ప్రధానోపాధ్యాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి, పరిపాలనాధికారులకు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

మనకెందుకులే అన్న మాట మరచి..



మురికికాలువలోకి దిగి పైకి లాగుతూ..



బండిని బయటకు తీస్తున్న స్థానికులు

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: పొట్టకూటి కోసం వీధి వీధి తిరుగుతూ ఐస్‌క్రీం అమ్ముతున్న ఓ చిరువ్యాపారి శనివారం సాయంత్రం ఐస్‌క్రీం బండిపై తూర్పు ఆనంద్‌బాగ్ చౌరస్తా నుంచి ఎన్ఎండీసీ కాలనీకి వస్తున్నాడు. మధ్యలో ఐస్‌క్రీం బండి అదుపుతప్పి పక్కనే ఉన్న ఓ మురికికాలువలో పడిపోయింది. దానిని బయటకు తీసేందుకు శతవిధలా ప్రయత్నించినా పెద్ద డబ్బా ఉండటంతో అతనికి సాధ్యపడలేదు. ఏంచేయాలో తోచక అక్కడే నిల్చున్న అతనికి స్థానికులు చేయందించారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బండిని బయటకు తీసేందుకు మురికికాలువలోకి దిగారు. వారి శ్రమ ఊరికే పోలేదు. అందరు కలిసికట్టుగా ప్రయత్నించి బండిని బయటకు తీశారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవధర్మం అని చాటారు వారు.

నేడు జవహర్‌నగర్‌లో స్వచ్ఛ ముగ్గుల పోటీ

మల్కాజిగిరి: గౌతంనగర్ శానిటేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు తూర్పు ఆనంద్‌బాగ్ డివిజన్ జవహర్ నగర్ మైదానంలో స్వచ్ఛ ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నారు. పోటీలో పాల్గొనేవారు పరిసరాల స్వచ్ఛతతో కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ముగ్గులు వేయాలని నిర్వాహకులు సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ఈ పోటీని ఏర్పాటు చేశామని తెలిపారు. విజేతలకు ఉప కమిషనర్ వేణుగోపాల్, కార్పొరేటర్ నర్సింగ్‌రావు బహుమతులు అందజేస్తారని వివరించారు.

ఎమ్మెల్యే ఆకస్మిక పర్యటన



సర్కిల్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ప్రభుత్వానికి అప్రతిష్ఠ పాలు చేసేలా ఎవ్వరు పనిచేసినా సహించేది లేదని శాసన సభ్యుడు చింతల కనకారెడ్డి చెప్పారు. అధికారులు, సిబ్బంది ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పనిచేయాలని సూచించారు. శనివారం మధ్యాహ్నం ఆయన సర్కిల్ కార్యాలయంలో ఆకస్మిక పర్యటన చేశారు. ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల్లో పని తీరు గమనించారు. అనంతరం ఉప కమిషనర్ వేణుగోపాల్, వివిధ విభాగాల అధికారులతో కలసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళికల విభాగాలపై వస్తున్న ఆరోపణల గురించి కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. బంగారు తెలంగాణ సాధనలో భాగంగా మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఏసీపీ నర్సింగ్‌రావు, పారిశుద్ధ్య విభాగ పర్యవేక్షణాధికారి రవీంద్రరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పరశురామిరెడ్డి తదతరులు పాల్గొన్నారు.

అర్థశాస్త్రం ఉపాధ్యాయుడికి ఘనసన్మానం



సైదులును సన్మానిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్

మౌలాలి, న్యూస్‌టుడే: ఓల్డ్ సఫీల్‌గూడలోని డీఏవీ పాఠశాలలో అర్థశాస్త్రం బోధిస్తున్న గొర్ల సైదులు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌ఎడీ పొందటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల సిబ్బంది శనివారం ఆయన్ను సన్మానించారు. పాఠశాల ప్రిన్సిపల్ పార్థిపన్ మాట్లాడుతూ చదువుతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని తెలిపారు. పీహెచ్‌డీ చేసిన వారు తమ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించడం గర్వకారణం అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు సుభాష్‌చందర్, సాయికుమార్, నారాయణ, సుబ్రమణ్యం, గుప్తా పాల్గొన్నారు.

హోమ శిక్షణకు విశేష స్పందన



హోమ శిక్షణ తరగతుల్లో వైష్ణవులు

అల్వాల్, న్యూస్‌టుడే: నాగోలులోని యాజ్ఞిక పీఠం ఆధ్వర్యంలో ఓల్డ్‌అల్వాల్‌లోని రామాలయంలో నిర్వహించిన హోమ శిక్షణ శిబిరానికి విశేష స్పందన లభిస్తోంది. శనివారం పెద్ద సంఖ్యలో హాజరైన వైష్ణవులకు హోమం, వైదిక అంశాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిక్షణ ఇచ్చారు. పీఠాధిపతి పీటీజీఎస్ కిశోర్‌స్వామి ఆయా అంశాల్లో తర్ఫీదు ఇచ్చారు. ఏప్రిల్‌లో జరిగే శ్రీరామానుజ సహస్రాబ్దికి హోమ నిర్వహణకు వైదికులను తీర్చిదిద్దేందుకు శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. మంగళవారం వరకు ఈ తరగతులు కొనసాగుతాయన్నారు. ఆసక్తి గల వైష్ణవులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరుకావచ్చని చెప్పారు.

భగవద్గీత పుస్తకాల పంపిణీ



మురళి దంపతుల్ని సత్కరించిన లాఫింగ్ క్లబ్ సభ్యులు

నేరేడ్‌మెట్: కాప్రా నేతాజీనగర్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి మురళి తన 60వ పుట్టినరోజు పురస్కరించుకుని శనివారం భగవద్గీత పుస్తకాలు పంపిణి చేశారు. సఫిల్‌గూడ లేక్ పార్కులో లాఫింగ్ క్లబ్ సభ్యులు మురళి దంపతులను ఈ సందర్భంగా సత్కరించారు. దాదాపు 90మందికి భగవద్గీత పుస్తకాలు పంపిణి చేశారు. ప్రతి మనిషి తన జీవితంలో ఒక్కసారైనా భగవద్గీత చదవాలని.. అందులో ధర్మాన్ని ఆచరిస్తూ ఎలా జీవించాలో రాశారని లాఫింగ్ క్లబ్ సభ్యులు తెలిపారు.

ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటులో పక్షపాతం కనిపిస్తే కఠిన చర్యలు



కార్పొరేటర్‌కు సమస్యలు వివరిస్తున్న కాలనీ వాసులు

అల్వాల్,న్యూస్‌టుడే: డివిజన్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఎల్‌ఈడీ వీధి దీపాల ఏర్పాటులో సిబ్బంది పక్షపాతం ప్రదర్శిస్తే కఠినంగా వ్యవహరిస్తామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేంద్రనాథ్ హెచ్చరించారు. శనివారం డీఏడీ కాలనీలో అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. వీధి దీపాల ఏర్పాటు, మురుగునీటి కాలువల నిర్మాణంపై స్థానికులు ఆయనకు ఫిర్యాదు చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటానని ఆయన హామి ఇచ్చారు. సర్కిల్ డీఈ ప్రసాద్, ఏఈ విజేందర్, పారిశుద్ధ్య అధికారి జలందర్‌రెడ్డి, తెరాస డివిజన్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, వారు కమిటీ సభ్యులు సాయిలు, శ్రావణ్‌కుమార్, కాలనీ నేత స్వామి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గృహిణి మృతి

నేరేడ్‌మెట్: కాకతీయనగర్‌కు చెందిన ఓ మహిళ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. నేరేడ్‌మెట్ ఠాణా ఎస్ఐ వెంకటరెడ్డి కథనం ప్రకారం.. కాకతీయనగర్‌లో నివాసం ఉంటున్న కనకధార(52) గృహిణి. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో కుటుంబీకులు జనవరి 1న ఆమెను గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.

మల్కాజిగిరి

'మోతులకుంట చెరువు అభివృద్ధి పనులను ప్రారంభించాలి'

అల్వాల్, న్యూస్‌టుడే: మచ్చబొల్లారం డివిజన్ పరిధిలో ప్రతిపాదనల్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని కార్పొరేటర్ జితేంద్ర నాథ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం డివిజన్ వార్డు సభ్యులతో కలిసి ఆయన ఉత్తర మండలం జోనల్‌కమిషనర్ శంకరయ్యతో సమావేశమై వినతిపత్రం అందజేశారు. మోతులకుంట చెరువు అభివృద్ధి చేస్తే స్థానికులకు ఉపయోగకరంగా ఉంటుదన్నారు. ఓల్డ్‌అల్వాల్ హైటెన్షన్ విద్యుత్తు తీగల మార్గంలో పెరిగిన ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకొని విభాగినులను ఏర్పాటు చేయాలని కోరారు. ఆరెకటిక సామాజిక భవనం నిర్మాణ పనుల పూర్తి, వీధి దీపాల ఏర్పాటు, మురుగు వ్యవస్థ ఆధునికీకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. సురేందర్‌రెడ్డి, సాయిలు, శ్రావణ్‌కుమార్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

ఆకట్టుకొంటున్న చేనేత హస్తకళ ప్రదర్శన


కాటన్ వస్త్రాలను పరిశీలిస్తున్న సందర్శకులు

అల్వాల్, న్యూస్‌టుడే: హస్తకళలను ప్రోత్సహించాల్సిన అవసరముందని కార్పొరేటర్ విజయశాంతి పేర్కొన్నారు. ఓల్డ్ అల్వాల్‌లోని సాయిగార్డెన్‌లో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ ప్రదర్శనను శనివారం ఆమె సందర్శించారు. కళాసిల్క్ పేరిట ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన జనవరి 15వ తేదీ వరకు కొనసాగనుంది. దాదాపు 50 మంది నిరుద్యోగులు, ఉపాధి సంఘాల వారు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. కొయ్యబొమ్మలు, అలంకరణ వస్తువులు, నగలు ప్రదర్శనలో ఉంచారు. వీటితో పాటు చేనేత వస్త్రాలు, అటవీ ఉత్పత్తులు, పిండివంటల స్టాళ్లు నెలకొల్పారు.

ఉచిత వైద్య శిబిరం నేడు

అల్వాల్, న్యూస్‌టుడే: అల్వాల్ మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సంఘం అధ్యక్షుడు బీఎన్ రమేశ్ తెలిపారు. సుభాష్‌నగర్‌లోని మహంకాళి ఆలయం మైదానంలో ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సలహాలు ఇస్తారని తెలిపారు. మధ్యాహ్నం సంఘం సర్వసభ్య సమావేశం ఉంటుందని చెప్పారు.

PUBLIC NOTICE

Date: 06-01-2018

The General Public is hereby informed that my client M/s Bondada Engineering Pvt. Ltd, Rep by: it's Director Sri. B. Satyanarayana, Office: Plot No.11 & 15, Surya P.P.R. Towers Ganesh Nagar, Kapra, ECIL, Medchal Dist-62 has entered into an agreement of Sale on 04-01-2018 with Sri. B. Ramchander S/o. B. Narsaiah, Rep: by its agreement holder Sri. Madan Mohan S/o. M. Upender of Plot No. 10 & 24 to an extent of 570 Sq. Yards (Plot No.10 to an extent 270 Sq. Yards & Plot No. 24 to an extent 300 Sq. Yards (Plot No.10 to an extent 270 Sq. Yards & Plot No.24 to an extent 300 Sq. Yards) in Survey Nos. 110, 111 & 112 situated at Rampally Village & G.P., Keesara Mandal, Medchal Dist through Sale deeds 3713/2013 & 4423/2013 both are Regd. At SRO, Keesara, free from all encumbrances, interest, demands and claims. Any person/s, Company, Bank, Firm Financial Institution or Department having any objection, claim, right, charge or interest and who already filed any suit, claim, dispute, petition, appeal or other like proceedings or obtained any decree, award or other order concerning the subject matter whatsoever that may be on the above said property or any portion thereof must notify the same to the below with documentary proof, to submit all their objections and claims in writing along with supportive documentary proofs thereof, to the undersigned within a period of seven (7) days of the date of publication of this notice, failing which "my client" will presume that no adverse claims are objections concerning the said property exist or if they do exist, they stand waived hereinafter; and in such event my client will proceed to complete the transaction of sale and envisaged by both the parties, so please do note.

Sd/- **R. VINOD KUMAR**, Advocate
Cell: 9290000929, 9948098480
Office: H.No: 30-253/1/39, Plot No.39, Laxmi Nagar, Old Safilguda, Malkajgiri, Medchal - Dist, Telangana- 56

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ పటేల్‌నగర్‌లోని షిర్డీ సాయిబాబా దేవాలయ కమిటీ, రూపాదేవి మహిళా మండలి, సాయి యువజన విభాగం ఆధ్వర్యంలో శనివారం దేవాలయంలో నిరుపేద వృద్ధులకు దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు 100 మందికి దుప్పట్లు పంచారు. పేద వృద్ధులకు చలి బారి నుంచి కాపాడేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని కమిటీ ప్రతినిధులు తెలిపారు.

సందేశాలతో సాగిన ముగ్గులపోటీ

మల్కాజిగిరి: బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అరుంధీ మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం ఆనంద్‌బాగ్‌లోని శంకర విద్యాపీఠంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. విద్య మొదటి బహుమతి పొందగా, సంతోషి, లక్ష్మి రెండో, మూడో బహుమతులు పొందారు.

దత్తత గ్రామాలకు రూ.54.79 కోట్లు మంజూరు

కలెక్టర్ ఎంవీరెడ్డి

కీసర: జిల్లాలోని సీఎం దత్తత గ్రామాలు లక్ష్మాపూర్, కేశవరం, మూడుచింతలపల్లి అభివృద్ధికి ప్రభుత్వం రూ. 54 కోట్ల 79 లక్షలు మంజూరు చేసిందని కలెక్టర్ డా. ఎం. వి. రెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సీఎం దత్తత గ్రామాల్లో చేపట్టాల్సిన పనులపై సమీక్షించారు. వీటితో పాటు దుండిగల్, రాజబొల్లారంతండాల అభివృద్ధికి ప్రభుత్వం పరంగా నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీపడేది లేదని, ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులను బాధ్యులను చేయనున్నట్లు హెచ్చరించారు. డీపీఓ సురేష్‌మోహన్, డీఎంఅండ్‌హెచ్‌ఓ డా. దాస్యా నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


సమీక్షలో అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

'సర్కార్ చేతకానితనమే ఆస్పత్రి ఆలస్యానికి కారణం'


ఆస్పత్రి భవనం ముందు నిరసన చేస్తున్న భాజపా నేతలు

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: నిధులు మంజూరైనా సకాలంలో పనులను పూర్తిచేయించడంలో తెరాస ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని భాజపా నేతలు శనివారం విమర్శించారు. ఈ మేరకు శనివారం సర్కిల్ కార్యాలయం సమీపంలో ప్రభుత్వాస్పత్రి భవనం ముందు నిరసన చేపట్టారు. ఆస్పత్రి కోసం నూతన భవన నిర్మాణం చేపట్టి మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకూ పనులు పూర్తి కాకపోవటానికి సర్కార్ చేతకానితనమే కారణమన్నారు. ఇప్పటికైనా ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు ఆర్కే శ్రీనివాస్, రవి యాదవ్, జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు రామకృష్ణ, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ శ్రీనివాస్, డివిజన్ కమిటీ అధ్యక్షుడు సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ


మహలక్ష్మి అమ్మవారికి గాజులతో చేసిన ప్రత్యేక అలంకరణ

ధనుర్మాసోత్సవాల్లో 19వ రోజైన శనివారం పుబ్బ నక్షత్రాన్ని పురస్కరించుకుని అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేశారు. స్వామి వారికి వివిధ రకాల పూలతో, లక్ష్మీదేవి, గోదాదేవి అమ్మవార్లకి గాజులతో అలంకరణలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు వెంకట రమణాచార్యులు, మేనేజర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, మల్కాజిగిరి.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో ప్రతిభ

మల్కాజిగిరి: ఇటీవల మంచిర్యాలలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి నాల్గో మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మల్కాజిగిరి పీవీఎన్ కాలనీకి చెందిన సుబ్బలక్ష్మి వివిధ అంశాల్లో మూడు ప్రథమ స్థానాలను, ఒక తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వయోవృద్ధుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో ఆమె 50 ఏళ్ల దాటిన వారి కేటగిరిలో పోటీ పడ్డారు. పరుగుపందెంలో ప్రథమ స్థానంలో నిలిచారు. లాంగ్ జంప్‌లో మూడో స్థానంలో నిలిచారు.


పతకాన్ని అందుకుంటున్న సుబ్బలక్ష్మి

మహాబోధి విద్యాలయం ట్రస్టీకి పీహెచ్‌డీ


వెన్నెల

అల్వాల్: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వెంకటాపురం మహాబోధి విద్యాలయం ట్రస్టు సభ్యురాలు వెన్నెల పీహెచ్‌డీ సాధించారు. ఆచార్య నాగేశ్వర్‌రావు పర్యవేక్షణలో 'ఇందిరా క్రాంతీ పథకం'పై సమర్పించిన పరిశోధక గ్రంథాన్ని పరిశీలించిన అధికారులు డాక్టరేట్ ప్రదానం చేస్తున్నట్లు ప్రకటించారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రజాగాయకుడు గద్దర్, విద్యాలయం సిబ్బంది ఆమెను అభినందించారు.

ముషీరాబాద్

దూరవిద్య కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

గాంధీనగర్: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్య కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిల్వర్‌జూబ్లీ డిగ్రీ, పీజీ కళాశాల దూరవిద్య కేంద్రం సమన్వయకర్త యల్.చెన్నకేశవరెడ్డి తెలిపారు. గాంధీనగర్‌లో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండినవారు ఎలాంటి విద్యార్హత లేకున్నా బీఎస్సీ, బీఏ, బీకాం, బీబీఎం కోర్సుల్లో చేరవచ్చన్నారు. డిగ్రీ ఉత్తీర్ణులైన వారు ఎంఎస్సీ, ఎంకాం, బీఎల్ఐఎస్సీ, ఎంఏ కోర్సుల్లో చేరవచ్చన్నారు.

త్వరలో రూపాయికి లీటర్ తాగునీరు


పనులను పరిశీలిస్తున్న జయరాంరెడ్డి

రాంనగర్, న్యూస్‌టుడే: అడిక్‌మెట్ డివిజన్ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో రాంనగర్ గుండు ఎస్‌వీఎస్ కళాశాల పక్కన మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెరాస మాజీ కార్పొరేటర్ జయరాంరెడ్డి తెలిపారు. శనివారం అందుకు సంబంధించిన పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు తక్కువ ధరకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలో రూపాయికి లీటర్ మంచినీటిని అందిస్తామన్నారు. త్వరలోనే ప్లాంట్‌ను ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు.

నాలా ప్రహరీకి మోక్షమెప్పుడో..?

నగరం రోజురోజుకు సిమెంట్, తారుమయంగా మారుతోంది. వర్షపు నీరు ఇంకేందుకు మట్టితో కూడిన స్థలం లేకుండా పోయింది. వాన నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి లేదు. కొద్దిపాటి వర్షానికే రోడ్లు చెరువులు, కుంటలను తలపిస్తున్నాయి. దీనికితోడు నాలా పొంగిపొర్లుతోంది. నాలాకు పూర్తిగా ప్రహరీ లేకపోవడంతో వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతుంటాయి. నాలా పరివాహక ప్రాంతాల ప్రజలు వర్షాకాలం వస్తోందంటే భయాందోళనకు గురవుతుంటారు. ఎప్పుడు వరద ముంచుతుందోనని వారు భయం భయంగా కాలం గడుపుతుంటారు. డివిజన్‌లోని అరుంధతీనగర్, సబర్మతీనగర్, అశోక్‌నగర్ ప్రాంతాల నుంచి హుస్సేన్‌సాగర్ నాలా ప్రవహిస్తోంది. బస్తీలకు సరైన రక్షణ గోడ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కొన్ని ప్రాంతాల్లో గోడ నిర్మించి మిగతా చోట్ల నిర్మించలేదు. భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీరు ఇళ్లలోకి వస్తోంది. కాలాలు మారుతున్నా నాలాల పరిస్థితి మారడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, గాంధీనగర్

నాలాలో పేరుకుపోతున్న వ్యర్థాలు

నాలాకు పూర్తిస్థాయిలో రక్షణగోడ, ఫెన్సింగ్ లేకపోవడంతో స్థానికులు చెత్త, చెదారాన్ని నాలాలో వేస్తున్నారు. నాలాలో చెత్త, చెదారం పేరుకుపోవడంతో వరదనీటి ప్రవాహానికి అడ్డుపడే అవకాశం ఉంది. ప్లాస్టిక్ సంచుల వినియోగంపై నిషేధం ఉన్నా వాటిని ఉపయోగించి నాలాలో పడేస్తున్నారు. దీంతో అవి ఎక్కడికక్కడ పేరుకుపోతున్నాయి. వేసవిలో పూడికతీత పనులు చేపడితే కొంత వరకైనా వరద ముంపు ప్రమాదం తగ్గుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. దీనికితోడు నాలా ప్రహరీ అసంపూర్తిగా ఉండటంతో గుట్టుచప్పుడు కాంకుడా భవన నిర్మాణ వ్యర్థాలను నాలాలో పారబోస్తున్నారు. ఎక్కడెక్కడి నుంచో చెత్త, వ్యర్థాలను తీసుకొచ్చి ఇక్కడ పోస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో గుత్తేదారులు పైపైన పూడిక తీసి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆరోపించారు. దీంతో నాలాలు కుంచించుకుపోయి వరదలు ముంచెత్తే ప్రమాదముందని బస్తీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు.


వరదనీటితో ఉప్పొంగుతున్న నాలా(పాత చిత్రం)

నామమాత్రంగా పూడికతీత పనులు.....

జీహెచ్ఎంసీ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా గుత్తేదారులు నాలాలో సరిగా పూడిక తీత పనులు చేపట్టడంలేదని బస్తీవాసులు ఆరోపిస్తున్నారు. పూడిక తొలగింపు పనులు ఆశించిన స్థాయిలో జరగలేదని బస్తీవాసులు వాపోయారు.


సబర్మతీనగర్‌లో నాలాలో వ్యర్థాలు

ఏటా నామమాత్రంగా పూడికతీత పనులు చేస్తుండడంతో నాలా కుంచించుకుపోయి వరద ముంపు ప్రమాదం వాటిల్లుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు నాలా పరివాహక ప్రాంతంలో రక్షణ గోడ కూలిపోయింది. కొన్నిచోట్ల ద్విచక్ర వాహనాలు నాలాలో కొట్టుకుపోయాయి. 2000 సంవత్సరంలో హుస్సేన్‌సాగర్ నాలా ఉప్పొంగి నాలా పరివాహక ప్రాంతంలోని ఇళ్లు మునిగిపోయాయి. వరద ప్రవాహానికి సామగ్రి కొట్టుకుపోవడంతోపాటు ఆస్తి నష్టం బాగానే జరిగింది. గత సంవత్సరం కురిసిన వర్షాలకు హుస్సేన్‌సాగర్ నాలా ఉద్ధృతంగా ప్రవహించడంతో బస్తీవాసులు రాత్రివేళల్లో జాగరణ చేయాల్సి వచ్చింది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నాలాకు పూర్తిస్థాయిలో ప్రహరీ నిర్మించాలని బస్తీల ప్రజలు కోరుతున్నారు.

గంగిరెద్దుల కులస్థులను ఆదుకోవాలి


మంత్రి జోగురామన్నకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రాంనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 70 వేల జనాభా ఉన్న గంగిరెద్దుల కులస్థులను ప్రభుత్వపరంగా ఆర్థికంగా ఆదుకోవాలని ఎంబీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశయ్య కోరారు. శనివారం ఎంబీసీ సంఘం నగర కమిటీ ఆధ్వర్యంలో మంత్రి జోగురామన్నను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారిని అరెస్టు చేయకుండా చూడాలని కోరారు. గంగిరెద్దులను ఆడించేవారి పరిస్థితి దయనీయంగా దుర్భరంగా ఉందని వారికి ప్రభుత్వం జీవనోపాధి కల్పించాలన్నారు. కార్యక్రమంలో అశోక్, ఆంజనేయులు, రామస్వామి, తిరుపతి తదితరులున్నారు.

ప్రభుత్వ గృహంలో పెచ్చులూడిన స్లాబ్


పెచ్చులూడిన స్లాబ్

ముషీరాబాద్, న్యూస్‌టుడే: భోలక్‌పూర్ డివిజన్ రంగానగర్ రెండో వెంచర్‌లోని ప్రభుత్వ గృహంలో మరోసారి స్లాబ్ పెచ్చులూడి పడ్డాయి. ఇంట్లోని వారు అప్రమత్త కావడంతో పెనుప్రమాదం తప్పింది. వివరాలు ఇలా.. రంగానగర్ రెండో వెంచర్‌లో పేదల సౌకర్యార్థం 1998లో అప్పటి ప్రభుత్వం వాంబే పథకం కింద జీ+త్రీ పద్ధతిలో 44 పక్కా గృహాలు నిర్మించింది. పక్కా గృహాలు శిథిలావస్థకు చేరాయి. నెల రోజుల క్రితం చాముండేశ్వరి నివాసంలో ఒక్కసారిగా పైపెచ్చులూడి పడ్డాయి. ఆ సమయంలో ఇంట్లోని వారు తృటిలో తప్పించుకున్నారు. మళ్లీ శనివారం సాయంత్రం పి.పద్మ నివాసంలోనూ అదే ఘటన పునరావృతమైంది. రెప్పపాటు కాలంలోనే స్లాబ్‌పై పెచ్చులూడి పడడంతో ఆమె ప్రాణభయంతో బయటకు పరుగెత్తింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పక్కాగృహాలను కూల్చివేసి రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

టి.అంజయ్యనగర్‌లో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని వినతి

ముషీరాబాద్, న్యూస్‌టుడే: భోలక్‌పూర్ డివిజన్ టి.అంజయ్యనగర్‌లోని రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ బస్తీవాసులు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.శ్రీనివాస్‌రెడ్డికి బర్కత్‌పురలో ఆయన కార్యాలయంలో శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం బస్తీ వాసులు సోమయ్య, మోహన్, రాజు, రవీందర్ మాట్లాడారు. టి.అంజయ్యనగర్‌లోని 55 మందికి ఒకేచోట ఇళ్లు నిర్మించాలని కోరగా అందుకు శ్రీనివాస్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని చెప్పారు. కార్యక్రమం తెరాస నేతలు వై.శ్రీనివాస్, దినేష్, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.


శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బస్తీవాసులు

ప్రజలతో మమేకమై పనిచేయండి


నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మణ్

రాంనగర్, న్యూస్‌టుడే: కష్టపడి పనిచేసే వారిని పార్టీ గుర్తిస్తుందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే డా. కె.లక్ష్మణ్ అన్నారు. శనివారం సాయంత్రం అడిక్‌మెట్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో భాజపా ఓబీసీ మోర్చా ముషీరాబాద్ అసెంబ్లీ సహాయ కన్వీనర్‌గా అడిక్‌మెట్‌కు చెందిన నాగరాజ్‌కు నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ... ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. వారి సమస్యలు తెలుసుకుని అధికారులకు ఫిర్యాదు చేసి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అప్పుడే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సాయికృష్ణయాదవ్, నర్సింగ్‌రావు, మాదవ్, రామస్వామి, పవన్‌రెడ్డి, కౌండన్యప్రసాద్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

భోలక్‌పూర్‌లో మెరుగైన మంచినీటి సరఫరాకు చర్యలు


పరిశీలిస్తున్న డీజీఎం చంద్రశేఖర్ తదితరులు

ముషీరాబాద్, న్యూస్‌టుడే: భోలక్‌పూర్‌లో మెరుగైన మంచినీటిని సరఫరా చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు బోట్‌క్లబ్ జలమండలి డీజీఎం చంద్రశేఖర్ తెలిపారు. డివిజన్‌లోని బీర్‌బన్‌గల్లీలో కొన్ని రోజులుగా కలుషిత నీరు సరఫరా అవుతుందనే ఫిర్యాదు మేరకు శనివారం జలమండలి అధికారులు కలుషిత నీటికి గల కారణాల కోసం తవ్వకాలు చేపట్టారు. స్థానికంగా మూడుచోట్ల తవ్వకాలు జరిపి కలుషిత నీటి గల కారణాన్ని గుర్తించారు. పైప్‌లైన్ లీకేజీ కారణంగానే కలుషిత నీటి సమస్య తలెత్తిందని, మరమ్మతులు చేపట్టి మంచినీటి సరఫరాను మెరుగుపరుస్తామని డీజీఎం తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎండీ.వాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ప్రమాదకరంగా నియంత్రిక

గాంధీనగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలని ముషీరాబాద్ సోషల్ స్లమ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం డివిజన్‌లోని జవహర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాల ప్రాంగణంలో కంచె లేని నియంత్రిక ప్రమాదకరంగా ఉందన్నారు. విద్యార్థులు ఆడుకునే క్రమంలో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలని కోరారు.

బోధన్‌కు చెందిన తెరాస నేతను అరెస్టు చేయాలి

రాంనగర్, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాలపై తెరాస నాయకుల బెదిరింపులు నిత్యకృత్యంగా మారాయని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పైళ్ల ఆశయ్య ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఏకచక్రానగర్ కాలనీలో ఉంటున్న రజక సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాస్‌ను తెరాస నాయకుడు గుమ్మల అశోక్‌రెడ్డి బూతులు తిట్టాడని చెప్పారు. అతన్ని తెరాస పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. శనివారం గోల్కొండ చౌరస్తాలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో అశోక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆశయ్య మాట్లాడుతూ..ఘటనపై విచారణ జరిపి అశోక్‌రెడ్డిని శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గుమ్మడి నాగరాజు, కనకరాజు, మధు తదితరులు పాల్గొన్నారు.


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ముషీరాబాద్

వృద్ధులకు ఉచిత శిబిరం నేడు

బర్కత్‌పుర: మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వారి కోసం నల్లకుంట పీవీఆర్ సుపత్రి ఎదురుగా గల మహిళా మండల్ భవన్‌లో ఆదివారం ఉచిత శిబిరం నిర్వహించనున్నట్లు హ్యూమానిటీ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. వివరాలకు 9949238492 ఫోన్ నంబరును సంప్రదించాలన్నారు.

సమాజ సేవక వాకర్స్ క్లబ్ కృషి


పార్కులో వైద్య శిబిరంలో వాకర్స్(పాతచిత్రం)

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: సుందరయ్య పార్కులో వాకర్స్ క్లబ్ సమాజ సేవక కృషిచేస్తోంది. 23 ఏళ్ల క్రితం పార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ సంస్థ 52 మందితో ఏర్పాటు చేశారు. సంస్థ చేస్తున్న సేవలకు ఆకర్షితులై మరో 1200 మంది సభ్యులు చేరారు. ఏటా క్లబ్‌కు కార్యవర్గాన్ని ఎన్నుకుంటారు. ఆ క్లబ్ అధ్యక్షుడు, సభ్యులతో కలిసి పార్కుకు వచ్చే వాకర్స్‌కు వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతుంటారు. ఉద్యానానికి నిత్యం ఉదయం, సాయంత్రం కలిసి మూడు వేల మందికిపైగా నడకకు వస్తుంటారు. యోగా తరగతులు నిర్వహిస్తుంటారు. క్లబ్ ప్రతినిధులు సమష్టి కృషితో సేవలందిస్తున్నారు. సమస్యలను పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తారు.

2017లో చేపట్టిన కార్యక్రమాలు .

వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు సంక మురళీకృష్ణ గత ఏడాది జనవరి 5న బాధ్యతలు స్వీకరించారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, ఆర్. సంతోష్‌గౌడ్, ప్రతినిధుల సహకారంతో హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్యే డా. కె.లక్ష్మణ్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, వాకర్స్ ప్రతినిధుల సహకారంతో వివిధ సామాజిక కార్యక్రమాలు చేపట్టారు.

- ఏడాదిగా సుందరయ్య పార్కులో హోమియోక్లినిక్ ద్వారా ఆరు వేల మందికి ఉచిత వైద్య సేవలను అందించారు.
- మహిళల కోసం ప్రత్యేకంగా షీ టాయిలెట్స్‌ను ఏర్పాటు చేశారు.
- విద్యార్థులు, యువత కోసం ఈ-లైబ్రరీ ఏర్పాటు చేశారు.
- 41 ఉచిత వైద్య శిబిరాలను పార్కులో ఏర్పాటు చేసి వాకర్స్‌కు ఉచిత వైద్య సేవలు అందించారు.
- బతుకమ్మ, బోనాలు, సంక్రాంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు.
- పర్యావరణంపై ప్రజలకు క్లబ్ పక్షాన అవగాహన కల్పించారు. పర్యావరణ దినోత్సవం రోజున 1000 తులసి మొక్కలను మహిళలకు ఉచితంగా పంపిణీ చేశారు.
- సీనియర్ సిటిజన్స్ కోసం పార్కులో బెంచీల ఏర్పాటుకు కృషి చేశారు.
- వేసవిలో మజ్జిగ పంపిణీ, క్యాన్సర్ రోగులకు అన్నదానం, పండ్ల పంపిణీ చేశారు.

సేవలు సంతృప్తినిచ్చాయి



సేవలు సంతృప్తినిచ్చాయి. సామాజిక సేవలను గుర్తించిన ఇంటర్నేషనల్ క్లబ్ సంస్థ పక్షాన తనకు ఎక్సలెంట్ క్లబ్ ప్రెసిడెంట్ అవార్డును అందుకోవడం ఆనందంగా ఉంది. క్లబ్ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించనున్నారు.

– మురళీకృష్ణ క్లబ్ అధ్యక్షుడు

త్యాగరాయ ఆరాధనోత్సవం



జీవీ ప్రభాకర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న అతిథి

వివేక్‌నగర్, న్యూస్‌టుడే: అగ్రేసర వాగ్గేయకారుడు, నాదబ్రహ్మ, సద్గురు త్యాగరాయస్వామి 171వ ఆరాధనోత్సవాల తొలిరోజు కార్యక్రమం శనివారం త్యాగరాయగానసభలో ఘనంగా జరిగింది. ఉదయం త్యాగరాయ మందిరం వద్ద పంచరత్నకీర్తనల గోష్ఠిగానం నిర్వహించారు. కర్ణాటక సంగీత విద్వాంసులు డా. వెంకటాచారి, డా. రాధాసారంగపాణి, జీవీ ప్రభాకర్, బీవీ సుబ్బారావు, ఉదయకుమార్ తదితరులు సామూహికంగా పంచరత్న కీర్తనలు ఆలపించారు. సాయంత్రం కళా సుబ్బారావు కళావేదికలో ఎస్ఎస్మ్యూజిక్ అకడమీ సంచాలకుడు జీవీ ప్రభాకర్‌రావు సారథ్యంలో త్యాగరాయ కీర్తనలు గానం చేశారు. అకాడమి విద్యార్థులు తేజస్వీ, యశస్వీ, శ్రీలాస్య, ప్రణీత, మనోజ్ఞ, శ్రీకృతి, భానువర్షా, మౌనిక, శ్రీకాంత్‌లు గానం చేశారు. వాద్య సహకారం శశిభూషణ్, వీఆర్‌సీ శర్మ ఇచ్చారు.

అలరించిన స్వరగోవిందం

వివేక్‌నగర్, న్యూస్‌టుడే: ఘంటసాల ఆర్ట్స్ అకాడమీ నెలవారీగా నిర్వహించే స్వరగోవిందం పేరిట సినీ సంగీత కార్యక్రమాల పరంపరలో భాగంగా ఈ మాసం గాన విభావరిని శనివారం త్యాగరాయ గానసభ సదనంలో నిర్వహించారు. ఘంటసాల సంగీత కళాశాల ప్రధానోపాధ్యాయుడు గోవిందరావు సారథ్యంలో కళాశాల విద్యార్థులు గానం చేశారు. వారు ఎంపిక చేసుకున్న కొన్ని ప్రేక్షకాదరణ పొందిన చిత్రాగీతాలను ఆలపించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ సంచాలకులు శైలజ శ్రీనివాస్ ఘంటసాల సంగీత కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, జనార్దనమూర్తి, త్రినాథరావు, దైవజ్ఞశర్మ, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ఇళ్లు పూర్తిచేసేందుకు చర్యలు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: రాంనగర్ డివిజన్‌లోని లంబాడి తండా బస్తీలో ప్రభుత్వం చేపట్టిన రెండు పడక గదుల ఇళ్ల పనుల సమస్యలు పరిశీలించేందుకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, స్థానిక కార్పొరేటర్ వి. శ్రీనివాస్‌రెడ్డి శనివారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పిల్లర్ల దశలో కొంత జాప్యం జరిగిందన్నారు. సెల్లార్ నుంచి 11 అంతస్తుల వరకు చేపట్టిన ఇళ్ల పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. బస్తీకి పక్కనే ఉన్న భగత్‌సింగ్‌నగర్ బస్తీవాసులు కూడా తమకు ఇళ్లను కేటాయించాలని కోరారని చెప్పారు. కార్యక్రమంలో ఏఈ రామానాయుడు, నాయకులు, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆధునికీకరించిన జి.హనుమంతరావు కళావేదిక ప్రారంభం

వివేక్‌నగర్, న్యూస్‌టుడే: దివంగత గుండవరపు హనుమంతరావు సమాజహిత కళారంగ సేవలు అత్యంత శ్లాఘనీయమైనవని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు కొనియాడారు. త్యాగరాయగానసభ భవన నిర్మాణానికి స్థలం లభించడంలో ప్రముఖపాత్ర పోషించిన హనుమంతరావు పేర గానసభ భవనంలో ఆధునిక సదుపాయాలతో పునరుద్ధరించిన కళావేదిక ప్రారంభం కార్యక్రమంలో డా.కృష్ణమోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం శనివారం జరిగింది. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షత వహించారు. అతిథులుగా సీవీ రామన్ అకాడమీ అధ్యక్షుడు ఎ.విజయ్‌కుమార్, ఎస్‌వీ ఎలక్ట్రానిక్స్ అధినేత గోమత నవీన్, వంశీ సంస్థల వ్యవస్థాపకుడు వంశీరామరాజు, శంకరం వేదిక అధ్యక్షుడు వై. రాజేంద్రప్రసాద్, వైఎస్ఆర్ మూర్తి, యాదగిరి, హనుమంతరావు తనయుడు జి.విద్యాసాగర్ పాల్గొన్నారు. శాస్త్రీయ సంగీత రంగప్రముఖులు ఇనుకొండ చంద్రశేఖర్‌ను, గానసభ పాలకమండలి సభ్యుడు శ్రీనివాస్‌ను సత్కరించారు. ప్రధాన అంశంగా ఇనుకొండ సునీల్ శేఖర్ శిష్య బృందం శాస్త్రీయ సంప్రదాయక కీర్తనలను ఆలపించి అలరించారు.


సన్మాన గ్రహీతతో అతిథులు

అనాథ బాలలను అక్కున చేర్చుకోవాలి: ఎమ్మెల్యే

గోల్నాక: అనాథ బాలలను అక్కున చేర్చుకోవాలని ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి కోరారు. ప్రభుత్వంతోపాటు ప్రభుత్వేతర, స్వచ్ఛంద సేవా సంస్థలు అనాథ బాలలను అన్ని రకాలుగా ఆదుకోవాలన్నారు. శుక్రవారం రాత్రి గోల్నాక అన్నపూర్ణనగర్‌లోని బెతెల్ గాస్పెల్ చర్చిలో ఆటల పోటీల విజేతలైన అనాథ బాలల బహుమతుల ప్రదానం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనాథ బాలలకు విద్యాబుద్ధులు చెప్పించి ప్రయోజకులుగా తయారు చేయాలని సూచించారు. ఆర్డీవో చంద్రకళ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మధుమోహన్, ఎస్సీ కార్పొరేషన్ ఎండీ ఆనంద్‌కుమార్, కార్పొరేటర్లు పులిజగన్, పద్మావతి, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ కాలేరు వెంకటేశ్ తదితరులు బాలలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మేరీ ప్రిన్సిల్లా, కిరణ్‌పాల్, సారా క్రిసోలైట్, పాస్టర్ డాక్టర్ కె. సుధాకర్, లిల్లీ రోజ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

గంగిరెద్దుల వారిపై వేధింపులు ఆపకుంటే ఆందోళన



మాట్లాడుతున్న ఎం.శ్రీనివాస్

రాంనగర్, న్యూస్‌టుడే: గంగిరెద్దుల వారిపై వేధింపులకు ఆపకుంటే ఆందోళన చేస్తామని సీపీఎం గ్రేటర్ హైదరాబాద్ సిటీ సెంట్రల్ జోన్ కన్వీనర్ ఎం.శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం గోల్కొండ చౌరస్తాలోని సీపీఎం నగర కార్యాలయంలో ఎంబీసీ సంఘం గ్రేటర్ హైదరాబాద్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో నగర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సంక్రాంతి పండుగ సందర్భంగా గంగిరెద్దులు ఆడించడం తెలంగాణ సంస్కృతిలో ఒక భాగమన్నారు. గంగిరెద్దులు ఆడించే వారిని చంచల్‌గూడ, చెర్లపల్లి జైళ్లకు తరలించడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఎంబీసీ సంఘం నాయకులు ఆశయ్య, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం



చిన్నారులతో ఉపాధ్యాయ బృందం

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: సుందరయ్య కళానిలయంలో బర్కత్‌పురకు చెందిన సంస్కార్ లిటిల్ స్టార్ ప్లే స్కూల్ ఐదో వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. సంప్రదాయ, పాశ్చాత్య నృత్యాలతో చిన్నారులు అలరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అనీష్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ అనిల్‌కుమార్ దీక్షిత్ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్స్‌పల్ సుస్మితరువర్ తదితర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోజరమణికి ఆత్మీయ అభినందన సత్కారం

వివేక్‌నగర్, న్యూస్‌టుడే: సాంస్కృతిక సంస్థ కళానిలయం ఆధ్వర్యంలో త్యాగరాయగానసభ సౌజన్యంతో శనివారం కళాదీక్షితులు కళావేదికలో అలనాటి అపూర్వ భక్తిరస చిత్రం భక్తప్రహ్లాద 50 వసంతాల వేడుక నిర్వహించారు. భక్తప్రహ్లాద చిత్రాన్ని ప్రదర్శించారు. ఇందులో బాలనటిగా నటించిన రోజారమణిని ఆత్మీయ అభినందన సత్కారం చేశారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ బీఎస్ రాములు పాల్గొన్నారు. ఆయన సన్మాతురాలు రోజారమణి నటవైదుశ్యాన్ని, వ్యక్తిత్వ ఔన్నత్యాన్ని కొనియాడారు. జనార్దనమూర్తి అధ్యక్షత వహించారు. కళానిలయం సంస్థ ముఖ్యులు సురేందర్, పుష్పలత పర్యవేక్షణ చేశారు. కార్యక్రమంలో పి.రామకృష్ణగౌడ్, వైఎస్ఆర్‌మూర్తి, యాదగిరి, మల్లికార్జునం, శశిబాల పాల్గొన్నారు.


రోజారమణికి జ్ఞాపిక అందజేస్తున్న బీఎస్ రాములు

కుత్బుల్లాపూర్

ముగిసిన ఉచిత వైద్య శిబిరం

దుండిగల్, న్యూస్‌టుడే: మల్లంపేట గ్రామంలో రెండు రోజుల పాటు అరుణోదయ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం శనివారంతో ముగిసింది. సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆహారపు అలవాట్లు, పౌష్టికాహారం, మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు.

రోడ్ల అందం... మురుగు చందం!

వీధులు కంపెత్తుతున్నా పట్టించుకోని అధికారులు



సీపీఆర్ కాలనీలోని ఓ ఇంటి ముందు మ్యాన్‌హోల్ నుంచి వస్తున్న మురుగు నీరు

న్యూస్‌టుడే, కుత్బుల్లాపూర్

ఒక కాలనీ మ్యాన్‌హోల్ నుంచి పొంగిన మురుగు నీరు మరోకాలనీ వీధుల గుండా ప్రవహిస్తున్నా సంబంధిత అధికారులకు పట్టడంలేదు. అది కూడా నిరంతరం వాహనాలు రాకపోకలు సాగించే, పాదచారులు తిరిగే ప్రధాన రహదారి మీదుగా ప్రవహించి పరిసర ప్రాంతాలకు దుర్గంధాన్ని వ్యాపింప చేస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని సీపీఆర్ కాలనీలోని ఓ వీధిలోని మ్యాన్‌హోల్ నుంచి వారం రోజులుగా మురుగు నీరు బయటికి వస్తోంది. అక్కడి నుంచి వెంకటేశ్వరనగర్ మీదుగా ఇందర్‌సింగ్‌నగర్, వాణినగర్, సుదర్శన్‌రెడ్డినగర్, చింతల్ తదితర ప్రాంతాలను కలిపే రహదారి మీదుగా ప్రవహిస్తుండటంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం ఎదురవుతోంది. పురపాలక సంఘం హయాంలో సంబంధిత అధికారులు కాలనీలోని మురుగు నీటి వ్యవస్థను పట్టించుకోకపోవడంతో ఆ కాలనీ వాసులే డబ్బు పోగు చేసుకొని భూగర్భ మురుగు కాల్వ నిర్మించుకున్నారు. అనాలోచితంగా కాల్వను నిర్మించడం వల్ల కొన్నాళ్లకు అది పూర్తిగా పాడైంది. దీంతో గత పదిహేను రోజులుగా మ్యాన్‌హోళ్ల నుంచి మురుగు నీరు పొంగి వీధుల గుండా ప్రవహిస్తోందని స్థానికులు వాపోయారు. వాస్తవానికి ఫిర్యాదు చేసిన 24 గంటల వ్యవధిలో సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నా పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వెంకటేశ్వరనగర్ ప్రధాన రహదారి గుండా ఈ మురుగునీరు ప్రవహిస్తుండటంతో ఆ రహదారి పక్కన ఉన్న గుడికి నడుచుకుంటూ వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



సీపీఆర్ కాలనీ నుంచి వచ్చి వెంకటేశ్వరనగర్ ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న మురుగు నీరు

పైపులు పాడవడం వల్లే సమస్య:

మహిపాల్‌రెడ్డి, వైద్యాధికారి

ఇదివరకు కాలనీ వాసులు నిర్మించుకున్న మురుగు నీటి పైపులు పాడవడం వల్లే ఈ సమస్య తలెత్తుతోంది. ఇటీవల ఈ సమస్యను తాము ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వారు దాన్ని ఆధునికీకరించడానికి టెండర్లు నిర్వహిస్తామని చెప్పారు. టెండర్ ప్రక్రియ పూర్తవగానే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

ఫ్లాట్ల యజమానులను ఇక్కట్లకు గురిచేయొద్దు: ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: బహుళ అంతస్తుల భవన నిర్మాణదారులు ఫ్లాట్ల యజమానులను ఇక్కట్లకు గురిచేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హెచ్చరించారు. చింతల్ రిడ్జ్ అపార్టుమెంట్స్ యాజమాన్యం మొండి వైఖరిని మార్చుకోని పక్షంలో ఈనెల 8న జోనల్ కమిషనర్ కార్యాలయానికి పిలిపించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రహదారి స్థలం విషయంలో నెలకొన్న వివాదాన్ని పరిష్కరించాలని కోరుతూ సంబంధిత అపార్టుమెంటు ఫ్లాట్ల యజమానులు 11 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలను శనివారం నిమ్మరసం ఇచ్చి ఆయన విరమింపచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫ్లాట్ల యజమానులతో ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం రెండు వైపులా 53 అడుగుల వెడల్పుతో రహదారుల నిర్మాణానికి స్థలాన్ని వదలాల్సిన అవసరం ఉందన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్టర్ శ్రీనివాసరావు, సహాయ సిటీ ప్లానర్ నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, రిడ్జ్ అపార్టుమెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'యునైటెడ్ సండే వర్షిష్'ను విజయవంతం చేద్దాం

షాపూర్‌నగర్: హైదరాబాద్ యునైటెడ్ సండే వర్షిప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే వివేకానంద్ అధికారులకు సూచించారు. ఆదివారం గాజులరామారం మహారాజా ఫంక్షన్ హాలులో జరగనున్న క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఆహ్వాన కార్యక్రమం సందర్భంగా పోలీసులు, అధికారులు, పాస్టర్‌ల కోర్ కమిటీతో ఎమ్మెల్యే శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమావేశానికి 5 వేల మందికి పైగా హాజరకానున్నారని చెప్పారు. అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. బాలానగర్ ఏసీపీ గోవర్ధన్, ట్రాఫిక్ ఏసీపీ వినోద్, సీఐ శ్రీనివాస్, పాస్టర్‌ల కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చిన్నారికి చోటు



ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న సంస్థ నిర్వాహకుడు వెంకటాచారి

లాలాపేట, న్యూస్‌టుడే: అపార జ్ఞాపకశక్తితో అబ్బురపరుస్తున్న బాలుడు జొనాథన్(5)కు తెలుగు బుక్ రికార్డులో చోటు కల్పిస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు డా.చింతపట్ల వెంకటాచారి తెలిపారు. లాలాపేటలోని సంస్థ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలుడికి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... షాపూర్‌నగర్‌కు చెందిన సురజారాం, ప్రవీణల కుమారుడు జొనాథన్ ఎల్‌కేజీ చదువుతున్నాడు. దేశంలోని రాష్ట్రాలు, వాటి రాజధానులు, ప్రముఖ రచయితల పేర్లు, స్వాతంత్ర సమరయోధుల పేర్లు, వారి నినాదాలు, జాతీయ చిహ్నాలు, మతగ్రంథాల పేర్లను అవలీలగా చెప్పేస్తున్నట్లు తెలిపారు. ఇలా 18 అంశాల నుంచి 350 ప్రశ్నలకు 6 నిమిషాల 45 సెకన్లలో సమాధానాలు చెప్పి అందరిని అబ్బురపరిచాడన్నారు. అతని ప్రతిభను గుర్తించి తెలుగు బుక్ రికార్డ్సులో సూపర్‌కిడ్ అవార్డును అందిస్తున్నట్లు వివరించారు.

'గ్రీన్‌హిల్స్ కాలనీలో భూఉపరితల ట్యాంకు నిర్మాణం'

బహదూర్‌పల్లి(దుండిగల్), న్యూస్‌టుడే: బహదూర్‌పల్లిలోని గ్రీన్‌హిల్స్ కాలనీలో భూ ఉపరితల ట్యాంకును నిర్మించాలని సర్పంచి ఎం.శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన గ్రామసభలో ప్రజాప్రతినిధులు తీర్మానించారు. స్థానిక కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు గ్రామంలోని అన్ని కాలనీలకు పారిశుద్ధ్య సిబ్బందిని నియమిస్తామని సర్పంచి తెలిపారు. గ్రామంలో ఎల్‌ఈడీ బల్బులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామకార్యదర్శి గోవింద్‌రావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అంకిత భావంతో పనిచేసే వారికి గుర్తింపు

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: అంకిత భావం, నిబద్ధతతో పనిచేసే సిబ్బందికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ ఎన్.సుధాంష్ అన్నారు. గాజులరామారం, కుత్బుల్లాపూర్ సర్కిళ్ల పారిశుద్ధ్య విభాగంలో నిబద్ధతతో పనిచేస్తున్న పలువురు పారిశుద్ధ్య కార్మికులకు సనత్‌నగర్ లయన్స్ క్లబ్ వారు సమకూర్చిన దుస్తులను శనివారం ఉప కమిషనర్ పంపిణీ చేసి మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికుల పనితీరుపైనే పరిసరాల పరిశుభ్రత ఆధారపడి ఉందన్నారు. ప్రతి కార్మికుడు నిబద్ధతతో పనిచస్తేనే 'స్వచ్ఛ హైదరాబాద్' లక్ష్యం నెరవేరుతుందన్నారు. లయన్స్‌క్లబ్ సభ్యుడు సురేష్‌కుమార్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చేసే పని చాలా గొప్పదన్నారు. వీధులను శుభ్రంచేసే క్రమంలో వెలువడే దుమ్ము, ధూళితో తమ ఆరోగ్యాలు పాడయ్యే అవకాశం ఉన్నా ప్రజారోగ్యమే లక్ష్యంగా పారిశుద్ధ్యం నిర్వహిస్తూ పలువురి మన్ననలను అందుకోవడం విశేషమన్నారు.



పారిశుద్ధ్య కార్మికురాలికి చీర ఇస్తున్న సుధాంష్, లయన్స్ క్లబ్ సభ్యుడు సురేష్, వైద్యాధికారి మహిపాల్‌రెడ్డి

కార్యక్రమంలో జంట సర్కిళ్ల వైద్యాధికారి మహిపాల్‌రెడ్డి, ప్రాజెక్టు అధికారి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

మొర వినరు... మోత ఆపరు!

శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న పరిశ్రమపై ఫిర్యాదు

జీడిమెట్ల, న్యూస్‌టుడే: నివాస ప్రాంతాల మధ్య అక్రమంగా వెలసిన కాలుష్య కారక పరిశ్రమలతో సుభాష్‌నగర్ వాసులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. స్థానికులు ఈ పరిశ్రమలపై ఎంత పోరాటం చేసినా వారి పక్షాన నిలిచే నాథుడే కరువయ్యాడు. అక్రమంగా వెలసిన పరిశ్రమలతో జల, వాయు, శబ్ద కాలుష్యంతో ప్రజలు సంవత్సరాల తరబడి ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఈ విషయమై స్థానికులు సర్కిల్, పీసీబీ, పరిశ్రమల శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తే కాలుష్య పరిశ్రమలు తగ్గాల్సిందిపోయి రోజుకో పరిశ్రమ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఓ పరిశ్రమ తీవ్ర శబ్ద కాలుష్యం వెలువరిస్తుండటంతో సుభాష్‌నగర్ ఫేజ్-1 రెసిడెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మేడ్చల్ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) అధికారి కుమార్‌పాఠక్‌కు శుక్రవారం రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన శనివారం పీసీబీ అనలిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ ఇతర సిబ్బందిని పరిశీలనకు పంపారు. పరిశ్రమలో శబ్ద కాలుష్యాన్ని వారు నమోదు చేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ శబ్ద తీవ్రత 90-100 డెసిబుల్స్ నమోదైందన్నారు. ఈ విషయం ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. శబ్ద కాలుష్యం తీవ్రత ఎక్కువ ఉన్నందున పోలీసులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని వారికి లేఖరాస్తామని చెప్పారు.



పరిశ్రమ నిర్వాహకుడికి సూచనలిస్తున్న పీసీబీ అధికారి

విద్యార్థి ఐకాస కో-ఆర్డినేటర్‌గా బాల్‌రాజ్



రాజేష్‌నాయక్ నుంచి నియామకపత్రం అందుకుంటున్న బాల్‌రాజ్

దుండిగల్, న్యూస్‌టుడే: నియోజకవర్గ విద్యార్థి ఐకాస కో-ఆర్డినేటర్‌గా దుండిగల్ గ్రామానికి చెందిన బాల్‌రాజ్ నియమితులయ్యారు. గ్రామంలో నియోజకవర్గ విద్యార్థి ఐకాస కన్వీనర్ రాజేష్‌నాయక్ చేతులమీదుగా శనివారం బాల్‌రాజ్ నియామక పత్రాలను అందుకున్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఐకాస ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొంతమంది యువకులు ఐకాసలో చేరారు. రాబిన్, మోహన్, అనూష, ప్రభు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

భవనం పైనుంచి పడి మహిళ మృతి

షాపూర్‌నగర్: భవనం మూడో అంతస్తు పైనుంచి పడి ఓ మహిళ అక్కడికక్కడే మృతిచెందింది. జీడిమెట్ల పోలీసుల కథనం ప్రకారం... శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం సోలిగామ గ్రామానికి చెందిన ఎం.కృష్ణ, నీలవేణి(30) దంపతులు పదేళ్ల కిందట బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి న్యూవెల్బీనగర్‌లో నివసిస్తున్నారు. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. ఇరువురు ప్రైవేటు పరిశ్రమల్లో పనిచేస్తున్నారు. శుక్రవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో నీలవేణి(30) అతని కుమారుడు తాము నివసిస్తున్న భవనం మూడో అంతస్తు బయట నిలబడి ఉన్నారు. కొద్దిసేపటికి బాలుడు ఇంటి లోపలికి రాగా నీలవేణి రాలేదు. బయటకు వెళ్లి చూడగా ఆమె కనిపించలేదు. బాల్కనీ గోడ చిన్నగా ఉండటంతో ప్రమాదవశాత్తూ కిందపడిపోయి తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందింది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

కుత్బుల్లాపూర్

గుట్ట రాజీవ్ గృహకల్ప సమస్యలు తొలగించాలి

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్ప సముదాయంలో దీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఇబ్బందులు తొలగించి మౌలిక వసతులు ఏర్పాటయ్యేలా చూడాలని స్థానికులు కోరారు. ఈమేరకు శనివారం కార్పొరేటర్ జగన్‌ను కలసి వినతిపత్రం ఇచ్చారు. పాపిరెడ్డి, సుధాకర్‌రావు, ప్రభాకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటరు సవరణ పక్కగా చేయడంలేదు

కుత్బుల్లాపూర్: సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయంటూ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కె.జయరాం శనివారం కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ ఎన్.సుధాంష్‌కు వినతి పత్రం సమర్పించారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని 431 పోలింగ్ కేంద్రం నుంచి 450 పోలింగ్ కేంద్రాల వరకు ఓటరు సవరణలో జరిగిన పొరపాట్ల వల్ల మున్ముందు ఓటర్లు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఓటర్లు ఒక చోట ఉంటే పోలింగ్ కేంద్రాలను మరో చోట ఏర్పాటు చేస్తుండటం వల్ల 55 శాతం మంది ఓటర్లు ఓటింగ్‌నకు దూరంగా ఉంటున్నారని వివరించారు. ఒక వరుస పద్ధతిలో ఓటరు జాబితా రూపొందించాలని అభ్యర్థించారు. ఒక పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటర్ల పేర్లను అదే కేంద్రం జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయా పోలింగ్ కేంద్రాల జాబితాను మరోసారి పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఉప కమిషనర్ వారికి హామీ ఇచ్చారు.

బాచుపల్లి ఠాణాకు అధికారిక హోదా

‘గెజిట్’ జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ★ రేపటి నుంచి కేసుల నమోదు

న్యూస్‌టుడే, నిజాంపేట

బాచుపల్లి ఠాణాకు ఎట్టకేలకు అధికారిక హోదా దక్కింది. జిల్లాలు, మండలాల పునర్విభజనలో భాగంగా బాచుపల్లి, నిజాంపేట, ప్రగతినగర్ గ్రామాల సమాహారంగా 2016 అక్టోబరు 11న బాచుపల్లి పేరుతో ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఏర్పాటైన విషయం విదితమే. అప్పటి నుంచి ఈ ఠాణాకు ప్రభుత్వం నుంచి అధికారిక గెజిట్(రాజపత్రం) అందలేదు. దీంతో ఇప్పటి వరకు కేసుల నమోదు ఇబ్బందిగా మారింది. ఠాణా ఆవిర్భావానికి ముందు బాచుపల్లి, ప్రగతినగర్ గ్రామాలు దుండిగల్ ఠాణా పరిధిలోనూ, నిజాంపేట కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉండేవి. కొత్తగా పోలీస్‌స్టేషన్ ఏర్పాటైనా గెజిట్ రాని కారణంగా ఇప్పటి వరకు పాత పద్ధతిలోనే ఆయా గ్రామాల ఫిర్యాదులను దుండిగల్, కేపీహెచ్‌బీ ఠాణాల్లో నమోదు చేయాల్సి వచ్చింది. బాచుపల్లి పేరుకే ఠాణా అయినప్పటికీ అధికారిక కార్యకలాపాలన్నీ ఇరు స్టేషన్ల నుంచే కొనసాగేవి. దాదాపు 15 నెలలుగా సాగిన ఈ వ్యవహారం ఇటు పోలీసులు అటు ప్రజలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. వాస్తవానికి దుండిగల్ ఠాణా మేడ్చల్ న్యాయస్థానం పరిధిలోనూ.. కేపీహెచ్‌బీకాలనీ ఠాణా మియాపూర్ న్యాయస్థానం పరిధిలోనూ ఉండటం కారణంగా బాచుపల్లి ఠాణా కేసులను ఏ న్యాయస్థానం పరిధిలోకి తేవాలనే అంశంపై ఇన్నాళ్లూ తర్జనభర్జనలు నెలకొన్నాయి. దీనిపై చిక్కుముడి వీడని కారణంగా గెజిట్ ఆలస్యమైనట్లు అధికారులు పేర్కొన్నారు. చివరకు ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబరు 107 ప్రకారం బాచుపల్లి ఠాణాకు అధికారిక హోదాను ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ నమోదయ్యే కేసులన్నింటినీ మియాపూర్ న్యాయస్థానం పరిధిలోకి చేరుస్తారు. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.



బాచుపల్లి పోలీసుస్టేషన్

8 నుంచి కేసుల నమోదు

బాచుపల్లి ఠాణాలో ఈనెల 8 నుంచి కేసుల నమోదు ప్రారంభమవుతుందని కూకట్‌పల్లి ఏసీపీ ఎన్.భుజంగరావు ‘న్యూస్‌టుడే’కు తెలిపారు. ఇప్పటి వరకు ఫిర్యాదుల గురించి తెలుసుకోవడానికి దుండిగల్, కేపీహెచ్‌బీకాలనీ స్టేషన్లకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. ఇక నుంచి అటువంటి సమస్యలు ఉండవన్నారు. బాచుపల్లి ఠాణాలోనే అన్ని కేసులు నమోదవుతాయన్నారు.

ఇదీ ఠాణా సమాచారం

- **జనాభా:** సుమారు 1.50 లక్షలు
- **గ్రామాలు:** బాచుపల్లి, నిజాంపేట, ప్రగతినగర్
- **కాలనీల సంఖ్య:** 40
- **సెక్టార్లు:** ఒక్కో గ్రామం ఒక్కో సెక్టారు
- **ఫోన్ నంబరు:** 83339 93552
- **సీఐ:** కొత్త బాలకృష్ణారెడ్డి(94910 60942)
- **ఎస్సై:** జి.విజయ్‌కుమార్(94906 17454)
- **ఎస్సై:** టి.శంకర్ (94906 17126)
- **ఏసీపీ కూకట్‌పల్లి:** ఎన్.భుజంగరావు(94909 17338)
- **డీసీపీ మాదాపూర్:** విశ్వప్రసాద్(94906 17201)

మరింత మంది సిబ్బంది అవసరం

ఇటీవలి వరకు ఒక్కో సెక్టారుకు ఒక్కో ఎస్సైని కేటాయించారు. ఒకరు పదోన్నతిపై బదిలీ అయ్యారు. దీంతో నిజాంపేటతో పాటు బాచుపల్లి మేటాస్ నుంచి ప్రధాన రహదారి వెంబడి ఎడమ వైపున మల్లంపేట రోడ్డు వరకు విజయ్‌కుమార్ ఎస్సైకి.. ప్రగతినగర్‌తో పాటు మేటాస్ నుంచి ప్రధాన రహదారికి కుడివైపున ఉన్న ప్రాంతాలను ఎస్సై శంకర్‌కు కేటాయించారు. మరో ఎస్సై అవసరం ఉంది. మొత్తం 30 మంది కానిస్టేబుళ్ల అవసరం ఉండగా కేవలం 16 మంది మాత్రమే ఉన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

జీడిమెట్ల, న్యూస్‌టుడే ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం కృషిచేస్తానని సూరారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దారం ఇంద్రసేన గుప్తా అన్నారు. సూరారంలోని ఆర్యవైశ్య భవనంలో సంఘానికి చెందిన 2018 కాలమానిని శనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకమత్యంగా ఉంటే ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రభాకర్, దయాసాగర్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

‘మురికి వాడల వివరాలు అందజేయండి’

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: జంట సర్కిళ్లలో గుర్తింపు పొందిన మురికి వాడల వివరాలు భూపరిపాలన విభాగం ముఖ్య కమిషనర్‌కు పంపించాలని కోరుతూ సామాజిక కార్యకర్తలు కోల రవీందర్, బి.రాములుగౌడ్ శనివారం గాజుల రామారం సర్కిల్ ఉప కమిషనర్ విజయ్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. మురికి వాడల వివరాలు అందుబాటులో లేక భూ పరిపాలన విభాగం వారు ఆయా ప్రాంతాల్లోని ఆక్రమిత స్థలాలను 10 శాతం రుసుముతో క్రమబద్ధీకరించడానికి అనుమతించడంలేదన్నారు.

మహిళ గొలుసు తెంపుకెళ్లిన ఆగంతకుడు

షాపూర్‌నగర్: ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కెళ్లిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... చింతల్ సాయినగర్ నివాసి పద్మ శనివారం ఉదయం తన మనమరాలు హరితను సాయిబాబా మందిరానికి తీసుకెళ్లి ఇంటికి తిరిగి వచ్చింది. అనంతరం తమ ఇంటి ముందు ముగ్గు వేస్తుండగా గుర్తుతెలియని యువకుడు వచ్చి ఆమె మెడలో ఉన్న 2 తులాల బంగారు గొలుసును లాక్కుని పరారయ్యాడు. తేరుకొని చూసేలోపే ఆగంతకుడు పరారయ్యాడు. ఈ మేరకు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పాపయ్యకుంట అభివృద్ధి పనులకు శంకుస్థాపన

‘మోడల్ గ్రామంగా నిజాంపేట’

నిజాంపేట: నిజాంపేటలో రూ.21 లక్షలతో చేపట్టనున్న పాపయ్యకుంట పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులు, కుంటల అభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. నిజాంపేటలో భూగర్భ జలాల పెంపునకు చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే గ్రామంలోని తురక చెరువు కట్టను పటిష్ఠం చేశామన్నారు. పాపయ్యకుంటను సైతం అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం కేటీఆర్ కాలనీలో నిర్వహించిన మరో సమావేశంలో మాట్లాడుతూ నిజాంపేటను మోడల్ గ్రామంగా అభివృద్ధి చేస్తామన్నారు. పది మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఎంపీపీ సన్న కవిత, సర్పంచులు ప్రమీల, ఆగం పాండు, ఎంపీటీసీలు మేకల వెంకటేషం, ఆవుల సురేష్‌యాదవ్, జగదీష్, చందూ, నేతలు కొలను శ్రీనివాస్‌రెడ్డి, ధన్‌రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


పాపయ్యకుంట పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తదితరులు